8

శ్రీ గౌర విజ్ఞాన వర్ధనీ గ్రంథమాల :

[పఠిథమ కుసుమము]

గవరల ప్రాచీన చరిత్ర

ప్రథమ సంపుటము

గ్రంథకర్త :

పెదకంసెట్టి సీతారామయ్య

విశాఖపట్టణము

1961

పేరైటు రిజిష్టరు కాబడినది

934.02
SEE

సర్వ స్వామ్య సంకలితము

వెల రూ. 3=00

C.T

AdyA10113116

4) బి. టి. అంకెల్‌సరియా పండితులు, ఎం, ఎ., గౌరవ కార్యదర్శి, కె. ఆర్. కామా ప్రాచ్య పరిశోధనాలయము, బొంబాయి.

5) రాయ బహదూర్ శరత్ చంద్ర రాయి, ఎం.ఎ.,బి.యల్., మానవ వ్యుత్పత్తి శాస్త్రజ్ఞులు, రాంచి.

6) రావు బహదూర్ డాక్టరు ఎస్. కృష్ణస్వామి అయ్యంగార్, ఎం. ఎ.,. ఆనరరీ పిహెచ్. డి., యఫ్. ఆర్. హెచ్. ఎస్., ఎం. అర్. ఎ. ఎస్., భారత చారిత్రక పత్రికా సంపాదకులు, మదరాసు.

7) డాక్టరు నరేంద్ర నాథ లా, ఎం.ఎ.,బి.యల్.,పి.ఆర్.ఎస్., పిహెచ్. డి., భారత చారిత్రక త్రైమాసిక పత్రికా సంపాదకులు, కలకత్తా.

8) ప్రాచ్య విద్యా మహార్ణవ శ్రీయుత నాగేంద్రనాథ వసు, విశ్వకోశ సంపాదకులు, కలకత్తా.

9) ప్రొఫెసరు కె. సి, చటర్జి, ఎం. ఎ , ప్రాచ్య పరిశోధక పత్రికా సంపాదకులు, కలకత్తా.

10) డాక్టరు ఆర్. ముఖర్జీ, ఎం. ఎ., పిహెచ్. డి., యు. పి. చారిత్రక పరిశోధక సంఘ పత్రికా సంపాదకులు, లక్నో.

11) సర్ సి పి. రామస్వామి అయ్యర్, కె. సి. ఐ. ఇ. కేరళ సంఘాధ్యక్షులు, తిరువేంద్రము.

12) పౌరాణిక సంఘాధ్యక్షులు, బెంగళూరు.

13) దివాకర గోస్వామి పండితులు, ఎం. ఎ., బి. ఎల్.,
కార్యదర్శి, కామరూప అనుసంధాన సమితి, గౌహాటీ.

14) గౌరవ కార్యదర్శి, అఖిలభారత జైన సంఘము,
మల్కాపూరు.

15) రిజిష్ట్రారు, ఆంధ్రవిశ్వ విద్యాలయము, వాల్తేరు.

16) కె. రాఘవాచార్యులు గారు, ఎం. ఎ., బి. ఎల్., గౌరవ
కార్యదర్శి, ఆంధ్రసాహిత్య పరిషత్తు, కాకినాడ.

17) న. జగన్నాథరావు గారు, బి. ఎ., బి. యల్.,
నర్సారావుపేట.

18) డాక్టరు విమల చరణ లా, ఎం. ఏ., బి. యల్.,
పిహెచ్. డి., యఫ్. ఆర్. హెచ్. యస్., భారతీయ
పరిశోధక సంఘాధ్యక్షులు, కలకత్తా.

19) ఈశ్వరదాసు గారు, ఎం.ఎ., ఎల్ ఎల్. బి., రిజిష్ట్రారు
పంజాబు విశ్వ విద్యాలయము, లాహారు.

20) ప్రాచ్య పరిశోధక పత్రికా సంపాదకులు, మదరాసు.

కలకత్తా నగరమునందలి (అప్పటి) సామ్రాజ్య గ్రంథా
లయాధ్యక్షులు (Librarian, Imperial Library) గా నుండిన

ఖాన్ బహదూరు కె. ఎం. అసాదుల్లా గారును, యేతద్గ్రంథాలయ పఠనమందిరాధ్యక్షులు (Superintendent, Reading Rooms) గనుండిన సురేంద్రనాథ కుమార్ గారును, వారి గ్రంథాలయము నందలి యమూల్య గ్రంథావళిని నాకు చదువుట కెరవిచ్చిరి. నా కితరవిషయములలో గూడ తగు రీతిని సలహాలను, సహాయమును జేసినందుకు, వీరిరువురకు నే నెంతయు కృతజ్ఞుండ. నా ప్రస్తుత పరిశోధనలకు వలయు గ్రంథావళిని బరిశీలించుటకును, గ్రంథముల నెరవిచ్చుటకును, నన్ను తమ గ్రంథాలయమున సభ్యునిగ జేర్చుకొనినందులకు, ఆంధ్ర విశ్వవిద్యాలయోపాధ్యక్షులయిన డాక్టరు వి.ఎస్. కృష్ణ, (బి.ఎ., కెంటాబ్., పిహెచ్. డి. విఎన్నా) గారికిని, యీసందర్భమున నాకు సహాయముచేసిన ఆంధ్ర విశ్వవిద్యాలయ గ్రంథాలయాధ్యక్షులకును, ప్రొఫెసరు సి. మహాదేవ, (ఎం. ఎ., డి. ఎస్సి., యఫ్. ఎ. ఎస్సి., ఎఫ్. ఎ. ఐ.,) గారికిని, శ్రీయుత కొండ్రేగుల అప్పారావు (బి. ఎ.) నాయుడు గారికిని నా కృతజ్ఞతా పూర్వక వందనములు. తమ గ్రంథాలయమునందలి యమూల్యగ్రంథ పఠన సౌకర్యము లొసగిన (విశాఖపట్టణ) ప్రాచీనవస్తు పరిశోధక శాఖాధ్యక్షుల వారికి గూడ నా హృదయ పూర్వక వందనములు.

ఈ గ్రంథ రచనమున కుపకరించిన వివిధ గ్రంథ రచయితలకెల్ల నా నమస్కృతులు.

నేటి గవరలలో సుమారు నలుబది యింటిపేర్లవారు కలరు. ఈ గృహనామాన్వయుల గూర్చిన చారిత్రిక విశేషాంశములఁ బ్రతి సంపుటమునను గృహనామోపాఖ్యాన మను సంజ్ఞం గడపటి యధ్యాయముగ బ్రికటింప నిశ్చయించితిని. ఈ

సంపుటమున మహావీరులుగ ప్రఖ్యాతిగాంచిన దాడి వారి చరిత్రను మాత్రము ప్రకటింప గలిగితిని. గ్రంథ బాహుళ్య కారణమున నింతకంటె హెచ్చు గృహనామముల గూర్చి యిందు వ్రాయ వీలు లేకపోయినది. రాబోవు సంపుటములలో సాధ్యమైనంత త్వరలో మిగిలిన గృహనామముల గూర్చి చర్చ జరిగింపబడును.

నా విమర్శ నాంశములలో గాని, ముద్రణమున గాని ప్రమాదము లుండవచ్చును. విజ్ఞు లిందలి గుణముల గ్రహించి, తప్పిదముల దమ సలహాలతో సూచించిన పునర్ముద్రణమున నట్టివి సాధ్యమైనంత వఱకు సవరింపబడును.

శక్తి వంచన లేకుండ వీలయినంత త్వరలో నీగ్రంథము నచ్చొత్తింపించినందులకు "శ్రీ రంగా పవర్ ప్రింటర్సు" ప్రొప్రయిటరు గారగు మహారాజశ్రీ పెంటపల్లి అప్పారావు నాయుడు గారికి గూడ నా ప్రత్యేక వందనములు.

విశాఖపట్నం,
10-2-1961.

పెదకంసెట్టి సీతారామయ్య,
గ్రంథకర్త.

గవరల ప్రాచీన చరిత్ర

ప్రథమ సంపుటము

మొదటి అధ్యాయము

-: ఉపోద్ఘాతము :-

పరిణామ సిద్ధాంతము ననుసరించ, మానవుని యాదిమ మూలపురుషులు, చతుర్థహిమ ప్రళయాంతమున, అనగా - సుమారిరువదియైదు వేల సంవత్సరముల క్రిందట, నుత్పన్నులైనట్లు, భూగర్భ శాస్త్రజ్ఞులు, ప్రాచీన శిలామయ జీవ శాస్త్రజ్ఞులు, మానవోత్పత్తి శాస్త్రజ్ఞులు, మున్నగువారల సిద్ధాంతములనుబట్టి తెలియుచున్నది.

స్వరయుక్త వ్యంజనోచ్చారణ (Articulate Speech) మున [1] కలవడుట, అగ్నిని కనిపెట్టుట, అగ్నియొక్క యుపయోగములఁ గనిపెట్టుట, ఆహార పదార్థములఁ బచనముఁ జేయుట, [2] సిగ్గు, దాంపత్య విధాన కర్తయగుట, పర్ణాదులచే

---

1. V. G. Childe : Man makes himself, (New York, 1957) Pp. 29-30, H. G. Wells: A Short History of the World, New York, 1946, Pp. 39.
2. V. G. Childe, Op. Cit, Pp. 46-7.

మర్మావయవముల మరుగుపరచుట, [3] పర్వతారణ్య ప్రాంతములలో ఘాతుకమృగముల నెదురొక్కని వానిని జంపుట, శిలామయ పరికర నిర్మాణము, లోహములఁ గనిపెట్టుట, వాటితో నాయుధములను, పనిముట్లను తయారుచేయుట [4] మున్నగు నెన్నియో పూర్వచారిత్రక యుగములనాటి నాగరిక దశలను ప్రవేశపెట్టుటకు మానవుడే యుత్తరవాది యయ్యెను.

క్రమేణ జనసంఖ్య వృద్ధియగుచుండెను. అచ్చటచ్చట కొండలలో నైసర్గికముగ తయారయిన గుహాలలోను, చెట్ల తొఱ్ఱలలోను, నివసించుచుండిన కొలది కుటుంబముల వారలొక చోట చిన్న సంఘములుగ నేర్పడసాగిరి. పర్ణశాలల నిర్మించి యందు నివసించుచుండిరి. ఇట్లెన్నియో వేల సంవత్సరములయిన పిమ్మట గ్రామనిర్మాణమునకుఁ బూనుకొనిరి. కొన్ని సాధు జంతువులఁ బెంచుట కలవడిరి.[5]. అడవులలో వేట కుపకరించు కుక్కలను స్వాధీనపరచుకొనిరి. [6] సముద్రతీరముల నున్నవారలు చేపలఁ బట్టుట కారంభించిరి.[7] అంతవరకు నాహారసేకర (Food Collection) ముతో సంతృప్తినందినను రాను రాను కుటుంబములు, గ్రామములు వృద్ధియగుటచే ప్రకృతి విధానముల ననుకరించి యాహారోత్పాదనము (Food Production) నకు వలయు శిలామయ

---

3. L. K. A. K. Iyer : Lectures on Ethnography, Calcutta, 1925, Pp. 96, 110-1; V. G. Childe, Op. Cit, Pp. 79; H. G. Wells, Op. Cit, Pp. 38.
4. V. G. Childe : Op. Cit, Pp. 54, 95-99.
5. Ibid, Pp. 67-8; H. G. Wells, Op. Cit. Pp. 35-6; A. L. Kreeber, Anthropology, London and Calcutta, Pp. 170.
6. A .L. Kroeber : Anthropology, London & Calcutta. Pp. 412
7. V. G. Childe: Op Cit, Pp. 54, 89

పరికరములను, తరువాత లోహపరికరములను తయారుచేసి, పండ్లు, కందమూలములు, ధాన్యాదులు మున్నగు వాని నభివృద్ధి చేయుటకు వ్యవసాయ వృత్తినిఁగూడ సృష్టించవలసి వచ్చినది.[8] సారవంతమైన ప్రదేశములలో నచ్చటి జనాళాకు సరిపడగా నింకను శేషించు నంతటి యాహార పదార్థములను పండించు చుండిరి నాణెములు లేని యా కాలమున నీ శేషించిన పదార్థములు, పశు-. పక్ష్యాదులే మానవుని సంపదగ నెంచఁబడుచుండెను. ఇట్టి శేష పదార్థములను నిలువ (Surplus Food Storage) చేయనారంభించిరి. కొన్ని ప్రదేశములలో కొన్ని పదార్థములు మితమగుటకాని, పూర్తిగ లేకపోవుటకాని సంభవించుచుండెను, అట్టి ప్రదేశములకు వలయు పదార్థములు పరివర్తనము (Barter and Exchange) నకె కొనిపోఁబడు చుండెడివి. ఇదియే యిటీవలి కాలపు వాణిజ్య వృత్తికి ప్రథమ సోపానమైనది. ఇట్లు ముఖ్యమైనట్టియు, మానవ నాగరిక సూచకములయినట్టియు, కృషి, వాణిజ్యములను రెండు ప్రధానవృత్తు లేర్పడినవి.[9] ఈ వృత్తుల కలవడినవారలు క్రమేణ కృషికులు (Agriculturists,) వణిజులు (Traders) నను రెండు ప్రత్యేకగణములుగ నేర్పడిరి. ఇందు వణిజులు తమ వ్యవహార నిర్వహణ సౌకర్యార్థ మెన్నియో రూపాంతరముల నందిన లిపి కల్పనములకు సృష్టికర్తలయిరి.[10] కాని కాలక్రమమున మానవ సంఘమున నింకను గొప్ప సంస్కరణములు రానుండెను.

కొన్ని గ్రామముల ప్రాధాన్యమునుఁ బట్టి, జనాభాయొక్క వృద్ధితోఁ బాటు గృహముల సంఖ్యయు విశేషముగ వృద్ధికాగా,

---

8. H. G. Wells: Op, Cit, Pp. 40-2; A, L. Kroeber, Op. Cit, Pp. 184-6; V. G. Childe : Op. Cit, Pp. 57-8.
9. V. G. Childe : Op. Cit. Pp. 35. 54, 74, 87, 92.
10. V. G. Childe : Op. Cit, Pp. 123.

నట్టి గ్రామములే యాదిమ నగర రాజ్యము (City states) లయినవి. ఈ నగర రాజ్యముల కాధిపత్యము వహింప నప్పటి కుండిన గ్రామాధిపతులనుండి కాని, జన సామాన్యమునుండికాని, మేధావులు, యోగ్యులు, బలీయులుగనుండిన వ్యక్తులను పురోహిత-రాజన్యులుగ నెన్నుకొనుచుండిరి. వీరికి మంత్ర-తంత్రాదిశక్తి యుండెనను దృఢవిశ్వాసము జనసామాన్యముయొక్క మనములలో నాటుకొని యుండెను. కొన్ని ప్రదేశములలో పురోహిత-రాజన్య (Priest-Kings) వృత్తులోకే వ్యక్తియందుంచుటకు బదులుగా పౌరోహిత్య (Priest-hood) మున కొక వ్యక్తిని, రాచరికము (Kingship) నకు వేరొక వ్యక్తిని, నియోగించు చుండిరి. కొంత కాలమున కీ వృత్తులనేక ప్రదేశములలో వంశ పారంపర్యము లయినవి. క్రమేణ రాచరిక మేదేని యొక నగరమునకే కాక పరిసరప్రాంత గ్రామాదులకుఁగూడ వర్తించు చుండెను; యిట్టి రాజ్యాంగ విధానము ఈజిప్టు దేశమున మొదటి నుండియు నుండెను.[11] ఇట్లు రాజ్యములను స్థాపించి, నాగరికతను క్రమేణ పెంపొందించుటకు వలయు ననేక గృహోపకరణములు, యుద్ధ వ్యవస్థాయ పరికరములు, బట్టలు నేయుట, వర్తక-వ్యాపారాదుల నభివృద్ధిచేయుట, మున్నగు ననేక విద్యలఁ గనిపెట్టి, విశాలములయిన సామ్రాజ్యములను స్థాపించిన ప్రాచీన దేశములలో భారతదేశ మొకటి.

ధర్మార్థ కామ మోక్షముల నొనఁగఁ గలిగినట్టి యీ దేశ మునకుఁ జెందిన ప్రత్యేక వింత సమస్య యొకటికలదు. అయ్యది సాంఘిక సమస్య. భారతీయులఁబోలిన సాంఘిక పరిస్థితులు కల మతము కాని దేశముకాని వేరొండు కానరాదు. ఇందలి

---

11 Ibid, Pp. 84,86, 90, 109, 124-7, 133-4.

మతములు, జాతులు, కులములు లేక వంశములు, శాఖలు, మున్నగు వానినిఁగూర్చి పరిశోధకులు శ్రద్ధతో పనిచేయుచుండుట సంతోష దాయకమగు విషయము. జాతీయాభ్యున్నతి కాయా జాతుల ప్రాచీన చరిత్ర లెంతేని యవశ్యకములు. సుప్రసిద్ధ మ్యాక్సుముల్లరు పండితుఁడు: "ఏ జాతీయులకయినను వారి ప్రాచీన చరిత్రను, వాఙ్మయమును, తెలిసికొన నాసక్తి లేనిచో, వారి జాతి యొక్క మూలాధారమునే పోఁగొట్టుకొనెదరు. జర్మనీ దేశీయులు తమ రాజకీయ దురవస్థ విశేషముగ నిమ్నత నందియున్నప్పుడు, వారి ప్రాచీన వాఙ్మయమును పరిశీలించి, దాని నుండియే వారి భావిశ్రేయస్సునకు వలయునపేక్షనుఁ బడయఁ గలిగిరి." అను నభిప్రాయము నిచ్చియుండెను. కాన జాతీయాభ్యుదయమునకు జాతీయ చరిత్ర మిక్కిలి యవశ్యకము.

ఈ దేశమున ననేకవేల సంవత్సరముల నుంచి నివసించి యున్న నిగ్రిటో, ఆదిమ-ఆస్ట్రాలాయిడ్, మంగోలియన్, అను ప్రాథమిక తెగల ప్రజలను, యిటీవలి యుగములలో నీదేశమునకు వలస వచ్చినవారు జయించి, వారిని బానిసలుగఁజేసిరి. బానిసత్వమునకు సమ్మతించనివారు అడవులకును, కొండలకును తరిమివేయఁబడిరి; వీరి సంతతివారలే-ప్రస్తుతపు జువాంగులు, సంతాలులు, సవరలు, కోయలు, కోదులు, తోడాలు, ఖాండ్లు, గోండ్లు, కల్లర్లు, లంబాడీలు, ఎఱుకలు, ఏనాదులు, బుడబుడక్కలు మున్నగు ననాగరిక తెగలుగనున్నారు. వీరికిఁ బిమ్మట, ఆర్యేతర మధ్యధరా సముద్రతీరవాసుల సమ్మిశ్రితమువలన నేర్పడిన సుమేరియనులలో నొక ప్రధాన శాఖగ నుండిన ద్రావిడులు కొందరు క్రీట్ ద్వీపవాసులతో మిశ్రితులయి, రెండు శాఖలుగ నేర్పడి, యొక శాఖవారలు, సముద్రయానమునఁ గావించి సింధు-పంజాబు

దేశభాగమును చేరిరి. [12] మరియొక శాఖవారలు ప్రాయశః పామిర్సు కనుమల ద్వారా పంజాబుదేశమునందలి యుత్తర భాగమును చేరుకొనిరి; [13] వీరలు భారతదేశమును చేరుటకు పూర్వమే యొక ఆర్యభాషా విశేషమునఁగూడ ప్రవేశమునందియుండిరి.[14] ద్రావిడులలోఁ గొందరు హిందూ దేశమునకు పశ్చిమోత్తరమున నున్న ఖైబరు-బొలాన్ కనుమలద్వారా వచ్చి, బలూచి స్థాన పూర్వభాగమునను, సింధు దేశమునను, స్థిరపడినట్లును, వారి వంశీయులే నేడు ద్రావిడ భాషా కుటుంబమునకుఁ జెందిన బ్రాహుయీ భాషను మాటాడు వారనియు, సర్ జార్జి గ్రియర్సన్, మున్నగు భాషా పరిశోధకుల యభిప్రాయము. [15] ఎట్లయిన, నీ యార్యేతరులు-మధ్యధరా సముద్రతీరవాసులు, ప్రాచీన కాలమున, ఆసియా ఖండమున ననేక ప్రదేశములలోను, బహుశః ఈజిప్టు దేశమునను, ఆదిమ నాగరికతకు వలయునెన్నియో సంస్థలను వివిధ యుగములలో స్థాపించిరనుటకు గృహనిర్మాణము, పుర-దుర్గ నిర్మాణము, ఆభరణములు, ముద్రలు, విగ్రహాదులు, చిత్ర లిపి, మున్నగు వానిలో ననేక సాదృశ్య పరిమాణములు కలవు. సింధునదీ తట పరిసర ప్రాంతములలో కొన్ని పురాతన పట్టణములు శిథిలావస్థలో భూగర్భమునఁ గనిపెట్టఁబడినవి. అందు సింధు-పంజాబు దేశములలోఁ గానవచ్చిన "మొహెం జొదారో" "హరప్పా" యనునవి ముఖ్యములు. ఇవి క్రీ. పూ. 3,250

---

12. R. K. Mookerji : Hindu Civilisation, Part I, Bombay, 1957, Pp. 47-49; A. C. Haddon : The Races of Man, Cambridge, 1929, Pp. 109
13. R. K. Mookerji : Op. Cit, Pp. 49, 57.
14. Ibid, Pp. 49; N. N. Ghose: Indo-Aryan Literature and Culture (Origins), Calcutta, 1934, Pp. 246-7.
15. R K Mookerji : Op. Cit, Pp. 48, 61.

సంవత్సరముల నాటి నాగరిక విశేషముల వెల్లడిఁజేయుచున్నవి. ఈ పట్టణములు పూర్వోక్త ద్రావిడుల నివాస స్థలములు.[16] ఈ నాగరికత ఆర్యులరాక వరకు అవిచ్ఛిన్నముగ నభివృద్ధిఁ గాంచి యుండెను. ఆర్యాగమనము క్రీ. పూ. 20-వ శతాబ్దమున సంభవించి యుండెనని పరిశోధకుల యభిప్రాయము: కొందరీ రాక క్రీ. పూ. 15-వ లేక 16-వ శతాబ్దమున జరిగి యుండవలె నని యభిప్రాయ పడుచున్నారు.

ఆర్యాగమనానంతరమున, ఆర్యులకును, ఆర్యేతరులకును జరిగిన యుద్ధములనుఁగూర్చి శ్రీయుత మాచేమండ రామారావు గారు, తమ "భారతీయ విద్యాచరిత్రము" న (పు 3-4) నిట్లు సంగ్రహపరచి వ్రాసియున్నారు :

"తమ యాదిమనివాస స్థానములనువీడిన యార్యులు కేవల కుటుంబరులై దేశముల ద్రిమ్మరుచు బాహుబలముచే నచ్చటి వారల దరిమి వారి దేశమునందు వసించుచుండిరి. ఎచ్చట నైనను సస్యశ్యామలమును, సుభిక్షమును నగు దేశము గన్పడినచో నీయాగంతుకులలోఁగొందరచ్చట స్థిరపడుచుండిరి. మిగిలినవారలు యథాపూర్వముగ శస్త్రోపజీవులై దేశాంతరములకేగుచుండిరి. ఇట్టివారిలో నొక శాఖ ప్రకృత పర్షియా దేశమునకు వలసవచ్చి యచ్చట స్థిరవడినది. కొంతకాలము నకు బిమ్మట దీనినుండి యొక యుపశాఖ బయల్వెడలి భారత దేశమునకు బశ్చిమోత్తరమునన్నున్న బర్వతపంక్తుల నతిక్రమించి పంజాబున ప్రవేశించినది.....సింధునది తీరమున కేతెంచిన కొంతకాలమువరకు నీ యార్యులు సుఖమనుదాని

16. Ibid, Pp. 33-4.

నెరుంగక నంతకు బూర్వమే యచ్చట బ్రబలులుగ నుండిన దేశీయులతో నిరంతరమును బోరుచుండిరి. అందువలన వారలు దమ బలశౌర్యములను బెంపొందించుకొని మహా శూరులుగ బ్ర ఖ్యా తి నందియుండిరి. వేదములనుండి యా కాలమున ఋషులు సహితము ఖడ్గమును, గలమునుగూడ నద్వితీయ సామర్థ్యముతో నుపయోగించుచు, నొకవంక వేదమంత్రములను, మరియొకవంక శ త్రు బ ల ము ల దెగటార్చుచు, నిర్మించుచు, జయించిన భూభాగముల సేద్యము జేయుచు, జీవించుచుండిరని తెలియుచున్నది. కొలది కాలమునకే యార్యుల యదృష్టము బయల్వడ వారి దాడి కోర్వజాలక దేశీయులు పలాయితులు కాజొచ్చిరి. దానఁజేసి యీ యాగంతుకులకు సస్య శ్యామలమును, సువిస్తృతమును నగు నొక భూభాగము లభ్యమయ్యెను."

ఆర్యులచే నోడింపఁబడిన ద్రావిడులు వింధ్య పర్వతములకు దక్షిణమున నుండు దేశమునకు వచ్చిరి. అంతకు పూర్వమే కొందరు, ద్రావిడులు గంగా మైదానమునకు వలస యాత్రఁ గావించి యచ్చట స్థిరనివాసులైరి. [17] జనకునివంటి రాజఋషులీ శాఖకుఁ జెందినవారలే. వీరుకూడ తమ యాదిమ మూల పురుషులచేఁ గనిపెట్టఁబడిన నాగరికవిధానమును గంగా మైదాన (Gangetic Plains) ప్రాంతములలో విశేషముగ పెంపొందించిరి, నాగరికతాభివృద్ధి యొకవంక జరుగుచుండ, వేరొకవంక, వలస యాత్రికులలో స్త్రీల సంఖ్య అత్యల్పమగుటచే వీరలు స్వదేశీయులయిన యనార్య స్త్రీలతోను, వీలయినంతవరకు,

17. N. K. Dutt : The Aryanisation of India, Calcutta, 1925, Pp. 69-71.

వైదికార్య స్త్రీలతోను, సంపర్కము కలుగఁ జేసికొనుచు రాగా, రక్త సంకీర్ణముతోఁ బాటు, భాషాసంకీర్ణము కూడ కలిగినది. రాను రాను వృత్తుల సంఖ్యయు హెచ్చుచు వచ్చినది. కొండలకు, అరణ్యములకు, పలాయితులై పోగా మిగిలిన యనార్యులు, ముఖ్యముగా బానిసలయిరి.[18] ఇట్లు ఆర్య-ఆర్యేతర-సాంఘిక-మత-భాషా-పరివర్తన మారంభించినది.

ఇది యిట్లుండ, "వైదికినుండి వేఱుపడిన లౌకికి క్రమముగ నియమ హీనమగుచుండుట కనిపెట్టి కాశ్యప శాకల్య శాకటాయనాదిమును లాయా కాలములందు దానిని యథోచితముగా సంస్కరించుచు వచ్చినట్లుగాఁ బాణినీయములోని వారి ప్రశంస వల్లనే తెలియుచున్నది. ఆ వ్యాకరణము లసమగ్రము లగుటచేతనో మఱెందు చేతనో లౌకికి స్వేచ్ఛగా విజృంభించుటయు వికృతి శబ్దజాలము మఱొక భాషగా మాఱుచుండుటయు, జూచి తరువాత నార్య భాషను జక్కగా శాసింపఁ బాణిన్యాచార్యులు పూనుకొని రనుట విదితము. తరువాత వారి ననుసరించి వరరుచియు (కాత్యాయనుఁడు) పతంజలియు భాషను మిక్కిలి కట్టుదిట్టము చేసిరి. అట్లు శబ్దశాస్త్రక్రమము ననుసరించి సంస్కారము నొందుచు వచ్చిన యార్య భాష సంస్కృత సంజ్ఞను, దాని వికృత శబ్దజాలము ప్రాకృత నామమును జెందినవి."

(M. Suryanarayana Sastri: History of Sanskrit Literature, Madras. 1933. Pp. 50-1)

జాత్యుత్పత్తి సందర్భమున శ్రీయుత మారేమండ రామారావుగారు, తమ భారతీయ విద్యా చరిత్రము (పు. 37-39) నన్నేమి చెప్పిరో చూతము:

---

18. N. K. Dutt: Origin and Growth of Caste in India Calcutta, 1931, Pp. 101.

"ప్రాచీనార్యులు సప్తసింధు నదీతీరమునం దుండునపుడు వారిలో సాంఘిక విభాగములు లేకుండినవి. క్రమముగ నార్యభూమియు, దన్మతమునుగూడ నభివృద్ధి నందినవి..... జనులు తమ ప్రకృతుల ననుసరించియు, దమ యభ్యాత ననుసరించియు నీప్రత్యేక కార్యములందు ప్రవర్తించుచుండిరి. ఇటుల వీరు నెరపు కర్మలు వేరుగ నుండినవి. ఈ గుణకర్మల పైననే వర్ణవిభజన మేర్పడినది. అయిన నీకర్మవిభాగములు చాలకాలము వరకును వృత్తి విభాగములుగనే యుండినవి. వానిమూలమున సాంఘిక విభాగము లేర్పడి యుండలేదు. ఈ కర్మలను బరిగ్రహించునెడ జన్మ మేవిధమగు యోగ్యతా నభ్యాతలనుదెచ్చి పెట్టియుండలేదు. జనకుడు, జాబాలి మున్నగు క్షత్రియులు బ్రహ్మజ్ఞాన సంపన్నులుగ నుండిరి. క్షత్రియకుల సంజాతుడగు విశ్వామిత్రుడు మహర్షియయ్యెను. శీలము, మనస్సంయమము, వైదుష్యమునను నవియే యుత్తమవర్ణులకు గావలసిన లక్షణములు. ఆధునికులుగూడ ప్రతివాని ప్రకృతియు నాతని జన్మ సమయమునసే స్థిరపరుపబడునని, పిమ్మట నాతడు స్వయంకృషి మూలమునను, ఇతరులు, వాతావరణము నొసంగు శిక్షణ మూలమునను దనకు ప్రకృతి సిద్ధములగు లక్షణములనే యభివృద్ధిపదచుకొనునని నిరూపించియున్నారు ..... మనస్సంయమమును, అధ్యాత్మిక చింతనమును సహజ గుణములుగ నుండువారలెల్ల నగ్రవర్ణమున కర్తలుగ నుండిరి. దేహబలమును, ధైర్యసాహసములును సహజముగ నుండిన వారెల్ల క్షత్రియులుగ నెంచబడిరి. ఇట్టిచో నెల్లడును దమ యిచ్ఛా ప్రకృతుల ననుసరించి ప్రత్యేక వృత్తుల ననుసరించు చుండిరి. కొంతకాలమునకు పారంపర్యముగ దండ్రినుండి కొడుకులకు సంక్రమించుటచే నీవృత్తులు ప్రత్యేకతనందినవి.

క్రమముగ నీవృత్తి విభాగము లనుల్లంఘనీయములగు సాంఘిక విభాగములుగ బరిణమించినవి. ప్రతివర్ణము నా రోజులలో సాంఘిక జీవితమునందలి యొక్కొక్క యంశమును కాన ప్రతి వ్యక్తి యు నత్యవసరమగు పాంఘికాంగముగ నుండెను."

(1) ప్రకృతిలోఁ గానవచ్చెడి విచిత్రములయిన గ్రహములను, పంచభూతములు, మున్నగు వానికి దేవత్వము నొసంగి, యట్టి దేవతలైన యింద్రి, వరుణ, అగ్ని, మిత్ర, ఆదిత్యాది దేవతలఁ బూజించుచుండెడి వైదికార్యులే, యిటీవలి కాలపు న్యాయ, మీమాంస, సాంఖ్య, యోగ, భక్తి, వేదాంతాద్యనేక ముక్తిబోధకములగు శాస్త్రముల నుత్పన్నముచేసిరా; లేక

(2) వైదికార్యులితర నాగరికులతో సంపర్కము కలుగఁజేసికొని, వారి మత సంస్థలు, తత్వ శాస్త్ర విధానములు, మున్నగు వానిని, వారు (ఆర్యులు) గంగా-యమునా మైదానము నాక్రమించిన పిమ్మట, ఆ శ్యేతరులనుండి యొండొరుల భాష, మతము, సాంఘికాచార వ్యవహారములఁ బరివర్తనముచేసిరా, యను విషయములు చాలకాలమునుండి పరిశోధకుల మనములఁ గలత పెట్టుచున్నవి. ఇందు రెండవ యూహయే సమంజస మయినదని కొందరి యభిప్రాయము. అందు రాయి బహదూర్ రామప్రసాద చాంద, నరేంద్ర నాథఘోషు పండితులచే నుత్పాదితములయిన యూహలే చాలవరకు సంభావ్యత నందినవిగ నెంచవచ్చును. రామప్రసాద చాందగారి దిగువ సిద్ధాంతము నుపపాదించి యుండిరి:

హరప్పా, మొహెంజొదరొ, యను స్థలములయొద్ద కనిపెట్టఁబడిన భూగర్భ స్థిత పూర్వచారిత్రిక యుగ నగర నిర్మాతలు ఋగ్వేదికార్యులయి యుండిరనుట కింతవరకు నెట్టి సూచనయుఁ గాన వచ్చుటలేదు.[19] ఎట్లయిన నీ నగర నిర్మాతల నాగరికత వైదికేతరముగ గోచరించుచున్నది.[20] ఋగ్వేదికార్యు లీ దేశమునకుఁ బశ్చిమోత్తర దిశనున్న ప్రాంతములనుండి వలస వచ్చిరి: అందుచే వీరికి సముద్ర పరిచయము లేకపోయినను, ఋగ్వేదమున యదు-తుర్వశులు సముద్రయానమున వచ్చినవారుగఁ జెప్పఁబడి యుండుటచే, ఆర్యులు, సముద్రమును గురించి దొరకిన యీ నూతనాంశమును, పూర్వోక్త నగర నిర్మాతలనుండియే గ్రహించి యుందురు.[21] ఆర్యాగమనమునకుఁ బూర్వమే సింధునదీతీర ప్రాంతములలో మహోన్నత నాగరికతను నెలకొలిపిన "పణి" సంజ్ఞంబరగిన నొక ప్రాచీన వర్తక శ్రేణివార లుండిరనియు,[22] యితర జనసామాన్యముతోఁ బాటు, యదు, పురు, తుర్వశ, అను, ద్రుహ్య, సిమ్యు, యక్షు, మత్స్య, పక్థ, భలాన, అలిన, శివ, వైకర్ణ, అజస్, శిగ్రు, మున్నగు రాజవంశములవారీ నాగరికులకు రాజులుగ నుండిరనియు,[23] భృగు, విశ్వామిత్రాదులు వీరల పురోహితులుగ నుండిరనియు,[24] యీ నాగరికత కొంత క్షీణదశకు వచ్చిన

19-21. R. P. Chanda : The Indus Valley in the Vedic Period, No: 31 of the Memoirs of the Archaeological Survey of India, Calcutta, 1926, Pp. 2, 3.

22. Ibid, Pp. 4.

23. R. P. Chanda : Survival of the Prehistoric Civilisation of the IndusValley, (No: 41 of toeMemoirs of the Archaeological Survey of India, Calcutta, 1929, Pp. 3,25

24. Ibid, Pp, 6.

కాలము నాటికార్యులీ దేశముపై దండెత్తివచ్చి, యీ దేశీయుల నోడించిరనియు, దీని ఫలితముగ సంభవించిన ఆర్య-ఆర్యేతర నాగరికతా సమ్మిశితమునసే నేటి హైందవ నాగరికత యుత్పన్నమయినదనియు, [25] వైదిక వాఙ్మయమునుఁ బట్టి తెలియనగుచున్నది. పై నుదహరించిన యుద్ధమే ఋగ్వేదమున "దాశరాజ్ఞయుద్ధ" మని ప్రసిద్ధిఁగాంచినది. ఈ యుద్ధము జరిగిన కొన్ని శతాబ్దములు గతించిన పిమ్మట ఋగ్వేదము, తక్కిన వేదములు, బ్రాహ్మణములు, మున్నగునవి రచింపఁబడినవి. అప్పటికి, ఆర్యులు, పూర్వోక్త రాజన్యాదులు, అన్యోన్యముగ సఖ్యపడుట తటస్థించెను. [26] అయిన "నధ్యయనాధ్యాపన వ్యవహారమునఁ గంఠస్థముగ రక్షింపఁబడుచు" వచ్చిన నీ వేదము నండలి కొన్ని ఋక్కులలోని "అయజ్వ", "అవ్రత", "అనిందిత్ర", యిత్యాది విశేషణములనుబట్టి, ఆర్యులవలె, యజ్ఞములఁ జేయకయు, ఆర్యవ్రతాదుల ననుష్ఠించకయు, ఇందుగ్రనిఁ బూజింపకయు, నుండెడివారలు వ్రాత్యులనఁబరగిరి. [27] ఆర్యులలో వేదోక్త కర్మల నాచరింపని వారలేకాక, ఆర్యేతరులు (సహజముగ వేదోక్త కర్మల నాచరింపకుండుటచే) వ్రాత్య సంజ్ఞం బరగుచుండిరి. దేశదిగ్మ్మరులై, ప్రకృత్యారాధనము జేయుచుండిన ఆర్యులకును, పట్టణములలో స్థిరనివాసులయి, నాగరిక జీవితము నెరపుచు, మనస్సంయమము, ధ్యానయోగము, తాత్విక విచారము, మున్నగు సంస్థలలో నిమగ్నులయి యుండిన

---

25. Ibid, Pp. 1-3, 13
26. Ibid, Pp. 8.
27. Ibid, Pp. 13,30 Also vide Pandit M. Suryanarayana Sastri : History of Sanskrit Literature, Madras, 1933 Pp. 1, 140.

రాజన్య—పణ్యాది సింధునదీతీర వాసులకును, 28 మొదటి నుండియు తమ తమ మానసిక ప్రవృత్తిలో నెంతేని భేదముండెను. 29 ఈ మత భేదములే భావికాలపు జాతి విధ్వంసమునకు మూలకారణములయినవి. 30 ఆర్యేతరులు దాశరాజ్ఞ యుద్ధమున నోడిన నాటనుండి, వీర నాగరికత క్రమేణ క్షీణదశకు వచ్చుచు, ఋగ్వేద రచనా కాలము నందలి యపర భాగము నాటికి ఆర్యేతరుల వంశీయులు తమ మతమున విశ్వాసమునఁ గోల్పోయి, వైదిక ఋషుల యాచారముల ప్రకారము ఆర్యదేవతలకు బలులనొసంగి, వైదిక మంత్ర ప్రయోగమునఁ దము మానవ-మానవేతర శత్రువుల బారినుండి తప్పింప వైదిక ఋషులనుఁ గోరుచుండిరి. 31 మరియు, వీరిలో వాడుకలో నుండిన పురుషమేధ అను మరణాది క్రూరాచారములు వైదిక ఋషుల కెంతేని గర్హణీయములుగ నుండెను. 32 ఆర్యశాఖల వారెన్నియో యితర ప్రదేశములకు వలసపోయి యచ్చటి రాజ్యములను స్వాధీనపరచుకొనిరి. కాని వారలీ దేశమున స్థాపించిన జాతి విధానమువంటి సాంఘిక కట్టుబాటును మరియే దేశమునను అమలుపఱచి యుండలేదు. దీనికి మూలకారణము: బ్రాహ్మణులకును, రాజన్యులకును మొదటినుండియు నుండిన మత భేదములే. 33

---

28. R. P. Chanda : Survival of the Pre-historic Civilisation of the Indus Valley Calcutta, 1929, Pp, 30.
29. Ibid, Pp. 13.
30. Ibid. Pp. 8-9.
31. Ibid, Pp. 25.
32. Ibid, Pp. 14, 18, 19, 24.
33. Ibid. Pp 8-9, 13.

శ్రీయుత నాగేంద్రనాథ ఘోషు గారి సిద్ధాంతము నీదిగువ సంగ్రహ పరచడమయినది:

హైందవార్య చరిత్ర ప్రారంభకాలమునాటి కీ దేశమున పరస్పర సంబంధములేని రెండునాగరిక తెగలవారుండిరి. వీరికి వైదికార్య పార్శ్వ-వ్రాత్యులను సంజ్ఞల నిడవచ్చును. ఈయుభయ నాగరిక తెగలవారి సమ్మిళితమున ప్రస్తుతపు వర్ణాశ్రమ ధర్మసంస్థయు, యేతన్మూలమున నేటి హైందవసంఘ, మతము లుత్పన్నములైనవి. ఇందు వైదికార్య నాగరికత మొదట దేశదిగ్మారి దశలో ప్రారంభమయినది. ఈ దశను వైదిక-ఆర్యులు, తమ జ్ఞాతులయిన అవెస్తా-భాషా-వాచకులతోఁబాటు, ఐరేనియన్ పీఠభూమియందు నివసించు కాలము నాటికే విడిచిపెట్టినట్లున్నది. దీనికిపూర్వమీ ఆర్యజాతులవా రేదియో యొక తురుష్క-స్థాన నదీతీర కృషికుల నుండి వ్యవసాయ వృత్తిని నేర్చుకొనినట్లు కానవచ్చుచున్నది. వైదిక, అవెస్తికార్యుల దేవతలందరును ప్రకృతి సిద్ధములయిన వారలు కారు: మరియు శ్రౌత వాఙ్మయమునుఁబట్టి చూడ, వైదికార్యులు చేయుచుండిన కృషి - వాణిజ్యము లంతగా పేరెన్నికఁ గాంచినవిగఁ గానరామింజేసి, యీ వృత్తులను వీరు పంజాబు దేశమునసే నేర్చుకొనియుందురు. ఇట్లు వీరు దేశాటన-కృషి-సంయుత నాగరికతనుఁ జాలవరకు నభివృద్ధిపరచి వైత్యక యాజమాన్యమున జీవించుచుండిరి. కాని, వారి కింకను సర్వాంతర్యామియైన భగవంతుడుఁ దొక్కఁడే కలడను విషయమును తర్కించుటకు వలయు నవకాశములు కాని, తీరికకాని సమకూర కుండెను. [34].

---

34. J. A R. S., II, October 1934. (Gauhati), Pp. 68-70.

"పరమేశ్వర సంకల్ప సిద్ధమైన పంచ మహాభూత సృష్టిలో దృశ్యములును జ్ఞేయములును జేతనాచేతన రూపములు నయిన యుత్తమ పదార్థములన్నియుఁ గార్యకారణా భేదభావమునఁ దత్తద్ధర్మాను గుణముగా ఋగ్వేదమున వర్ణింపబడినవి. అట్టి దేవతల రూపములు తఱుచుగాఁ బురుష విధములుగానే కల్పింపఁబడినవి. అనఁగా మానవ పురుషులకువలె నా దేవతలకును గరచరణాద్యవయవములు నామధేయములు వాహనాద్యుపకరణములు గమనాగమన శ్రవణదర్శన భాషణాది కృత్యములు నారోపింపఁ బడినవి. కొన్ని యచేతనములకు సకలచేతన ధర్మములు కల్పింపఁ బడకపోయినను మహత్వ బోధకములగు కొన్ని గుణములు వాని కారోపింపఁబడినవి. సామాన్యముగా దేవతా వర్ణనములు రూప కోప మోత్ప్రేక్షా స్వభావోక్తి తద్గుణాద్యలంకారములలో నొక దానికి గుటియై కనవచ్చును." 35

వీరలింకను దేశదిగ్విమ్మరి దళనుఁ బూర్తిగ వీడకపోవుటచే సంపద, సంతాన బాహుళ్యము మున్నగు సంస్థల నభివృద్ధి పరచుటకు యితర నాగరికుల మాతృదేవతలవంటి దేవతల సృష్టింపకుండిరి; మరియు యోని–లింగపూజలు వీరి కత్యంత గర్హణీయములుగ నుండెను. అనవరతము దేశాటనమున కలవడిన వీరు యాదృచ్ఛి కావకాశములఁబట్టి తమ మనో ప్రివృత్తుల నుపయోగపరచి కాలోచితముగ నృపతులగుటకు వలయు దేహదారుఢ్యము, యోగ్యతయుఁ గలిగియుండిరి. 36.

---

35. M. Suryanarayana Sastri : History of Sanskrit Literature, Vol : I, Waltair, 1933, Pp. 101.

36. J. A. R. S., II, October 1934, (Gauhati), Pp. 70.

వైదికార్య నాగరికతకుఁ బ్రతికూలమైన నదీ మాతృకమైన నాగరికత యొకటి వ్రాత్యప్రాగ్దిశ నుండెను. ఈ నాగరికత వైదికార్య నాగరికత కంటె శ్రేష్ఠతర మయినదిగ నుండెను. సారవంతమయిన నదీతీర ప్రదేశములలో మానవులు శ్రేష్ఠమయిన వ్యవసాయదారు లగుట మొదటి యంశము. వీరు భూమి సాగు చేయుటలో వీరికి సహజముగ వృక్షశాస్త్ర విజ్ఞానము, ప్రకృతి మార్గముల ననుకరించి పశుసంతాన మభివృద్ధిచేయు విధానములఁ గనిపెట్టుట, భూసార, నిస్సారాది విషయములఁ గనిపెట్టుట, పశు-ధాన్యాదుల శేషమును బదిలపఱచుట, నీటి పారుదలను కృషికి వలయు విధమున మార్చుటకు, గట్లువేయుట, ఆనకట్లు కట్టుట, వర్షపాతము-ఋతువులు, మున్నగునవి తెలిసికొనుటకు వలయు జ్యోతిశాస్త్ర ప్రాథమిక విద్య, యిత్యాద్యనేక విషయములలోఁ దమ సమర్థతను పెంపొందించుచుండిరి. కృషి మూలమున వారికి లభ్యమయిన పదార్థములలో వారికి సరిపడగా మిగిలినవి నిలువచేసి వర్తక వ్యాపారాదులఁ జేయుచుండిరి. కృషి-వాణిజ్య కృత్యములలో నిమగ్నులుకాని తీఱిక సమయములలో నధ్యాత్మిక చింతనము చేయసాగిరి. సృష్టి విధానమును గమనించి, గర్భోత్పత్తి, సంతాన బాహుళ్యము, మర్మావయవ నిర్మాణమున సృష్టికర్తయొక్క-మహానైపుణ్యమున కచ్చెరువంది, యేతన్మహా ద్యుపకరణములను శిలామయ రూపమున (యోని-లింగముల) నారాధించుట కారంభించి, వివిధ మాతృదేవతా నామముల స్త్రీ చిహ్నమగు యోనికిని, శివరుద్ర-ఈశాన నామములఁ బురుష చిహ్నమగు లింగమునకును నిచ్చిరి. క్రమేణ యిట్టి దేవతలకు నిర్మలత్వము, సర్వాంతర్యామిత్వము, ఆది - మధ్య - అంత - రహితత్వము, సర్వశక్తిత్వము, సర్వజ్ఞత్వము, చైతన్యము యొక్క సూక్ష్మత్వము,

మున్నగు మానవాతీత శక్తుల నారోపించిరి. అందుచే వీరి దేవతలు దేశదిగ్మ్మారుల సూర్య-చంద్రాదుల కంటె మహత్తరులయిరి. ఈ నదీ తీర నగరముల జనసంఖ్య విశేషముగ వృద్ధియగుచుండెను. ఇందలి రాజుల యేలుబడిలోనికి నగరములే కాక పరిసర ప్రాంతములలో వారి స్వాధీనమున ననేక పట్టణములు గ్రామాదులు సస్యాదులు వచ్చియుండెను. ఈ రాజ్యములు విరివి యగుచు రాగా కాలక్రమమున సామాజ్యములు కూడ స్థాపింపఁబడినవి. నాటినుండి పూర్వోక్త దేవతలయొక్క శక్తులను సామ్రాట్టునకుఁ గూడ నారోపింపసాగిరి. మాతృదేవతారాధనతోఁ బాటు గృహమున కాధిపత్యముకూడ స్త్రీలకు లభించినది. కాని కాలక్రమమున నీ నదీతీరవాసులు పురుషదేవతలకే ప్రాధాన్యము నిచ్చియుండిరి. ఇది యంతయు జరిగిన పిమ్మట కొంతకాలమునకు తాత్విక విచారము విశేషముగ నభివృద్ధి కాగా, యోగ, సాంఖ్య, వేదాంతాద్యనేక తత్వశాస్త్రములు రచింపఁబడినవి, ఇట్లు, సాంఖ్యమున సర్వ శక్తిమంతుఁడగు భగవంతునికి "పురుషు" డనియు, భగవంతుని దైవకార్యనిర్వహణ కర్తకు "ప్రకృతి" యనియు నామములనిడిరి, జనసామాన్యము కృషివాణిజ్యములలో నిమగ్నులైయుండ, రాజన్యులు మనస్సంయమము, తాత్విక విచారము, అధ్యాత్మిక విషయ పరిశీలనలో తమ తీరిక కాలమును వినియోగించు చుండిరి. [37]

ఇఁక వాఙ్మయపరిగ్దేశమున సాంఘిక పరిస్థితు లెట్లుండెనో తెలిసికొందము, ఈ ప్రాంతములలోని యాదిమ నివాసులొక విధమైన దేశదిమ్మరి జీవనదశకుఁ జెందినవా రయినను, ప్రాయశః కృషిక వృత్తియొక్క ప్రాథమిక దశలో నుండినట్లు

37. Ibid, Pp. 70-71.

కనపడుచున్నది. వీరలు చిల్లంగి, భూత-పిశాచాది క్షుద్ర సూక్ష్మజీవులఁ భారఁ దోలుటకు వలయు మంత్ర-తంత్ర విద్యల నభ్యసించు చుండిరి. వారికిఁ గలుగు నష్ట-కష్టములనుండి తప్పించుకొనుటకు మాత్రోచ్చారణము, ప్రాయశ్చిత్తములు, మున్నగు మూర్ఖాచారముల కలవడియుండిరి. వీరికిఁ బిమ్మటనే పూర్వోక్త రాజన్య లుత్తరమునుండి, పామిర్సు పీఠభూమి కనుమలద్వారా వచ్చి ప్రాగ్పశ్చిమ ప్రాంతములకుఁ జెదరిరి. ఈ రాజన్య లేదియో యొక పూర్వ చారిత్రిక - యుగపు ఆర్య భాషావిశేషమున కలవడి యుండిరి. వీరీ దేశమునకు వచ్చిన తర్వాత, నంతకుముందే యీదేశమునన్న ద్రావిడ-దార్వివిదేతరులతో సంపర్కము కలుగఁజేసికొనిరి. ప్రాగ్దేశమున నుండిన యా ది మ ని వా సు ల స్థానిక నాగరికతలోని యుత్కృష్టాంశములఁ బరిశీలించిన కొలది, వీరి తాత్విక విజ్ఞాన మభివృద్ధిఁగాంచుటయు, సృష్టి-స్థితి-లయాధిదేవతలయిన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరు లనఁబరగిన పర్విధాన త్రి మూ ర్తు ల యవతరణమునకేకాక, తకుఁదగిన స్త్రీదేవతా గణోత్పన్నమునకు, చిన్న చిన్న యితర దేవతల నుపపాదించుటలోను, సూక్ష్మజ్ఞాన గర్భితములగు యుపనిషత్త్యాది వాఙ్మయము మున్నగు ననేక హైందవ నాగరికతాంశములకుఁ గూడ ముఖ్య కారకులయిరి. వీరిలో జాతిభేదము లేకుండెను, కాని వీరి యేలుబడిలోనికి వచ్చిన నీ దేశపు పూర్వ (లేక ఆదిమ) నివాసులు, నేటి హైందవజాతి విధానమువంటి, సాంఘిక కట్టుఁబాటునుఁ బాటించు చుండిరి. [38]

---

38. J. A. R. S., II, October 1934, (Gauhati), Pp. 71-72; and also Vide N. N. Ghose : Indo-Aryan Literature and Culture (Origins, Pp. 30, Calcutta, 1934, Pp. 246-7,)

ఇది యంతయు నిట్లుండ, పంజాబుదేశమున స్థిరపడిన వైదికార్యవిశుల (అనగా, ఆర్యులలో జనసామాన్య మందరి) లో అత్యం తాదిమకాలము నుండియు ననవరతము తగ్గిపోవుచున్న విశస్సంఖ్యను హెచ్చించుటకును, శత్రివర్గమువారి బారినుండి సంరక్షించు కొనుటకును, ఆర్యేతరుల (Non-Aryans) ను నిరాటంకముగ నార్య మతమునకుఁ బరివర్తనము (మార్చుట) చేయుటకు వ్రాత్యస్తోమ మను నొక సంస్కారము నుపపాదించి, ఆర్యవిశుల సంఖ్యను విశేషముగ నభివృద్ధి చేయుచుండిరి. ఏ ఆర్యవిశులు, విధియుక్తముగ నుపనయనాది సంస్కారముల జరిగించి యుండలేదో, లేక మరి యేకారణము చేతనయినను ఆర్యుల సంఘమునుండి వెలివేయబడిరో (నృశన-నిందితులు, సావిత్రీ-పతితులు), అట్టి యార్యులనుఁ దిరిగి ఆర్యసంఘమునఁ జేర్చుకొనుటకు, వ్రాత్యస్తోమ మను సంస్కారమును చేయవలసి యుండెను. ఇట్టి యార్యసంస్కార రహితులు వ్రాత్య లనఁబడుచుండిరి. కాని యుద్ధముల వలనను, రాచకీయ పరిస్థితులఁ జక్కఁపెట్టుటకును, ఆర్య పక్షమును విశేషముగ బలపరచవలసి యుండెను, అందులకు ఆర్యేతరులను, పరదేశీయులను, ఆర్యమతమునకుఁ బరివర్తనము చేయుటకుఁ గూడ వ్రాత్యస్తోమ సంస్కారమునుఁ జేయుచుండిరి. కాని యిది ఆర్యుల కవసరమున్నంత వరకే జరిగినది, అనగా - ఆర్యుల సైనిక దళమును బలపరచు నుద్దేశమునకే జరిగినది. 39

మరియు నార్యులలో బ్రాహ్మణ, క్షత్రియ వర్గముల వారిలో ననేక సందర్భములలో నెవరధికులను విషయమున వాద

---

39. J. A. R. S , II, October 1934, (Gauhati), Pp. 65-6

ప్రతివాదములు తఱచుగ జరుగుచుండెడివి. అట్టి సమయములలో నొకప్పుడు బ్రాహ్మణులును, వేరొకప్పుడు క్షత్రియులును గెలుపొందుచుండిరి. ఈ కలహములు కొంత కాలమునకు విశేషముగ తీవ్రమైనవి. అట్టి పరిస్థితులలో అధికారముతో గూడిన స్థూలశక్తి క్షత్రియుల వశమున నుండుటచే, అనేక (ఆర్య) బ్రాహ్మణులు తమ స్వస్థలముల వీడి పరదేశములలో దలదాచు కొనుచుండిరి. మగధ - అనూపదేశములకు జెందిన మహా వ్రాత్య రాజ్యము యొక్క వైభవమునుగూర్చి ప్రియాణికులద్వారా కర్ణపరంపరగా వినిన బ్రాహ్మణులు కొందరు తమ (ఆర్య) క్షత్రియ ప్రముఖుల దురహంకారమును, వారు పెట్టెడి బాధలను సహింపనేరక మహా వ్రాత్యుని యాస్థానమునకు బయనమయిపోయిరి. ఇంతవరకు విశులలో (అనగా-ఆర్యులలో) వర్ణవిభజనలేదు: వైశ్యవర్ణము కూడ లేదు. [40],

పలాయితులైన (ఆర్య) బ్రాహ్మణులు యేక వ్రాత్యుని సంస్థానమున రాజ సముఖమునకు వచ్చి చూడ నచ్చట రాజాజ్ఞ నందరు శిరసావహించి, తమ తమ నియమిత విధుల నెరవేర్చుచుండిరి. ఆర్య క్షత్రియులవలెఁ గాక, యిచ్చటి సూత-మాగధులను బ్రాహ్మణుల సలహా లేకుండగనే రాజు తన యాజ్ఞలను జారీ చేయుచుండెను. ఈ సూత-మాగధులు రాజు యొక్కయు రాచపుత్రులు, మున్నగు వారలయు వీర కృత్యముల స్తోత్రము చేయుటయే కాక, అంతఃపురమున గృహ్య కర్మలలో

---

40. N. N. Ghose: Indo-Aryan Literature and Culture, (Origins), Calcutta, 1934, Pp. 20, 28-9. Also Vide "Evolution of Castes" by Sri R. Shama Sastri, in Q. J. M. S. VI, Bangalore, 1915. Pp. 17.

పౌరోహిత్యమును వహించు చుండిరి. ఈ వ్రాత్య రాజును, అతని యనుచర రాచ పుముఖులును, మిక్కిలి విజ్ఞానవంతులయి యుండిరి. జనసామాన్యము మాత్రము వారి మూఢ నమ్మకములను విడువక, మానవునికి సంభవించు సమస్త కష్ట జాలమునకు మంత్ర - తంత్రాదులే దివ్య ప్రయోగములని విశ్వసించుచుండిరి. ఈ దేశమున ప్రతి వృత్తియు నొక ప్రత్యేక జాతిగ నెంచఁబడుటయే కాక, ప్రతి వృత్తికిని ప్రత్యేకాచార వ్యవహారములుండెను. సూత-మాగధులు, రాజన్యులు కూడ నిట్లే ప్రత్యేక జాతీయులుగ నెంచఁబడుచుండిరి. ఇది యంతయు గమనించిన (ఆర్య) బ్రాహ్మణు లేక వ్రాత్యుని రాజ్యాంగ విధానమునకు సంతసిల్లిరి. అంతట మహా వ్రాత్యుడు బ్రాహ్మణులతో నార్యులుకూడ తన యేలుబడిలోనికి వచ్చినచో నప్పటికి (ఆర్య) విశస్థానములలో తఱచుగా జఱుగుచున్న పరస్పర కలహములు సమయించెదననియు, తన యేలుబడి విశఃపుముఖులకుఁ జేదోడుగ నుండుటయే కాక, వారుండెడి ప్రదేశమునఁ గూడ శాంతి, సమృద్ధులఁ, సమకూడునటనియు, (ఆర్య) క్షత్రియ ప్రముఖుల యొక్కయు, నార్య విశుల యొక్కయు, సమ్మతి నిందులకుఁ గైకొనుమని బ్రాహ్మణులను హెచ్చరించెను. బ్రాహ్మణు లందుల కియ్యకొనిరి. [41]

అంతట నార్య బ్రాహ్మణులు, వారి క్షత్రియ ప్రముఖులు, విశులు, సమావేశమయిరి. బ్రాహ్మణులు తాము వ్రాత్యదేశమునఁ జూచిన దెల్లను విశదీకరింప నందరు నేక వ్రాత్యుని సామ్రాజ్యమునఁ జేరుటయే యుత్తమ మార్గమనిరి. కాని,

---

41. N. N. Ghose: Indo-Aryan Literature and Culture (Origins,) Calcutta, 1934, Pp. 29, 31-2.

ఏక వ్రాత్యుడు, తన రాజన్య ప్రముఖులు, సూత - మాగధ బ్రాహ్మణులు, తక్కుంగల జనసామాన్యము వ్రాత్యస్తోమ సంస్కారమున ఆర్యమత స్వీకారము చేసినచో, అందరి యుద్దేశములు సఫలీకృతములగునని యెంచిరి. (ఆర్య) బ్రాహ్మణులు తా మభ్యసించిన బ్రహ్మచర్యము, యజ్ఞ - యాగాదులఁజేయు సమర్థత, చక్కని శరీర సౌష్ఠవము, మున్నగు విషయములలో నేకవ్రాత్యుని సూత-మాగధ బ్రాహ్మణులకంటె శ్రేష్ఠులగుటచే నార్య బ్రాహ్మణులకే రాబోవు వర్ణ వ్యవస్థలో నాధిక్యత హెచ్చగునని సంతృప్తినందియుండిరి. ఎట్టకేలకు, వ్రాత్య-ఆర్య సహకారమున నొక గొప్ప వ్రాత్యస్తోమ సంస్కారము జరిగెను. వ్రాత్యు లందరు నార్యులయిరి. ఏకవ్రాత్యుడను ప్రతినామము కలిగిన పృథువైన్యుఁడు రాజసూయ యాగమునుఁ జేసి సకల వ్రాత్య - ఆర్య ప్రదేశములకు "చక్రవర్తి" గ పట్టాభిషిక్తుడయ్యెను. అందరు నార్యులమైతిమని తాత్కాలికముగ సంతసించిరి. సూత-మాగధులు - (ఆర్య) బ్రాహ్మణులు, బ్రాహ్మణులయిరి, (ఆర్య) క్షత్రియులు-వ్రాత్య రాజన్యులు నూతన సాంఘిక నిర్మాణమున క్షత్రియులయిరి; తక్కిన వ్రాత్యులు, ఆర్యులలోని "విశులు", వైశ్యులయిరి. పూర్వము వృత్తి నిర్దేశ్యమున "బ్రాహ్మణ" "క్షత్రియ" "వైశ్య" శబ్దములు ఆర్య భాషకుఁ జెందినవి. ఈశబ్దములే వ్రాత్యస్తోమ సంస్కారానంతరము వర్ణ, లేక, జాతి, నిర్దేశ్యము లయినవి. ఈ సంస్కార మార్య సాంప్రదాయికమయిన దగుటచేత నీ వర్ణములు కూడ నార్య భాషలోనే పేర్కొనఁబడినవి. వ్రాత్య దేవతలుకూడ నార్య భాషలోనే పేర్కొనఁబడినవి. [42] మరియు నార్యులు, "శుల్క"

---

42. Ibid, P p, 82, 154, 152.

త్వక్కులుగను, ఆర్యేతరులు "కృష్ణ"త్వక్కులుగను వర్ణింపఁబడి
యున్నారు. వ్రాత్యస్తోమ సంస్కారమునంజేసి, ఆర్య-ఆర్యేతరులు,
ఆర్యులు కాగా, కొంతకాలమునకు వర్ణసంకరము సహజముగఁ
గలిగినది. ఆర్యేతరుల మూఢవిశ్వాసముఁ గూర్చియు, వ్రాత్య
రాజన్యుల విజ్ఞాన సంపత్తి గురించియు నిదివరలోఁ దెలిసికొని
యుంటిమి. వీనికిఁ దోడుగ ననులోమ ప్రతిలోమ వివాహములు
వృద్ధియగుచు రాగా, సంకీర్ణుల సఁఖ్య విశేషముగ
వృద్ధియగుచుండెను. ఒకవంక నీ సంకీర్ణులు ప్రత్యేక జాతులుగ
నేర్పడుచుండ, శరీర ఛాయ-నాగరికతలలో సగ్రజాతులవారు
నిమ్న జాతులవారినిఁ ధృణికార భావముతోఁ జూచుచుండిరి.
వేరొకవంక నిట్లు అంతర్వర్ణ, లేక, అంతర్జాతీయ భేదములు,
ద్వేషభావములు వృద్ధియగుచుండ, సంఘమున నైకమత్యము
క్షీణదశకు వచ్చుచుండ, సూత్ర యుగమునాటికి ప్రక్రియపు
జాతి విధానము మొలకలెత్తుచుండెను. ఈ వ్యవస్థ క్రమేణ
హిందూదేశ మంతటికిని వ్యాపించినది.

ఇక మనము, పూర్వోక్త చర్చనుఁ బట్టి, జాతుల
వ్యుత్పత్తికి ముఖ్య కారణముల నిట్లు సంగ్రహ పరచవచ్చును.

నేటి హైందవ సంఘమున సుమారు మూడువేల జాతులు
కలవు. సూత - మాగధ బ్రాహ్మణులు వ్రాత్యస్తోమ
సంస్కారమునకుఁ బిమ్మట (ఆర్య) బ్రాహ్మణులచేనణగఁద్రొక్కఁ
బడిరి, కాని క్షత్రియుల విషయమున నీ శారీరక-అధ్యాత్మిక
భేద భావములు వేరు విధముగఁ బరిణమించినవి. రాజ్య
విస్తీర్ణముఁ జేయ క్షత్రియులు సాధారణముగ నెల్లెడల
ప్రయత్నించు చుండిరి. అశోకునివంటి చక్రవర్తుల కాలమున

వివిధ రాష్ట్రముల క్షత్రియు లేకీభవించుట తటస్థించు చుండెను. క్షత్రియులూ, రాజన్యులు-అందరును, ఆర్యమతమును స్వీకరించినను పూర్వపు వ్రాత్య రాజన్యులు తమ యపూర్వ ప్రజ్ఞావిశేషమున (ఆర్య) వైదికమతమునందలి యజ్ఞ యాగాదుల యెడ విముఖతఁ బాటించి నూతన మతముల నుపపాదించు చుండిరి. ఇట్టి తరగతికిఁ జెందిన వారలే జనకుఁడు, ప్రవహాన జైబాలి, (కాశి దేశపు) అజాత శత్రువు, (కేకయ దేశపు) అశ్వపతి, మున్నగు వారలు; ఆర్వాచీన చారిత్రక యుగమునకుఁ జెందిన వారిలో గౌతమ బుద్ధుడు, మహావీరుడు, ముఖ్యులు. జైన, బౌద్ధ మతస్థుల ప్రచారమున జన సామాన్యమునకు బోధించెడి విషయములలో నప్పటికి బ్రాహ్మణులలో నాచరణ మందున్న మాంసాశనము, మద్య పానము, బ్రాహ్మణేతర కన్యల వివాహమాడుట, మున్నగు దురాచారములు: యిందులకు నరియయిన ప్రత్యుత్తరముల నీయజాలక వేలకొలది బ్రాహ్మణులీ దురాచారములను పూర్తిగ విడిచిపెట్టిరి. శారీరకముగఁ జూచిన నిది యొక గొప్ప త్యాగమే, కాని యిట్లు చేయుటలో బ్రాహ్మణులు జైన బౌద్ధమతముల విశేషముగ నణగదొక్కిరి. నేటి బ్రాహ్మణ మతమునకుఁ బునాదిని వేసిరి.[43] పూర్వోక్త రాజన్యులవంటి వారల విజ్ఞాన విశేషమునను ఆర్యాగమన కాలమునుండి హైందవ సంఘమున భేద భావములు కలుగుటకు ముఖ్య కారణమని శ్రీయుత రామప్రసాద చాందగారును, శ్రీయుత నాగేంద్రనాథఘోషు గారును, తమ సిద్ధాంతములలో విశదపరచి యుండిరి. తదుపరి, వైశ్యులు, మున్నగు వారలు, అధికార సహితులైన రాజుల ననుకరించు చుండిరి.

---

43. Q. J. M. S., VI, Pp. 25.

జాతుల వ్యుత్పత్తికి విభిన్న మనోపవృత్తియు, శారీరక వర్ణభేదములే కాక, యితర కారణములు కూడ కలవు. అందు వృత్తి భేదములు ముఖ్యమయినవి.[44] గణ సంప్రదాయమునకుఁ జెందిన జాతులు కొన్ని కలవు.[45] కొన్ని మతములకుఁ జెందినవారలు ప్రత్యేక జాతులుగ నేర్పడిరి; అట్టి వారలే దక్షిణమున నున్న లింగాయతులు, వీరశైవులు.[46] కొన్ని జాతులవారు తమ పూర్వికు లేవో రాచవంశములకుఁ జెందినవారను నైతిహ్యములఁ బట్టి వేర్వేరు జాతులుగ నెంచుకొను చున్నారు. యిట్టి జాతులే నేపాళదేశమునందలి నేవర్లు, మహారాష్ట్ర దేశపు కున్బీలు.[47] ఒక దేశమునుండి మరియొక దేశమునకు వలస పోయినవారల సంతతి వారు క్రమేణ వారి పూర్వికుల చరిత్రమును పూర్తిగ మరచి తామొక పత్యేక జాతివారమని విశ్వసించుచు, తమ యాదిమ నివాస స్థలములతోను, అచ్చటి వారి జ్ఞాతులతోను సంబంధమును విడిచిపెట్టి, తామొక నూతన జాతిగ తయారగు చుందురు. ఇట్టి జాతులవారే యేదేశములలో స్థిరపడిరో, ఆ దేశ నామములే వారి జాతి నామములకు ముందు పసర్గగ వాడుచుండిరి. ఉదాహరణమునకు - రాఢ, వరేంద్ర, గౌడ, ద్రావిడ దేశములకుఁ బోయి యచ్చట స్థిరపడిన బ్రాహ్మణులు.[48] కొన్ని జాతు లాచార వ్యవహార విసర్జనమున నేర్పడినవి: ఉదాహరణమునకు-అయోధ్య, కనౌజియా కుర్మీలు; వారిలోనుండిన విధవా వివాహాచారమును మానుకొనుటచేఁ దక్కిన కుర్మీలకంటె

---

44. H. H. Risley : People of India, Calcutta, 1908, Pp. 75.
45. Ibid, Pp. 74.
46. Ibid, Pp. 77.
47. Ibid, Pp. 85-6.
48. Ibid, Pp. 86-9.

వీరుత్తమ కులజులుగ నెంచఁబడు చున్నారు. అల్లె గూర్గాన్, ఢిల్లీ ప్రాంతములలోని గౌరియా రాజపుత్రులు విధవా వివాహము నమలు పరచుటచే నీ యాచారము ననుసరించని రాజపుత్రులు వీరితో సంబంధములు మానుకొనుటచే వీరు (గౌరియా రాజపుత్రులు) ప్రత్యేక జాతిగ నెంచబడు చున్నారు.[49] ఇట్లంతర్వర్ణ, లేక, అంతర్జాతీయ భోజన-వివాహాది సంపర్కములు లేకుండ నున్న జాతులు, కులములు, మున్నగునవి, మూడు వేలకు పైగా నున్నట్లు ప్రభుత్వమువారి జనాభా లెక్కల శాఖవారి నివేదికలఁబట్టి తెలియుచున్నది.[50]

వశిష్ఠ-విశ్వామిత్రాదుల కాలము నుండియు, శుక్ల, కృష్ణ త్వకులుగ వర్ణింపఁబడిన బ్రాహ్మణ-క్షత్రియుల పోరాటములు, వ్రాత్యస్తోమ సంస్కారానంతరము కొంతవరకు తగ్గినను, నివురుఁగప్పిన నిప్పువలెనుండి, యిరుప్రక్కల వారిలో, వర్ణభేదము వలననేమి, నాగరికతలో శ్రేష్ఠత వలన నేమి అంతరంగిక వైషమ్యములు నానాటికి వృద్ధియగుచునే యుండెను. ఈ పరిస్థితినే శ్రీయుత చిలుకూరి వీరభద్రరావు గారిట్లు వర్ణించి యున్నారు.

"ప్రపంచములోఁ బుట్టి పరశురాముఁడు రెండు ఘనకార్యములను గావించెను. గర్వభూయిష్టులయిన యుత్తమ క్షత్రియులను ముయ్యేడు మాఱులు వెదకి వెదకి సంహారము గావించ, ధాత్రి యపక్షత్రంబగుటఁ దలపోసి వేదపారగులైన బ్రాహ్మణు లనుగ్రహించి సంతాన కాంక్షచే

---

49. Ibid, Pp. 90-2,
50. N. K. Dutt: Origin and Growth of Caste in India London and Calcutta, 1931, Pp. 3-4.

నొప్పెడి ఋత్ర సతులకు సంతానమును బ్రసాదించుటకుఁ
గారకుండగుట మొదటి ఘన కార్యము. ఒక దేశమున
బ్రాహ్మణులు లేకపోగా ఱె స్త్ర ల ను జూచి వారలకు
యజ్ఞోపవీతమును వేసి బ్రా హ్మ ణు ల ను గావించి
ప్రహ్లాష్టాంతరంగుఁ డగుట రె ం డ వ ఘనకార్యము."
(రా. రా. న. ప. సం., పు 79-80)

ఇట్లుత్తమ క్షత్రియవంశములు చాలవరకు నాశనమైనను మిగిలిన వారలింకను తమ పూ ర్వి కు ల నాగరికతను, అధ్యాత్మికచింతనము, మున్నగువానిని మరువక, మహావీర గౌతమబుద్ధుల జై న – బౌద్ధమతములద్వారా వైదిక (ఆర్య) మత ఖండనముచేయుచు రాగా, కొంతకాలమునకు బార్హ్మణులలో మాంసాశన మంతరించిపోవుటయు, అంతర్జాతీయ వివాహములు, మున్నగు నాచారములు నిలిచిపోవుటయు, శృంగ, కణ్వ వంశపు రాజులు వైదిక మతోద్ధారకులగుటయు, తటస్థించ, క్రమేణ ప్రాచీన క్షత్రియ కులజులలో నుండిన దుర్వ్యసనాదులచే క్షత్రియులనేకులు నా శ న మై పో గా, మిగిలినవారలు బ్రాహ్మణవర్ణమునఁ జేరిపోయిరి. ఇట్టివారలే క్షాత్రోపేత బ్రాహ్మణులయిరి. ఆంధ్రదేశమున నిట్టి బ్రాహ్మణులనే నియోగి బ్రాహ్మణులనుచున్నారు. సూ త్ర యు గా ది నుం డి యు నీ పరివర్తనము జరుగుచునేయుండెను.

ఈ సందర్భమున శ్రీయుత చిలుకూరి వీరభద్రరావుగారి వాక్యములఁ గొన్నిటినిటఁ బొందుపరచుట యుక్తముగనుండును.

"ఇప్పుడు క్షత్రియులని వ్యవహారప్రసిద్ధిఁ బడసిన వారికిని చాళుక్యులకును సంబంధములేదు. అప్పటికే బ్రాహ్మణత్వసిద్ధిని గాంచిన క్షత్రియులు, చాళుక్యులు, అప్పటి కింకను బ్రాహ్మణత్వసిద్ధిని బొందఁజాలక ద్విజస్వరూపమును బ్రకటించుటకై మహాసంఘముతో బెనగులాడుచున్న చతుర్థాభిజనసంఘమే భట్రాజుల సంఘము. ఇదియే యిప్పటి నియోగి బ్రాహ్మణులకును ఇప్పటి యాంధ్ర క్షత్రియులకును గల భేదము సూచించుచున్నది. అనఁగా నిప్పటి నియోగి బ్రాహ్మణు లప్పటి క్షత్రియులు. ఇప్పటి యాంధ్ర క్షత్రియులప్పటి చతుర్థాభిజనులు. ఇప్పటి యాంధ్ర క్షత్రియులకును చతుర్థాభిజనులకును, కులాచార వ్యవహార భేదమెంతో గలదు. అప్పటి క్షత్రియులైనవారు బ్రాహ్మణత్వసిద్ధిని గాంచినవారు. నియోగి బ్రాహ్మణులను పేరిట బ్రాహ్మణ సంఘములోఁ జేరిపోయినారు. భట్టారకులయిన నియోగి బ్రాహ్మణులలోనుండి శుద్ధ వైదికులయిన బ్రాహ్మణులు నేర్పడిరి. వారే భట్ట బ్రాహ్మణులు; నియోగి బ్రాహ్మణులు, శుద్ధ వైదికులగుటకుఁ జేయు ప్రయత్నము లీకాలమందును .....జూపవచ్చును. వైదికులు నియోగులగు చున్నారు. నియోగులు వైదికులగు చున్నారు. ఈరీతి పరివర్తనము మూఁడువేల సంవత్సరములనుండి భరతఖండములోని ప్రతికులములోను జరుగుచున్నది. బ్రహ్మ, క్షత్ర, వైశ్య, శూద్ర సంజ్ఞలతో బరగువారు ప్రతి కులములోనుండియు నేర్పడినారు. ఏర్పడుచున్నారు. భావికాలమునఁగూడ నిట్లే యేర్పడు చుందురు. ఎల్లవారికి బ్రాహ్మణ ధర్మమె

యాదర్శమును గమ్యస్థానమునై యున్నది. నానాకులములును నా గమ్యస్థానమును, జేరుటకు ప్రయాణములు సలుపుచున్నవి. వారి వారి గుణకర్మములను బట్టియు, మేధాశక్తిని బట్టియు, భుజబలమును బట్టియు, పలుకుబడిని బట్టియు, దూరస్థభేదములును, మార్గభేదములును నేర్పడు చున్నవి. ఇట్టి పద్ధతులుగల మార్పులు ప్రపంచములో నే దేశమునందును గానరావు. సమస్తకులము లభివృద్ధిగాంచి యున్నతస్థానము వహించుటకే "బ్రాహ్మణ ధర్మము" మన ప్రాచీన మహర్షులచే నెలకొల్పఁబడినది గాని యేకులమును యడుగఁద్రొక్కుటకై నెలకొల్పఁబడినదిగాదు.....(రాజ రాజ నరేంద్ర పట్టాభిషేక పంచిక, పు - 101-2)

"చాళుక్యులకు బిమ్మట నీ దేశమును బరిపాలించిన కాకతీయరాజులు. గొంకరాజులు, మొదలగువారు భట్టురాజులనుండి పరిణామస్థితిం గాంచినవారే. ఇప్పటి భట్టురాజు లేస్థితియందుండినవారో చాళుక్యుల కాలమున రాచవారి పూర్వులా స్థితియందుండి క్షత్రియుల మనిపించు కొనుటకును, వేదోక్తకర్మ లాచరించుటకును గుతూహలులై యుండిరి. కాని మహాసంఘ మప్పటి కింకను ద్విజత్వసిద్ధిని కల్గింపలేదు. కాకతీయులైన గణపతి దేవాదులు చక్రవర్తి పదవులకు వచ్చిన పిమ్మట వారిని గూర్చి యొకింత స్తోత్ర పాఠములుగా వినిపించినను మహాసంఘ మనుమతింపలేదని యా కాలమునాటి శాసనములే ఘోషించు చున్నవి. చాళుక్యులకువలె నా కాలమునందు వీరికి బ్రాహ్మణులతోడ భోజన ప్రతి భోజనములును, సంబంధ

బాంధవ్యములును లేవు..... పెక్కు రాచకుటుంబములవారికి మూల పురుషుఁడుగా వక్కాణింప బడిన బుద్ధవర్మ క్రీ. శ. 611-వ సంవత్సరమున నీ దేశముపై దండెత్తివచ్చిన కుబ్జ విష్ణువర్ధనుతోడఁ గూడ నుండెననియును, బుద్ధవర్మ చతుర్థాన్వయుఁడనియును, అతని వంశము నందు తాను జన్మించితిననియుఁ, గొండ పడమటి సీమ నేలిన బుద్ధరాజు వ్రాయించిన శాసనములు దెలుపుచున్నవి....."

"పూసపాటి వారికి మూల పురుషుడైన మైలమభీమనాధి పరిచ్ఛేది రాజులు పై బుద్ధరాజుగారికి జ్ఞాతులుగాని యన్యులు కారు. పరిచ్ఛేది రాజులు గూడ కొందరు తమది చతుర్థకులమని వ్రాసికొన్న శాసనములుగలవు."

"చాళుక్యులు పల్లవరాజులతోను, చోడరాజులతోను, రాష్ట్రికూటరాజులతోడను, హైహయుల తోడను, సంభంధ బాంధవ్యములు నెఱపినట్లుగ శాసనముల వలనఁ దెలియుచున్నది, ఆ క్షత్రియులెల్లరును చాళుక్యులవంటివారే గాని యన్యులుగారు —— ఈ రాచవంశముల వారును వారి బాంధవులును బ్రాహ్మణులతోఁ గలిసిపోయిన పిమ్మట వారికడ భృత్యులుగ నుండువారు తమతమ పుత్రకుల కా పేరులను, అనఁగా "చోడరాజు, చాళుక్యరాజు, పల్లభరాజు, గంగరాజు" మొదలగు నామములను బెట్టుటయు వారి సంతతివారు దానిం దెలిసికొనక వారిని సూర్యవంశపు రాజులని, చంద్రవంశపు రాజులని వ్యవహరింప నారంభించిరి. కొంత కాలమునకు వీర లున్నత పదవులను బొందిన తోడనే యిటీవలి కవివర్యులు కొందఱు వీరినిగూడ సూర్య వంశపు రాజులని, చంద్ర వంశపు రాజులని తమ కృతులతో

స్తోత్ర పాఠములు విన్పించిరి. వీనిని సత్యమని తత్సంతతుల వారును, అజ్ఞానులయిన ప్రజలును విశ్వసింప నారంభించిరి. కాని పూర్వకాలమున ఋత్విజులకు బ్రాహ్మణులకు భోజన ప్రతి భోజనములకును, సంబంధ బాంధవ్యములకు నభ్యంతరములు లేకుండెనని వీరెఱుఁగరు. కేవలము వైదికవృత్తి యందుండువారు మాత్రము ఈ క్షత్రియులతో సంబంధములు చేయకున్నను, నైయోగికులైన బ్రాహ్మణు లెల్లరును వారితో సంబంధములు సలుపుచునే వచ్చిరి. పదమూడవ శతాబ్దము తరువాత ననఁగా మహమ్మదీయు లీ దేశముపై దండెత్తివచ్చిన తరువాత పూర్వపు సాంఘిక స్థితిగతులు సంపూర్ణముగా మాఱిపోయినవి. వాని చరిత్రము నంతయుఁ బ్రజలు మఱచి పోయిరి. అప్పుడది యొక విప్లవ కాలముగ నుండెను. వందలకొలది సంవత్సరములుగా మాంసాహారమును వర్జించిన పూర్వ క్షత్రియు లనగా నియోగి బ్రాహ్మణులు క్రమ క్రమముగా నతి బాల్య వివాహాది దురాచారముల నవలంబించి దేహదార్ఢ్యములను గోల్పోవుటచేత గత్తులనువిడిచి కలములను జేపట్టుటయు, మాంసాహారము మొదలగువాని నింకను విసర్జింపక భుజ బలమును దేహ దార్ఢ్యమును గోల్పోవని చతుర్థ కులస్థులయిన వారికి రాజ్యపదవుల నప్పగించి వెనుకనుండి మంత్రాంగమును జరుపుచుండిరి. పూర్వ క్షత్రియ సంఘము బలహీన మైనందున మహమ్మదీయ రాజుల నెదుర్కొనుటకు నూతన క్షత్రియ కులము కావలసి వచ్చెను. అప్పుడు పూర్వ క్షత్రియ వంశముల బ్రాపున బెరిగి క్షత్ర గుణోపేతులయిన చతుర్థ కులస్థుల కండదండలై మహమ్మదీయులతో బోరాడించుచు వచ్చిరి. అట్టి క్షత్రియ

వీరులు మాంస భక్షణ విడువనందునను వారికి వేదోక్త కర్మలు పట్టుపడనందునను, క్షత్రియులని కొనియాడు చున్నను వారితో సంబంధ బాంధవ్యములను గాని, భోజన ప్రతి భోజనములను గాని క్షత్రియులయిన నియోగి బ్రాహ్మణులు జరుపకుండిరి. ఇది వాస్తవమైన స్థితి ..... (రా. రా. న. ప. సం., పు. 99-100, 103-4).

పూర్వోక్త క్షత్రి గుణో పేత చతుర్థాన్వయుల వంశీయులు మహమ్మదీయ యుగమునాటికి తమ తమ రాజ్యములను, రాచకీయ పదవులను గోల్పోయి, యిటీవల సైన్యములలోఁ జేరి, కొంత కాలమునకు సైనిక పదవులు కూడ లభించనందున, కాలక్రమమున కృషికవృత్తి నవలంబించిరి. వీరలే నేటి సత్శూద్ర జాతులనఁబడుచున్న కాపు, రెడ్డి, వెలమ, కమ్మ, బలిజ, మున్నగు జాతులవారు. ఇట్టి జాతుల వంటిదే కృషి - వాణిజ్యముల నెరపు గవర జాతి యొకటి. ఈ గవర లంతవరకు జైన, బౌద్ధ మతావలంబకులుగ నుండి, నూతనముగ స్థాపింపఁబడిన శైవ, వైష్ణవ, దీక్ష నందిరి. మహమ్మదీయ యుగమున నేదియో యొక విప్లవ కాలమున వేనవేలు గవర శ్రేష్ఠులు, పూర్వోక్త క్షత్రోపేత చతుర్థాన్వయ రాచ కులజులతో గూడి, గవర శ్రేణిగ నేర్పడి, అనకాపల్లి ప్రాంతములకు వలసవచ్చి స్థిరపడిరి. అనిశ్చితమయిన యాకాలపు సాంఘిక పరివర్తనమున, అనేక శాసన ప్రశస్తిఁ గాంచినట్టియు, నితర వర్తక శ్రేణులలో నగ్రగణ్యులై ప్రథమ స్థానము వహించినట్టియు, గవరలు, క్షత్రోపేత రాచకులజులతోఁ గలిసి, యొక ప్రత్యేక జాతి, లేక శ్రేణిగ నేర్పడి దేశ, భాష, కాల, ఆచారాది విభేదములచే, కర్నాట, కేరళ, చోళ, పల్లవాది దేశస్థ జ్ఞాతులనుండి వేరై అనకాపల్లివంటి దూర ప్రదేశమునకు

వలస వచ్చి, తమ పూర్వికుల యౌన్నత్యమునెల్ల మరచి పర్యస్తితము కృషి, వాణిజ్యాది వృత్తుల నెరపుచున్నారు. ఈ గవరల ప్రాచీన చరిత్రమును, సాధ్యమైనంత వరకు ప్రాచీన వాఙ్మయ శాసనాధారములతో, రాబోవు నధ్యాయములలో దెలిసికొందము.

రెండవ అధ్యాయము

గవరల సాంప్రదాయిక గాథలు

హిందూదేశమున గల యితర జాతులవలె గవరలకో గూడఁ గొన్ని సాంప్రదాయిక గాథలు కలవు. వాని నెంతవరకు నమ్మవచ్చునో యిచ్చట చర్చింతము. వీరి యాదిమ చరిత్రనుఁ దెలుపు కుల గ్రంథము లేవియు లేవు.

(1) తే 11-7-1931 దీ "సమదర్శిని" పత్రికలో శ్రీయుత కొమ్మూరి భోగలింగాచార్యగారు "గవరలు-కౌరవులు కారా?" అను వ్యాసమును బ్రికటించి యుండిరి. ఇందలి విషయముల నీ దిగువ సంగ్రహముగఁ బొందుపరచుదము:

"వీరు మొదట ఢిల్లీవాసులట. ఒక తురుష్క ప్రభువు ఇందొక కాంత నిమ్మనెనట; ఈయకుండినచో తలలు నరికించెదనని యాజ్ఞ నొసంగెనట; అందులకు వెగడంది, యొకానొక రాత్రియే తత్పట్టణంబున నుండియే గాక పరిసర ప్రాంతములవారు కూడ వాసస్థానముల త్యజించి ఆంధ్రదేశమున నానా ప్రదేశముల యందు మారు పేరులతో నుండిరట. ఆ తురకరాజు తన మంత్రితో తాను ప్రేమించిన కాంతను గాంచకుండిన బ్రితుకుట దుర్లభంబని నుడువుటయు, అక్కాంతఁ గొని తెచ్చినవారికి యర్ధ రాజ్య మొసంగెదనని యా మాత్యుడు చాట, కొందరు బ్రాహ్మణులు మే మప్పజెప్పుదుమని మంత్రికడ ప్రతినఁజేసి, కాంతరూపమును పూర్ణముగ తెలిసికొని గాజుల మలాతములు భుజములపై నిడి గాజులవాండ్రమని యింటింటఁ దిరిగి యాంధ్రదేశమున నొక గృహమున నా కాంతను

జూడగలిగిరట. "అమ్మా! గాజులు వేయించు కొనెదవా" యని యందొక గాజులవాండ్రి వేషధారి బలుక నాపె యెడంబడి బేరమైన తరువాత గాజుల కొరకు చేయి నీయ, గాజుల దొడిగి యిదియే యని గుర్తించి తమ స్వపురమున కేగి, నృపునితో విన్నవింప నా తురకరేడు సైన్య సమన్వితుడై పురముపై బడ నాపె విని మానభంగము వాటిల్లు ననెడు భయమున నగ్ని సంస్కారమున మనుచు నింతనుండి యీ కులము గాజుల దొడిగించుకొన గూడదని శాసించెనట. అదియే కారణముగ నేటివరకీ కులమున నాడవాండ్రు గాజులు తొడిగించు కొనుటలేదు. ఈ కథ మాత్రము నిక్కువము కాని రేడు మాత్రము తురక కాడు.

ధర్మ భీమార్జున నకుల సహదేవులకు కౌరవ బిరుదము లేక పాండవ బిరుదము కల్గుటకు కారణము వారి సంకీర్ణతయే. అట్టి సంకీర్ణులగు పాండవుల యభ్యున్నతిని గూర్చియు, తక్కు విషయములను గూర్చియు, మెచ్చుకొనని మాట యటుండ, సుయోధనుడు పాండవులకు సాపంక్తి కూడ నొసంగి యుండలేదు.

అట్టి పాండవులను కౌరవులు ఏభాగమున సైనను గౌరవింపమిని, ఈవిషయ మంతర్గతమున నిడికొని పాండవులు విజృంభించుటయు దానికి దుర్యోధనుడు ప్రతిఘటించుటయు అట్టివారలేయగు భీష్మ, ద్రోణ సుతకృప, వ్యాస, సంజయ, విదురులు పాండవ పక్షపాతమున పనిచేయుటయు, రాజకీయ తంత్రజ్ఞుడగు కృష్ణుడు రాజకీయానుసారముగ పాండవపక్షమున నిలిచి వ్యవహరించుటయు తుదకీ కులతగవు అర్థికముగ మారి యెట్టకేలకు యుద్ధమున కాలవాలమగుటయు గల సందర్భమున నమ్మినవా రితరుల తరపునజేర కౌరవులకు నాశనమును,

పాండుసుతులకు విజయమును చేకూరినది. హతశేషులైన కౌరవులుగూడ ధర్మరాజ్యాధిపత్యమునకు సహించుటలేదు. తుదకు ఉత్తరాపుత్రుడగు పరీక్షిన్మహారాజు తనకాలమునకు మిగిలిన కౌరవరాజ్యబృందమును తనను చేర్చుకొనుమని దిట్టతమమగు ప్రయత్నము సలిపినను సఫలీకృతమనోరథుడు కాక బలత్కారమునైన నీకులమునం దొక స్త్రీని పరిణయ మాడదలచి, యెక్కుడుగ తనబుద్ధిని వినియోగపరచి యొకరాజపుత్రిని ప్రేమించి, యాసుకుమారిని నాకు మీరేడుదినములలో నీయకుండిన మిమ్ముల కడతేర్తునని శాసింప, వారందుల కియ్యకొనక యెల్లరు నడిరేయి స్వపురములవిడిచి యెట్టకేలకు ఆంధ్రభూమిని జేరుకొని తలలుదాచుకొనగ నక్షాంతను బట్టుకొనం బ్రియత్నించి వ్యాసునితో నేతదృపుడు పలుకవిని వ్యాసుడు తనశిష్యులను గాజులవాండ్రిగాజేత వీరినివెతుక బంపించెను. పూర్వోదాహృతమగు కథయట్లుండ నైపక్రారము వ్యవహారమునకువచ్చుట మనక్రోత్రియుల చమత్కారమై యుండనోపు. ఆంధ్రభూమిని పరీక్షిన్నరేందుని యలజడికోడి పరివేశించిన కౌరవులు విద్యాగంధ శూన్యతను క్రమక్రమముగ నట్టివారగునప్పటి యాంధ్రులచే గౌరవింపబడమిని యాస్థితికి రాగలుగుట యటుండ తుదకు కులనామమునే సరియైన పద్ధతిని వాడుకొనజాలక " గవరలని "వ్యవహరింపబడుచు వచ్చిరి.

(2) పై నుదహరించిన గాథ ననుసరించుచు శ్రీయుత దాడి ఆదినారాయణగారు మరియొక గాథను "గౌర కులోద్భవము" అను 12 పుటల గ్రంథమునఁ బ్రికటించి యుండిరి. ఇందలి సారాంశముల నీ దిగువ పొందుపరచుదము:

"పాండవ స్వర్గారోహణా నంతరము పరీక్షిత్తుం డొకనాడు నిండోలగంబుండి రాచ కార్యావసరముల నిమగ్నుడయి యుండ, నొక చారు డరుదెంచి, పరీక్షిత్తుని గాంచి, మహారాజా; మీ ముదలగైకొని పురవార్తల దెలిసికొన వీధుల గ్రుమ్మరుచుండి యీ వూరి !జివర వీధి నొక్క గృహాంతరమున స్త్రీ లిరువురు శీవారి బరిపాలనం గూర్చి బస్తావించుకొనుచుండ, గొంత దడ వచ్చట నిలువబడితిని. సంభాషణానంతరమున నందొక యతివ కౌరవ శతమునకు కడగొట్టు చెలియలగు దుస్సల కుమార్తె యనియు గౌరి యని బిలువబడి యున్నదనియు దెలిసికొంటినని విన్నవించెను. పరీక్షిన్నృపాలుం డాతని బలుకులు విని ఓయీ! చారుడా దీనికై నీ వేమియు బ్రియత్నించి జేయవలసినది యిప్పట్లు మృగ్యము బిమ్మట యోచించి బిలువ నంపెద. నీ విప్పటి కరుగుమని యానతిచ్చి సభ చాలించె. సభానంతర మా వార్త యానోట నానోట బ్రాకి జివరకు గౌరికిఁ గూడ దెలియ వచ్చెను. అంత నాపె తన కత్యంతాప్తయై బఱగు నొక వృద్ధ బ్రాహ్మణిఁ బిలువబంచి నాపెతో నీ విషయము బ్రస్తావించగా నా బ్రాహ్మణి, కుమారీ! గౌరీ! కౌరవుల యెడ బాండవుల! కెంతయో బగ యద్దానికై గాదె పదునెనిమిది దివసముల యుద్ధమును, కౌరవ వంశ నిర్మూలణమును సంభవించె. గాన పరీక్షిత్తు గూడ పాండవ వంశీకుడౌట, తద్వంశీయులకు పరమ శత్రులగు కౌరవుల వంశమునకు జెందిన నీ కెద్దియో కీడు సంకల్పింప నున్నాడు. నీ వీ విషయమును గుర్తెఱింగి జాగ్రతగ నుంటమేలు.... .. ...నీ వీ ప్రదేశము నెంత త్వరలో వీడిన నంత మేలనియే నా కిప్పట్లు దోచిన దనెను. అంత గౌరి..... నీవు మాయెడల నింతవరకు జూపిన యాదరణకు కృతజ్ఞులము.

యీక్షణమునకే యీ పురము వీడుట క్షేమకరము. మే మిక తగు ప్రయత్నమున నుందుమని చెప్పి బ్రాహ్మణిని బంపి, పురుష వేషముతో యశ్వారోహణ మొనర్చి పురము వీడె. అటుల నా గౌరి పోవఁబోవ అంబర చుంబితాగ్ర యుతమగు నొక గిరింగాంచి, దరినున్న కొలను దరి కేగి పురుష వేషమును వీడి స్నాతయై, యిదివరకు సిద్ధపఱచికొనియున్న కావి వస్త్రములఁ దాల్చి, యప్పర్వతా రోహణ మొనర్చెను. కొంత దూర మరిగి యచ్చట.....“శంభురాణిఁ గూర్చి యిట్లు ధ్యానింప దొడగెను. హే సర్వలోకైక రక్షామణీ, గుణమణీ, మృడాణీ! నీ నిరంతర పాద ధ్యాన పరాయణినగు నా యాపద నుద్ఘాటింప నీకంటె వే రెవ్వరు.....నామొర విని రమ్ము. లేకున్న ప్రియోపవిష్టనై నే నిందే మరణింతు”.....నని ధ్యానించుచుండ నా దేవి బ్రత్యక్షమై “కుమారీ గౌరీ! నీ యార్తి నెఱుగుదు; కొలది దినముల నది దొలగ గలదు, నన్ను ధ్యానింపుచు నీ విచటనే నివసింపుమని ..... యద్దేవి యంతర్హిత యయ్యెను.”

ఈ విషయ మిట్లుండ:

“దుర్యోధన శతములో నాలుగవ వాడగు దుస్సహుని భార్య కురుక్షేత్ర సంగ్రామ సమయమున పూర్ణ గర్భిణి యుద్ధానంతర మాపె విగతభర్తృక యగుట సమీప గ్రామమున ముఖ పరిచయము గల వా రుండుటచే నచట స్థిర నివాసియై కొలదినాళ్ళ కొక మగబిడ్డం గనియెను. ఆ బాలుండు సుబాహుండను పేర..... ద్వాదశ వర్ష ప్రాయుడగు నంతలో విద్యాపూర్తి జేయునంత ఆశ్వయుజ శుద్ధ పంచమీ పుణ్యదివసము

సమీపించె. అంత నాతడు తన తల్లిని చేరజని, అమ్మా!
యిప్పుణ్య కాలమున నా నెచ్చెలు లెల్లరు తమ తమ బంధు
మిత్రాదుల బిలువబోవు చున్నారు. నేను నట్లే మన బంధు
మిత్రాదుల బిలుచుకొని వచ్చి, మనకుగల కొలదిలో వారిని
సంతృప్తుల జేయఁ గోరిక కలిగె, వా రెందున్న వారని వినయ
సంభ్రమాయత్త చిత్తుండగుచుఁ బ్రార్థించెను, అంత నాపె....
మన కత్యంతాప్త బంధువులును మన క్షేమ మెల్లప్పుడు
గోరువారు నగు గౌరీ శంకరాభి దేయ పురాణ దంపతులు
ఈ పురమునకు గొలది దవ్వున యీశాన్య దిశగా నున్న
పర్వతమున నున్నటులు నాకు జ్ఞప్తియందున్నది.... ....నాకు
దెలిసినంతలో——నా శంకరుని గూర్చి తెలియపరచితి. గాని
నీ కాతని దర్శనము సులభమున లభ్యమౌనటుల దోచదనె.
"అంతట సుబాహు" గృహము వీడి——తన తల్లి వచించిన
పర్వత ప్రాంతమునకు జేరుకొని——పర్వతా రోహణమునకు
మొదలిడి మధ్యాహ్నమునకుఁ బర్వతోపరి భాగమునకు జేరుకొని
నలుగడలం బరికించి యెందును గౌరీ శంకరుల యునికి
గాన్పింప కుండుట జూచి, —— యక్కొండ కొనకు జని
యచటనుండి క్రిందికి జూడ నగాధంబగు లోయ గానుపించెను.
అంత నొదలం గరములు జోడించి యొంటి కాలున నిలుబడి
"గౌరీ శంకరులారా! మీకొరకై నే నిన్ని శ్రమదమాదుల బడి
మిమ్మ్మ గాంచనేరక, విసికి, జీవముల ద్యజింప నుంటిని, మీరు
సత్యముగ నిందుండి, నే మిమ్మన్వేశించు చున్నట్లు దెలిసికొనుచు
నాకు గాన్పింప కున్నచో నా ఆత్మ హత్యా దోషము మిమ్మ్మ
జుట్టుకొనుగాక! యని తటాలునఁ గ్రిందికి యురుకు నంతలో
పార్వతీ సహితుడై వృషభ వాహనా రూఢుడగు నా పరమశివుడు

ప్రత్యక్షమై సుబాహుని వెనుకకు లాగెను. యెవరీ యువరోధము గల్పించిన వారని వెనుదిరిగి జూడ తల్లి జెప్పిన చిహ్నముల బట్టి కిరా గౌరీ శంకరులుగా దలంచి, సాష్టాంగ దండప్రణామ మాచరించి నిలిచి దా వచ్చిన తెరం గెరిగించి యీ వేళనే యట్లతద్ది యగుట శుభము, యిపుడే మీ రేతెంచి మద్గృహ పావన మొనర్చి మమ్మూ గృతార్థుల జేయుట మా గోరిక యనె. పరమశివు డంత నబ్బాలుని నీవు గోరకున్నను రా నుద్దేశించియే యున్నాడ, నీకు మాయందుగల భక్తికి మేము సంతసించితిమి. లెమ్ము పోదమని యతని దోడ్కొని చనెను."

"మందహాస సుందర వదనారవిందుండగు యర్ధనారీశ్వరుడు వృషభవాహనారూఢుడై వచ్చుటఁగాంచి పురజనులు శివాగమనమును గుర్తెరిగి పురబాహిరప్రదేశమున నిలిచి శివునెదురుకొని నీరాజన్యము లెత్తి నివ్వ్రాలంబడి పురమునకుఁ దొడ్కొనిరాగా, నబ్బాలుడు తన గృహమున కు దోడ్కొని పోయెను..... గౌరీ శంకరులా పురవాసు లొనర్చు పూజలగ్రహింపుచు దివసత్రియ మప్పురమునసే వసియించి నాలవ దినోదయమున, దమ్మ సేవింపవచ్చు నందరిగాంచి, యిట్లనియె."

"ఓజనులారా! సుబాహుని నిమిత్త మే, మేమింతదనుక రావలసివచ్చినది. ఇతడు జగత్ప్రఖ్యాతి గాంచిన కౌరవవీర కోటికిం జెందినవాడు, మద్భక్తుడుగూడ. ఇంతటినుండి మీరు ప్రతి యాశ్వీయుజ శుద్ధ పంచమీ దివసమునను క్షీరసమ్మిళిత మృత్తికతో నా స్వరూపమును నిర్మించి, ఆ ప్రతిమను నాకు మారుగా పూజా ద్రవ్యములతో నభిషేకించుడు. మీరు

ధర్మ విరుద్ధముగ జంచరింపక, తామసాహార వర్జితులై నాయందు భక్తి మీకు గల్గియున్న శీఘ్రకాలమునసే మోక్ష మొనగూడు. పరమేశ్వర దివ్యోపదేశమును విని యందరు ముదమందిరి."

పిమ్మట పార్వతీదేవి సలహా చొప్పున సుబాహునకును, ముందుదహరింప బడిన గౌరియను కన్యకకును వివాహము నిశ్చయింపబడగా "కురువంశమునకుఁ జెందిన వా రెల్లరుఁ గూడ వచ్చిరి." —— "తత్సమయమున వధువునకు అష్టదిక్పాలకు లెనిమిది (అష్టయిశ్వర్య ప్రదములగు) దివ్య ప్రవాళముల కానుక నిచ్చిరి. త్రి మూ ర్తు లు దివ్యప్రభావ సంపన్నములగు ప్రవాళత్రియమును శేషుడు పుత్తెంచిన నాగమణితో నీ యేకాదశ ప్రవాళముల జేర్చి, హస్తకంకణము నిర్మించి గౌరి కొసగి కుమారీ! యీ దివ్యప్రభా సంకలిత కలాపమును ధరియింపుము. ఇద్దాన భద్రంబగు అమరదత్తంబగు నియ్యది మీ వంశీయు లెల్ల రేమఱక ధరించి సుభము లొందుదు రనిరి. అంతట వధువగు గౌరి శివునకు బ్రణమిల్లిన పుత్రి! నీవిక మీ సంతతికి ప్రధాన కారణురాలవగుట యిక నీ నామ చిహ్నముగ మీ సంతతి గౌరలని పిలువంబడుదురు గాక. నీవును నీ భర్తయు మాయందు భక్తి యుక్తులరయి చిరకాలము జీవించి సుసంతానముగాంచి పిమ్మట సాయుజ్యమునుఁ జెందుదురుగాక. మీ సంతానము వర్ధిల్లుగాక అని తిరోహితులైరి."

[దాడి ఆదినారాయణ: గౌర కులోద్భవము, (రంగూను, 1936), పు. 2 - 12.]

(3) గవరలలో విశేష వ్యాప్తిఁ గాంచిన వేంగినాటి గాథ భాస్కరాచార్య కృత వైశ్య పురాణ గాథ ననుసరించి యున్నదని తెలియుచున్నది. ఈ గాథనుఁ గూర్చి సుప్రసిద్ధంధ్ర

చరిత్ర కారులైన శ్రీయుత చిలుకూరి వీరభద్ర రావుగారు కొంతవరకు విమర్శించి యున్నారు: యీ విమర్శనము "విష్ణువర్ధనుడు-వాసవీకన్య" అను వ్యాసమున "రాజరాజనరేంద్ర పట్టాభిషేక సంచిక" (రాజ మహేంద్రవరము, 1922) లో ప్రచురింపఁ బడినది. ఈ వ్యాసమున వైశ్య పురాణ గాథ నిట్లు సంగ్రహపఱచి యుండిరి:

"రాజ రాజ నరేంద్రుడు క్రీ. శ. 1022 మొదలుకొని 1063 వఱకును బరిపాలనము చేసెను. తరువాత వీని కుమారుఁ డగు కుళోత్తుంగ చోడుఁ డను రాజేంద్రచోడుఁడు క్రీ. శ. 1118 వఱకును బరిపాలనము చేసెను. ఈ విష్ణువర్ధన భూపతియో దిగ్విజయము గావించి వెనుగొండ పట్టణమునకు వచ్చి తత్పురా ధీశ్వరుండును ఉద్వాహకుల గోత్రుడగు కుసుమశెట్టి కూతురు వాసవీ కన్యను జూచి మోహించి యామెను దనకిచ్చి పెండ్లి చేయవలసినదని వైశ్య వరుల నడుగగా మొదట వారు వల్లెయని యొప్పుకొని పిమ్మట యొప్పుకొనరైరి. అందులకు రాజు కోపగించి వారలను జయించి వాసవీ కన్యను బలాత్కారముగాఁ గొని తెండని కొంత సైన్యమును బంపించెనట! ఈ రాజుతోఁ బోరాడలేక యా వైశ్యులలో 612 గోత్రములవారు మారువేషములను ధరించి పాటిపోయి ప్రాణములను దక్కించుకొనిరి గాని 102 గోత్రములవారు మాత్రము వాసవీ కన్యతో నగ్ని గుండమునఁ బ్రవేశించి నాశనమైరి. ఈ 102 గోత్రముల వారి మట్టుకె ద్విజ వ్యవహారము నడుచు చున్నది. గాని తక్కినవారు వర్ణభ్రష్టులై దేశాంతరముల బట్టిరి. వైశ్యులయు కన్యకయు శాపముచే విష్ణు వర్ధనుఁడును మృతుఁడయ్యెను." (రా. రా. న. ప. సంచిక, పు. 146).

(4) "విష్ణువర్ధనుడు — వాసవీకన్యక" గాథయే మార్కండేయ పురాణోత్తరభాగమున మఱియొకరీతిని దెలుపఁబడినది. ఈ మార్కండేయ పురాణోత్తరభాగము తెలుగు లిపిలో సంస్కృతమున వ్రాయబడి, మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమునందు R. No. 3726 సంఖ్యఁగలదైయున్నది ఈ కథయొక్క యాంధ్రీకరణమును శ్రీయుత చిలుకూరి వీరభద్రరావుగారు ముందు పేర్కొనఁబడిన రాజరాజనరేంద్రపట్టాభిషేక సంచిక (పు. 147) లో ప్రకటించియున్నారు. దీనినిఁగూడ నీదిగువఁబొందు పఱచడమయినది.

"మాళవ దేశాధిపతియు, ఉజ్జయిని పురాధిపతియు, శృంగవంశ సముద్భవుఁడు నగు రాజ రాజ నరేంద్రుఁడు దిగ్విజయార్థము రెండుకోట్ల సైన్యముతో బయలుదేఱి నాగపురి, కాశీ, మధురా, సింధు, కౌశాంబి, మిథిలాగిరి, వజ్రపురా ధీశ్వరులను జయించి, బంగాళ దేశాధిపతి యగు వృంతకుని, నోడ్ర దేశాధిపతియగు దండపుని నోడించి కళింగ దేశమున బ్రవేశించి పుంసపాలుని సుతుఁడును, పుంసపారుని పౌత్రుఁడునైన పుంసపాటిని జయించి, గాంధార రాజును నోడించి, మహారాష్ట్ర కర్ణాట రాజుల ధట్టించి, దక్షిణదేశ రాజుల నోడించి, కాళహస్తి కేతెంచి, వెలమరాజు కుమారువి జయించి వంగదేశమునకు (వంగవోలు) బోయి మాండపాలుని జయించి, అంగ దేశమునకు విజయంచేసి, కరదండుని, కరదండుని పౌత్రుడును, కారదండుని పుత్రుఁడునైన కవిదండుని నోడించి విజయవాటికఁ బ్రవేశించి, యింద్రకీల పర్వతము నెక్కి-

కనకదుర్గను సేవించి ఫేనకాండము (పెనుగొండ) నకుఁ
బోవును. సర్వరత్న శోభితంబును విశ్వకర్మ నిర్మితంబు నగు
ఫేనకాండ పురమునఁ గుబేర పుత్రుడగు నలకూబరుని
శాపవశముచేత యక్షు జాతులైన వైశ్యులు నివసింతురు.
శృంగవంశ సంజాతుడైన రాజరాజ నరేంద్రుఁ డాపట్టణముఁ
బ్రవేశించి కోటికిఁ బడగయెత్తినఁ ధనాధ్యుఁడగు కుసుమశెట్టి
పుత్రికయగు వాసవీ కన్యను మోహించి యామెను దనకిచ్చి
పెండ్లి చేయవలసినదని కోరగా వారు పల్లెయని పలికి
మోసము చేయును, కాన వేయి భటులను బంపఁగా భయపడి
కొందలు భూదగ్ధి వేషధారులై ఆభీరకళింగాది దేశములకుఁ
బాఱిపోవుదురు. భూద్రాచారైక సంపన్నులును, త్యక్తవేదోక్త
కర్మకులును, గోత్రహీనులునై కొందలు ఆభీరులలోను,
కాళింగులలోను, గలిసిపోవుదురు. మఱికొందరు భుక్క
భూపాల దేశమునకుఁబోయి భుక్కవిళులు (బుక్కాకోమటులు)
నగుదురు. తక్కినవారు వాసవీ కన్యతోఁగూడ నగ్నిగుండమున
ప్రవేశింతురు. వాసవీ కన్య నగ్ని ప్రవేశించు నప్పుడు వైశ్యులు
వేదోక్తకర్మ లాచరించిన ధనహీనులును, పురాణోక్తకర్మల
నాచరించిన ధనాధ్యులు నగుదురని వక్కాణించునట!"

(5) ఎడ్గర్ థర్ట్సన్ దొరగారు తమ దక్షిణహిందూదేశ కులచరిత్రలలో గవరలనుఁగూర్చి యిట్లు వ్రాసియుండిరి:

"ఈ జాతి వారలు ముఖ్యముగా విశాఖపట్టణము జిల్లాలో నివసించు చున్నారు. వ్యవసాయము, వ్యాపారము వీరల వృత్తులు. కోమట్లలో గవరశాఖ ముఖ్యమైనది. వాస్తవమున వీరు గవర కోమట్లే. గౌరీదేవిని వీరి కుల దేవతగా పూజించుటచే వీరు గవరలని పిలువబడు చున్నారు."

"వీరిలో వ్యాప్తి యందున్న గాథ ప్రకారము గవరలు మొదట వేంగి పట్టణవాసులు. వేంగి గోదావరి జిల్లాలోనున్న యేలూరు దగ్గర నుండెడి తూర్పు చాళుక్య రాజులకు రాజధాని. ఆ దేశపు రాజు ఘోపా పద్ధతి ననుసరించియున్న యొక గవర స్త్రీని జూడ నిచ్ఛగించెను. యిందుకు గవరలు సమ్మతించుట లేదు. రాజాజ్ఞ పరికారము, గవరల యిండ్లు కాల్చబడెను, కొందరు కాలుచున్న యిండ్లలోనే యుండి మరణించిరి, యితరులు వారి స్త్రీలను పెట్టెలలోనుంచి నదితీరమును చేరి ప్రాణములను గాపాడు కొనిరి. వారు వెంటనే ఓడల నెక్కి అనకాపల్లి తాలూకాలోని పూడిమడక యను రేవు స్థలమున దిగిరి. అచ్చటనుంచి కొండకర్ల యను స్థలమునకుఁ బోయి, తారలు ఓడలలో వచ్చినందున అచ్చట వాడపల్లి లేక ఓడపల్లి యను గ్రామమును స్థాపించిరి. తదనంతరము వారు గవర్ల అనకాపల్లి యను మరియొక గ్రామమును స్థాపించిరి. అనకాపల్లి స్థాపకుడైన పాయకరాయని యాహ్వానము ప్రకార ముత్తర దిశగా వెళ్లి అనకాపల్లి పట్టణమున గవరపేట యను స్థలమున స్థిర నివాసులైరి.. గవరపేటను స్థాపించుటలో పాలకర్రకు బదులుగా చెదపట్టని చంద్రకర్ర వాడుక చేయుటచే అనకాపల్లి యెల్లప్పుడు నభివృద్ధి గాంచి యున్నది."

"ఈ జాతివారల పూర్వపు వృత్తి వర్తకమని జెప్పుదురు. అందుచేతనే వీరల యింటి పేరల్లో జాలవరకు శెట్టి శబ్దము గానవచ్చు చున్నది. ప్రస్తుతము గవరలు వ్యవసాయదార్లు. మరియు విశాఖపట్టణము జిల్లాలో మిక్కిలి కష్టపడి పనిచేయు సర్వశ్రేష్ఠమైన కృషీవలులని ప్రతీతి గాంచి యున్నారు."

---

1. E. Thurston: Castes and Tribes of Southern India, Vol: II, Madras, 1909, Pp. 277—9.

మూడవ అధ్యాయము.

గవరలకు సంబంధించు గాథల విమర్శనము

గత అధ్యాయము నందుఁ బ్రహరించిన మొదటిగాథను గురించి శ్రీయుత భోగలింగాచార్య గారేవిధమయిన ఆధారమును జూపుటలేదు. గవరలలోఁగూడ విశేషముగ వ్యాప్తిలోనున్నది వేంగినాటి గాథయే, అందు తురుష్కపరిభవమునుఁ బేర్కొనలేదు. "కౌరవ "శబ్దము "గవర" శబ్దముగా నెప్పుడుయెట్లు మారెనో, గవరలాంధ్రదేశమునకెప్పుడు వచ్చినడియు, "నేటివరకీకులమున నాడువాండ్రు గాజులతొడగించుకొనుటలే" దనుటకు ప్రత్యక్షప్రమాణ మెచ్చట కానగునో, "పరీక్షిన్మహారాజు తనకాలమునకు మిగిలిన కౌరవరాజబృందమును తననుచేర్చుకొనుమని దిట్టతమముగు ప్రయత్నము సలిపినను సఫలీకృత మనోరథుడుకాక" యుండిన పరిస్థితులలోఁదాను ప్రేమించిన రాజపుత్రిని బలాత్కారమున నైననేల తీసికొనపోయి వివాహమాడలేదో, నిరంకుశ ప్రభుత్వముజేయ నిశ్చయించిన వానిపలె పరీక్షిత్తు ప్రేమించిన రాజపుత్రిక నేడుదినములలో నీయకుండినఁ గౌరవులను నాశనముజేనెదనని శాసించుటకు బదులుగా — తానాకన్యకనెత్తుకొనిపోయిన నడ్డమువచ్చువారెవరుండిరి; యీయుపద్రవము పరీక్షిత్ప్రజ్ఞా కాలమున నెప్పుడు, యేస్థలమున జరిగియుండెనో — యిత్యాద్యనేక ప్రశ్నములకు సరియైన సమాధానమునీయలేదు. గ్రంథాధారముల బేర్కొనలేదు.

శ్రీయుత ఆచార్యగారు వ్రాసినగాథ మహాభారతమునఁ గాని, మరియేపౌరాణిక గ్రంథమునఁ గాని, యెచ్చట

వివరింపబడినదియుఁ దెలియలేదు. గవరలలో నిప్పుడుమిక్కిలి వ్యాప్తిఁగాంచిన వేంగినాటి గాథలో పరీక్షిత్తుయొక్క ప్రశంసయేలేదు. పాండవులయొక్కయు, పరీక్షిత్తుయొక్కయు చెడునడత లచ్చటచ్చట మహాభారతమునఁ గాననగుచున్నవి. ఉదాహరణమునకు పరీక్షిత్తు శమీకమునికంధరమున మృతసర్పమును వైచిన యపచారమును, శృంగిముని శాపమును, యేతత్కారణమున పరీక్షిన్మహారాజు మరణము - యిత్యాదివిషయములు మహాభారతమునను, పురాణాదులలోను, రచింపఁబడియుండ, శ్రీయుత ఆచార్యగారు చెప్పెడిగాథ నేల రచించియుండరు? వాస్తవమున నిట్టి దుష్కృత్యమేదియు జరుగలేదని మాయభిప్రాయము.

మరియు శ్రీయుత ఆచార్యగారు బ్రహ్మశ్రీ పెండ్యాల వెంకటసుబ్రహ్మణ్య శాస్త్రిగారి మహాభారతవిమర్శనమునాధారముగఁ గైకొనినట్లు తెలియుచున్నది. శ్రీ శాస్త్రిలవారు "మహాభారతచరిత్రము" "పరీక్షిత్తు" అనురెండు గ్రంథములను వ్రాసియుండిరి; కాని ఆచార్యగారు చెప్పిన గాథ యీరెండు గ్రంథములలో నెచ్చటను గానరాదు, ఈ గ్రంథములను బట్టిచూడ శ్రీయుత ఆచార్యగారి యుద్దేశములకు ప్రతికూలములగు నుద్దేశములను బ్రహ్మశ్రీ సుబ్రహ్మణ్య శాస్త్రిలవారి గ్రంథములు దెలుపుచున్నవి. ఈ గ్రంథములలో పరీక్షిత్తు యొక్క ధర్మపరిపాలనమునుగూర్చి యిట్లు వ్రాయబడినది :

"స్వశత్రువు పలాయితుఁడైనం దద్వంశమునందును దద్దేశము నందును విరోధభావము భారతీయుల కుండకపోపుట స్వభావము. మఱియు ధృతరాష్ట్రి పుత్రుఁడగు యుయుత్సుఁడు

రాజప్రతినిధి యగుటచేఁ బ్రజలలోఁ దృప్తియుఁ గలిగెను. పరిక్షిత్తు యుయుత్సునివల్ల రాజనీతిని నేర్చి కృపునికడ నస్త్రశస్త్ర విద్యలు నేర్చి ప్రజారంజకముగా బరిపాలించుటయే కాక యన్యులతో విరోధము పెట్టుకొన కుండుటచే నితరులును బరిక్షిత్తును ద్వేషింపరైరి. దీనిని గూర్చి మహాభారతమునఁనే యిట్లు కలదు.

"శ్రీమంతుడు మహా బలవంతుడు ధర్మమువలననే ధర్మముఁ దెలిసినవాడు నగు పరిక్షిత్తు ధర్మము మూర్తీభవించినట్లే భూదేవిని బాలించెను. అతనిని ద్వేషించువా రెవరును లేరైరి. అతఁ డెవ్వరిని ద్వేషింపనులేదు. అతఁడు సర్వ భూతముల యందును బ్రిజాపతివలె సముడయ్యెను. బ్రిహ్మ క్షత్రియ వైశ్య శూద్రులు తమతమ కర్మములయందు మంచి మనస్సు కలవారై మెలగిరి. ఆ మహారాజు వితంతువులను అనాథలను అంగ వైకల్యముగల వారిని దీనులను భరించెను. అతఁడు సర్వ భూతములకు రెండవ చంద్రునివలె సుదర్శనుడయ్యెను. సంతోషింపఁ బడిన పోషింపఁ బడిన జనులు కలిగి నట్టియు సత్యవాక్కులు కలిగి నట్టియు దృఢపరాక్రముఁ డైనట్టియు మహా కీర్తిమంతుఁ డైనట్టి యా మహారాజు సమస్త ప్రజలకుఁ బ్రియుఁ డయ్యెను....."

"ప్రజలను సర్వ సమత్వముగాఁ బాలించుటయే కాక వితంతువులను (పాండవులనాఁడు వారు గంగా ప్రవేశము చేయించినట్లు కాక) పోషించుటయు ననాథలను గాపాడుట యను విశేషాంశములచే జన సామాన్యము యొక్క భక్తికిఁ

పరిక్షిత్తు పాత్రుఁ డయ్యెనని చెప్పవలసి యున్నది. సర్వ ప్రజా రంజకుఁడగు ప్రభువగుట చేతనె పరిక్షిత్తును బ్రజలు 'అగ్నిష్టోముల' తోను దేవుని తోడను బోల్చి విశేషముగ వినుతించిరి. పరిక్షిత్తుఁగూర్చి మహా భారతమునసే కాక వైదిక వాఙ్మయమగు "అథర్వ సంహితలోను, ఐతరేయ బ్రాహ్మణము లోను" గూడ నాతఁడు సత్ప్రభు వనియే చెప్పఁబడి యున్నది."

".....కుంతాప సూక్తపు ఋక్కులలో కౌరవ్యుఁ డొకఁడు గృహనిర్మాణముఁ జేసికొనుచు భార్యతోఁ బరిక్షిత్తు సింహాసన మెక్కి మాకు క్షేమముఁ జేయుచున్నాఁ డనుటచే ధర్మజుని నాఁడు నానా కష్టము లనుభవించి దేశ భ్రష్టులైన కౌరవులను దిరిగి హస్తినాపురికి రప్పించి వారు గృహములఁ గట్టుకొని నివసించునట్లు చేసెనని తోఁచుచున్నది. కాని కాలాంతరమున నా కౌరవులు రాజ్యమునఁ బరిక్షిత్తుతో సమానమగు గౌరవమునే పొందియున్నారని యీ క్రింది యైతరేయ బ్రాహ్మణ వాక్యముచే నూహింపఁ బడుచున్నది."

"దేవతలే కల్యాణ కర్మమును జేసిరో యది
కౌరవ్యులచే (ప్రజలు) పొందుచున్నారు.
యజమానులే కల్యాణ కర్మమును జేసిరో యాకల్యాణ
కర్మమును యజమానులు కౌరవ్యులచేఁ
బొందుచున్నారు"

"అథర్వ సంహితలోఁ గౌరవుఁ డొకఁడు గృహముఁ గట్టుకొనుచున్నట్లు మాత్రమె అనఁగా నవీనముగా హస్తిపురిం

జేరినట్లే చెప్పఁబడినది. ఇతరేయ బ్రాహ్మణమున
బైసూక్తమును బారిహ్మాణించుటలోఁ గారవ్యులు
దేవతలుచేసిన శుభకర్మములఁ జేయుచుండిరనియు
యజమానులు కౌతవ్యులచేఁ దాము చేయుకర్మములఁ
జేయించుకొనుచుండిరనియుఁ జెప్పబడుటచే దుర్యోధనాదుల
సంతతివారు క్రమముగాఁ బరిక్షీణ్యమునఁ బ్రవేశించి
ప్రధానోద్యోగపదముల నాక్రమించిరని తోఁచుచున్నది."

"చిన్నతనమునుండియు మహాయుద్ధమువలనను
దుష్పలితములం దలంచియు మనస్సుకరిగి
పరరాష్ట్రక్రమణేచ్ఛను మాని ప్రజారంజనతత్పరుండై
స్వరాష్ట్రాభివృద్ధికర కార్యములను నిర్వహింపఁ గడఁగి
తొలుదొల్తను దేశమునువిడిచి పోయిన కారవులను సన్మానించి
రప్పించి వారు గృహములు కట్టుకొని పాడిపంటలను
భవించురీతిని సదుపాయములఁ జేసెను. అందుల కా
కుటుంబముల వారానందించుచుండిరి."

"కారవుల నిటుల సంతోషపెట్టి నదులనుండి నీటిని
గాలువల మార్గమున భూమిపైఁ బ్రవహింపఁ జేసి
సస్యములువృద్ధియై పంటలభివృద్ధి నొందునటులఁ జేసెను.
ప్రజలు సుఖమున నుండిరి."

"హిమవత్పర్వత పరిసరమున నుండిన రాజ్యము
కురురాజ్యము. ఆ రాజ్యభూమి పాడిపంటలు, బంగారము,
ఇనుము, రత్నములు గలిగి రథమార్గములు, బండిదారులు,
కాలిదారులు కలిగి జనపదముల కష్టసుఖములఁ దెలిసికొను

స్థానికపాలన సంస్థలుకలిగి నానాదేశములవారు వచ్చిపోవుచు వర్తకము విరివిగా జరుగుచుండుటచే వివిధభాషల మాటలాడువారు కలిగి చోరభీతి యెడనెడ మార్గములలోఁ గలుగుటచేఁ దన్నివారణోపాయములు కలిగి యందఱు సమానముగా సుఖము ననుభవించురీతి విరాజిల్లుచుండెనని యొకబుషి పృథివీసూక్తమునుపేరున గానముచేసెను."

"పరిక్షిత్తును స్తోత్రము చేసినయెడల పశు భాగ్యాభి వృద్ధి యగుననియు దేవతల స్తవముతో నది సమ మనియు నాటి బుషులే తలచు చుండిరి. మరియు నాతఁడు సర్వసము డనియు నందఱకుఁ బ్రేమాస్పదుఁడగు రాజనియు వేయునేల భగవత్సము డేయని యజ్ఞ కర్మలయందు బాహ్మణాచ్ఛంసి "న్యాంఖ" గా గానము చేయుచుండెను. (న్యాంఖ యనగాఁ బదునాఱోకారము లుచ్చరించి పిమ్మట శబ్దము నుచ్చరించుట అది యిట్లుండెను. "ఓ ఓ ఓ ఓ ఓ ఓ ఓ ఓ ఓ ఓ ఓ ఓ ఓ ఓ ఓ పరిక్షిత్–అని.)"

"పరిక్షిత్తు కాలమున నాతనితో సమానముగాఁ గౌరవులు యజ్ఞాదులఁజూడ నేఁగినపు డాయజ్ఞములలో గౌరవించు చుండిరని స్పష్టపడు చున్నది. న్యాంఖోచ్చారణ మిపు డాంగ్ల ప్రభువులకుఁ జేయు "హిప్ప హిప్ప హురేవ్" అను నుత్సాహ వాక్య సమ మగును."

"మఱియుఁ బాండవులు మహా ప్రస్థానికమున కేగునపుడు ధర్మజుడు తన రాజ్యము నంతయు యుయుత్సుని పరముచేసి పరిక్షిత్తునకుఁ బట్టాభిషేకము చేయుమనుటలోఁగూడ విశేషము

కలదు. ముప్పది యారేండ్ల వయస్సు కల పరిక్షిత్తునకే ధర్మజుఁ డేల రాజ్యాభిషేకము జేయరాదు? ఇందును ధర్మజుని రాజనీతి నైపుణ్యము కాన్పించు చున్నది. వైశ్యా పుత్రుడగు యుయుత్సునకు రాజ్యాభిషే కార్హత లేదు. కాన యుయుత్సుడు రాజ్యమును రాజ ప్రతినిధిగా నుండి పాలించునే కాని రాజుగా నుండడు. తన కప్పన సేసిన రాజ్యమును బరిక్షిత్తునకు రాజ్యాభిషేకముఁ జేసి దుర్యోధన పుత్రుని రప్పించి యాతనికిఁ బ్రాచీనపు కౌరవులకుఁ గల గౌరవముల నొసంగునట్లు పరిక్షిత్తుచేఁ జేయించి యుండును"

"శమీకుడు పరిక్షిత్తు పాలనమును పితామహుడగు ధర్మజుని పాలనముతోఁ బోల్పక పాండుని పాలనముతోఁ బోల్చుటకు హేతువేమి? ధర్మజుని పాలనమున దేశము నానా కష్టములను పొందిన దనుటయే కాక, జ్ఞాతు లనబడు కౌరవులకు బహు కష్టములఁ గలిగించెను. పాండురాజు ధృతరాష్ట్రునఁ డంధుడై రాజ్యార్హుడు కాకుండినను దా నా ధృతరాష్ట్రుని సింహాసన మెక్కించి యాతనికిఁ బెక్కు మర్యాదలఁ గలుగఁ జేసి యుండెననియుఁ బరిక్షిత్తు కూడ నట్లే రాజ్యచ్యుతినొంది దేశ భ్రష్టుడైన దుర్యోధన పుత్రుని దెచ్చి స్వసమాన గౌరవముల నాతనికిఁ గలుగఁ జేసి యుండెననియు శమీకుని వాక్యమున్పష్టపఱచు చున్నది."

"మొత్తమునకుఁ బరిక్షిత్తు రాజ్యము సర్వజన సుఖకరముగా నిరువది నాలు గేండ్లు ప్రవర్తించెను."

"పరిక్షిన్మహారాజు ముప్పది యారేండ్లుత్తమ విధినే బ్రహ్మచర్యము నవలంబించి యధీత వేద వేదాంగుఁడై

"ఫలవ దర్థావ బోధ పర్యంతము" రాజనీతి నభ్యసించి గార్హస్థ్యముచే "బురుషార్థత్రయమును" సాధింపఁదలఁచెను."

ఫలవదర్థావ బోధపర్యంపము = అర్థమును ఫలవంతముగాఁ దెలిసికొనుట (శాస్త్రమును జదువుటయే గాక దానిఁ దగినరీతి నుపయోగించుట.)

(పెండ్యాల వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి : "పరిక్షిత్తు," పిఠాపురము, 1931, పు. 65-8, 70-1, 74; మహాభారత చరిత్రము, పిఠాపురము, 1933, పు. 309-310, 312, 314-316.)

ఇట్టి సుగుణసంపన్నుడగు పరిక్షిత్తు వలన శ్రీయుత ఆచార్యగారు వ్రాసిన గాథలోని దుష్ప్రాప్యము జరిగెననుట మిక్కిలి యసంభవమని స్పష్టపడుచున్నది.

ఇది యంతయుఁగాక గవరలు, సెట్లు, యిత్యాది సన్నివేశ వర్తకజాతులు "బలదేవ, వాసుదేవ, ఖండలి, మూలభద్ర వంశోద్భవు" లని వారల శాసనములలోఁ జెప్పుకొని యున్నట్లు ముందు రాబోవు నధ్యాయములలో దెలుపఁబడును.[2] వైశ్యజాతులవారు కొందరు కుబేర వంశీయులమని చెప్పుకొనియుండిరి; యీ యంశము వైశ్యపురాణమున నిట్లు చెప్పఁబడియున్నది:

---

2. గవరలు కౌరవులయినచో గవరకోమట్లు కూడ కౌరవులై యుండవలయును కదా! అట్లు వైశ్యపురాణమునఁగాని, మరియే స్థానిక కులగాథలలోఁగాని చెప్పబడకుండుట యీ సందర్భమున విచారణీయాంశము.

గీ॥ మరకత మణిదీప్త మహితమై మించిన, మనుజ కేతనంబు
మహిమనిచ్చి
దాన ధర్మ కీర్తి ధన దాంకులన మీరు, వసుధ వెలయుఁ
డనుచు వరము లొసగె

(భాస్కరాచార్య ప్రణీతంబైన వైశ్యపురాణము, పంచమాశ్వాసము, ప. 18. పుట 44, చెన్నపురి, 1929).

వేరొకచోట "చతుర్ముఖబ్రహ్మకు పుత్రుండు పులస్త్యుండును దత్పూనుండు విశ్రవసుండును, నతనికిఁ బ్రియతనూజుండును నలకాపురీశాసకుండును నగు కుబేరుని యంశసంభవు" లని వర్ణింపఁబడియున్నారు. (వైశ్యపురాణము, వ, 108, పు. 83).

రాజువద్దకువెళ్ళిన వైశ్యరాయబారులలో నొకఁడైన బాలిసెట్టి యిట్లనెను.

సీ॥ పడగ శిల్లోత్రుండు భాను సమాసుండు బలికె ధర్ముము
పుట్ట బాలిసెట్టి
దేవ రెండవ జాతి తేజోధి కుండవు దికుఁలు గెల్చిన
ధీర మతివి
వైశ్యవర్ణికుల మేము ధనదాంశభవుల మదింత కాలము
ధర్మ మిట్లు నడచె
నిప్పుడు నీవేల యీరెండు జాతులు సంకరంబులు
గాఁగ సమయఁ జేయ

తే॥ వలదు నృపవంశవర్య యీవనిత బొల్లి, యగుట యిది
ధర్మ వర్తన మగునె చెపుమ

చెప్పితిమి నేర్చునట్లుగా జిత్తగింపు, మనుచు మొక్కిక్కిన
నిట్లను నవని విభుఁడు, ”

(వైశ్యపురాణము, ఆ, 7, ప. 285, పుట. 98, చెన్నపురి, 1929).

రెండవగాథ:- ఇందుఁ జెప్పఁబడిన దుస్సలకుమార్తెయగు గౌరియొక్క నామముకాని, దుస్సహుని కుమారుఁడగు సుబాహు నామముకాని, వీరిరువురికిని జరిగిన వివాహ వృత్తాంతము కాని, యే తద్గౌరి సంతతి వారలు గౌరలని పిలువ బడెదరని వచించిన శివుని యాశీర్వాదమునుఁ గూర్చి కాని జైమిని భారతమున నెచ్చటను రచింపఁ బడినట్లు కానవచ్చుట లేదు.

పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవి ప్రణీతంబైన జైమిని భారతమున దుస్సలనుగూర్చి యిట్లు చెప్పబడియున్నది. 2A

---

2 A:- పినవీరభద్ర కవి విరచిత జైమిని భారతము ననుకరించుచు మదురా సంస్థానాధీశ్వరుఁడగు విజయరంగ చొక్కనాథుని యాస్థాన కవియైన సముఖము వెంకట కృష్ణప్పనాయకునిచే రచింపఁ బడిన జైమిని భారత వచన కావ్య మొకటి కలదు. దీనిలోఁ గూడ శ్రీ ఆదినారాయణగారు చెప్పిన గౌరి-సుబాహువివాహ గాథ కానరా కున్నది.

క. "చాకులచే గాండీవి మ, హారథికుల తోడ వచ్చెనని విని
గుండెల్
నీకై సైంధవతనయుఁడు, పేరోలగ ముండి బిట్టు
పిఱువడి చచ్చెన్."

చ. "తనయునిఁజూచి దుస్సల పదంబులు తొట్రి పడంగ
నేడ్చుచున్;
దన నగరంబు వెల్వడి పృథా తనయుం డని లోన
మున్ను నా
పెనిమిటిఁ ద్రుంచి యిప్పుడిదె బిడ్డనిఁ జంపె
ననాథఁ గావవే
ననుఁ గృపనంచుఁ గృష్ణుచరణంబులపైఁ బడఁ
బార్థుడత్తఱిన్."

క. "అరదము గుప్పునడిగిసో, దరికిం బ్రణమిల్లి వలదు
తనయ వియోగా
తురత మన పాలిటికినీ, హరి గలఁడు కృపా
సముద్రుఁ డడలకు మనుచున్."

క. "అంబుజనాభునిఁ గొల్చిర, యంబునఁ బురి కరుగు
దెంచి యాస్థానము లో
నం బొలిసినసుతు శౌరిక, రంబున నిమురంగ
లేచి ప్రణమిల్లుటయుఁ."

(పినవీరభద్రకవి కృత జైమిని భారతము అశ్వమేధపర్వము, 8వ అధ్యాయము, 156, 157, 158, 159, పద్యములు, పుట, 161-చెన్నపురి, 1929).

ఇఁక దుస్సలనుఁ గూర్చి శ్రీ మదాంధ్ర మహాభారతము నందేమి చెప్పఁబడియున్నదో తెలిసికొందము:

".....అంతట సింధురాజ కుమారుల సైన్యములలో చావగా మిగిలినవారు.....అరనునిమీద మరల బాణములు ప్రయోగించిరి. అపుడు అర్జనుడు నవ్వుచు, అనేక విధములగు బాణములచేత వా రందరిని నిమిష మాత్రములో వధించె. ఈ సమాచారం బంతయు ఆ సింధు దేశపు పట్టణమం దుండెడి దుస్సల విని, యుద్ధ భూమికి వచ్చి, తన మనుమని తీసికొని, అర్జనుని చూడవచ్చె. యీ దుస్సల దుర్యోధనుని చెల్లెలని యెరుగవలయు. అట్లు వచ్చిన దుస్సల అర్జనుని జూచి, భోరున పెద్ద గొంతెత్తి యేడ్చుచు కన్నీరు విశేషముగా కార్చు చుండగా, నపుడు అర్జనుడు దుస్సలయందుగల దయచేత రథముమీదనుంచి క్రింద దూకి తన గాండీవమును క్రింద బెట్టె. అపుడు (దుస్సల) అర్జనునితో నిట్లనియె:-

ఈ పిల్లవాడు నీకు అల్లుడైన నా కొడుకునకు కొడుకగును. వీనిని కాపాడుమని దుస్సల చెప్పగా దానితో అర్జనుం డిట్లనియె:-

నీ కొడుకగు నా అల్లుడు యిప్పు డెక్క డున్నాడని యడుగగా ఆ దుస్సల వెక్కి వెక్కి యేడ్చుచు యిట్లనియె. ఓ తమ్ముడగు ఆర్జునా! నా భర్తయగు సైంధవుని అతి భయంకరమగు భారత యుద్ధంబులో నీవు చంపిన సమాచారంబును నా కొడుకు విని, దుఃఖమందు మునింగి యుండె, యిపుడు నీవు వచ్చుచున్నాడవని విని,

ప్రాణములను విడిపించెనని దుస్సల చెప్పుచు పెద్దగా గొంతెత్తి యేడ్వగా, యా మాటను అర్జనుడు విని దుఃఖము గలవాడై, తల వంచుకొని దుఃఖంపు చుండగా, ఆపుడు ఆ దుస్సల అర్జనుని జూచి మరల యిట్లనియె:-

మీకు మా అన్నఅగు దుర్యోధనాదులు చేసిన యాపదలను నీ విపుడు తలచవద్దు. నా భర్తయగు సైంధవుడు మీకు గావించిన అపకారములను నీ విపుడు మరచి, తండ్రి లేని యీ బిడ్డయందు నీ కృపా దృష్టి నుంచుము. నీవు శరణాగతులను రక్షించువాడవగుదువు. అని యిట్లు చెప్పుచు, తన మనుమడగు ఆ పిల్లవానిని అర్జనుని పాదముల మీద నుంచి, శరణు శరణు నన్ను కాపాడుము, కీర్తి ధర్మములను పొందుమని ఆ పిల్లవానిచేత అనిపించగా నపుడు అర్జనుడు అధిక దుఃఖము గలవాడై యీ రాచ కులమును కాల్పనా? యిది క్రూర భావమునకు మూల మగునని తలచుచు ఆ దుస్సలతో నిట్లనియె.

ఓ అక్కా దుస్సలా! దుర్యోధనుడు దుర్మార్గు డగును, ఆ దుర్యోధనుని కంటె మేము మిక్కిలి దుర్మార్గు లగుదుమా. మావలననే యింత కీడు సంభవించినదని అర్జనుడు దుస్సలతో చెప్పి మంచి మాటల చేత ఆ దుస్సలను ఊరార్చి, దాని శిరస్సును తన రొమ్ముయందు చేర్చుకొని, దుఃఖింపవద్దు పోవుమని చెప్పగా, నంత దుస్సల సంతోష చిత్తము గలదై తన మనుమని సైన్యములను తీసికొని పోయెను,"

(శ్రీ) మదాంధ్ర మహాభారతము, బి. టి. పి. రాఘవాచార్య ప్రణీతము, అశ్వమేధ పర్వము, ఆశ్వాసం 4, పుట 89, 90, చెన్నపురి, 1935.)

దుస్సల వృత్తాంతము ఆంధ్ర మహా భారతమున
జెప్పఁబడి నట్లే ప్రతాప చంద్ర రాయిగారి మహాభార తాంగ్లాను
వాదమునందుఁ గూడ దెలుపఁ బడి యున్నది. (చూడుడు.
ప్రతాప చంద్ర రాయిగారి "మహా భారతము, ఆంగ్లాను వాదము,
అశ్వమేధ పర్వము, అ. 78, పు. 194-197, భారత ప్రెస్,
కలకత్తా, 1894). దుస్సలకు గౌరి యను నొక కుమార్తె
యుండెనని కాని, దుస్సహునికి సుబాహు వనెడి కుమారు
డుండెనని కాని యిందుఁ జెప్పఁ బడలేదు. [3]

శ్రీయుత ఆదినారాయణగారు పరిక్షీ త్పట్టాభిషేక మైన
పిమ్మట హస్తిపురిలో నొక "చివరి వీధి నొక్క గృహాంతరమున"
గౌరి యున్నట్లును, "పురుష వేషముతో యశ్వారోహణ మొనర్చి
పురము వీడె" ననియుఁ దెలుపు చున్నారు. మహా భారతాది

---

3. సుబాహు నామధేయులగు ఱ్ఱాజులు కొంద రుండిరి. కాని
యీ నామధేయము గలవాడు దుస్సహున కొక కుమారు
డుండెనని ఎచ్చటను గానవచ్చుటలేదు. సుధాన్వుని పుత్రుడైన
సుబాహు వొకడు పరిక్షిత్తు పురమున రాజుగా నుండెను.
మతినారుని కుమారుఁ డొక సుబాహు వుండెను. శ్రీరామచంద్రుని
సోదరుఁడగు శత్రుఘ్నుని కుమారుఁ డొక సుబాహువు. చిత్రకుని
పుత్రుఁ డొక సుబాహువు. మథురానగర రాజైన యుగ్రసేనుని
కుమారుఁ డొక సుబాహువు. శ్రీ కృష్ణుని వలన కాళిందీకి గల్గిన
సుబాహు వొకడు. ప్రతిబాహు కుమారుడును మథురానగరి
రాజును నైన సుబాహు డొకడు.

(Vide Pp. 115 of "Genealogeis of the Hindus-Extracted from their Sacred Writings, by Francis Hamilton, M. D., Edinburgh, 1819).

పౌరాణిక గ్రంథములఁ బట్టి చూడ, మహాభారత యుద్ధకాలము, యుధిష్ఠిరుని పట్టాభిషేకము, పరిక్షీతుని జన్మము, ఒకే సంవత్సరమున జరిగి యుండెను. ఆ సంవత్సరమునకుఁ బిమ్మట ముప్పది యేడవ యేట శ్రీకృష్ణుని నిర్యాణము, కలిగియుగ ప్రవేశము, పరిక్షీతుని పట్టాభిషేకము జరిగి యుండెను. దీనినిఁ బట్టి చూడ గౌరి పుర్రము వీడి నప్పటికి ముప్పది యేడు సంవత్సరముల ప్రాయము కలదియై యుండవలెను. ఈమెకు ముప్పది యేడేండ్ల ప్రాయము వచ్చు వఱకు నవివాహితయై యేల యుండెనో, అప్పటికి తన తల్లియగు దుస్సల మరణించినచో తన పుట్టి నిల్లుండెడి సింధు దేశమును విడిచి, తన్నెవ్వరు నాదరించువారు లేని శత్రు రాజధాని యగు హస్తిపురి నేలఁ జేరెనో బోధపడుట లేదు.

ఇఁక "దుస్సహుని భార్య కురుక్షేత్ర సంగ్రామ సమయమున పూర్ణ గర్భిణి" గా నుండి, "కొన్నాళ్లకు కొక మగ బిడ్డం గనియె" ననియు, "ఆ బాలుండు సుబాహుండను పేర.....ద్వాదశ వర్షప్రాయుడగు నంతలో విద్యఁ బూర్తి" జేసె ననియుఁ, అంతలో ఆశ్వయుజ శుద్ధ పంచమీ దివసము సమీపించ సుబాహుఁడు గౌరీ శంకరులఁ బిలువ నేగెననియు జేరువ నున్న పర్వతమునఁ జేరె ననియు, మరునాడే సుబాహునకు గౌరీ శంకరుల దర్శన మాయెననియు, అంతట గౌరీ శంకరులు సుబాహు నింటికిఁ బోయి రనియు, అచ్చట "కురు వంశమునకుఁ జెందిన వారెల్ల" రి సమక్షమున గౌరీ సుబాహులకు వివాహముఁ గావించిరనియు "గౌర కులోద్భవము"న దెలుపఁబడి యున్నది. ఇది యంతయుఁ జూడ సుబాహునకుఁ

బన్నెం డేండ్ల ప్రాయమున వివాహము జరిగినట్లు స్పష్టపడు చున్నది. ఇంత చిన్న ప్రాయపు సుబాహు నకును గౌరికిని వివాహము జరుగుట యసంభవము.

పై నుదహరించిన విషయములఁ బట్టి చూడ గౌరియు సుబాహువును సమాన వయస్కులై యుండి యుండ వలెను. అందుచేత నిట్టి వివాహము జరుగుట యసంభవము. హస్తిపురికి సమీపమున నున్న గ్రామమున "సుబాహు-గౌరి" వివాహము జరిగియుండినట్లు దెలియు చున్నది. అట్లయినచో యీ వివాహ వృత్తాంతము పరిక్షిత్తునకుఁ దెలియ కుండునా? పరిక్షిత్తు కౌరవుల యెడ నింకను క్రోధ భావమే కలిగి యుండినచో వివాహమునకు విచ్చేసిన కౌరవ బృందమును హింసింప కుండ విడుచునా?

గవరలు వాసుదేవుని వంశీయులని చెప్పుకొని యున్నారు. శ్రీకృష్ణుడు కౌరవులకుఁ గల శత్రువులలో నొకడని మహాభారతమును బట్టి విశదమగుచున్నది. అట్టి గవరలు కౌరవ వంశీయులనుకొనుట యసంభవము. ఈ కులము వారలు సుబాహు-గౌరీ సంతతివారేయైనచో తమ వంశకర్తయగు సుబాహు నామమున నేల కులనామమునుంచి యుండలేదు? శివుని కి సుబాహు–గౌరీ యిద్దరును సమానమైన భక్తులై యుండ కేవలము గౌరీ నామమునను నేల యామె సంతతికి గవరలని పేరిడియుండెను? గౌరీశంకరుల దర్శనము మొట్టమొదట సుబాహునకే లభించినను యీకులనామమునకు గౌరి యెట్లు కారకురాలగును? ప్రాచీన కాలమున మూలపురుషుల నామధేయములనుఁ బట్టియే కులనామము లుత్పన్నములగు చుండెడివి. ఉదాహరణమునకు

"కురు" సంతవారలుతి కౌరవులు, "పురు" వంశీయులు పౌరవులు, "యదు" వంశీయులు యాదవులు, "పాండు" వంశీయులు పాండవులు, "భరతు"ని వంశీయులు భారతీయులు, యిత్యాదివిషయములు సుప్రసిద్ధములు కదా!

మరియు "గౌరకులోద్భవము"నకు శ్రీయుత కేళము నరసింహారావుగారు గ్రంథపరిచయ వివరణమును వ్రాసియున్నారు. శ్రీయుత ఆదినారాయణగారు చెప్పెడిది కేవలమూహామాత్రమే యని యీడిగువ నుదహరించిన "గ్రంథపరిచయ" వాక్యములనుఁ బట్టి స్పష్టపడుచున్నది: (చూడుడు, పు. ii)

"జైమినీ భారతంలోని కొన్నిపద్యాలు, భోగలింగాచారులు గారి వ్యాసం ఊతగా గ్రంథనిర్మాణమయినట్లు చెప్పుకొన్నా, సమగ్ర గ్రంథనిర్మాణానికివి పూర్తిగా ఉపకరించలేదనేచెప్పాలి. ఇవి కేవలాధారాలు—పునాదులుమాత్రమే. భిత్తికనుండి శిఖరంవరకుగల గ్రంథసౌధాన్ని గ్రంథకర్తగారే నిర్మించారు. గనుకనే కొంతవిషయము, కొన్ని పాత్రలుపేర్లు కల్పించునంతటి సాహసానికి గ్రంథకర్తగారు పూనుకొనవలసివచ్చింది. లేకుంటే కథ ముందుకు సాగదు."

జైమిని భారతము నందశ్వమేధపర్వము మాత్రమే నిలిచియున్నది. ఇందు సైంధవతనయుఁడు మరణించినను "వైరి కరంబున నిమురంగలేచి పగిణమిల్లె" నని యుఁడ మహాభారతమున నితఁడు మరణించినట్లే చెప్పబడి యున్నది. ఈ విషయములు ముందేతెలిసికొని యుంటిమి. జైమిని భారతమున నశ్వమేధయాగకాలమున నయ్యెనని చెప్పఁబడు

యుద్ధములు బూటకములు. జైమిని భారతగాథలు దాక్షిణాత్యకవి కల్పితములని కొందరుతలఁతురు." (చూడు డు పెండ్యాల వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారి కృత "మహాభారతచరిత్రము," పుట. 257, పిఠాపురము, 1933). ఇట్లు "గౌరకులోద్భవము" నఁ జెప్పబడినగాథ కేవలమూహ జాలముతోనిండియున్నట్లు స్పష్టపడుచున్నది.

..... ఈ క్రింది గాంధారీ వాక్యములచేఁ గూడ కృష్ణుఁడే సంధి పొసఁగకుండ జేసెనని స్పష్టమగుచున్నది.

"ఓకృష్ణా! నీ విచ్ఛయించుటవలననే కౌరవులనాశము పేక్షింపబడెను. అందువలన నీవాఫలము ననుభవింతువుగాక! [4]

ఐదవ గాథ: ఇదియే గవరలలో విశేషవ్యాప్తిఁ గాంచిన వేంగినాటిగాథ. ఇయ్యది వైశ్యపురాణగాథ కించుమించుగ సరిపోవుచున్నది. మఱియుసీది బహిష్కృతు లోడలలో ననకాపల్లి ప్రాంతములకు వలసవచ్చిన తదనంతర వృత్తాంతము గూడ తెలుపుచున్నది. అందుచే గవరల గాథకు వైశ్యపురాణోక్త గాథయు, దానికి మాతృక యనఁదగిన మార్కండేయ పురాణోక్త గాథయు, మూలాధారము లని స్పష్టమగు చున్నది.

గవరలు, మున్నగు సన్నివేశ వైశ్య జాతుల శాసనములు దక్షిణ భారత దేశమున క్రీ. శ 10వ శతాబ్దము నుండియుఁ

---

4. P. V. Subrahmanya Sastry: A History of Mahabharata, Pithapuram, 1933, Pp. 183.

గాన నగు చున్నవి. ఈ శాసనములలో వీరలు వాసవ-కన్యక యొక్క కాని, భాస్కరాచార్యుని యొక్క కాని, కుసుమశ్రేష్టి-కుసుమగంధుల యొక్క కాని నామముల పేర్కొన లేదు. "కోమటి" శబ్దము క్రీ. శ. 1068 వ సంవత్సరము నాటి యొక శాసనమునఁ బేర్కొనఁ బడినది. కాని భాస్కరాచార్య-వాసవ కన్యకల నామములు మొదట క్రీ. శ. 1609 వ సంవత్సరమునాటి యొక తెలుగు శాసనమునఁ గనఁబడు చున్నది. బహిష్కృతు లయిన వైశ్య శ్రేణులవారు వివిధ దేశముల కనేక తరంగములలో వలస యాత్రఁ గావించిరి. వలస యాత్రికుఁ గల కారణములు మాత్రము వాచికైతిహ్యముగ వీరిలో నిలిచినది. కాని తొలు దొలుత వచ్చిన ప్రాచీన గవరలు "అగ్ని ప్రవేశ - బహిష్కార - కథనము" ను వారిలో నప్పటి కుండిన సాంఘిక - మత కట్టుబాట్ల ప్రకార మవమాన ప్రదముగ నుండునని యెంచి శాసనాదులలో నుదహరింప లేరి. అందుచేతనే ప్రాచీన శాసన పరిశీస్తులలో వీరల ధైర్య సాహస ధార్మికాది యితర సుగుణములు విశేషముగ నుగ్గడింపఁ బడినను "అగ్నిప్రవేశ-బహిష్కార" విషయము మాత్రము పేర్కొనఁ బడలేదు. గవర-కోమట్ల ర్వాచీన వలస యాత్రా తరంగమునకుఁ జెందినవారు. మటియు గవరలలో ననేక గృహ నామాన్వయులు "శెట్టి" శబ్ద వాచ్యులగుట చేతను, ప్రాచీన తరమైన శాసనములలో గవరలు "శెట్టి" యను గౌరవ వాచక శబ్దమునఁ బేర్కొనఁబడి యుండుట చేతను, ప్రస్తుతపు వైశ్య (=కోమటి) శాఖలలో నొకటి "గవర" యను సంజ్ఞం బరగు చున్నందునను, ప్రాచీన కాలపు గవరలు వైశ్యులయి యుండినట్లు బుజువయినది.

ఇటీవలి కాలమున నీ గవరల లోఁ గలిగిన పరివర్తన పర్యవసానముగ నేటి గవర శ్రేణి యెట్లు నిర్మాణ మయినదియుఁ దెలిసికొనవలసి యున్నది.

3వ, 4వ గాథలు: వైశ్యపురాణ రచయిత యగు భాస్కరాచార్యుఁడు క్రీ. శ. సుమారు 16వ శతాబ్దము నాటివాఁడు. ఈ పురాణమునఁ జెప్పబడిన గాథ క్రీ. శ. 16వ శతాబ్దికిఁ జెందినది కాదనియు, వైశ్యులగుండ ప్రవేశము భాస్కరాచార్యుని యెదుట జరిగియుండ లేదనియు, నిందుఁ జెప్పఁబడిన విషయములు తఱచుగఁ బరస్పర విరుద్ధములుగ నున్నవనియు, రాబోవు చర్చనుఁబట్టి తెలియగలదు.

వైశ్యపురాణోక్త గాథను సాలంకాయనుఁడను ఋషి వైశ్యమునులకుఁ పూర్వ మొకప్పుడు చెప్పినట్లును, భాస్కరాచార్యుఁడా కథనె యాంధ్రీమున పరిబంధము గావించినట్లు వైశ్యపురాణమున దెలుపబడియున్నది.[5] అష్టమాశ్వాసాదినె అగ్నిపరివేశాది కథనమును సాలంకాయనఋషి వైశ్యులకుఁ జెప్పినట్లుదహరింపఁబడినను, మరణింపనున్న వైశ్యులు భాస్కరాచార్యునితో పరిసంగించినట్లదే యాశ్వాసమున వేఱొకచోటఁ జెప్పఁబడియున్నది.[5-a]

ఈ పురాణము (భాస్కరాచార్యునికి) ముందెన్ని శతాబ్దములకు పూర్వమో సాలంకాయనఋషి సంస్కృతభాషలో రచించి యుండుటచేత నిందుఁజెప్పబడిన కథ భాస్కరాచార్యుని

5: వైశ్య పురాణము, పీఠిక, ప. 22, 23, 36, పు. 6-7, వ. 61, పు 11, చెన్నపురి. 1929.

5-a: వై. పు. అ. 8, వ. 2, పు 105, ప. 83, పు. 124.

కాలమునాటిది కాదని స్పష్టమగుచున్నది. తన సమక్షమున జరిగియుండని యగ్నిపరివేశాది కార్యములు తన యెదుట జరిగినట్లు చెప్పి, యొకగాథను నిర్మించుటలో, భాస్కరాచార్యుడే మొదటివాడుకాడు. ఇట్టికల్పితములు మన పురాణేతిహాసాదులలోఁ దఱచుగఁ గాననగుచున్నవి. అందుచే పైళ్యల గుండ పరివేశమునకు ముందు భాస్కరాచార్యునికి దానశాసనము [5-b] వ్రాయించి యిచ్చుటకూడ అసంభవమే యగును.

ఈ గాథకు కథానాయకుఁడయిన రాజును "విష్ణువర్ధనుఁ" [5-c] డనియు, "అర్జున వంశవర్ధనుఁ" [5-d] డనియు, "కౌరవవంశ వివర్ధనుం" [5-e] డనియు, "కురు విభుఁ" [5-f] డనియు, "కౌరవ్యుఁ" [5-g] డనియు, "చాణక్య కుల దుగ్ధ సాగర చంద్రుఁ" [5-h] డనియు, "ఆత్రేయ మునిగోత్ర పాత్రాభి జాత్యుఁ" [5-i] డనియు, "భీష్ముఁడు పితామహుఁ" [5-j] డనియు, ధర్మజుఁడు

5-b: వై. పు, అ. 8, ప, 77. వ. 78, శ్లో. 80-1, ప 83, పు. 123-4.

5-c: వై. పు, అ. 6, ప. 7,9 పు. 60, అ. 7, ప. 3 పు. 70.

5-d: వై. పు., అ. 6, ప. 7, పు. 60.

5-e: వై. పు., అ. 7, ప 3, పు. 70.

5-f: వై. పు., అ. 6, ప. 27. పు. 63.

5-g: వై. పు.. అ. 6, ప. 41, పు. 64.

5,h: వై. పు, అ. 6, ప. 9, పు. 60,

5-i: వై. పు. అ 6, ప. 9, పు. 60.

5-j: వై. పు అ. 7, ప. 14, 291, పు. 72, 98,

(యుధిష్ఠిరుఁడు) అతని ముత్తాత [5-k] యని యు. భాస్కరాచార్యుఁడు వర్ణించియున్నాడు. పాండురాజు సంతతిలో నొకఁడయిన అర్జునుఁడు పాండవేయుఁడగును. అందు చే విష్ణువర్ధనుని "కౌరవ" సంజ్ఞాబిలాచుట కెట్లు వీలగును? పాండవులు వైయ్యాఘ్రిపద్య గోత్రజులని ధర్మజుఁడు విరటునితో జెప్పిన వాక్యము[6] నుబట్టి చూడనీ సందర్భమున భాస్కరాచార్యుని వర్ణనము కేవల మూహాజన్యము. అదే కారణమున ధర్మజాదులను చాళుక్య విష్ణువర్ధనుని పితామహులుగ నెంచుట యు నసంభవమే. సమీపమున బెద్దకొండ లేవియు లేకపోయినను గోదావరి జిల్లాలోని పెనుగొండ యను స్థలమున వైశ్యులు గుండ పరివేశమయిరని వ్రాయుటయు నసంభవము.

వైశ్య పురాణోక్త విష్ణువర్ధనుని గూర్చి కీ. శే. చిలుకూరి వీరభద్రరావు గారిట్లు విమర్శించి యుండిరి:

"వైశ్య పురాణము నందుఁ బేర్కొనఁ బడిన విష్ణువర్ధనుఁ డెవ్వఁడు? రాజ రాజ నరేంద్రుని పుత్రుఁడని యందే గలదు. వాని కుమారుఁడు రాజేంద్రుఁడను కుళోత్తుంగుఁడు గాని

5-k: వై. పు. అ. 6, ప. 46, పు 65.

6: P. V. Subrahmanya Sastry, History of Sri Maha-bharata, Pithapuram. 1933, Pp. 236-7.

చాళుక్యులు మానవ్యస హారితిపుత్ర ద్వీపత్ గోత్రోచిత కర్మలచే సంస్కృతులయినట్లు చాళుక్యుల పూర్వగాథలనుఁ బట్టి తెలియుచున్నది. (రా. రా. న. ప. సం., పు. 76).

విష్ణువర్ధనుఁడు గాఁడు. కులోత్తుంగ చోడునకు విష్ణువర్ధనుఁడను బిరుదు నామ ముండరాదా యని యనుకొన్నను తల్లి అమ్మంగదేవి గాని కన్యకా పురాణమునఁ జెప్పబడిన శర్వాణికాదు. కులోత్తుఁగునకు విష్ణువర్ధనుఁడను నామ మున్న ట్లెందును గాన రాదు. రాజ మహేంద్రవరము మ్యూజియములోని యొక స్తంభము మీద తూర్పు చాళుక్య రాజగు సర్వ లోకాశ్రయ విష్ణువర్ధన మహారాజు శాసనము కలదనియు నా శాసనము విష్ణువర్ధనుని పరిపాలన కాలము 21వ సంవత్సరమున శా. శ. 1067 అనగా క్రీ. శ. 1145 వ సంవత్సరమునఁ బట్టిసపునాడు లోని వీరభద్రేశ్వర స్వామికి పెనుగొండ మాదినెట్టి కొడుకు ప్రోలినెట్టి దీపమునకు గాను 25 గోవులను దానము చేసినట్లున్నది గావున విష్ణువర్ధనుఁ డా కాలమున నుండెనని శ్రీయుత తేకుమళ్ల రాజగోపాలరావుగారు తమ "South Indian Research" అను పత్రిక ప్రథమ సంపుటము 10 వ సంచికలో వ్రాసి యున్నారు. రాజ రాజ నరేంద్రుని కొడుకు 1118 సంపత్సరములోనే చనిపోయెను. వాని తరువాత రాజ రాజ నరేంద్రుని మనుమఁడును కులోత్తుంగుని నాలుగవ కొడుకును నగు విక్రమచోడుఁడు సింహాసన మెక్కెను. రాజ రాజ నరేంద్రుని మనుమలలో చోడగంగునకు సర్వ లోకాశ్రయ విష్ణువర్ధనుఁడను బిరుదము లున్నట్లు దెలియుచున్నది. కాని యితఁడు తండ్రి బ్రతికియున్న కాలమునసే వేంగి దేశమునకు రాజ ప్రతినిధిగా నుండెను గాని 1145 వ సంవత్సరమునఁ గాని యంతకు పూర్వము 21 సంవత్సరముల నుండి రాజ్య పరిపాలనము చేయుచున్నట్లు చెప్ప సాధ్యము కాదని విక్రమచోడుని పరిపాలనమె వేనోళ్లఁ డాటఁ గలదు. ఈ పెనుగొండ ప్రోలినెట్టి శాసనమును

బట్టి మన మొక్కటి యూహింప వచ్చును. ఆ శాసనము నాటికి విషువర్ధనుఁడు పెనుగొండ వైశ్య కుల నాశనమునకు కారకుఁడై యున్న యెడల ప్రోలి నెట్టి యాత్మ గౌరవమును బోఁద్రోఁచి తన కులమునకు గలుగఁ జేసిన యా మహా విపత్తు నంతలోనే మఱచి విషువర్ధనుని నామము శాసనములో నెక్కించునా? వాని పరి పాలన సంవత్సరమును బేరొక్కనునా? మఱియును క్రీ. శ. 1144 గవ సంవత్సరమున కుబేర వంశీయుఁడును, పెనుగొండ పురవరా ధీశ్వరుఁడును నాబెల గోత్రికుఁడును నగు గొంటా కొమ్మిసెట్టి తన తల్లి దండ్రుల పుణ్యమునకు గాను చోడవంద్యపుర మనంబడు ఘంటసాలలో వేంచేసి యున్న జలధరేశ్వర స్వామికి దీపారాధనకై 10 రాజ రాజ మాడలను సమర్పించి శాసనము వ్రాయించెను. ఈ గోత్ర నాయకులైన సెట్లు కన్యకా పురాణము వలన నగ్ని ప్రవేశ మైనట్లు చెప్పఁ బడియెను గాని న కాలమునఁ బెనుగొండ పట్టణమున నట్టి విపత్తు సంభవించి యుండలేదని చెప్పవలసి యుండును. పెనుగొండ నగర నాయకులైన సెట్లు తమ శాసనములలోఁ దమది కుబేర వంశమని వక్కాణింపుచు వచ్చిరి. కుబేరుఁడు ఉత్తర దిక్పాలకుఁ డనియు, యక్షులకు రాజనియును పురాణ ప్రసిద్ధము. శా. శ. 1046 (1124 క్రీ.) మాఘ శు 5 నాడు కుబేర వంశీయుఁడును, పెనుగొండ పురవరా ధీశ్వరుఁడును, మొక్కల గోత్రుఁడును కోసాని సెట్టి కొడుకు కామ సెట్టి నాదెండ్లలో విశ్వేశ్వర స్వామికి దేవాలయము గట్టించెను. అప్పటికిఁ దన కుల స్వాములకు విపత్తు సంభవించి యుండునేని దేవాలయమును గట్టించునా? శా. శ. 1073 (1151) విష్ణు సంక్రాంతినాడు కుబేర వంశీయుఁడును, పెనుగొండ పట్టణాధిపతియును,

వాసయనెట్టి కొడుకు కోసనయనెట్టి కొట్యదొన (కొణిదెన) చెఱువును దవ్వించి దాని చివరను సోమేశ్వరుని బ్రతిష్ఠించి యాలయమును గట్టించెను."

కాన వైశ్యపురాణోక్త గాథలు జాకరూకతతో గ్రహింపఁదగి యున్నవి. భాస్కరాచార్యుని కాలము (క్రీ. శ. సు. 16వ శతాబ్ధి) నాటి వఱకు సంస్కరింపఁ బడిన వైదికమతము దేశమున నెల్లెడల వ్యాప్తిఁగాంచినది; యేతన్మతావేశ పూరితులయిన పౌరాణికులు సుమారు క్రీ. శ. 8వ శతాబ్ది నుండియు, నప్పటికిఁ దమకు లభ్యములయిన పురాణేతిహాసములలోఁ దమ యిచ్ఛను సారముగ మార్పులఁ జేయుచుండిరి. సమకాలికులయిన రాజులు మున్నగువారల వృత్తములకు భవిష్యత్తునుఁ గాని, ప్రాచీనతనుఁ గాని, ఆరోపించుచుండిరి. వలయు చో భూతకాల సంఘటనములను సందర్భాను సారముగ సమకాలికములుగ వర్ణించుటకూడ నాచారమైయుండెను.

మఱియు వారికృతిపతుల వంశావళుల శోభాయుక్తములుగఁ జేయుట కాయా రాచవంశములు సూర్యుడు, చంద్రుడు, అగ్ని, విష్ణువు, బ్రహ్మ, మున్నగు దేవతలనుండి యుత్పన్నమైనట్లు స్తోత్ర పాఠములు వ్రాసి వారికృతిపతుల రంజిల్లఁజేయుచుండిరి, భాస్కరాచార్యుఁడు కూడ నొక పౌరాణికుడగుటంజేసి యిట్టి నియమముల కనుగామియయి యుండెను.

తక్కిన ప్రాచీన పురాణేతిహాసముల వలె వైశ్యపురాణోక్త గాథకూడ మొదట ప్రాకృతభాషలో లిఖింపఁబడి, కొన్ని శతాబ్దముల తరువాత సంస్కృతింపఁబడి యుండవలెను.

ఈ కాథా విశేషము శృంగవంశపు రాజులనాటి మగధదేశమునకుఁ జెందినది. పిమ్మట నిది యాదేశపు రా చ వృ త్త ము నఁ జేర్చఁబడెను. ఇదియే ప్రాయశః మదరాసు ప్రభుత్వము వారి ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారము నందలి మార్కండేయ పురాణోత్తర భాగమునఁ గా న న గు చు న్న ది. కొన్ని రాచవంశముల చరిత్రలు దీనిలో సంస్కృతమున లిఖింపఁబడినవి. అందు శృంగరాచవంశ చారిత్రిక భాగమున వాసవకన్యక యొక్క యితిహాసము కలదు. దీని పాఠాంతరమొకటి ప్రత్యేక గ్రంథముగ వేంగిదేశపు శాలంకాయనుల రాజ్య కాలానంతరము సంస్కృతింపఁ బ డి యు ం డి న ట్లు భా స్క ర చా ర్యు ని వైశ్యపురాణమునుఁ బట్టి గ్రహింపఁగుచున్నది. ఈ చరిత్ర వేంగి దేశమున కెట్లు చేరినదియు తెలియకున్నది. అయిన నాకాలపు రాచకీయ పరిస్థితులఁ బరికించిన నీ వి ష య ము తేటపడగలదు.

మగధ సామ్రాజ్యము నేలిన మౌర్యవంశపు రాజులలోఁ గడపటి వాడయిన బృహద్రథుని (తన సేనానియగుయిన) శృంగ పుష్యమిత్రుఁడు క్రీ. పూ. 187వ సంవత్సరమున హత్యచేసి మగధ రాజ్యాభిషిక్తుడయ్యెను.[6-a] పదిమంది శృంగవంశపు రాజులు క్రీ. పూ. 75వ సంవత్సరమువరకు రాజ్యముచేయ, వారిలోఁగడపటి వాడయిన దేవభూతినిఁ దన మంత్రియైన కణ్వ వసుదేవుఁడు వధించి, క్రీ. పూ. 75వ యేట మ గ ధ రా జ్య

6-a. H. C. Raychaudhuri: Political History of Ancient India, Calcutta, 1938, Pp. 307.

సింహాసనమెక్కెను. [6-b] కణ్వ వంశీయులలో నాలుగవ వాడయిన సుశర్మను (శాతవాహన) ఆంధ్ర రాజయిన (శిశుక, సింధుక, శిప్రిక నామాంతరములు కల) శీముఖుడు (లేక శ్రీ ముఖుడు) హత్యగావించి క్రీ. పూ. 30వ సంవత్సరమున మగధ రాజ్యమును వశపరచుకొనెను.[7]

శ్రీముఖుని పుత్రుడయిన శాతకర్ణి పూర్వమాళవ దేశమును జయించి గోదావరి నదీతటమున (ప్రస్తుతపు ఔరంగబాదు జిల్లాలో) నుండిన ప్రతిష్ఠానము (ప్రస్తుతపు పైఠాన్) నాంధ్ర సామ్రాజ్యమునకు ముఖ్య రాజధాని నగరముగ నేర్పాటుజేసెను.[8] కాలక్రమమున పశ్చిమోత్తర భాగముల నుండి వచ్చిన విదేశీయులయిన శక, యవన, పహ్లావాది దండయాత్రికుల యెత్తిడి కోర్వజాలక, ఆంధ్ర, యజ్ఞశ్రీ రాజ్యకాలమున నాంధ్రులు తమ యాదిమ మాతృదేశ రాజధానియైన నమరావతి నగరమునకుఁ దిరిగి రావలసివచ్చినది. ఇచ్చటకూడ వీరికి నిలువరించుటకు వీలు లేకపోయినది. ఎట్టకేలకు వీరిలోఁ గడపటి వాడయిన "నాల్గవ పులుమాయి" రాజ్యకాలమున, వీరి రాజ్యమునందలి కొంతభాగము పల్లవులును, కొంత యిక్ష్వాకు వంశీయులును వశపరచుకొనిరి.[9] ఇక్ష్వాకు వంశీయుల నుండి బృహత్ఫలాయనులును, బృహత్ఫలాయనుల నుండి పూర్వ సముద్రము నంటి కృష్ణా, గోదావరి నదుల మధ్యప్రదేశమయిన వేంగి రాజ్యమును శాలంకాయనులును (క్రీ. శ. 275వ సంవత్సర

6b-7. I bid, Pp 330, 336.

8. I bid, Pp 346.

9. K. R. Subramanian: Buddhist Remains in Andhra and Andhra History, Madras, 1932, Pp. 67-8.

ప్రాంతమున) స్వాధీనపఱచుకొనిరి. శాలంకాయనులలో గడపటి వాడయిన విజయస్కందవర్మ రాజ్య కాలమున క్రీ. శ. 5వ శతాబ్ది మధ్య భాగమున వేంగి రాజ్యము విష్ణుకుండిన వంశీయుల పాలయినది. [10]

మగధ రాజధానియైన పాటలీపుత్రము (ప్రస్తుతపు పాట్నా) నుండి ప్రతిష్టానపురమునకును, అచ్చటనుండి అమరావతికి, అమరావతి నుండి విజయపురికి, విజయ వేంగిపురమునకును, వరుసగ నాంధ్ర రాజులు, ఇక్ష్వాకు వంశీయులు, బృహత్ఫలాయనులు, శాలంకాయనులు, తమ తమ రాజధానులను మార్చినపుడు, పూర్వపు రాజధానులలో లభ్యమయినంత వఱకు ధన, కనక, వస్తు, వాహనాదుల తమ నూతన రాజధాని నగరములకుఁ గొని పోవుట సహజము. వీనితోఁ బాటచ్చటి రాచ యక్ష పటలికల (Offices of Royal Records) నుండి ఆయా రాచవంశముల చరిత్రలు, మున్నగు గ్రంథములు కూడ తీసికొని పోఁబడినవి.

వేంగిరాజ్యమునుఁ గోల్పోయిన శాలంకాయనులు కూడఁ దమ కందుబడియైన వస్తుజాలముతో సహ వివిధ రాజుల వంశవృత్తముల సంగ్రహించుట యొక యాశ్చర్యము కాదు. ఇట్లు తమ స్వాధీనమునకు వచ్చిన మగధాది రాజ్యముల ప్రాచీన రాచవృత్తములను శాలంకాయనుల వంశీయులు పదిలపఱచిరి.

---

10. I bid, Pp. 88-9 & III

వేరొండు తరుణోపాయము లేక శాలంకాయన వంశీయులలో ననేకు లర్వాచీన కాలమున వైశ్యత్వము నందినట్లు స్పష్టపడుచున్నది. ఇట్టి వారిలో నొకఁడు పూర్వోక్త రాచవృత్తములలో నుదహరింపఁ బడిన వాసవకన్యకయొక్క కథనము నొక ప్రత్యేక గ్రంథరూపమున గీర్వాణ భాషలో రచించెను, ఇతనినే భాస్కరాచార్యుఁడు తన యాంధ్రీకృత వైశ్యపురాణమున "సాలంకాయన మునీంద్రు" డని పేరొక్కని యున్నాడు. వివిధ ప్రాంతములలోని వైశ్యుల వాచికైతిహ్యముల ప్రకారము కూడ నితనిని (సాలంకాయనుని) వైశ్య ఋషులని వర్ణించుట కలదు, క్షత్ర కులజులయిన శాలంకాయన వంశీయులు వైశ్యు లగుట యెట్లని శంకింపఁ బనిలేదు. బ్రాహ్మణులును, క్షత్రియులును, తమ తమ విధ్యుక్త వర్ణాశ్రమ ధర్మముల నెరవేర్పఁ జాలని పరిస్థితులలో వారలు వైశ్య వృత్తి నవలంబింప వచ్చునని మనువు శాసించి యున్నాడు. (చూ, మను సంహిత, X, 85). మరియు, క్షత్రియు డాపత్కాలమున, బ్రాహ్మణ వృత్తి తప్ప, సకల విధములయిన వర్తక-వ్యాపార వృత్తుల నవలంబింప వచ్చునని వేరొక చోటున శాసించి యున్నాడు. (చూ, మను సంహిత, X, 95).

మార్కండేయ పురాణోత్తర భాగమున వాసవినిఁ బ్రేమించిన రాజు పేరు "రాజ నరేంద్రుడు", లేక "రాజ రాజ నరేంద్రుడు" అని చెప్పఁబడి యున్నది. ఈ రాజు శృంగ దేవభూతి పుత్రుఁడనియుఁ దెలుపఁబడి యున్నది, ప్రాయశః సాలంకాయన ఋషికృత మూల గ్రంథమునఁ గూడ నిట్లే వ్రాయఁబడి యుండవలెనని మా యభిప్రాయము. భాస్కరా

చార్యుఁడు తనకు లభించిన గ్రంథావళిలో శృంగ వంశమున "రాజనరేంద్రుడు", లేక, "రాజ రాజ నరేంద్రుడు" అను రాజు పేరు కానరాక పోవుట చేతనో, లేక అప్పటికి (అనగా - క్రీ. శ. 16 వ శతాబ్ది నాటికి) చాళుక్య రాజ రాజ నరేందుర్ని నామము సుప్రసిద్ధ మగుట చేతనో, వాసవ కన్యనుఁ బ్రేమించిన రాజు చాళుక్య వంశమునకుఁ జెందిన రాజ రాజ నరేంద్రుఁడనియు, విష్ణువర్ధనుడఁనియు, తదనుగుణ్యముగ, నీకథనమునకు వలయు దేశ, కాల, పాత్రాది విషయములఁ దన వైశ్యపురాణమునఁ జిత్రించి యుండెను.

మరియు, వైశ్య, మార్కండేయ పురాణములలో వాసవి, కుసుమశెట్టి, కుసుమగంధులు వైశ్యులుగఁ జెప్పఁబడి యున్నారు. "వైశ్య" శబ్దము చతుర్వర్ణములలో మూడవది యయిన నొక "వర్ణ" విశేషమునుఁ దెలుపు సంజ్ఞయే, కాని, దీనినిఁ బట్టి, పూర్వోక్త వైశ్యులే వర్తకశ్రేణి, లేక, గణమునకుఁ జెందినవారు, లేక యే జాతి లేక కులమునకుఁ జెందినవారు, అను ప్రశ్నలకు సమాధానమునుఁ బడయఁ జాలము. ఐనను, ప్రస్తుతము వాసవ-కన్యక నొక కుల దేవతగ నెంచి, "కన్యకా-పరమేశ్వరి" యను పేర నామెనుఁ బూజించు చున్న వారలు "గవర-కోమట్లు" అను పేరఁ బరగుచున్నందున, గుండ పరివేశ మయిన వైశ్యులు గవర-కోమట్ల పూర్వికులని యొప్పుకొనక తప్పదు, మఱియు, వైశ్య పురాణమునకు "కన్యకా పురాణ" మను నామాంతర ముండుట చేత, నా పురాణమును విశేషముగ పారాయణము చేయు వారలు గవర-కోమట్లగుట చేత, నీ పురాణమునఁ బేర్కొనఁ బడిన వైశ్యులు గవర-కోమట్లే యని రెండవ పక్షమునఁ గూడ ఋజువగు చున్నది.

వెన్నెముక యెట్లు శరీరమునకుఁ బ్రాపుగ నున్నదో, అట్లే చరిత్ర రచనకు కాలనిర్ణయ శాస్త్ర మట్టిది. వైశ్య పురాణమున భాస్కరాచార్యుఁ డిచ్చిన వైశ్య గోత్రావళి మున్నగు నమూల్య వివరణములే కాక, తా నందుఁ గొన్ని మార్పులతోఁ జేర్చిన దానశాసనము మరియు నమూల్యమయినది. ఈ శాసనము యొక్క ప్రాశస్త్యము లేవ యధ్యాయమునఁ గల చర్చనుఁ బట్టి తెలియ గలదు; అందుచే గ్రంథ విస్తర భీతిచేత నీ చర్చ నిక ముగింపవలసి వచ్చినది.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
1187

నాలుగవ అధ్యాయము

గౌర-వైశ్య గాథల విమర్శనా పలితములు.

వైశ్య పురాణమునఁ జెప్పఁబడిన కథ వంటి గాథలు పూర్వ చారిత్రిక యుగము నుండియు జరుగుచుండినట్లు తెలియు చున్నది. ఉదాహరణమునకుఁ నా భాగుని చరిత్ర యొకటి. నా భా గు నిఁ గూర్చి మార్కండేయ పురాణమున నిట్లు రచింపఁ బడి యున్నది:

"వైవస్వతు తొ మ్మి ద వ తనయుఁడగు ధ్రుష్టునకు నాభాగుఁడను పుత్రుడు పుట్టె. ఆ నాభాగుఁడు సకల విద్యా ప్రవీణుఁడయి యౌవన ప్రాప్తుఁడై యొకనాడు రాజ వీధిం బోవు నొక్క వైశ్య కన్యం గాంచె. దాని రూపాది విశేషములచేఁ జిక్కి యక్కోమటి దాని తండ్రియొద్దకుఁ జనియె. పోయి యక్కన్నియను దన కిమ్మని యాచించె. అంత నవైశ్యుండు గడ గడ వణఁకుచు నిట్లనియె. అయ్యా రాజనందనా, నే నిప్పు రాధీశ్వరునకుఁ బన్ను నిచ్చి జీవించునట్టి బీద కోమటిని. నీ వాతని పుత్రుండవు. ఇట్టి నీవు నీ సముఁడగు రాజునకు జనించిన కన్యం బరిగ్రహింప నగును. అట్లు గాక యన్య సంబంధము దగదు. మఱియు నీకు జననీ జనకు లుండంగ నిట్టి కార్యమునకు స్వతంత్రుడవు గావనిన నజ్జనపతి తనయుండు.....మదిప్సితంబు దీర్చి కొనుటకై నీ సుతం బెండ్లి యాడెద ననిన నక్కోమటి...నేను మజ్జనకునను మతి నొందినఁ గాని యివ్వనని తన తండ్రియొద్ద కేగి... యా వృత్తాంతం బంతయును న వైశ్యుండు నెప్పుటను

వినియె.....ఆ వృత్తాంతంబును గోమటి రుచికాది ఋషుల
రప్పించి ..... యి క్కార్యంబును జేయ నగు నా?
నిస్సంశయముగ జెప్పు డనిన నమ్మునివరు లిట్లనిరి ...
రాజ వంశజుడు తొలుత రాచ కన్నియం బెండ్లియాడి పిదప
వైశ్యాది కన్నియలఁ బరిగ్రహింప నగును. అట్లు గాక
ముమ్మొందుగ వైశ్య కన్నియను బెండ్లియాడఁ దగదు...
యనిన విని యా నాభాగుఁడు.....మదన తాపంబును
భరింప జాలక — వైశ్య పుత్రిక యగు సుప్రభను
బలాత్కారంబునం బట్టుకొనియె. — పిమ్మట నమ్మునివరు
కోమటి యప్పురాధీశ్వరుని ప్రాలకుఁ బోయి యాతనిసుతు
దుర్ణయంబును జెప్పె. ఆ వృత్తాంతంబును విని — నాదు
తనయుని దండించుట యుచితంబని — నక్కన్నియను
విడిపింపుడని నిజసైన్యంబున కాజ్ఞ యిచ్చె. అంత నా సైన్యం
బంతయును యా రాజనందనుం దాకె. అప్పు డా రాజనందనుం
డస్త్ర విద్యా నిపుణుం డగుటచే నా సైన్యంబును సర్వంబును
రూపు మాపె. పిమ్మట నా రాజేంద్రుండు నిజ సైన్యంబును
వెంటఁ బెట్టుకొని నిజ నందనునితో ఘోరంబగు యుద్ధమును
జేసె. అట్లు యుద్ధంబును జేయుచున్న సమయంబున —
నొక్క మునివరుండు నిలిచి యిట్లనియె, అయ్యా రాజేంద్రా
నీదు నందనుండు జాతి భ్రష్టుండు. ఇట్టి వానితో బోరుట
యుచితము గాదు. — యుద్ధంబును మాను మనిన
నా రాజేంద్రుడు యుద్ధమును జాలించె — అంతట నాభాగుఁ
డా కన్నియం బరిగ్రహించి తన జనకు నొద్దకుఁ బోయి
సవినయముగ నిట్లనియె:

తండ్రీ, యెవ్విధంబుగ బుద్ధి లేమిం జేసి వైశ్య కన్నియను బరిగ్రహించి జాతి భ్రష్టుండ నైతిని. ఇక నాకు గతి యెయ్యది? చెప్పమనిన యాలోచించి — యా నాభాగునకుఁ బశుపాలన కృషి వాణిజ్యాది వైశ్య వృత్తి నుండ నియ మించె. అంత నతండు పితృవాక్యానుసరణి దద్వృత్తి నవలంబించె." (నోరి గురులింగ శాస్త్రి ప్రణీతం బైన మార్కండేయ పురాణము, పు. 91-92.)

ఈ నాభాగుని కథనే మైసూరు రాష్ట్రమునందలి కోమట్లు కొందరు స్వల్ప మార్పులతో చెప్పుకొనుచున్నారు. వా ర లు నా భా గు ని వైశ్యమునియనియు, సాలంకాయనుఁడనియుఁ బేర్కొనుచున్నారు, వీరి గాథలలో వై శ్యు లు మ గ ధ దేశీయులనియు, చంద్రగుప్తుని రాజ్యకాలమున నీ వైశ్యులు దక్షిణ హిందూదేశమునకు వలస యాత్రఁ గావించిరనియు, అట్లువచ్చినపుడు కొంతకాలము మాళవదేశ రాజధానియగు నుజ్జయిని నగరమున నివసించి యుండిరనియు, క్రీ మే ణ విక్రమాదిత్యుని రాజ్యకాలమున నాతని రాజ్యమునఁగల యితర రాష్ట్రములకుఁ జెదరిపోయిరనియు, తరువాత కొంతకాలమునకు వేమనగుప్త రాజ్యకాలమున పె ను కొ ం డ కుఁ బోయి స్థిరనివాసులైరనియుఁ జెప్పుకొనుచున్నారు.[1] వా ర ల ట్లు పెనుగొండలో నున్నపుడు విష్ణువర్ధనుని రా జ్య కా ల ము న వైశ్యపురాణమునఁ జెప్పబడిన గాథ జరిగినట్లు చెప్పుచున్నారు.

వైశ్య పురాణ కథానాయకుల పూర్వ జన్మ కథనము నుండియు నీ వైశ్యులుత్తరాపథ వాసులని చెప్పుకొనియున్నారు. ఈ సంగతినే భాస్కరాచార్యుఁడిట్లు వర్ణించియున్నాడు:

---

1. H. V. Nanjundayya and L. K. A. K, Iyer: Mysore Castes anb Tribes, Vol: III, Mysore, 1930; Pp. 539.

"సీ. చిత్ర కంఠుండనఁ జెలువారు గంధర్వుఁ డభవుని
సేవింప నరుగు చుండి
సోమ కాంతాఖ్య వైశ్యుని పుత్రిఁ ద్రిభువన
కీర్త నీయ చరిత్రఁ గీర్తి కన్యఁ
బథమునఁ గనుఁగొని పంచాస్త్ర పంచాస్త్రి
నిర్భిన్న హృదయుఁడై నేర్పు దక్కఁ
తమకంబుతోడ నత్తరలాక్షి వెంటనె ధామంబునకు
నేగి దాని తల్లి"

"తే. దండ్రులను గాంచి తన యాప్తితంబు చెప్పి, కన్య
నిమ్మన్న వారు నా ఖచరవరుని
యాత్మ నొప్పింప జాలక యాప్తులకును, జెప్పి
యిచ్చెద మని యాశ ద్రిప్పి రతని"

"గీ. ఇట్లు త్రిప్పి త్రిప్పి యేచి య వైశ్యుండు, ఖచరనాథుఁ
జూచి కన్య నీయఁ
గూడ దరుగు మనిన గురు తర క్రోధర, క్తాక్షుఁడగుచు
నప్పు డాతఁ డనియె,"

"గీ. ఓరి పాపకర్మ యూరుజాధమ నీపు, నిన్నుఁగూడు
బంధు నిచయములును
గాలుఁ డుర్వికేగి కన్యతో నొక్క రా, జన్యు కతన
ననుచు శాప మిచ్చె."

(వైశ్య పు రా ణ ము, ప. 3, 4, 5, అ. 3., పు. 23, చెన్నపురి, 1929.)

"క, ఆ చిత్ర విచిత్రాంబుల,
కా చాతుర్యముల కలరి యవగాహనులై
వే చనుదెంచిరి యావలఁ,
జూచుచు హిమవన్న గంబుఁ జూచిరి వేగన్."

"శ. నగపతికిని మ్రొక్కుచు హిమ,
నగమటు దాఁటి కదలి సనాతన బుద్ధిన్
నగపతి ధైర్య లయోధ్యా,
నగరం బటుఁ జూచు చును వినమిత ప్రభులై."

"వ. మఱియు హరి ద్వారంబును సింధు సరయూ నదులును త్రివేణీ సంగమంబును నాసికాత్రియంబకంబును కాశేశ్వరంబును వృద్ధ గంగాతీరంబును జూచి పుష్పకంబు దిగ్గిరన సాలంకాయన ముని తరువాతి వృత్తాంతంబు సెప్పుటకై యుపక్రమించుటయు."

(వైశ్య పురాణము, అ. 4 ప. 96, 97, వ. 98, పు. 40, చెన్నపురి, 1929.)

ఈ గాథలలోని ముఖ్య విషయముల, బరికించిన పూర్వ చారిత్రిక గాథ యగు వాభాగుని చరిత్రయే యిటీవలి కాలపు వారలు కొలది మార్పులు చేసి మొదట ప్రాకృత భాషలోను,

తరువాత సంస్కృత భాషలోను, వ్రాయ నంత్యమున భాస్కరాచార్యునిచే దెనుగింప బడిన దనుకొనుటకు వీలులేదు. పూర్వ జన్మ కథనమగు చిత్రికంతుని కథను విడిచినచో తక్కిన గాథలలో వైశ్యుని కుమార్తె యొకతె యౌవనవతి, సౌందర్యవతి, యవివాహితయై యుండుట, యాపెను యౌవనముండగు నొక రాజన్యుడు మోహించి వివాహ మాడ గోరుట, అట్టి వివాహమునకు వైశ్య లొప్పుకొనక పోవుట, అంత నా రాజన్యుడా వైశ్య కన్యకను బలాత్కారమున గైకొన ప్రయత్నించుట, వాని ప్రయత్నము సఫలము కాక పూర్వమే వైశ్య కన్యకయు, వైశ్యులును వేరొండు తరుణోపాయముగానక యగ్ని ప్రవేశ మగుట - యివి సాధారణాంశములు. నాభాగుడు మాత్రము వైశ్య కన్యకను బలాత్కారమున గ్రహించి యామె వలన సంతానమునుగొండెను. వైశ్య పురాణమున మేనరికము గురించియు, రాజును వైశ్యులు మొదట విందునకు బిలిచియు - తరువాత "కతికిన నతకదు" అను నొక వింత సామెతను జెప్పి రాజునకు విందునీయ ప్రయత్నమును మానుకొనుట — యివి యధిక పాఠములుగ నున్నట్లు తెలియు చున్నది. రెండవ యధ్యాయమున మార్కండేయ పురాణోత్తర భాగమునందు రచియింప బడిన యీ కథను సంగ్రహముగ పొందు పరచి యున్నాము; ఇందలి కథ వైశ్య పురాణోక్త గాథకు సరిపోవు చున్నది, కాని వాసవి కన్యకను పేర్కొనిన రాజు యొక్క పేరు వైశ్య పురాణమున విష్ణువర్ధనుండని చెప్పబడియుండ, మార్కండేయ పురాణోత్తర భాగమున నీతని పేరు రాజ రాజ నరేంద్రుడని యొక చోటను రాజ నరేంద్రుడని మఱియొక చోటనుగ దెలుపబడి యున్నది. వాసవి యొక్కయు, వైశ్యుల

యొక్కయు నగ్ని ప్రవేశము (వైశ్య పురాణము, మార్కండేయ పురాణోత్తర భాగములలో) రెండిటి యందును జరిగినట్లే చెప్పఁబడి యున్నది.

ఈ కథకు ముఖ్యులగు రాజన్యుఁడు, వైశ్య కన్యకఁ గూర్చి మరికొంత విపులముగఁ జర్చింతము. రాజన్యుఁడు నాభాగుఁడు కానేరడు, కారణ మేమన - నత డా వైశ్య కన్యం బరిగ్రహించి యామెయందు సంతానమునుఁ బొందెను. ఇఁక వైశ్య పురాణమునఁ బేర్కొనఁ బడిన విష్ణువర్ధనుఁడు చాక్షుష్య వంశమునకుఁ జెందినవాడు కాడని గత యధ్యాయమునఁ దెలిసికొని యున్నాము. భాస్కరాచార్య కృత వైశ్య పురాణమునకుఁ జెందిన మూల గ్రంథమును సాలంకాయన ఋషి రచించెనని భాస్కరాచార్యుఁడే చెప్పినట్లు గత యధ్యాయమునఁ దెలిసికొని యుంటిమి. ఈ సాలంకాయన ఋషి యే శతాబ్దమునాటి వాడై యుండునో దెలిసికొనిన మనకు వైశ్య పురాణమునఁ జెప్పఁబడిన రాజన్యుఁ డెవరైనదియుఁ దెలిసికొన వచ్చును.

సాలంకాయనుఁడను ఋషి యొకఁడు వైదిక వాఙ్మయమునఁ బేర్కొనఁబడి యున్నాడు. ప్రవరకాండమున రెండు సాలంకాయన గోత్రములు చెప్పఁబడినవి. అందొకటి భరద్వాజ గోత్రము, యిది అంగీరస, బార్హస్పత్య, భరద్వాజ త్రైర్యాబుషేయము గలది. రెండవది విశ్వామిత్ర గణమునకుఁ జెందినది, యిది విశ్వామిత్ర, సాలంకాయన, కౌశిక త్రైర్యాబుషేయము గలది. పాణిని "సాలంకాయనక" యను శబ్దమునకు సాలంకాయనుల నివాస స్థానమని యర్థముఁ జెప్పి

యున్నాడు. సంస్కృత మేదినీ కోశమున "సాలంకాయన" శబ్దమునకు నంది లేక వృషభమని యర్థము గలదు.[2] విజయ వేంగిపురము రాజధానిగా కృష్ణ, గోదావరి నదుల మధ్యనున్న యాంధ్రదేశమును సాలంకాయన వంశమునకుఁ జెందిన రాజులు క్రీ. శ. 275వ సంవత్సరము నుండి క్రీ. శ. 450 వ ర కు రాజ్యముఁ జేసినట్లు శాసనాదులు తెలుపుచున్నవి.[3] వేంగి, లేక, వేంగి నగరము, లేక విజయవేంగిపురము, ప్రస్తుతపు "ఏలూరు" పట్టణమున కుత్తరమున 6 మైళ్ల దూరమున నుండి యుండినట్లు అచ్చటి శిథిలములును, అందుమీద నిప్పటికిని గల చినవేగి, పెదవేగి యను రెండు గ్రామములును సాక్ష్యమిచ్చు చున్నవి.[4] సాలంకాయనులు బ్రాహ్మణ మతావలంబకులై వై ది క సాలంకాయనఋషి గోత్రము నవలంబించి ప్రే రుదహరించిన "ఆంధ్రదేశము" నేలుటకుఁ పూర్వ మాపద్రేశము బౌద్ధమతా క్రాంతమై యుండెను. సాలంకాయన వంశపు రాజులు సౌర, శైవ, వైష్ణవ మతావలంబకులుగ నుండినట్లు వారి శాసనాదుల వలనఁ దెలియుచున్నది, వీరలలో హస్తివర్మ వేంగి రాజ్యము నేలునపుడే సముద్రగుప్తుఁడు దండయాత్ర గా వి ం చి న ట్లు తెలియుచున్నది.[5] వీరికిఁ బిమ్మట సుమారు క్రీ. శ. 460 ప్రాంతమున విష్ణుకుండిన వంశమునకుఁ జెందిన మా డ వ మాధవవర్మ కాలమున వేంగి దేశమాతని స్వాధీనమయ్యెను.[6]

---

2. J. A. H. R. S., I, 1926, Pp. 95-6.
3. K. R. Subramanian: Buddhist Remains in Andhra and Andhra History, Madras, 1932, Pp. 91.
4. I bid, Pp. 92; J. A. H. R. S, I, 1926, Pp- 100.
5. J. A, H. R. S. H. I, 1926, Pp. 97-8, 100-1.
6. K. R, Subramamian: Op. Cit, Pp. 114-5.

సాలంకాయన వంశపు రాజులు వారి రాజ్యకాలముననే తాము పరమ మహేశ్వరు లనియు, యిటీవల పరమ భాగవతు లనియుఁ జెప్పుకొనియుండిరి.[7] అట్టి యెడ వారి రాజ్య కాలానంతరమున వారు భగవద్భక్తులై యుండి యుండవలయును. అట్టి సాలంకాయనులు రాజ్యమును గోల్పోయిన పిమ్మట బుషులనిపించుకొనుటలో నాశ్చర్యమేమియులేదు. సాలంకాయనుల ప్రభుత్వము క్రీ. శ. 5వ శతాబ్దమున నంతమొందిన పిమ్మట నందొకఁడు వైశ్యపురాణమును గీర్వాణ భాషలో రచించి యుండును; దానికిఁగూడ బౌద్ధయుగమునకుఁ జెందిన ప్రాకృత భాషలో రచింపఁ బడిన మూల గ్రంథమొకటి యాధారమై యుండవలయును. ఆ మూల గ్రంథము నంస్కృత భాషలో రచింపఁ బడినపుడును, దానిని బట్టి భాస్కరాచార్యుఁడాంధ్రీకరించుటలోను, మూల గాథలోఁ గొన్ని మార్పులు, కల్పితములు — యిత్యాదులు కలుగుటచే, ప్రస్తుతపు టాంధ్రీకృత వైశ్య పురాణము నందలి విషయములేవి, యెంతవరకు, నమ్మదగి యున్నవో తెలిసికొనుట దుస్తరముగ నున్నది.

వైశ్య పురాణగాథయే మార్కండేయ పురాణోత్తర భాగమున గొన్ని మార్పులతో, జెప్పఁబడియున్నచు, యీ మార్కండేయ పురాణోక్త వైశ్య గాథ కొన్ని సుప్రసిద్ధ చరిత్రాంశములతోఁ గలసి యుండుటచేత నిది కొంతవరకు నమ్మదగి యున్నది — యేతత్కారణమున నిది పరిష్కార యోగ్యత గలదియై యున్నది, వైశ్యుల మూలచరిత్రనుఁదెలుపు గ్రంథము సాలంకాయనులకు పూర్వమె కొన్ని శతాబ్దముల

---

7. J. A. H. R. S., H. I, 1926 Pp. 97.

క్రిందట రచింపఁబడి యుండవలయును. అప్పటికి బౌద్ధమతము క్షీణదశకు వచ్చుట, బ్రాహ్మణ మతోద్ధారకులగు రాజులు, మహారాజులు ప్రభుత్వమునకు వచ్చుట, తటస్థించి యుండవలయును. బౌద్ధమత గ్రంథములు సాధారణముగ ప్రాకృత, పాలీ భాషలలో రచించు నలవాటా కాలమున నుండుటచేత నీ వైశ్య పురాణము కూడ నే ప్రాకృత భాషలోనో మొదట రచింపఁబడి యుండవలయును. మన ప్రస్తుత పురాణేతిహాసములు కూడ మొదట ప్రాకృత భాషలో లిఖింపఁబడియుండి, తరువాత గీర్వాణ భాషలోనికిఁ దర్జుమాజేయఁబడి యున్నట్లు భారతీయ చరిత్రకారు లభిప్రాయ పడుచున్నారు, [8]

వైశ్య పురాణమును మొట్టమొదట సంస్కృత భాషలో రచించిన సాలంకాయన ఋషి యెవరై నదియు విశదము కాకున్నది. సాలంకాయన నామము మొక గోత్రనామముగ నుండి తరువాత నొక రాచ వంశమునకుఁ గూడఁ బ్రయోగింపఁ బడినది. సాలంకాయన రాజుల వంశ మంతమైన పిమ్మట యీ పేరు కొందరు వ్యక్తులు తమ వంశము లేక గోత్రమును సూచించుటకుపయోగించి యుందురు, ఇట్టి పరిస్థితులలో వైశ్య పురాణ రచయిత యగు సాలంకాయన ఋషి యొక్క జన్మనామమేమై యుండునో దెలియకున్నది; ఎట్లయినను, యితడు సాలంకాయన రాచవంశ మంతము నొందిన పిమ్మట కొంత కాలమునకు క్షత్రియేతర బ్రాహ్మణుఁడై యుండి యుండవలయును. ఆ కాలమున క్షత్రియులు బ్రాహ్మణులు గను, బ్రాహ్మణులు

---

8. F. E. Pargiter : The Purana Text of the Dynasties of the Kali Age, London and Bombay, Etc., 1913, Pp. xvii, xviii & foot-note thereon.

క్షత్రియులుగను వృత్తిభేదమునఁ బట్టి తఅచుగా వారి కులములలో మూర్ఖులు కలిగించు కొనుచుండిరి. వైశ్యుల సాలంకాయనబుషి యట్టివారిలో నొకడు.

కాని దీనిని బట్టి వైశ్య పురాణమున బేర్కొనఁబడిన రాజన్యుఁడే వంశమునకుఁ జెందినవాడో, యే శతాబ్దమున రాజ్యమునఁజేసి యుండెనో విశదము కాలేదు. చాళుక్య వంశమునకుఁ జెందినవాడు కాడని ముందే తెలిసికొని యుంటిమి. మార్కండేయ పురాణోత్తర భాగమునఁ గూడ నీ వైశ్య పురాణస్థ గాథనే స్వల్పనామ భేదములతోఁ జెప్పి యుండుటచే నీ వాసవి కన్యకను ప్రేమించిన రాజన్యుని చరిత్రను గూర్చి మార్కండేయ పురాణోత్తర భాగము వంక మన దృష్టిని మరల్చుదము.

ఈ రాజన్యుని వంశ చరిత్రను గూర్చి మార్కండేయ పురాణోత్తర భాగమున నిట్లుఁ జెప్పబడి యున్నది.

"...బృహద్రథో మహారాజ స్తద్వృత్తాంతం నిశమ్యచ।
లబ్ధ సేనా పతిత్వంచ తస్యదాస్యతి శీఘ్రతః। భూత్వా
సేనాపతిసోఽపి స్వామి భక్తో భవిష్యతి। కంచిత్కాలం
తథాస్థిత్వా పుష్ప మిత్రస్తు శృంగజః। దశమే వత్సరే భూపం
బృహద్రథ మహాత్మకమే। రాత్రౌ సుప్తంచ ఖడ్గేన హనిష్యతిన
సంశయః। పశ్చా ద్రాజ్యం ప్రాప్య శృంగః కృత్వా
దిగ్విజయం నృప। చతు స్సముద్ర మధ్యస్థాం రసాస పాల
యిష్యతి। పాపాత్మా పుష్య మిత్రస్తు అధర్మోస్యాఃప్రజాః పరః।
బాధయిష్యతి మూర్ఖాత్మా విష్ణు నిందా పరాయణః। అన్యా

యేన పథానోపిః పాల యిష్యతి మేదినీమ్ । పంచ వత్సర పర్యంతం తదూర్ధ్వం శ్రుణు భూమిప అగ్నిమిత్ర స్సుతస్తస్య దశ సంవత్సరం ముదా । ధర్మమార్గాను సారేణ పాల యిష్యతి మేదినీమ్ । సుక్వీషస్తస్య పుత్రస్తు దశ సంవత్సరం ముదా । న్యాయ మార్గాను సారేణ పాలయిష్యతి మేదినీమ్ । తస్య పుత్రో వసుర్నామా దశ సంవత్సరం ముదా । ధర్మ మార్గాను సారేణ పాలయిష్యతి మేదినీమ్ । చంద్ర కస్తస్య పుత్రస్తు దశ సంవత్సరం ముదా । న్యాయ మార్గాను సారేణ పాల యిష్యతి మేదినీమ్ । బిందుర్నామ సుతస్తస్య దశ సంవత్సరం ముదా । ధర్మ మార్గాను సారేణ పాల యిష్యతి మేదినీమ్ । తస్య పుత్రస్తు ఘోషాఖ్యే దశ సంపత్సరం పరమ్ । అన్యాయ మార్గ రూపేణ పాల యిష్యతి మేదినీమ్ । వజ్ర మిత్ర స్సుతస్తస్య దశ సంవత్సరం ముదా । ధర్మ మార్గాను సారేణ పాల యిష్యతి మేదినీమ్ । తస్య భాగవతః పుత్రో దశ సంవత్సరం ముదా । ధర్మ మార్గాను సారేణ పాల యిష్యతి మేదినీమ్ । దేవహూతిస్తస్య పుత్రో దశ సంవత్సరం ముదా । ధర్మ మార్గాను సారేణ పాలయిత్వా నృపోత్తమః । రాజ రాజ నరేంద్రాఖ్యం స్వపుత్రం యౌవనాన్వితమ్ । రాజ్యార్హం వీక్ష్య రాజ్యేస్మిన్న భిషేక్ష్యతి శాస్త్రతః । తూష్ణీం భూతో దేవహూతి ర్భవిష్యతి గృహేవసన్ । రాజ్యం ప్రాప్య నరేంద్రస్తు సర్వ భూమండ లాత్మకమ్ । శాసిష్యతి మహావీర స్సర్వ భూమండలం శుభమ్ ।"

మార్కండేయ ఉవాచ :-

"రాజ రాజ నరేంద్రశ్చ శృంగవంశ సముద్భవః । ద్వికోటి సే నా సంయుక్త శ్రీ మదుజ్జయినీం స్థితః । చతుర్ణాంక కుభానాంచ జయారంభం కరిష్యతి । నిర్గత్యో జ్జయినీం రాజా నరేం ద్రైశ్చబలై ర్వ్యృతః । ....." [9]

పార్జిటర్ దొరగారు తమ కలియుగ రాజవంశావళియందు పురాణములలోఁ బేర్కొనఁ బడిన రాచవంశములనుఁ గూర్చి విశేషముగ పరిశోధన చేసి ప్రాచీన రాచవంశములకుఁ జెందిన రాజుల పేర్లను, దొరకినంతవర కా యా రాజుల రాజ్యకాల సంవత్సరముల నిచ్చి యున్నారు. అందు శృంగవంశపు రాజుల గూర్చి యిట్లు తెలుపబడి యున్నది. [10]

"పుష్యమిత్రస్తు సేనానీ రుద్ధిత్యస బృహద్రథం
కారయిష్యతి వైరాజ్యం సమాఃషష్టిం సదైవతు
అగ్నిమిత్రః సుతశ్చాష్టా భవిష్యతి సమానృపః
భవితాచాపి సుజ్యేష్ఠః సప్త వర్షాణి వైతతః
వసుమిత్రః సుతొభావ్యో దశ వర్షాణి పార్థివః
తతో'న్ధ్రికః సమెడ్వేతు తస్య పుత్రొ భవిష్యతి
భవిష్యతి సమాస్తస్మాత్ తిస్రవవ పులిందకః
రాజాఘోషః సుతశ్చాపి వర్షాణి భవితాత్రయః

---

9. మార్కండేయ పురాణము, ఉత్తరభాగము, ప్రభుత్వమువారి మద్రాసు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము నందలి గ్రంథ సంఖ్య R. No. 3726 T-2-72, సం. 2, పు. 134-137.

10. F. E. Pargiter: The Purana Text of the Dynasties of the Kali Age, London & Bombay, 1913, Pages 31-33, 70.

సప్తైవవ్రజ మిత్రస్తు సమారాజా తతః పునః
ద్వా త్రింశద్ భవితాచాపి సమాభాగవతోనృపః
భవిష్యతి సుతస్తస్య దేవభూమిః సమాదశః
దశైతే శుంగ రాజానో భోక్ష్యంతీమాం వసుంధరాం
శతం పూర్ణం దశద్వేచ తతః కణ్వాన్ గమిష్యతి"

ఇపుడు మనము మార్కండేయ పురాణము నందలి యంశములకును, పార్జిటరు దొరగారి కలియుగ రాచ వంశావళి యందలి యంశములకును గల సాదృశ్యములను గమనింతము:

మార్కండేయ పురాణ పాఠాంతరము		కలియుగ రాజ వంశావళి పాఠాంతరము	
రాజుల పేర్లు	రాజ్యకాల వత్సరములు	రాజుల పేర్లు	రాజ్యకాల వత్సరములు
పుష్యమిత్రుఁడు	5	పుష్యమిత్రుఁడు	36
అగ్నిమిత్రుఁడు	10	అగ్నిమిత్రుఁడు	8
సుక్వీషుఁడు	10	సుజ్యేష్టుఁడు	7
వసు	10	వసుమిత్రుఁడు	10
చంద్రకుఁడు	10	ఆంధ్రకుఁడు	2
బిందు	10	పులిందకుఁడు	3
ఘోష	10	ఘోష	3
వజ్రమిత్రుఁడు	10	వజ్రమిత్రుఁడు	9
భాగవతుఁడు	10	భాగవతుఁడు	32
దేవహూతి	10	దేవభూమి	10
రాజరాజ నరేంద్రుఁడు	రాజ్యము చేయలేదు	—	—

పై వంశావళియందుఁ బేర్కొనఁ బడిన రాజు లొకరి తరువాత నొకరు రాజ్యముఁ జేసిరి. మార్కండేయ పురాణ పాఠాంతరము నందలి రాజ్య కాల వత్సరములు సరియైనవి కావని తెలియుచున్నది. రెండు పాఠాంతరములలోఁ బుష్యమిత్ర అగ్నిమిత్ర, ఘోష, వజ్రమిత్ర, భాగవతుల నామములు సరియై యున్నవి; మూడవ వాని నామము సుజ్యేష్ఠుఁ డని కలియుగ రాజవంశావళి యందుండ. మార్కండేయ పురాణమున సుక్ష్విఁ డని యున్నది. సుజ్యేష్ఠుఁడను నదియే సరియైన పాఠముగఁ దెలియనగును. నాల్గవ వాని నామము "వసు" వని మార్కండేయ పురాణమున నసంపూర్తిగ నివ్వఁబడినది. వసుమిత్రుండను నది పూర్ణ నామధేయము. అయిదవరాజు యొక్క నామము చంద్రకుఁడనియు, అంధ్రకుఁడనియు, పైని గానవచ్చు చున్నను, నీతని నామము విశేషముగ మార్పులనుఁ బొందినట్లు పురాణాదుల వలనఁ దెలియు చున్నది. ఆఱవ వాని నామము "బిందు" వనునది పొరపాటుగఁ దోచు చున్నది. పులిందకుఁడను నదియె సరియైన పాఠమై యుండును. పదియవ వాని నామము దేవహూతి, దేవభూతి, దేవభూమి, యిత్యాది మార్పులతో పురాణాదుల యందుఁ గాననగు చున్నది. మొత్తము మీఁద అయిదుగురి నామధేయములు రెండు పాఠాంతరములలో సరిగానే యభిన్నములై యున్నవి. మిగిలిన నామములలోఁ గల స్వల్ప పాఠ భేదములు "ముద్రణా యంత్రములు లేని యా కాలమున వాగ్రూపకముగ జెప్పుకొను పట్టునను, అస్పష్టములగు వ్రాత ప్రతులఁ జూచి వ్రాయునపుడును, శబ్ద సామ్యములను బట్టియు, లేక, ధ్వని సామ్యములను బట్టియు, లేక, యక్షర సామ్యములను బట్టియు, లేఖక ప్రమాద దోషముల

వలన నొక పదమునకు మారు మఱియొక పదమును వ్రాయుట సంభవించి యుండె ననిఁ గొంతవఱ కంగీక రింపనై యుండును." [11] మొత్తమునకు వైశ్య పురాణమునఁ జెప్పఁబడిన కుసుమశ్రేష్టి, యాతని కుమార్తె యగు వాసవి లేక వాసవకన్యక, వీరల నామములు మార్కండేయ పురాణోత్తర భాగము నందును, వైశ్య పురాణమునను భిన్నములుగా నుండుట లేదు. కాని వాసవ కన్యను మోహించిన రాజు పేరు వైశ్య పురాణమున విష్ణువర్ధనుఁడనియు, మార్కండేయ పురాణమున రాజ రాజ నరేంద్రుఁడనియు గలదు; మఱియు నీ రాజు చాళుక్య వంశమునకుఁ జెందినవాడని వైశ్యపురాణమునను, శృంగ వంశీయుఁడని మార్కండేయ పురాణము నందునుఁ జెప్పఁబడి యున్నది. చాళుక్య వంశపు రాజ రాజ నరేంద్రునకును, విష్ణువర్ధనునికిని, వైశ్య పురాణ గాథకును నే విధమైన సంబంధమును లేదని తెలిసికొని యుంటిమి. ముందుదహరించిన మార్కండేయ పురాణ పాఠాంతరమునఁ గడపటి శృంగ వంశీయుఁడు రాజ రాజ నరేంద్రుఁడని వివరింప బడినది; కాని పార్జిటర్ దొరగారిచేఁ గ్రోఢీకరింపఁబడిన కలియుగ రాజ వంశావళిలో నీ పేరఁ బరగిన పదునొకండవ రాజన్యుని నామము కానవచ్చుటలేదు. రాజ రాజ నరేంద్రాఖ్యం బరగిన రాజన్యుఁడు మఱి యెచ్చటను రాజ్యముఁ జేసినట్లు గాని, మార్కండేయ పురాణమున జెప్పబడి నట్లితనిచే దిగ్విజయ యాత్రి గావింపఁ బడినట్లు కాని కానవచ్చుట లేదు. కాని యీ విషయ మింకను పరిశీలించవలసి యున్నది.

---

11. నడింపల్లి జగన్నాథరావు: ఆంధ్రమహా సామ్రాజ్యము, I, నరసరావుపేట, 1934, పు. 403.

సాలంకాయన ఋషి కృత మూల వైశ్య పురాణమును దెనిగించుటలో భాస్కరాచార్యుడు కొన్ని చోట్ల కథా ధోరణిని, అందుఁ జెప్పఁబడిన వారి పేర్లు మున్నగు విషయములనుఁ దారు మారు చేసినటు ముందుగఁ దెలిసికొని యుంటిమి. అందుచేఁ గొంతవరకు కథ చిందర వందర యైనను ముఖ్యాంశములను విశేషముగ రూపు మాపుట లేదు. గుండ పరివేశమైన వైశ్యులు "పురమధ్యంబున శాసన స్తంభంబు నిలిపి భాస్కరాచార్యులకుఁ దామ్ర దాన శాసన పత్రిక లిఖియింపం జేసిరి". అట్లు చేయునపుడు భాస్కరాచార్యుఁడు మూల గ్రంథమున తన స్వప్రయోజనార్థము వలయునంత వరకు మార్పును జేసెను. అట్లు మార్చిన శాసనము నందలి కొంత భాగము నీ దిగువ పొందుపరచఁ బడినది : [12]

"శ్లో. కల్యాద్యబ్దగణే ఽష్ట నేత్ర రస దృక్సం ఖ్యాగతే వత్సరే
ప్రాప్తేబే ప్రభవే తపస్యపిసితే పక్షే ద్వితీయా గురౌ
ఆర్యా భాస్కర పండితాది ధరణీ బృందారకే భ్యస్సదా
ప్రీత్యాస్తా దశ పట్టనాధి పతిభిః దత్తం శుభం శాసనమ్."

ఈ శ్లోకము నందలి మొదటి చరణమున నఁగల "కల్యాద్యబ్ద గణే ఽష్ట నేత్రరస దృక్సంఖ్యా గతేవత్సరే" అను భాగమును విధ్యుక్తముగ నంకెలకు మార్చినచో "2628" అను

---

12. భాస్కరాచార్య కృత వైశ్య పురాణము, చెన్నపురి, 1929, శ్లో. 80, పు. 123 (అ. 8).

సంఖ్య వచ్చును. కాని యిందు వందల స్థానమునఁగల "6" (రస) షడ్రసములనుఁ బట్టి వచ్చినది. మూల గ్రంథమున ననేక చోట్లఁ దన యిచ్ఛాను సారముగ మార్పులు కలుగఁ జేసిన భాస్కరాచార్యుఁడు "రస" శబ్దము నిచట "6" సంఖ్యవచ్చునను నుద్దేశముతో వాడుక చేసెననుట సందేహాస్పదముగ నున్నది. "రస" శబ్దమునకు "9" సంఖ్య కూడ రావచ్చును.[12-a] "నవరస" శబ్దములను భాస్కరాచార్యుఁడీ దిగువ పద్యమున వాడుకఁ జేసియున్నాడు.

"క॥ శివ పూజా తత్పరులకు, వివిధ
పురాణేతి హాస వేత్తలకును స
త్కవి గాయక కల్పకులకు, నవరస
రసికులకు బాలనగరాఖ్యులకున్."

(వైశ్య పురాణము, పీఠిక, షష్ట్యంతములు, ప. 58, పు. 10, చెన్నపురి, 1929).

"రస" శబ్దము నిట్లు "9" గ గణించినచో "2928" సంఖ్య వచ్చును. శాలివాహన శకం 1880, క్రీ. శ. 1958-59, సంవత్సరమునకు 5059 కలియుగ సంవత్సరము లగుచున్నవి. క్రీస్తు శకమునకు మార్చుటకు 5059-2928=2131-1958=173,

---

12-a. పరిశోధకులు షడ్రస వివరణమునఁ బట్టి సాధారణముగ "రస" శబ్దమును "ఆఱు (6)" గనే పరిగణింతురు. లింగా భట్టీయమున "రస" శబ్దమునఁ గూర్చి యిట్లు చెప్పఁబడి యున్నది. (1912 వ సంవత్సర ప్రతి, పు. 351, శ్లో. 382).

"రస శబ్దము — శృంగారము మొదలయిన

అనగా క్రీస్తుకు పూర్వము 173వ సంవత్సరమున యీ గాథ జరిగి యుండవలయునని మా యభిప్రాయము. లేక "2628"

నవరసములకును — విషమునకును — వీర్యమునకును మధురాది షడ్రసము లకును అనురాగమునకును ద్రవమునకును పేరు....."

శ్రీయుత కనకదండి గోపాలకృష్ణ శాస్త్రి గారొక వ్యాసమున నిట్లు వ్రాయుచున్నారు:

"రస శబ్దమునకు 'రస్యతే ఆస్వాద్యత ఇతి రసః' అని వ్యుత్పత్తి. ఆస్వాదింపఁ బడునది గాన రస మని పిలువఁ బడుచున్నది. ఈ రసము విభావాదులచే స్థాయి చక్కగఁ బరిపుష్ట మైనపుడే స్ఫూర్తిని జెంది సర్వజన హృదయాహ్లాదక మగును.

కావ్యమునకుఁ బ్రధాన భూతమైన రస మాలంకారికులచే శృంగారము, హాస్యము, కరుణము, రౌద్రము, వీరము, భయానకము, బీభత్సము, అద్భుతము, శాంతము; నని తొమ్మిది విధములుగ విభజింపఁ బడినది.

విద్యానాథుని శ్లోకము నిటఁ బ్రమాణముగ నిత్తును:—

"శృంగార హాస్య కరుణాః రౌద్రవీర భయానకాః
బీభత్సాద్భుత శాంతాశ్చ రసాః పూర్వై రుదా హృతాః

(రస ప్రకరణము).

[ఆం. సా, ప. ప., సం. 21, పు. 25 — సంచిక—1]

ఇట్లు "రస" శబ్దమునకు "ఆఱు (=6)" గ, గాని, "తొమ్మిది (=9) గ, గాని, అర్థము చేయువచ్చుచు. కాని అలంకార శాస్త్రజ్ఞులు కొందరు "అష్టౌ నాట్యే రసాస్మృతాః"

సంఖ్యను బట్టి గణించినచో క్రీ. పూ. 473వ సంవత్సరమున జరిగి యుండవలెను. కొందరు నవీన కాలపు పరిశోధకులు "దృక్" శబ్దమునకు బదులుగా "దిక్" శబ్దమునుంచి లెక్కింప అనియు, మరికొందరు "శాంతో ఽ పి నవమో రసః" అనియు, 8, లేక, 9, రసములని సంఖ్యా భేదములఁ దెలిపెడి పరస్పర విరుద్ధ వాదముల సమన్వయించ లేకనో, యేవో యట్టి కారణాంతర ములచే "రస" శబ్దమును "ఆఱు" గఁ బరిగణించుటయే నిరవద్య మైన మార్గమని యెంచు వారు "రస" శబ్దమునకు "తొమ్మిది" యను నర్థము నీయకున్నారు. ఎట్లయిన పూర్వోదాహృత చర్చ పర్యాలోచనమును, "రస" శబ్దమును "ఱఱు" గఁ గాని "తొమ్మిది" గఁ గాని సందర్భాను సారముగఁ బరిగణించ వచ్చును. సంఖ్యా నిర్దేశ పదములను శాసనాదులలో వాడుక చేయు నాచారము క్రీ. శ. 6వ శతాబ్దము నాటికి దేశమందెల్లెడల వ్యాప్తిఁ గాంచి యుండెను. (J. U. P. H. S., VII, Pp. 61)

[ఈ సందర్భమున నా సంశయ నివారణఁ గావించిన (లోగడ) ఆంధ్రోపన్యాసకులుగ నుండిన పండిత శ్రీ వాసా అన్నపూర్ణ శాస్త్రి గారికిని, ప్రొఫెసరు రాళ్ళబండి సుబ్బారావుపంతులు (ఎం. ఎ., యల్. టి., ఎం. ఇ. యస్. Retd.) గారికిని, శ్రీ ఆడారి దక్షిణామూర్తి (ఎం. ఎ. — శాస్త్రి) గారికిని, నాకృతజ్ఞతా పూర్వక వందనములు.]

బ్రియత్నించి యుండిరి. "దిక్" శబ్దము వైశ్య పురాణమున వాడుక చేయబడలేదు. అయినను యీ పాఠము ప్రకారము చూచినచో "4628" సంఖ్య వచ్చును. క్రీస్తు శకమునకు మార్చినచో 5059-4628 = 431, 1958-431 = క్రీ. శ. 1527-8వ సంవత్సరము వచ్చును. కాని యీ 1527-8వ సంవత్సరము భాస్కరాచార్యునిచే లిఖింపఁబడిన శాసనములోని రెండవ పంక్తిలోఁ బేర్కొన బడిన "ప్రభవ" నామ సంవత్సరమునకు సరిపోవుటలేదు. మొదటి పాఠము ప్రకారము క్రీస్తుకు పూర్వము 473 లేక 173వ సంవత్సరమునకు "ప్రభవ" నామ సంవత్సరము వచ్చును. ఈ సందర్భములనుఁ బట్టి చూడ మూల గ్రంథము నుండి భాస్కరాచార్యుఁడీ శాసనమును నకలు వ్రాయుటలోఁ దనకు వలసిన చోట్లఁ గొన్ని స్వల్ప మార్పులనుఁ జేసినట్లు దెలియుచున్నది. అందుచే మొదటి రెండు పంక్తులలో నే విధమయిన మార్పులుఁ జేయకుండ నకలు వ్రాసెను. మూడవ పంక్తిలో మూల గ్రంథమున దానమును బొందిన వాని నామమునకు బదులుగా "భాస్కర పండితా ..... "యిత్యాది తన నామమును లిఖించినట్లు స్పష్టపడుచున్నది. ఇట్లే శాసనములో నితర చోట్లఁ గావలసిన మార్పులఁ జేసి మిగిలిన శాసనమున నే మార్పులను జేయక నున్నది యున్నట్లు నకలు వ్రాసియున్నాడు. ఈ విషయముల నెల్లఁ బరికించి చూడఁ గలియుగ వత్సరములు "2628" గాని "2928" గాని వచ్చు పాఠమే సరియైనదని విశదమగుచున్నది. కలియుగ "2628" క్రీ. పూ. 473వ సంవత్సరమునకును, కలియుగ "2928" క్రీ. పూ. 173వ సంవత్సరమునకును సరిపోవుచున్నది. ఇందేది సరియైనదో చూతము.

ఈ వైశ్య కులమున నాభాగుని కాలము నుండి సౌందర్యవతులగు స్త్రీ లెందరో జన్మించి యుందురు. బహుశః వైశ్య పురాణమున వర్ణింపబడిన గాథలు కొన్ని జరిగిన జరిగి యుండవచ్చును. కాని యట్టి గాథలోఁ గుసుమశెట్టి, అతని కుమార్తె వాసవి, ఆమెను పేర్కొనిన రాజు "విష్ణువర్ధనుఁడు" లేక, "రాజ రాజ నరేంద్రుఁడు" నను పేర్లతోఁ బరగిన వ్యక్తులు యే దేని యొక్క కాలమున జీవించి యుందురు. అందుచే మనము చేయు నీ కాలనిర్ణయ మేదేని యొక నిశ్చిత సంవత్సరమునకు జెంది యుండవలయును. కనుక క్రీ. పూ. 473 లేక క్రీ. పూ. 173—యీ రెంటిలోఁ నేదేని యొకటి యై యుండవలయును:

వైశ్యులకుఁ గలిగిన యీ విపత్తు శృంగవంశమునకుఁ జెందిన రాజ రాజ నరేంద్రుఁడను నతని కాలమున జరిగెనని మార్కండేయ పురాణోత్తర భాగమునఁ దెలుపఁబడి యున్నది. కాని శృంగవంశపు రాజులలో దిగ్విజయ యాత్రకు వెడలిన రాజ రాజ నరేంద్రుఁడను పేరుఁగల రాజుండినట్లు, మరి యే ప్రాచీన గ్రంథమునఁ గాని, శాసనములలోఁ గాని, తెలియుట లేదు. మార్కండేయ పురాణోత్తర భాగమున రాజ రాజ నరేంద్రుఁడు శృంగవంశపు రాజులలోఁ గడపటి వాడగు దేవహూతి కుమారుఁడని తెలుపఁబడి యున్నది. ఈ దేవహూతి (లేక యితర పురాణముల ప్రకారము "దేవభూతి లేక దేవభూమి") కణ్వవంశ స్థాపకుఁడగు వాసుదేవుని చేఁ జంపబడెనని పురాణములలోఁ జెప్పఁబడి యున్నది; "రాజ రాజ నరేంద్రుఁడు" అను నామము జన్మ నామము కాదనియు, నిది యతని బిరుదు

నామ మనుకొంద మనినను, శృంగవంశమున బుష్యమిత్రుఁడు తప్ప తదితరు లెవరును దిగ్విజయ యాత్రఁ జేసి యుండలేదు. దేవభూతికి పిమ్మట కొందరు శృంగవంశపు రాజులు మధురా, మాళవ రాష్ట్రములను క్రీ. పూ. మొదటి శతాబ్దము వరకును, పాంచాల, కోసల రాజ్యములను క్రీ. శ. మొదటి శతాబ్ధము వరకును బరిపాలించిరి. కాని వారిలోఁ రాజ నరేంద్రుఁడని కాని, రాజరాజ నరేందుఁడని కాని, నామధేయము కలవాడొకఁడును లేడు. పాటలీ పుత్రము రాజధానిగా నుండిన మగధరాజ్యము దేవభూతి మరణానంతరము కణ్వ వాసుదేవుని యేలుబడిలో నుండెను.

మౌర్య రాచవంశమున గడపటి వాడగు బృహద్రథుని అతని సేనానియగు పుష్య మిత్రశృంగుడు చంపి మగధరాజ్యము నాక్రమించు కొనెను. అంతకు ముందితఁడు మాళవదేశమున విదిశానగరమున నొక మౌర్య సేనానాయకుడుగ నుండెను. పౌరాణిక, బౌద్ధ గాథల పరికారము మౌర్య వంశీయులు 137 సంవత్సరములు మగధరాజ్యము నేలిరి.[13] మౌర్యవంశ స్థాపకుడగు చంద్రగుప్తుడు క్రీ. పూ. 324 వ సంవత్సరమున మగధరాజ్య పట్టాభిషిక్తుడయ్యెను,[14] అందుచే క్రీ. పూ. 324-137 = క్రీ. పూ. 187 వ సంవత్సరమున పుష్యమిత్ర శృంగుడు మగధరాజ్యము నాక్రమించు కొనెను. తన పుత్రుడగు నగ్నిమిత్రుని మాళవ రాజ్యాధిపత్యము వహింప

---

13. F. E, Pargiter : Dynasties of the Kali Age, London & Bombay, 1913, Pp. 70,
14. H. C. Raychaudhuri : Political History of Ancient India, Calcutta, 1938, Pp. 242.

జేసి పుష్యమిత్రుడు మౌర్య బృహద్రథుని జంపుటకు సమయము కొరకు నిరీక్షించు చుండెను. అప్పటికి మౌర్య బృహద్రథుని మగధ రాజ్యాధిపత్యము నామ మాత్రా వశిష్టముగ నుండెను. వాస్తవమున మగధ రాజ్యాంగ విషయములలో సర్వాధికారములను వ హి ం చి పుష్యమిత్రుడే రాజ్యము జేయుచుండెను. మ గ ధ సామ్రాజ్యము నందలి యితర రాష్ట్రము లప్పటికే స్వతంత్ర రాజ్యము లైనవి. ఎట్టకేలకు క్రీ. పూ. 187 వ సంవత్సరమున బుష్య మిత్ర శృంగుడు బృహద్రథుని జంపి పాటలీపుత్రమున సింహాసన మెక్కెను. కాని పుష్యమిత్రు డింకను తాను నే నా ప తి యనియే పిలిపించుకొను చుండెను. పిమ్మట పుష్యమిత్రు డప్పటి కరాజక పరిస్థితులలో నున్న రాజ్యముల నెల్లఁ దన స్వాధీనము లోనికిఁ దెచ్చి, తాను సార్వభౌమ పదవిని బొందుటకు ముందు రాజసూయ యాగమును జేయ నిశ్చయించెను.[15] అప్పటికి తన కుమారుడగు నగ్నిమిత్రుడు విదిశానగరము రాజధానిగా మాళవదేశమును రాజుగ పాలించు చుండెను.[16] అందుచేఁ బుష్యమిత్రుని మనుమడును, అగ్నిమిత్రుని కుమారుడును నగు వసుమిత్రుని యజ్ఞాశ్వము వెంట నాయుధపాణులగు నూరుమంది యోధులను, దనకు సహాయమిచ్చి పంపెను. కాని పుష్యమిత్రుడు రెండశ్వమేధ యాగములఁ జేసెను. అందు మొదటి యజ్ఞము యొక్క కాల నిర్ణయమును గూర్చిఁ జర్చింతము.

మహాకవి కాళిదాసుని "మాళవికాగ్ని మిత్రము" ను సంస్కృత నాటకమునఁ బుష్యమిత్రుడు తన కుమారుడగు

---

15. Indian Historical Quarterly. Vol. V. Pp. 407.
16. H C. Raychaudhuri : Op. cit, Pp. 308-9.

నగ్నిమిత్రుని కొక శుభలేఖను బంపినట్లు చెప్పబడి యున్నది. ఆ లేఖయం దిట్లు వ్రాయబడి యున్నది. [17]

"స్వస్తి సేనాపతి పుష్యమిత్రుఁడు, తన యజ్ఞశాలనుండి విదిశా నగరమున నున్న, తన ప్రియ పుత్రుఁ డగ్ని మిత్రుని ప్రేమతోఁ గౌగలించు కొనుచుఁ దెలియఁజేయు శుభ వార్తలు. ప్రసిద్ధ అశ్వమేధ యాగార్థమై వలయు నదియు, దాని స్వేచ్ఛానుపారము సంచరించి సంవత్సరాంతమున మరలి వచ్చుటకు నాచే విడువబడి నదియు, యువరాజు, వసుమిత్రుఁడు, మరియు శత సంఖ్యాకులగు నితర రాజ పుత్రులు రక్షణార్థమై వెంటనుండ బయలు వెడలిన యశ్వము సింధునది దక్షిణపు టొడ్డున పచ్చిక మేయుచుండ, యవనుల గుర్రపు రౌతులచేఁ బట్టుకొన బడెను. అప్పు డుభయ సైన్యముల వారును ఘోర యుద్ధముఁ జేసిరి. అంత నా దివ్యాశ్వమును బలాత్కారముఁగ తీసికొని పోవుచుండ, వీరుడగు వసుమిత్రుఁడు శత్రువులఁ బూర్తిగ నోడించి, దానిని విడిపించెను. సగరుఁడు తన పౌత్రుఁడగు వంశుమంతునిచేఁ (తిరిగి తన వద్దకు) తేబడిన దన యజ్ఞాశ్వముతో యజ్ఞము గావించినట్లు నే నిపుడు నా పౌత్రునిచేఁ దిరిగి తీసుకొని రాబడిన నా యశ్వముతో యజ్ఞముఁ జేయవలసి యున్నది. కనుక నీవు నీ భార్యలతో సహా కోపవిసర్జిత మనస్కుండవై యజ్ఞ సందర్శనార్థమై కాలాతీతము కాకుండ రావలయును."

---

17. Malavikagnimitra of Kalidasa, Edited by Prof. A. S. Krishna Rao, Madras, 1951, Act V, Verse 15, 16, Pp. 87, 88.

పై లేఖలో బేర్కొనబడిన సింధునదియు, యవన (గ్రీకు) దండయాత్రయు, క్రమముగా మధ్యభారతమున గల సింధునది యనియు, యవన మినాండరనియు, (బౌద్ధ వాఙ్మయమునందలి మిలిందుడు) కొందరు పరిశోధకుల యభిప్రాయము. డాక్టరు మజుందారు పండితుడు లేఖయం దుదహరింపబడిన సింధునది మధ్యభారతము నందలి సింధునది కాదనియు, నియ్యది పంజాబు దేశము నందలి సుప్రసిద్ధ సింధునదియే యనియు దెలుపుచున్నారు; యేలయన, యీ నది మధ్య భారత దేశము నందలి సింధునదియే యైనచో, నిది విదిశానగరమునకు గొలది మైళ్ల దూరమున గాని, మూళవ రాజ్యమునందే గాని, యుండి యుండవలయును; అట్లయిన నంత సమీపమున జరిగిన యవన దండయాత్ర అగ్నిమిత్రునికి దన తండ్రియొక్క లేఖ జదువు వర కేల దెలియకపోవును? అందుచే నీ యవనులతో జరిగిన యుద్ధము పంజాబు దేశము నందలి సుప్రసిద్ధ సింధు నదీతీరముననే జరిగి యుండవలెనని తెలియ నగును.[18] ఇక బౌద్ధ వాఙ్మయము ప్రకారము మీనాండరు లేక మిలిందుడు బుద్ధుని నిర్వాణా నంతరము 500 సంవత్సరముల కాలమున జీవించి యుండెనని తెలియుచున్నది. బుద్ధ నిర్వాణము క్రీ. పూ. 544 వ సంవత్సరమున నైనట్లు సింహళ దేశపు బౌద్ధ వాఙ్మయమును బట్టి తెలియుచున్నది. కనుక మినాండరు లేక మిలిందుడు క్రీ. పూ. మొదటి శతాబ్దమున జీవించి యుండెనని స్పష్టపడుచున్నది. ప్రాచీన నాణెములిచ్చు బుజువును బట్టియు, యీ బౌద్ధ వాఙ్మయమును బట్టియు శృంగ వసు మిత్రునితో యజ్ఞాశ్వము కొరకు బోరాడినది

---

18. Indian Historical Quarterly, Vol. 1, Pp. 217—219

మీానాండరు కాడనియు, యీ యుద్ధము పుష్యమిత్రునకు సమకాలికుడును, మధ్యమికా సాకేత నగరముల నంతకు ముందే ముట్టడించిన వాడును నగు డెమిట్రియస్సను యవనుని (గ్రీకు) కిని, శృంగ వసుమిత్రునికిని పరస్పరముగ జరిగెనని విశదమగు చున్నది. ఈ యుద్ధమైన పిమ్మటనే పుష్యమిత్రుడు పాణినీయ వ్యాకరణ మహా భాష్యకారుఁడగు పతంజలి యొక్క పౌరోహిత్య మున రాజసూయ యాగమును జేసెను. [19]

పుష్యమిత్రుఁడు క్రీ. పూ, 187 నుండి 151 వరకు అనగా పురాణములలోఁ జెప్పఁబడిన 36 సంవత్సరములు రాజ్యము చేసెను. [20] గ్రీకు చరిత్రకారుల వ్రాతల ప్రకారము డెమిట్రియస్ క్రీస్తుకు పూర్వము 205-165 సంవత్సరముల ప్రాంత కాలమున రాజ్యము జేసి యుండెను. [21] డెమిట్రియస్ భారత దేశమునకు బశ్చిమోత్తర దిశగానున్న "శాగల" లేక "శాకల" నగరము రాజధానిగా కొంత దేశ భాగమును క్రీస్తుకు పూర్వము 171 వ సంవత్సరము వరకు రాజ్యముఁ జేసెను. ఇతనికి పిమ్మట (డెమిటి)యస్ చే స్థాపింపబడిన) రాజ్యమును "యూక్రటిడెస్" అను మరియొక యవనుఁడు క్రీ. పూ. 171 వ సంవత్సరములో వశపఱచు కొనెను. [22] ముందుదహరించినట్లు శృంగ వసుమిత్రుని

---

19. H. C. Raychaudhuri : Political History of Ancient India, Calcutta, 1938, Pp. 186, 320. 324 and I. H. Q. V. Pp. 393-7.
20. H. C. Raychaudhuri: Political History of Ancient India Calcutta, 1938. Pp. 320.
21. Collected works of Sir R. G. Bhandarkar, Edited by Messrs N. B. Utgikar & V. G. Paranjpe, Poona, 1933, Pp. 177.
22. H. C. Raychaudhuri : Political History of Ancient India, Calcutta, 1938. Pp. 320-322.

స్వాధీనమున నున్న యజ్ఞాశ్వమును బట్టుకొనుట కతనితో బోరాడిన డెమిట్రియస్ సింధునది కావలియొడ్డున గల పశ్చిమోత్తర భూభాగమును క్రీ. పూ. 171 వ సంవత్సరమున గోల్పోవుటకు ముందే వసుమిత్రునితో యుద్ధము జేసినట్లు విశద మగుచున్నది. అందుచే నీ యుద్ధము క్రీ. పూ. 173 వ సంవత్సరమున జరిగి యుండవలెను. ఇట్లు వైశ్య పురాణోక్త శాసనము క్రీ. పూ. 173 వ సంవత్సరమున లిఖింప బడినట్లు స్పష్టపడు చున్నది. యిదియే సంవత్సరమున వైశ్యులు గుండపరివేషము జేసి యుండినట్లు గ్రహింపనగును. ఈ కారణములచే వైశ్య పురాణోక్త శాసన సంవత్సరము క్రీ. పూ. 473 వ సంవత్సరమునకు సరిపడునది కాదని విశద మగుచున్నది. మరియు క్రీ. పూ. 473 వ సంవత్సరమున శృంగవంశీయులు రాజ్యము చేయలేదు. రెండవ పాఠమునకు సరిపోయిన క్రీ. పూ. 173 వ సంవత్సరము నాటికి శృంగ పుష్యమిత్రుడు, ఆతని పుత్రుడగు నగ్నిమిత్రుడు రాజ్యము జేయుటయేగాక, ఆ సంవత్సరమ ననే పుష్యమిత్రుని పౌత్రుడును, సేనానియునైన, వసుమిత్రుడు, వైశ్య, మార్కండేయపురాణోత్తర భాగములలో వివరింప బడిన, దిగ్విజయ యాత్రయు గావించి యుండెను, పుష్యమిత్రుడు క్రీ. పూ. 187 వ సంవత్సరమున మగధరాజ్య సింహాసనము నాక్రమించి, పాటలీపుత్ర నగరమున 14 సంవత్సరముల వఱకు తన సామ్రాజ్యము నందలి సామంత రాజులను, రాష్ట్రాధికారులను పూర్తిగ వశపఱచుకొనిన పిమ్మట, రాజసూయ యాగమునుజేసి,[23] జైన, బౌద్ధయుగములలో నడుగంటిపోయిన వైదిక మతమును పునరుద్ధరణ జేయుటకు

---

23 Indian Historical Quarterly, I, 1925, Pp. 93-4

వలయు పద్ధమ సోపానమును వేసెను. ఇతఁడు బౌద్ధమతస్థులఁ బీడించెడి వాడని చెప్పు గాథలు కొన్ని గలవు, కాని వీనిని బలపఱచుటకు వలయు చరిత్రాత్మ కాధారము లంతగా దొరకుట లేదు. [24]

పుష్యమిత్రునికిఁ బిమ్మట అతని కుమారుఁ డగ్నిమిత్రుడు పాటలీపుత్ర రాజధానిలో సింహాసన మెక్కి 8 సంవత్సరములు మాత్రము రాజ్యముఁ జేసెను. ఇతని తరువాతఁ నితని కుమారుఁడు సుజ్యేష్ఠుడు (లేక, వసు జేష్ఠుఁడు) 7 సంవత్సరముల వరకు రాజ్యముఁ జేసెను. పిమ్మట అగ్నిమిత్రుని యింకొక కుమారుఁడైన వసు మిత్రుఁడు రాజ్యాభిషిక్తుడై 10 సంవత్సరములు రాజ్యముఁ జేసెను. [25] వసు మిత్రుని తరువాత సింహాసనమునకు వచ్చిన నీ వంశపు రాజులు నామ మాత్రావశిష్టముగ రాజ్యముఁ జేసిరి [26] కడపటి వాడగు దేవభూతిని జంపి మగధ రాజ్యము నాక్రమించిన కణ్వ వాసుదేవుని యేలుబడిలోఁ గూడ కొందరు శృంగ వంశీయు లచ్చటచ్చట చిన్న రాజ్యముల కధిపతులుగ నుండినట్లు దెలియు చున్నది. [27] ఇందుఁ రాజ రాజ నరేంద్ర నామము గల వాడొక్కడును లేడు; అది కాక యిందెవరును సార్వ భౌములుగ నుండినట్లు గానవచ్చుటలేదు; మరియు వీరెవరును రాజసూయ యాగము, లేక, దిగ్విజయ యాత్ర గావింపలేదు. ఇది యంతయుఁ జూడ నీ రాజ రాజ నరేంద్ర నామమొక బిరుదు నామము కాని, జన్మ నామము కాదని స్పష్టపడుచున్నది.

---

24. H. C. Raychaudhuri: Op. Cit, Pp. 324.
25. F. E. Pargiter: Op. Cit, Pp. 70.
26. I. H. Q., V, 1929, Pp. 611.
27. H. C. Raychaudhuri: Op. Cit, Pp. 327.

శృంగ వంశీయులలో నశ్వమేధ యాగము జేసినవాడు పుష్య మిత్రుడొక్కడే; అందు నీతనిచే నియమింపబడిన వసుమిత్రు డొక్కడే యజ్ఞాశ్వము వెంట జని వివిధ రాజ్యముల దర్శించెను. యవన డెమిట్రియస్‌తో బోరాడి, య జ్ఞా శ్వ ము ను (క్రీ. పూ. 173వ సంవత్సరమున) విడిపించు నప్పటికి వసు మిత్రుడు సుమారు 25 సంవత్సరముల ప్రాయము గలవాడై యుండవలయును. మార్కండేయ పురాణోత్తర భాగమున బేర్కొన బడిన రాజ రాజ నరేంద్రుడీ వసు మిత్రుడైయై యుండునని మా యభిప్రాయము. తెలిసియో, తెలియకనో, మార్కండేయ పురాణోత్తర భాగ రచయిత యీవసుమిత్రునికే రాజ రాజ నరేంద్ర నామాంతరము గావించి యుండినట్లు స్పష్టపడుచున్నది; రాజ రాజ నరేంద్రుడు దేవభూతి పుత్రుడని వ్రాయుటలో గూడ నీతడు పొరపడి యున్నాడు. మన పురాణేతి హాసాదులలో నిట్టి పొరపాట్లు నెన్నియో చూచు చున్నాము.

క్రీస్తుకు పూర్వము రెండవ శతాబ్దమున సంభవించిన నీ గాథ క్రీ. శ. 16వ శతాబ్దము వఱకు నాంధ్రదేశమున వ్యాప్తి గాంచినట్లు గానవచ్చుటలేదు; మార్కండేయ పురాణోత్తర భాగము కూడ నించుమించుగా నిదే శతాబ్దమున నకలు తీయబడి యుండవలెను. ఎట్లయినను, శాసనాదులలో వాసవ కన్యక నామము క్రీ. శ. 1609వ సంవత్సరము వఱకు గానరాలేదు; భాస్కరాచార్య, వాసవ కన్యకల నామము లొకే శాసనమున గలవు.[28] సుమారు 1800 సంవత్సరముల కాలవ్యవధిలో

---

28. V. Rangacharya: Inscriptions of the Madras Presidency Voi II, Madras, 1919, K. L. 581, Pp. 971.

యెన్నియో సార్లీ గాథ మూల గ్రంథమునుండి తర్జుమాచేయబడి, నకలెత్తఁబడి యుండవలయును. ఇట్లు చేయుటలోఁ గొన్ని మార్పులు, పొరపాట్లు సహజముగ జరుగును; యీ విషయ మింతకు పూర్వము చర్చించి యుంటిమి.

వసు మిత్రుఁడు దిగ్విజయ యాత్రఁ జేయునప్పుడు వైశ్యు లాతని యభిలాష కియ్యకొనక పోవుటచే బలాత్కారముగ నైన వాసవ కన్యకను తీసుకొని పోవునను భయమున, వైశ్యులు వాసవ కన్యకతో సహ నగ్ని ప్రవేశమయి మరణించిరి. ఆ కాలమున నిట్టి ఘోర కృత్యములు తఱచుగ జరుగుచుండెను. ఇట్టి కష్ట పరిస్థితులలో నప్పటి ప్రజలు ప్రాణములఁ దృణ ప్రాయముగ నెంచి మరణించుచుండిరి. సహగమనము, బ్రతికి యుండిన స్త్రీ శిశువుల భూమిలోఁ బూడ్చివేయుట మున్నగు మూర్ఖపుటాచారములు ప్రబలముగ నుండెను. నరబలి కూడ నచ్చటచ్చటఁ నములులో నుండెను.[29] మతము నెపముగ నెందరో మరణించుచుండిరి. వత్సదేశపు రాజైన నుదాయనుడు వాసవదత్త, పద్మావతి యను తన భార్యలతోసహ నొక ఎత్తైన పర్వతాగ్రము నుండి క్రిందికి దుమికి మరణించెను.[30] క్రీ. శ. 7వ శతాబ్దమున కుమారిల భట్టు అగ్ని గుండమున మరణించెను.[31] కనుక వైశ్యులు తమకప్పటికి గల నిస్సహాయక పరిస్థితులలోఁ నగ్ని గుండములలోఁ బడి మరణించిరనుట సందేహాస్పదము కాజాలదు.

---

29. S. N. Pradhan: Chronology of Ancient India, Calcutta 1927, Pp. 72, 235.
30. Q. J. M. S. XIV, 1923, Pp. 197.
31. S. N. Pradhan: Op- Cit, Pp. 246-7.

పురాణములలో నివ్వబడిన శృంగవంశీయుల రాజ్య కాల నిర్ణయము పరికారము క్రీ. పూ. 136 నుంచి 126 వరకు వసుమిత్రుడు రాజ్యము చేసెను. ఇతనికి నాటకములలో తాను స్వయముగ పాల్గొను నభిలాష మెండుగ నుండెను. బాణకవి తన హర్ష చరిత్రలో నీ రాజునకు బ్రియులైన నటుల మధ్యస్థమున నుండినపుడు మిత్రదేవుడను నొకడు తామర తొడిమనుండి తామర పుష్పమును వేరుచేసినట్లు యీ రాజుయొక్క శిరస్సు నొక కత్తితో నరికి మొండెమునుండి వేరు చేసినట్లు వ్రాసియున్నాడు. డాక్టరు స్మిత్ దొరగారు ప్రాయశః యీ రాజును జంపిన మిత్రదేవుడు కణ్వవంశీయులలో నొకడని యభిప్రాయ మిచ్చియున్నారు.[32] శృంగ దేవభూతిని జంపినవాడు కూడ కాణ్వ వంశపు బ్రాహ్మణుడే. కాణ్వ వాసుదేవుడును, దన వంశీయులును మగధరాజ్యము నేలిన కాలమున బ్రాహ్మణోపేత క్షత్రియులైనట్లు గ్రహింప నగును.

వైశ్య పురాణమున దన కోరికను బలుమారు నిరాకరించిన వైశ్యులగూర్చి విష్ణువర్ధను డిట్లు నుడివెనని రచింపబడి యున్నది:

"క. సంకెలల బెట్టు డిందఱ బంకజముఖి
బట్టితెండు పట్టణముల ని
శ్శంకం గాల్చుడు పొండని, జంకించుచు నుగ్ర
మెసగ జారుల బలికెన్,"

(వైశ్య పురాణము, ఆ; 7, ప. 336, పు. 102, చెన్నపురి, 1929.)

---

32. V. A Smith and S. M. Edwardes: The Early History of India, Oxford, 1924, Pp. 214-5.

అప్పుడు వైశ్యులందరు యేక వాక్యముగా నిట్లనిరి:

"క. గోకర్ణ జనుల మెవ్వరు, మా కపకారంబు చేసి
మటి బ్రితుకరుగా
నీకీ కోపంబేటికి, నీ కోపము నేటి కార్యమిది
యెట్లనుచున్,"

(వైశ్యపురాణము, అ. 7, ప. 338, పు. 102, చెన్నపురి, 1929)

అగ్నిప్రవేశమునకు ముందు వాసవకన్యక విష్ణువర్ధను నిట్లు శపించెను;

"శా. కోపాటోప మహోగ్రమూర్తి యగుచున్
ఘోరాగ్ని వీక్షించు చుం
బాపాత్ముం డగు విష్ణువర్ధన మహీపాలుండు
దుర్మార్గుడై
యీ పుణ్యాత్ముల కిట్లు చేసె నకటా
యెబ్భంగి ఖండింతునా
కాపుండుండగు వాని మూర్ధము
మహాకాలాగ్ని హోమంబునఁ,"

"ఉ ఎప్పుడుఁ గన్యయు న్నతులు నీ వణి
గన్వాయ సత్యసంధులు
న్వీప్పగు నగ్నిజాలముఁ బ్రివేశము
సేయుట విన్న మాత్రినే
తప్పక రాజమస్తకము ధాత్రితలంబునఁ
బెక్కు వ్రియ్యలై
చెప్ప విచిత్రమై పడుట సిద్ధమటంచు
శపించె నుగ్రతన్."

(వైశ్యపురాణము, అ. 8, ప. 153, 155, పు. 133-134, చెన్నపురి, 1929.)

ఈ ప్రకారముగా వైశ్యులు తమ కపకృతిఁ గావించిన వారు బ్రితుకరని మందలించి యుండిరి. వానవకన్యక తనకును దనవారికిని గలుగనున్న యాపద్సమయమునకు ముందు రాజును నిందింని శపించుట సహజము. శపించునంత మాత్రమున రాజునకు మరణము సంభవించె ననుట మానవాతీత సిద్ధమైన ఫలితముగ నెన్ననగును; కాని వైశ్య రాకుబారుల మందలింపులో నెంతేని యర్థముఁగలదు. వైశ్యులలో నెందరో కొటీశ్వరులుండిరి, అందుఁ గుసుమశెట్టి ముఖ్యుడు. అట్టివానికిఁ గీడొనర్చిన రాజునకుఁ దగిన శాస్తిగ నేదేని యపకృతిఁ జేయ నిశ్చయించియే వైశ్య లిట్లు నిందించిరి.

డాక్టరు హాల్ దొరగారి వాసవదత్త పీఠికలో నగ్నిమిత్రుని కుమారుడు సుమిత్రుఁడు మూలదేవునిచేఁ జంపబడెనని వ్రాయబడి యున్నది.[33] ఈ చంపబడినవాడు వసుమిత్రుఁడుఁ గాని సుమిత్రుఁడు కాడు. అగ్నిమిత్రునికి వసుమిత్రుడను నామముగల కుమారు లిద్ద రుండిరనిన్నీ, అందుఁ బెద్దవాడు వసుజ్యేష్ఠుడనిఁ బిలువబడు చుండె ననిన్నీ, రెండవ వాడు వసుమిత్రుడను నామమునఁ బిలువబడు చుండె ననిన్నీ దెలియు చున్నది. అందుచేతనే అగ్నిమిత్రునికి బిమ్మట వసుజ్యేష్ఠుఁడు సింహాసన మెక్కెను. వసుజ్యేష్ఠుని దరువాత వసుమిత్రుఁడు రాజ్యముఁ జేసెను; వైశ్యులకుఁ గలిగిన విపత్తు యితని వలననే తలిగియుండెను. (వైశ్యులు) గుండప్రవేశ మయిన తరువాత

33. Q. J. M. S., XIV, 1923, Pp. 29.

వసుమిత్రుని జంపుటకు వలయు సమయోచిత పరిస్థితులకొరకు వైశ్యులా వేచియుండిరి. ఈ హత్య జరుపుటకు వసుమిత్రుఁడు సింహాసనమునకు వచ్చువఱకు వీలు చిక్కలేదు.

వసుమిత్రునికి శృంగార, నాట్య శాస్త్రములలో విశేషమగు నభిరుచి. నృత్య, గాన, వాయిద్య, నాటక, వ్యభిచార, ద్యూతాద్యనేక కళలలో నారితేరిన మిత్ర దేవుఁడు, లేక మూల దేవుఁడీతని కంతరంగిక స్నేహితుడుగ నుండెను.[34] ఈ రాజునకు గల వ్యసనములే యితని మరణ హేతువులు. వైశ్యులీ వసుమిత్రుని జంపించుటకు విశేషముగ ధనమును వెచ్చించి యుండవలయును; ఇందులకు వలయు కార్య సంధానము రహస్యముగ జరుగవలెను. అట్టి ఘటనమునకు సాహసించు వాడు మూలదేవుడే యుండెను. మూలదేవునియందు వసుమిత్రునికి దన యంతఃపుర స్త్రీల యందుండు నంత విశ్వాస ముండెను. మూలదేవునికి మూలభద్రుఁడు, కర్ణిసుతుడు, కర్ణిపుత్రుఁడు, కళాంకురుఁడు, కరవటుఁడు ఖరపటుడునను మారు పేర్లుండెను. ఇతనికి ధూర్తపతి, ధూర్తసిద్ధుడు, ధూర్తశేఖరుఁడు, ధూర్తశిఖామణి, ధూర్తశిరోమణి ధూర్తాచార్యుఁడు యను బిరుదు నామము లుండెను. ఇతఁడు క్షత్రియ వర్ణమునకు జెందిన వాడని తెలియుచున్నది. ఏరాచవంశమునకుఁ జెందినవాడో తెలియుటలేదు. నందివర్మ పల్లవ వర్మ్మడను పల్లవ చక్రవర్తి యొక్క కాసకుఁడి శాసనమును బట్టి యీ కర్ణిసుతుఁడు (లేక మూలదేవుఁడు) ప్రాచీన క్షత్రియ యోధులలో, నర్జనుఁడు, రాముఁడు, ఉదాయనుఁడు, మన్మధుడు, యిత్యాదులతోఁ గూడ విజ్ఞానమున సమానుడని పోల్చబడి యున్నాడు. ధూర్తశబ్దమున కా కాలమున "దొంగ" యను నర్థ ముండుటలేదు.[35] ఉదాహరణమునకు,

నేటి "సాని" యను శబ్దమునకు "వ్యభిచారిణి" యను నర్థము కలదు, కాని పూర్వ కాలమున "సాని" శబ్దమును రాజుల యంతఃపుర స్త్రీలయెడ ప్రయోగించుచుండిరి. చోర శాస్త్రమను గ్రంథమును వ్రాయుటచే నీ మూలదేవునికిఁ బై నుదహరించిన బిరుదు నామములు వచ్చినట్లు తెలియు చున్నది. [36]

34—36. Ibid, Pp. 30-5.

"From the whole of the previous discussion it will be plain that the death of the Sunga sovereign Vasumitra must have been brought about by the scholar Muladeva, who is said to have written works about a number of Kalas. The circumstances which brought about Vasumitra's death also lend additional weight to the supposition. Vasumitra is said to have been killed by Muladeva while in the midst of actors with whom he is said to have had as much confidence as with the women of his own harem. Muladeva, the Dhurtacharya (Preceptor of Dhurtas), might have introduced himself into the harem as a dancing master and killed the sensuous sovereign. Muladeva is said to have so introduced himself into other harems also in the extant stories about him which merely appear to have had their origin in the present instance.

It cannot be known what induced Muladeva to perpetrate the crime. He does not seem to have met with any retribution for his act; on the other hand posterity seems to have cherished his name as that of a great writer. This presupposes that Vasumitra must have been a weak and effete prince as has been supposed by historians and his

వేరు తరుణోపాయము లేక గుండపరివేశమైన వైభ్యుల సంతతి వారలు, అంత కాలాతీతమైనను, యీ మూలదేవు నాశ్రయించినట్లు తెలియు చున్నది. క్షేమేంద్రుని "కళా విలాసము" ప్రకారము, హిరణ్యగుప్తుడను సార్థవాహవృత్తి నెరపుచుండిన,

---

murderer only became a popular hero for the time being. The murder of the weak prince appears also to have been a timely god-send, especially as the country at that time was threatened by dissensions within and invasions from abroad.

Prof. Rapson while dealing about the coins of the Sunga period, notes a coin with the legend Muladeva, whom he seems inclined to place after Vasumitra. Could it be that Muladeva who is said to have killed Vasumitra became for a time the sovereign until power was wrested from his hands. Again Muladeva is said to have been an elder contemporary of Vikramaditya and was one of his courtiers. It appears very natural from all this to suppose that Muladeva who brought about the death of Vasumitra ruled for a time and issued coins in his own name. But soon he was brought under subjection by Vikramaditya, in whose court he continued as a courtier. Again Vikramaditya, whosoever he might have been, seems to have brought about the death of Vasumitra by his courtier Muladeva and himself attained to power. According to this latter supposition Muladeva need not have ruled as a king and Vikramaditya would be the successor of Vasumitra on the throne."

Ibid, Pp. 37-8.

వైశ్య డొకడు తన పుత్రుడగు చంద్రగుప్తుని దీసికొని వెళ్లి చంద్రగుప్తుని దన శిష్యునిగఁ జేర్చుకొనుమని మూలదేవుని ప్రార్థించెను. అంతట మూలదేవుడు సంతసించి "నీ కుమారుని నాయొద్ద నుండనిమ్ము; అతని కన్ని విద్యల సారాంశముల నేర్పెద" నని చెప్ప నా సార్థవాహుఁడు తన కుమారుని మూలదేవుని వద్ద విడిచి తన స్వస్థానమునకుఁ బోయెను. [37] సార్థవాహ శబ్దమునకు బేరుల (వ్యాపారుల) మూకఁను దేశాంతరము జేర్చువాడని యమరకోశమునఁ గలదు. [38] ఈ సార్థవాహు లత్యంత ధనికులుగఁ నుండిరి. వీరి యాజమాన్యమున సార్థవాహ

---

37. Ibid, Pp. 34.

38. అమర సింహుని నామలింగాను శాసనము, (చెన్నపురి, 1922). శ్లో. 78, పు. 575 లోఁ నిట్లు వర్ణింపఁ బడియున్నది:

"కో. వైదేహక స్సార్థవాహో నైగమో వాణిజో వణిక్,
పణ్యాజీవో ఽ ప్యాపణికః క్రయ విక్రయక శ్చసః"

విదేహస్య రాజ్ఞశ్శిష్యః వైదేహకః. వసిష్టుఁడు నిమియను రాజును ఋత్విజ్ఞిమిత్తమై విదేహుండవు గమ్మని శపించఁగా నా రాజు విదేహుండను పేరు గలవాఁడై వణిక్శాస్త్రమును జేసెను, ఆ శాస్త్రమును జదివి, ఆ విదేహునికి శిష్యులైరి గనుక వైదేహకులు. 2.సార్థం వణిక్సం ఘాతంవహతి దేశాంతరం ప్రాపయతీతి సార్థవాహః వహప్రాపణే. బేరుల మూఁకను దేశాంతరము జేర్చువాఁడు. నిగమః పత్తనం తత్ర భవోనైగమః. పట్టణము నందుండు వాఁడు.3, పణతే వ్యవహరతీతి వణిక్ ——పణవ్యవహారే స్తుతౌచ. బేరమాడువాఁడు. పణీగేవ వాణిజః. వణిజుఁడే వాణిజుఁడు. 4-5, పణ్యేన అజీవతీతి పణ్యాజీవః జీవ ప్రాణధారణే. అంగడి సరకుచేత బ్రతుకువాఁడు. 6, ఆపణతఇత్యాపణికః పణవ్యవహారే స్తుతౌచ. బేరమాడువాఁడు. 7.క్రయవిక్రియాభ్యాం జీవతీతి క్రయ విక్రయకః. క్రయ విక్రియములచేత బ్రతుకువాఁడు.8. వర్తకుని పేళ్లు."

యోధు లెందరో దారిలోఁ దమ రక్షణార్థము నియమింపబడు చుండినట్లు (ఉదాహరణమునకు) కాళిదాసుని మాలవికాగ్ని మిత్రమును బట్టి తెలియుచున్నది.[39] హిరణ్యగుప్తుఁడు తన కుమారుని మూలదేవుని శిష్యునిగఁజేర్చి యాతనితో రహస్యముగ వసుమిత్రుని గడతేర్చెడి యేర్పాటును గూడ జేసియుండినట్లు తెలిసికొనదగియున్నది. ఇట్టి యేర్పాటుఁజేయనిచో వైశ్యులకు మున్ముందు తమ రాకపోకలా యా దేశభాగములలో జరుగుట దుస్తరముగ నుండును; అందుచేత నీ యేర్పాటును రహస్యముగ జేసి, యీ విషయమును రహస్యముగ నుంచుమని చెప్పి, మూలదేవుని సమ్మతి వందులకుఁ గొని యధేచ్ఛం దన స్వస్థలమునకుఁ బోయెను. మూలదేవుఁడంతట సమయమునకు వేచియుండి వసుమిత్రుని యంతఃపురమున నృత్యాధ్యాయునిగఁ బ్రవేశించి, నటుల సాంగత్యమున నుండిన వసుమిత్రుని యుచితావకాశమునఁ దెగటార్చి వైశ్యుల కసి దీర్చుకొనునట్లు చేసెనని స్పష్టపడుచున్నది. వసుమిత్రుడు యౌవనపు రాజ్యాధికార మదమున వాపవ కన్యకం బలాత్కారమున నైన వివాహమాడ ప్రయత్నించుటచేత నింతటి ముప్పు వాటిల్లినది. వైశ్యులు తమ కులాచారముల నుల్లంఘింపనేరక అగ్నిగుండమున ఘోర మరణము నొందిరి. కాని రెండవ వర్ణపు వాడైన వసుమిత్రునికిఁ గన్య నేలనీయలేదో అందుకుఁ గల ప్రబల కారణములేవో తెలిసికొనవలసి యున్నది. పుష్యమిత్రుఁడు మగధరాజ్య సింహాసనమునకు రాక పూర్వము బ్రాహ్మణుడు; తాను సింహాసన మెక్కిన పిమ్మట బ్రాహ్మణోపేత క్షత్రియుడయ్యెను. అందుచే నాతని సంతతివారలు కూడ క్షత్రియులే.

---

39. A. S. Krishna Rao: The Malavikagnimitra of Kalidasa Madras, 1951, Act V, 80, Pp. 83.

ఆ కాలమున బ్రాహ్మణులు క్షత్రియుల గుటయు. క్షత్రియులు బ్రాహ్మణులగుటయు దఱచుగ జరుగుచుండెను, క్రీ. శే. శ్రీ చిలుకూరి వీరభద్రరావు గారి వాక్యముల గొన్నిటి నిట పొందుపఱచుదము:

"చాళుక్యులది బ్రహ్మకుల మనియు, బ్రహ్మకులమున బెఱిగిన వా రగుటచేత బ్రాహ్మణ క్షత్రియు లనియు నిదివఱకె దెలిపియున్నాను. వీరే మన దేశములో నియోగులు లేక నియోగి బ్రాహ్మణులని యనుచున్నాము. ఈ నియోగులలో మొదట క్షత్రియులుగ నుండి తరువాత బ్రాహ్మణులైన వారును, మొదట బ్రాహ్మణులుగ నుండి క్షత్రియత్వమును వహించి మరల బ్రాహ్మణులయిన వారును గూడఁ గలరని చెప్పవచ్చును. పూర్వకాలమున క్షత్రియేతరులే బ్రాహ్మణు లైనట్లుగఁ గన్పట్టు చుండ క్షత్రియులు బ్రాహ్మణులై రనుటలో వింత యేమియును లేదు" (రా. రా. న. ప. సం. పు. 85). విశ్వామిత్ర, వీతహవ్య, గృత్స మద, (మేదాతిథి పుత్రికైన) కణ్వాదులు, క్షత్రియులకు జన్మించినను, తరువాత బ్రహ్మత్వమునుఁ బడసి బ్రాహ్మణు లయిరి. (రా. రా. న. ప. సం., పు. 88).

సాంఘిక పరిస్థితి యిట్లుండ వైశ్యులేల రాజునకు తమ కన్య నిచ్చి వివాహము చేయ సంకోచించినదియుఁ దెలియ కున్నది. గాణ సాంప్రదాయిక (కుల) కట్టుబాట్ల తీవ్రత ముఖ్య కారణముగఁ గన్పట్టుచున్నది. మఱియు, శృంగ వంశీయులు

"మిథ్రి" (వంశ) నామాభిధేయులగుటంజేసి, వీరలు పూర్వోక్త శక, యవన, పహ్లావాది విదేశీయ దండ యాత్రికులతో, బాటు వచ్చి యిచ్చట స్థిరపడిన వారనియు, "మిథ్రి" శబ్దము ప్రాచీన పారశీకుల దైవ సంజ్ఞయగు "మిత్ర" శబ్దముతో సమానార్థకం బనియు, గొందఱు చరిత్రకారుల యభిప్రాయము.[40] ఇది మఱియొక కారణమయి యుండును.

---

40. H. C. Raychaudhuri: Political History of Ancient India, Calcutta, 1938, Pp. 307.

అయిదవ అధ్యాయము

అహిచ్ఛత్రిము నుండి వలస యాత్రిలు.

ప్రాచీన కాలమున జల ప్రళయాది నైసర్గిక ప్రమాదముల వలనను, పరదేశీయుల విప్లవముల వలనను, దీర్ఘ కాల యుద్ధ సమవాయి కారణములచేఁ గలిగిన దుర్భిక్షము వలనను, మత బోధకుల యాందోళనముల వలనను, యిత్యాది కారణములచే జన సామాన్యము తమ స్వస్థలములలో నిలువరింప శక్యము కాని పరిస్థితులలో పరదేశములకు రక్షణార్థమై వలసయాత్రలఁ గావించు చుండిరి. ఉదాహరణమునకు - క్రీస్తుకు పూర్వము మొదటి శతాబ్దమున జీవించియుండిన జైన మతాచార్యుఁడైన ప్రభాచంద్రుని శ్రావణ - బెళ్గొళ చరమ శాసనమున జైన మత గురువైన బద్రిబాహు స్వామి (II) వృత్తరమున పండ్రెండేండ్లు వరకు తీరని యొక దుర్భిక్షము సంభవించునని ప్రకటింప నుత్తర భారతదేశ సంఘీయు లెల్లరును తమ స్వదేశమును విడిచి దక్షిణమున శ్రావణ - బెళ్గొళమను స్థలమునుఁ జేరి, యచ్చట కటవప్రమను కొండమీద తమ నివాస స్థానము నేర్పఱచు కొనినట్లు చెప్పఁబడి యున్నది. ఈ దేశమునం దరాచక పరిస్థితులు పొడచూపినపుడు సాధారణముగా పరదేశీయు లీ దేశము మీదికి దండెత్తి వచ్చు చుండిరి. అట్లు దండయాత్రచేసిన పరదేశ తెగలకుఁ జెందినవారే ప్రాచీన గ్రీకులు, సిథియనులు, పార్థియనులు, కుషానులు, హూణులు, మున్నగు వారలు. అట్టి సందర్భములలో ఆహిచ్ఛత్రిమునుండి దక్షిణమునకు వలసయాత్రఁ గావించిన జనసమూహములలో వైశ్య గణ మొకటి. ఈ వలసయాత్రాక్రమ

V.R. NARAYANA MURTI LIBRARY Acc. No.

మేదేని యొక ప్రత్యేక శతాబ్దమునకుఁ జెందినది కాదు. ప్రాచీన భారత నగరములలో వన్నెకెక్కిన యహిచ్ఛత్ర నగరమును, నగరవాసులు, నివాస యోగ్యముకాని పరిస్థితులలో క్రమేణ విడిచి, పోయి, భారత దేశము నందలి యితర ప్రాంతములలో, స్థిర నివాసము లేర్పఱచుకొన వలసి వచ్చినది.

గవరల శాసన ప్రశస్తిలో వీరి సన్నివేశ వర్తక జాతులు "అహిచ్ఛత్ర పురవరా ధీశ్వరు" లనియు, "అహిచ్ఛత్ర పురీ లలనా లలాట లీలాకరు" లనియు, అహిచ్ఛత్రము నుండి వచ్చిన" వా ర ని యు, "అహిచ్ఛత్రమను పేరఁ బరగిన అయ్యావశే నగర పరమేశ్వరు" లనియు, వర్ణించుకొనియున్నారు. వేరొక శాసనమున "అహిచ్ఛత్ర వినిర్గతు" లనియు చెప్పుకొని యున్నారు. ఇట్లు చూడ నీ జాతివార లహిచ్ఛత్రము నుండి వచ్చి "అయ్యావశే" (ప్రస్తుతపు అయిహోల్) యను నగరమును స్థాపించి స్థిర నివాసు లైనట్లు స్పష్టపడు చున్నది. అహిచ్ఛత్ర నగరవాసు లందరు నొక్కసారి వలస పోలేదని ముందు తెలిసికొని యున్నాము. మఱియు, అహిచ్ఛత్రము నుండి వెడలిన జన సమూహములు వారి తరువాతి నివాస స్థలములను తిన్నగా ఒకేసారి చేరియుండతేదు. అనేక కారణములచే వీరు మార్గ మధ్యమునఁ గల పట్టణములలో నివసించుచు, అచ్చ టచ్చట వీరికిఁ గలిగిన విపత్తుల వలన నాయా పట్టణముల విడిచి రాను రాను, దక్షిణమున "అయ్యావళి" నగరమున సురక్షితమైన నివాసము లేర్పడినట్లు తెలియ నగును. ఆవలి చర్చ చేయుటకు పూర్వము, వీరు అహిచ్ఛత్రమునుండి యెప్పుడు బయలుదేరి నదియు, అహిచ్ఛత్ర నగర సంక్షేప చరిత్ర కొంతయు,

యీ ప్రాచీన మహానగర వినాశమునకుఁ గల కారణములు, మున్నగు విషయములు. తెలిసికొనఁ దగి యున్నవి.

ప్రఖ్యాతి వహించిన ప్రాచీన భారత దేశములలో పాంచాల దేశ మొకటి. పాంచాల దేశీయులు పేరెన్నికఁ గాంచిన యుద్ధవీరులని మహాభారతాది ప్రాచీన వాఙ్మయము తెలుపుచున్నది. "కురు-పాంచాల యుద్ధ మొకటి కురుక్షేత్ర సంగ్రామమునకు కొన్ని శతాబ్దములకు ముందే జరిగియుండెను. "సంవరుణుఁ" డను కురురాజ పితకును, దుష్యంతుఁడను పాంచాల రాజ మూలపురుషుని సంతతికిని సంగ్రామము జరిగెను.....మహా భారత కాలమున పాంచాల దేశ ప్రభువు ద్రుపదుఁడు. ఈతఁడు "పృషతుడు" అను వాని పుత్రుఁడు. పృషతుఁడు, "ఉగ్రాయుధుఁడు" అను రాజుచే యుద్ధములోఁ దన తండ్రియగు "దండసేనుఁడు" చంపఁబడుటచేఁ బలాయితుఁడై రాజ్య భ్రష్టుఁడై వనములలో సంచరించు చుండెను. ఆ సమయమున నీతఁ డొక "అప్సరస" యందు ద్రుపదునిఁ గనెను. ద్రుపదునిఁ పృషతుఁడు భరద్వా జాశ్రమమున విద్యాభ్యాసమునకై విడువగా ద్రోణునితో నీతఁడు వేదమును ధనుర్వేదము నభ్యసించెను. ఉగ్రాయుధుఁడు హస్తిపురిపైఁ గూడ దండయాత్రను సాగించి తత్కాలమునఁ మృతినొందిన శంతనుని భార్య యగు "సత్యవతి" వి దన కిచ్చిన ముట్టడిని విడుతు వనఁగా భీష్ముఁడు శంతనుని యంత్యక్రియలు ముగియువఱకు నెటులనో సంధి వాక్యములను నడుపుచుఁ, బిమ్మట నుగ్రాయుధునితో ఘోర రణము సలిపి వానిం జంపుటయే కాక పెక్కేండ్లనుండి పదభ్రష్టుఁడై వనములలో నవయుచుండిన పృషతుని రప్పించి పాంచాల రాజ్యమున వానిని నిలిపెనట!"

"పృషతుని యనంతరము ద్రుపదుఁడు తన రాజ్యమునకుఁ బోవుచు సతీర్థుఁడగు దోర్ణి ణి తోఁ దన రాజ్యమునకు వచ్చిన యెడల విశేష లాభము గలుగఁ జేయుదునని యాశ గొలిపి చనియెను, కాని కాల కర్మవరమున ద్రుపదుఁ డట్లు చేయక ద్రోణునితో విరోధముఁ దెచ్చి కొనియెను....."

"....ద్రుపదుఁడు.. దోర్ణప్రేరితులై వచ్చి పడిన కురు పాండవులతోఁ బోరలేక యోడి యర్జనునిచేఁ గట్టఁబడి ద్రోణున కర్పింపఁబడి "అహిచ్ఛత్ర" దేశము....ద్రోణున కిచ్చు నటులను గంగకు దక్షిణమై "కాంపిల్య" నగరము రాజధానిగాఁ గలిగి "చర్మణ్వతీ" నది కుత్తరముగాఁ గల దేశము తా నేలుటకును జేయునది లేక సంధి జేసికొనెను." 1

ఇట్లు పాంచాల దేశము మొదట ఢిల్లీ నగరమునకుఁ బశ్చిమోత్తరముగ హిమాలయ పర్వతపు దిగువ భాగమునుండి చంబల్ నది వఱకుఁ గల ప్రదేశమై యుండెను. 2 కాని పై నుదహరించిన దోర్ణ-ద్రుపద గాథ జరిగిన నాటి నుండియు గంగానదికి దక్షిణమునఁ గల దేశము దక్షిణ పాంచాల మనియు, గంగానది కుత్తరమునఁగల దేశము, "ఉత్తర పాంచాల" మనియు వెలసెను. "అంగుత్తర నికాయ" మను బౌద్ధ గ్రంథము ప్రకారము, పాంచాల దేశము, భాగీరథీనది సరిహద్దుగాఁ గలిగి, ఉత్తర-దక్షిణ భాగములుగ విభజింపఁ బడి యుండెను." 3

---

1. P.V. Subrahmanya Sastri: History of Sri Mahabharata Pithapuram, 1933, Pp. 210, 212-3.
2. B. C. Law: Geography of Early Buddhism, Calcutta, 1932, Pp. 19.
3. .Ibid. Pp. 18,

"దివ్యావదానమను" మరియొక బౌద్ధగ్రంథము "హస్తినాపురము" ఉత్తర పాంచాల దేశమునకు రాజధానియై యుండినట్లు తెలుపు చున్నది, కాని "కుంభకార జాతక" మున వుత్తర పాంచాలదేశ రాజధాని కంపిల్ల నగరమనియు, అచ్చట దుమ్ముఖుఁడను (దుర్ముఖుఁడు) రాజు రాజ్యము చేసెననియుఁ జెప్పఁబడియున్నది. మహాభారతమున, వుత్తర పాంచాల రాజధాని నగరము అహిచ్ఛత్రము, లేక చత్రివతీ (ప్రస్తుతము ఉత్తర ప్రదేశమున బరేలీ జిల్లాలోని రాంనగరు గ్రామముతో పోల్పఁబడినది) యనియు, వుత్తర ప్రదేశమున ఫరోఖాబాదు జిల్లాలోని, ప్రక్కతపు కంపిల్ గ్రామముతోఁ బోల్పఁబడిన "కాంపిల్య" నగరము దక్షిణ పాంచాల దేశమునకు రాజధాని యనియు, జెప్పఁబడి యున్నది. ఉత్తర పాంచాల మొక్కొకపుడు హస్తినాపురము రాజధానిగ నుండిన కురు రట్టమున నుండెననియు, వేరొకప్పుడు కంపిల్ల రట్టమునఁ జేర్చఁబడి యుండెననియు, దెలిపెడి పరస్పర విరుద్ధమైన గ్రంథస్థ సాక్ష్యమునకుఁ గారణములు లేక పోలేదు. సంవరుణుని కాలము నుండియు కురు—పాంచాలురకు యెడతెగని ఘోర యుద్ధములు జరుగుచుండెను. ఒకప్పుడు కౌరవులును, మరి యొకప్పుడు పాంచాలురును జయమునుఁ గాంచుచుండిరి. అట్టిచో జయప్రదులైన పక్షము వారలు వుత్తర పాంచాల రాజధాని నగరమగు "అహిచ్ఛత్రము" నుండి రాజ్యాంగ విధానమును నడుపుటకు బదులుగా వారి స్వ-రాజ్య రాజధాని నగరములగు హస్తినాపురము, లేక, కాంపిల్య నగరము, రాజధానిగ నేర్పఱచి రాజ్యము చేయుచుండిరి.[4]

---

4. Ibid, Pp. 18-19

పాంచాల దేశము బుద్ధ భగవానుని కాలమ్ము వఱకు ప్రఖ్యాతి వహించిన దేశములలో నొకటియై యుండెను. "అంగుత్తరనికాయము" ప్రకారము, జంబూ ద్వీపమునఁ గల పదునాఱు మహాజన పదములలో పాంచాల మొకటి. "గండతిందు జాతక" ము ప్రకారము, కంపిల్ల రాజైన పాంచాలుని రాజ్య కాలమున ప్రజలు రాచ సుంకముల చెల్లుబడి వలన మిక్కుటముగ బాధపడి, రాజ్యమును విడిచి, కుటుంబములతో సహా, అడవులలో సంచరించుచుండిరి. పగటివేళ ప్రజలను రాచ భటులు పీడించి దోచుకొనుచుండిరి; రాత్రియందు దొంగలు దోచుకొనుచుండిరి. అశోక చక్రవర్తికిఁ బిమ్మట గ్రీకులు పాంచాల దేశముపై దండెత్తివచ్చిరి: క్రీ. శ. 2వ, 3వ శతాబ్దములలో సాకేతము, పాంచాలము, మథురా, మున్నగు ప్రదేశములు గ్రీకుల విప్లవములచే చిందఱ వందఱ యయ్యెను.[5]

వాత్సాయనుఁడు తన కామ సూత్రమున వివిధనగర వాసుల అలవాటులను వర్ణించెను. ఆ సందర్భమున అహిచ్ఛత్ర నగర వాసులు "ఔపరిష్టక" క్రియను జరుపరనియు, "ఔపరిష్టక" క్రియను జరుపు స్త్రీలతో సాంగత్యము చేసినను, పురుషుల నోటితో నీ క్రియను జరిగించు విషయమున వారట్టి స్త్రీల కామ వికార క్రియానుష్ఠానమునఁ బాల్గొనరనియు, యేతత్కారణమున అహిచ్ఛత్ర నగర వాసులు శిష్టగణమునఁజేర్ప నర్హులనియు, వాత్సాయనుఁడు తెలిపియున్నాడు.[6] మఱియు, వాత్సాయనుఁడు

---

5. B. C. Law: Ancient Mid-Indian Ksatriya Tribes, Calcutta, 1924, Pp. 60-3.
6. H. C. Chakladhari Studies in Vatsayana's Kamasutra Calcutta, 1929, Pp. 43-4.

అహిచ్ఛత్ర నగర వాసులఁగూర్చి యిట్లు చెప్పినను, అచ్చటి రాజునుఁ గూర్చి కాని, రాజుయొక్క అంతఃపుర వర్ణనము కాని వార్తియలేదు. దీనినిఁ బట్టి చూడ, వాత్సాయనుఁడు క్రీస్తుకు పూర్వము మూడవ శతాబ్దమున తన కామ సూత్రమును రచించు నాటికి అహిచ్ఛత్ర నగరము, పాంచాల దేశముతోఁ బాటు, కుషాన్ చక్రివర్తుల యేలుబడి లోనికిఁ బోయిన ట్లు స్పష్టపడుచున్నది.[7] క్రీ. శ. 4వ శతాబ్దమున కౌటిల్యుఁడు తన అర్థ శాస్త్రమును వ్రాయునప్పటికి పాంచాల దేశము రాజ శబ్దోప జీవినుల గణ రాజ్యమై యుండెను.[8]

భారత యుద్ధ సమయమున కౌరవసైన్యము యొక్క వెనుక భాగము అహిచ్ఛత్ర నగరము నంటి యుండెను.[9] ఇట్లు చూడ అహిచ్ఛత్ర నగర చరిత్రము సుమారు 3500 సంవత్సరముల కిందటిదని తెలియుచున్నది. ఈ నగరనామమును "అహిక్షేత్ర" మని కూడ వార్తియుదురు. దీనికి పర్త్యగ్రథ మను పర్తినామము కలదు.[10] ఒక స్థానిక చరిత్ర, యీ నగరమును, యిందలి కోటను "అదిరాజ" ను నొక "అహిరు" నిచే నిర్మింపఁ బడెనని తెలుపుచున్నది. "ఆది–రాజు" నిద్రించుచుండ నతని శిరస్సుపై నొక సర్పము తన పడగ విప్పి యుండుటఁ జూచిన ద్రోణాచార్యుఁ డీతఁడు త్వరలో నే

---

7. Ibid, Pp 46.
8. B. C. Law: Ancient Mid-Indian Ksatriya Tribes, Calcutta, 1924, Pp. 64.
9. Ibid, Pp. 56.
10. S. N. Majumdar Sastri: Cunningham's Ancient Geography of India, Calcutta, 1924, Pp. 704.

మహోన్నత దశనుఁ బొందునని ప్రకటించెను. అట్లే "అదిరాజు" వాస్తవముగ రాజయ్యెననియు, అతనిచేఁ గట్టబడిన కోటయే నేటికిని "అది-కోట" యను పేరఁ బరగుచున్న దనియు, జన సామాన్యమున వాడుకలో నున్న నామ "మహిచ్ఛత్ర" మనియు, కన్నింగ్‌హాము దొరగారు వ్రాసి యున్నారు.[11]

క్రీ. శ. 7వ శతాబ్దమున భారత దేశమును దర్శింప వచ్చిన చైనా దేశపు బౌద్ధ యాత్రికుఁడైన "హ్యూ-ను-త్సాంగ్" లేక "యువన్-చ్వాంగ్" అను నతఁడు అహిచ్ఛత్ర దేశమును వర్ణించి యుండెను. "అహిచ్ఛత్ర" నామము మొదట రాజధాని నగరమును సూచించినను, కాల క్రమమున నిది మిక్కిలి విశాలమైనపుడు ప్రాచీన పాంచాలదేశ మంతటికిని "అహిచ్ఛత్ర" నామమే ప్రయోగింపఁ బడెను. హ్యూనుత్సాంగ్ యొక్క వ్రాతలను చూడ నీ దేశము 3000 "లీ" ల (అనగా - ఇంగ్లీషు 500 మైళ్ల) చుట్టుకొలత కలదియై యుండెను. అహిచ్ఛత్ర నగరము సుమారు 5 మైళ్ల చుట్టుకొలత కలదియై యుండెను. హ్యూను-త్సాంగ్ కాలమున నీ నగరము వేయిమంది బౌద్ధ భిక్షువులు కల పండ్రెండు బౌద్ధ సంఘారామములును, ఈశ్వర (శివ) దేవార్చకులైన 300 భక్తులు కల తొమ్మిది శివాలయములును, నాలుగు స్తూపములఁను కలిగి, కొంత క్షీణ దశకు వచ్చి యుండెను. ఇచ్చట దొరకిన ప్రాచీన బ్రాహ్మీ శాసన మొకటి యీ నగర నామము "అధిచ్ఛత్ర" మని తెలుపు చున్నది.[12] ఇచ్చట "మిత్ర" నామాంతము కల రాజుల పేర్లుండిన ప్రాచీన నాణెములు దొరకినవి. వీటినిఁ బట్టి

---

11. Ibid, Pp. 412-3.
12 Ibid, Pp. 412—414—705.

యీ రాజులు శృంగవంశపు రాజుల జ్ఞాతులై కాని, లేక, వారికి సామంతులై కాని, యుండి యుండవలెనని గ్రహింపఁ దగి యున్నది.[13] ఈ ప్రాచీన నగరము, క్రీ. శ. 7వ శతాబ్దము నుండి - అనగా హర్షవర్ధనుని మరణా నంతరము పాంచాల దేశమునకుఁ గలిగిన వ్యాకుల పరిస్థితులలో, నామమాత్రా వశిష్టమై, మహమ్మదీయుల రాకతోఁ గొన్ని శతాబ్దములలోఁ బూర్తిగ రూపు మాసినట్లు, నేటి శిథిలములును, జనసామాన్యమున వాడుకలో నున్న స్థానిక గాథలును, యీ నగరముయొక్క పూర్వౌన్నత్యమును, పర్యటకుల మనములలో విషాదాశ్చర్యా ద్యవస్థలనుఁ గలిగించు చున్నవి. అహిచ్ఛత్ర-భుక్తి శ్రీహర్షుని బక్షైరా శాసనము నందుఁ బేర్కొనఁ బడినది.[13a]

క్రీ. పూ. 2వ శతాబ్దమునకు పూర్వము నుండియు పాంచాల దేశస్థులు, ముఖ్యముగా అహిచ్ఛత్ర నగరవాసులు, దక్షిణమునకును, మఱి యితర ప్రదేశము లకును, వర్తక, వ్యాపారాదు లకును, యుద్ధ కారణముల వలనను, వళ్లి యాత్రలు చేయుచుండిరి. అట్లు పోయి, దక్షిణమున రాజ్యములను స్థాపించిన వారిలో రాష్ట్రికూటులు, గాంగులు, చోడులు, చాళుక్యులు, పల్లవులు, కదంబులు, ముఖ్యులు.[14] వీరితోఁబాటు

---

13. S. K. Chakrabortty: A Study of Ancient Indian Numismatics, Mymensingh, 1931, Pp 204-5.

13.a. C. V. Vaidya: History of Mediaeval Hindu India, Poona, 1921, Vol. I, Pp. 130.

14. "The earliest inscriptions, so far discovered in the Dekhan contain verses written in Sanskrit and afford incontrovertible proof that during the time when they were issued or even prior to it by a few centuries. northern families had immigrated into the south.

సామాన్య జను లెందరో రక్షణార్థమై వలస పోవుచుండిరి. స్థానిక కుల చరిత్రల ప్రకారము కేరళ, కన్నడ దేశముల లోని బ్రాహ్మణులు, విశేషముగ, అహిచ్ఛత్రము నుండి, వలస వచ్చినట్లు తెలియుచున్నది. కేరళ మహాత్మ్యము ప్రకారము, నంబూతిరి బ్రాహ్మణులు పరశురాముని చే (నప్పటికి నూతనముగ) స్థాపింప బడిన ప్రదేశమున స్థిరపడుటకు అహిక్షేత్రము నుండి వచ్చిరి.[15] ఈ సందర్భమున తుళువ బ్రాహ్మణు ల

A discontented prince of a royal house or a chief, who proved refractory to his overlord, often thought of seeking his fortunes elsewhere. To such a one, the Dekhan afforded an asylum and the natural obstacles, that stood in the way, were of little consequence. It is reasonable to hold that, when they came and settled in south India, they brought along with them a number of adherents of their cause. In the 1st and 2nd centuries A. D., the Pallavas were driven out of their northern possessions by their Andhrabritya overlords and had to migrate to the Dekhan."

"The early Chola king Karikala is reported in Tamil literatnre to have been an ally of Avanti and an overlord of Vajra and Magadha. Elsewhere it has been shown that he and Vijayaditya should have jointly encountered Trilochana Pallava in battle and defeated him. Vijayaditya is reported to have been the lord of Ayodhya and that he came in quest of dominion in southern India. Karikala is further stated to have brought a number of families from the north and settled them in the 24 districts of Tondaimandalam....."

(K. V. Subrahmanya Aiyer. Historical Sketches of: Ancient Dekhan, Madras, 1917, Pp. 390-1).

15. E. Thurston: Castes and Tribes of Southern India, Vol. V, Madras, 1909, Pp. 154.

స్థానిక గాథలు, మలబారు, కన్నడ దేశములు, లేక కేరళ, తుళువ, హైగ ప్రదేశములు, సహ్యాద్రి శిఖరమునుండి పరశురాముడు తన పరశువును విసరి నంతట సముద్రము నుండి వేటైన భూ భాగముతో స్థాపింప బడినట్లు తెలుపుచున్నవి.[16] మఱియు, పరశురాముడు కొన్ని కారణాంతరములచే బ్రాహ్మణులుగ జేసెననియు, బిమ్మట కొంతకాలమునకు వీరల దిరిగి శూద్ర పదవికి దించివేసెననియు, కదంబ మయూరవర్మ అహిచ్ఛత్రము నుండి బ్రాహ్మణులను రప్పించు వఱకు నా ప్రాంతములలో బ్రాహ్మణులు లేక పోయిరనియు, తుళువ స్థానిక గాథలను బట్టి తెలియుచున్నది.[17] ఇట్లు తుళు ప్రదేశమునకు వలస వచ్చిన బ్రాహ్మణులలో స్త్రీ లత్యల్ప సంఖ్యకు లగుటచేత శివల్లి బ్రాహ్మణులు బ్రాహ్మణేతర స్త్రీలను వివాహ మాడినట్లు తెలియుచున్నది.[18]

పల్లవ రాజ్యమును స్థాపించిన త్రినయన, లేక, త్రిలోచన పల్లవుడు కూడ కొంతమంది బ్రాహ్మణులను అహిచ్ఛత్రము నుండి రప్పించి, శ్రీపర్వతము (= శ్రీ శైలము)నకు తూర్పున డెబ్బది యగ్రహారములలో వారికి స్థిర నివాసము లేర్పఱచినట్లు కొన్ని శాసనములు తెలుపుచున్నవి.[19]

చోడ వంశ స్థాపకుడయిన కరికాల చోడుడు కూడ గంగా నదీ తీర ప్రదేశము నుండి యనేక కుటుంబముల వారిని దక్షిణాపథమునకు తీసికొని వచ్చి, వారలను తొండై మండలము

---

16. Ibid, Vol. I, Pp. 373-5.
17. Ibid.
18. Ibid, Pp. XIV.
19. Indian Culture, Vol. IV, Pp. 118-120

నందలీ యిరువది నాలుగు నాడులలో స్థిరపడఁ జేసినట్లు తమిళ వాఙ్మయమును బట్టి తెలియుచున్నది. [20] కరికాలుఁడు క్రీ. శ. 2వ శతాబ్దమునకుఁ జెందినవాడు. [20-a]

అహిచ్ఛత్రము నుండియే కాక, వుత్తరమున నితర స్థలముల నుండియు, విరివిగ వలస యాత్రలు జరిగి యుండెనని తెలియుచున్నది. మైసూరు రాష్ట్రము, కోలారు జిల్లా, కోలారు తాలూకాలో దొరకిన క్రీ. శ. 1198వ సంవత్సరము నాటి యొక శాసనమున, అళగై పురాధీశ్వరుఁడును, తొండై వలనాడు ప్రభువును త్రైలోక్య పట్టణ స్వామియు నైన "అయ్యన్" అను నతని కుమారుఁడైన "ఆది వణికేశన్" అను నతడు నిష్కళంక ప్రఖ్యాత మహా నగరమైన "కువళాలము" నందు ప్రజలకు స్థిర నివాసము లేర్పఱచినట్లు తెలియవచ్చి యున్నది. [21]

అబ్బే ముక్కణ్ణ—కదంబుఁడు, అనగా మయూరశర్మ లేక, వర్మ స్థానకుండూరు (తాళగుండు) అను నగ్రహారమును స్థాపించి, అచ్చట అహిచ్ఛత్రము నుండి రప్పించిన ముప్పది రెండు బ్రాహ్మణ కుటుంబములకు స్థిరనివాసము లేర్పఱచెను. [22]

గంగ వంశపు రాజులు "వుత్తరదేశమున నుండి న అహిచ్ఛత్రి" మను అగ్రహారము నుండి తమ సౌభాగ్యాభివృద్ధి

---

20. K. V. Subrahmanya Aiyer: Historical Sketches of Ancient Dekhan, Madras, 1917, Pp 190, 192.

20-A. K. A. Nilakanta Sastri: A History of South India, Madras; 1958, Pp. 119.

21. Ep. Carnatica: X (I), Kl. 131.

22. Journal of Indian History, XI, Madras, 1932, Pp. 422.

కొఱకు యేబది బ్రాహ్మణులను తీసికొని వచ్చినట్లు మఱియొక కన్నడ శాసనము తెలుపుచున్నది.[23]

గుంటూరు జిల్లా, వుప్పుటూరు గ్రామమునందలి అమరేశ్వర దేవాలయమున కెదుటనున్న నంది-స్తంభ శాసనము ప్రకారము, త్రిలోచన పల్లవుఁడు వేయిమంది బ్రాహ్మణులను అహిచ్ఛత్రము నుండి రప్పించి లవణ పురమను గ్రామమును వారికి దానము చేసినట్లు తెలియుచున్నది.[24]

అహిచ్ఛత్రమునుండి వలస వచ్చిన బ్రాహ్మణ సమూహములలో ముప్పది రెండు వేల సంఖ్యాకులు (కదంబ) మయూరవర్మ చేసిన అశ్వమేధ యాగముల సందర్భమున నూట నలుబది నాలుగు గ్రామములు దానముగఁ గొనినట్లు వేరొక కన్నడ శాసనము తెలుపు చున్నది.[25]

బొంబాయి రాష్ట్రము నందలి, బీజపూరు జిల్లాలో, బాగల్‌కోట్ తాలూకా యందున్న భైరన్మట్టి గ్రామములో నున్న ఆంజనేయ దేవాలయ సమీపమున నొక ప్రాచీన కన్నడ శిలా శాసనము దొరకినది. ఇందు నాగవంశమునకుఁ జెందిన సింద రాచవంశ స్థాపకుఁడైన నిడుదోళ్ సిందుని వ్యుత్పత్తిని గురించి చెప్పఁబడి యున్నది. ఇతడు భోగవతీపుర పరమేశ్వరుఁడనియు, ధరణేంద్రుఁడను నాగ-రాజ పుత్రుఁడనియు, యితడు సింధునది పరిసర ప్రాంతమున నున్న అహిచ్ఛత్రమున జన్మించె ననియు, ధరణేంద్రుని యాజ్ఞానుసారముగ నిత డొక

---

23. Ep. Carn. IV, Part II, Hs 137.
24. No. 779 of 1922-23 & Cp. Grant 8, App "A"
25. Ep. Carn, VII Part I, Sh. 178.

పులిచేఁ బెంచఁబడె ననియు - అందుచే నీ వంశపు రాజులకు వ్యాఘ్రలాంఛన ముండెనని యు, యీ నిడుదోళ్ సిందు డొక కదంబ రాచ పుత్రికను వివాహ మాడె ననియు, నామెయందు ముగ్గురు పుత్రులఁ గన, యంతటనుండి సింద రాచవంశ మభివృద్ధిఁ గాంచె ననియుఁ దెలుపుచున్నది.[26] వీరి రాజ్యము సిందవాడియను నామమునఁ బరగి, తుంగభద్రా నది తీరమున హల్లవూరు రాజధానిగ, తరువాత, పశ్చిమోత్తర మైసూరు రాజ్యమున హొనాలి తాలూకాలో బెళగుత్తి రాజధానిగను కలిగి, వుత్తర మైసూరు రాజ్యము, బళ్ళారి, ధార్వార్, బిజాపూరు జిల్లాల ప్రాంతములలో క్రీ. శ. 8వ శతాబ్దమునుండి క్రీ. శ. 12వ శతాబ్దము వఱకు వర్ధిల్లెను. ఈ వంశపు రాజులు సర్వదా సామంతులుగ నుండిరి.[27]

ఇట్టి పరిస్థితులలో అహిచ్ఛత్రము నుండి అనేక వేల వైశ్యులు దక్షిణమునకు వలస పోయి రనుటలో వింత యేమియు లేదు. యుద్ధములలో బాల్గొన లేని వారలు, సైనికులకు వలయు తినుబండములను, యితర వస్తు సామగ్రిని, సిద్ధపఱచుటకు సైన్యముల రాకకు ముందుగనే తమకుఁ దోచిన యుచిత స్థలములకుఁ బోయి, తిరిగి స్వదేశమునకు వచ్చుట దుస్తర మగుటచే, వారలు తిరిగి రాక, అచ్చటనే స్థిరనివాసము లేర్పఱచు కొను చుండిరి. ముందు వర్ణించిన పాంచాల దేశపు దుస్థితినిఁ బట్టి చూడ, అహిచ్ఛత్ర నగరవాసులు క్రీ. పూ. 2వ, లేక 3వ శతాబ్దము నుండియు వలస పోవుచుండిరి.

---

26. Ep. India, Calcutta, 1894-5, Vol: III, Pp. 230-1.
27. R. Sewell and S. K. Aiyangar: Historical Inscriptions of Southern India, Madras, 1932, Pp. 392-3.

శాసనములు దొరకినంత వఱకు, గవరలు విశేషముగ క్రీ. శ. 10వ శతాబ్దము నాటికి పల్లవ రాజ్యము నందలి నోళంబవాడిలో స్థిరపడినట్లు తెలియుచున్నది. చిత్తూరు జిల్లా, పుంగనూరు జమీందారి, నేలపల్లి గ్రామమున దొరకిన కన్నడ శాసనములలోఁ బేర్కొనబడిన ముమ్మడి గవరె పల్లవాదిత్య నోళంబనెట్టి యను నతడును, అతని తమ్ముడైన సుందరచోళ ధర్మనెట్టియు, మిక్కిలి ధనవంతులై యుండినట్లు తెలియుచున్నది. నోళంబులు, పల్లవులు, వుత్తరదేశమునుండి వచ్చిన వారగుటచేత గవరలుకూడ పాంచాల దేశీయు లగుటచే, వీరియందు విశేష గౌరవాతిశయములను కలిగి యుండినట్లు, యీ గవరసెట్టికి ఇఱువ నోళంబరాజు యిచ్చిన సింహాసనము, ఛత్రము, అడ్డంగి, వగైరా రాజ లాంఛనములఁ బట్టియు, వీరికి కొళతూరను గ్రామమును దానము చేసి - యీ వైశ్యాగ్రహారమునకు పల్లవాదిత్య పురమను ప్రతినామము నిచ్చిన విషయమునుఁ బట్టియు, స్పష్టపడుచున్నది. ఈ గవరసెట్ల యాధిపత్యమున నలుబది యెనిమిది వేల వైశ్య లుండినట్లే శాసనములు చెప్పుచున్నవి. వీరు పల్లవరాజధాని నగరమైన కాంచిపురవాసులగుటచే, [28] పాంచాలమునుండి వచ్చునపుడు, మార్గమధ్యమునఁ గల పట్టణములలో వీరి సహచరు లెందరో వలస ప్రయాసముల భరింపలేక, స్థిరనివాసు లైనట్లు తెలిసికొనఁ దగును.

ఇన్ని వ్యయ ప్రయాసముల కోర్చి, రాజుల మన్ననలకు పాత్రులగుటకు వీరు రాజునకు విశేషముగ సహాయము చేసి యుండవలెను. ఇప్పటి యట్లుకాక, పూర్వము వైశ్యులు కూడ

---

28. No. 242 & 243 of 1913.

యుద్ధములలో విరివిగఁ బాల్గొనుటయే కాక, వారల కనేక విధముల నర్థిక సహాయము కూడ చేసి యుండినట్లు పై నుదహరించిన శాసనములు స్పష్ట పఱచుచున్నవి.

మఱియు నీ శాసనములలో నొక దాని యందుఁ బేర్కొనఁబడిన 48,000 సంఖ్య చాల ముఖ్యమైనది. ఇట్టి సంఖ్యలతోఁ గూడిన జన సమూహములు దక్షిణ భారత దేశమునకు వచ్చి స్థిర నివాసము లేర్పఱచుకొనుచుండిరి. పల్లవ-తిలక వంశమునకుఁ జెందిన దంతివర్ముని తిరువెళ్ళరై శాసనమునఁ బ్రకటించిన దానము నా గ్రామమునందలి 3700 జనులు పాటింతురు కాక యని చెప్పఁబడియున్నది.[29] మయూరశర్మ కాలము నాఁడు "అహిచ్ఛత్రము" నుండి వచ్చిన 32,000 సంఖ్యాకుల నిదివరలోఁ బేర్కొనియున్నాము.[30] ఇతర శాసనములలో 8,000 6,000 మున్నగు సంఖ్యలను మన ప్రాచీనులు వాడియున్నారు, ఇట్టి సంఖ్యలు కూడ నీ వలస యాత్రికులొక్కొక్క సారి వచ్చిన జన సమూహములుగ నెరుఁగదగును; మూడు, లేక, నాలుగు, శతాబ్దముల తరువాత జీవించిన వారి వంశీయులు, వారి జ్ఞాతులు, లేక, వంశములు, మున్నగు వాని తుద నీ సంఖ్యలఁ జేర్చుచుండిరి. దక్షిణమున నిట్లు స్థిరపడిన వలస యాత్రికుల సంఖ్యను నిరూపించునది (6000) "ఆరువేల నియోగి" (బ్రాహ్మణ) శాఖ యొకటి ఆంధ్రదేశమున సుప్రసిద్ధము. ఇట్టి సంఖ్యలతోఁ గూడిన వైశ్య జన యాత్రికుల యుదాహరణములు కొన్ని యింకను

---

29. K. V. S. Aiyar; Historical Sketches of Ancient Dekhan, Madras, 1917, Pp. 392.

30. Ep. Carn, VII, I, Sh 178.

కలవు. అందు ముఖ్యమైనది క్రీ. శ. 1065-1066–వ సంవత్సరములకుఁ జెందిన మిరింజ (మిరజ్) శాసనము. ఈశాసనమున 70,000 కు పరిభువైన పృథ్వీ నెట్టి గురించియు, మఱియు ననేక యితరాంశములును, తెలుపఁబడియున్నవి. [31] కాని యీ సంఖ్యలన్ని శాసనములలో జన సమూహాముల విషయముననే ప్రయోగింపఁ బడలేదు. రాజ్యములు కాని, రాష్ట్రములు కాని, పేరొక్కనునపుడు, వాని తుదను కొన్ని సంఖ్యలీయఁ బడినవి; యిట్టి సంఖ్య లాయా రాజ్యములు, లేక మండలముల యందలి గ్రామ సంఖ్యను, రాజస్వపు లెక్కలను సూచించును. ఉదాహరణమున కీ దిగువఁ బేరొక్కనఁ బడిన దేశ భాగముల నామముల తుద నాయా సంఖ్యలు కలశాసనము లనేకములు దొరికినవి: [32]

రాజ్యము/మండలము యొక్క నామము			సంఖ్య
రట్టపాడి	—	—	750,000
నోళంబవాడి	—	—	32 000
గంగవాడి, లేక గంగపాడి	—	—	96,000
బల్లంకొండ	—	—	300
కోగలి	—	—	500
మాసవాడి	—	—	140
కడంబళిగై	—	—	1,000

---

31. Ep. Ind. XIX, Pp. 35-41.
32. K. V. S. Aiyer: Historical Sketches of Ancient Dekhan, Madras, 1917, Pp. 361-2.

కోట్టూర్	—	—	32,000
కీంకాడ్	—	—	70
బెలియండ	—	—	4,000
ఎడదొరె	—	—	2,000
తుడిపార	—	—	70
కుక్కనూర్	—	—	30
పున్నాడ్	—	—	6,000

గవరలు, యేతత్సన్నివేశ వైశ్య శ్రేణులను కాంచిపురము వఱకు పర్యాణము చేయుటకు ముందు, వీరిలో నధిక సంఖ్యాకులు ప్రాచీన కర్ణాట దేశమున స్థిరపడి యుండినట్లు కర్ణాట దేశమున విశేషముగ దొరకిన వీరి శాసనములే వేనోళ్లఁ జాటుచున్నవి. వీరి వలస యాత్రల వలన కలిగిన యిక్కట్లను గుర్తించియే, క్రీ. శ. 9 వ శతాబ్దమునకుఁ జెందిన యొక కన్నడ శాసనమున, వుత్తర కన్నడ జిల్లాలోని "పురిగెఱె" సమీపమునఁ గల వర్తక బస్తీల సుంకములలో సగము తగ్గింపఁ బడినట్లు చెప్పఁబడియున్నది.[33] క్రీ. శ. 10 వ శతాబ్దమున ధార్వాఢ్ జిల్లాలోని సొరటూరను గ్రామమున గూళిగవెఱె నాగుడను నతని నామము కానవచ్చు చున్నది.[34] క్రీ. శ. 11 వ శతాబ్దమునకు జెందిన యొక కన్నడ శాసనమున నొకానొక గవఱె నెట్టియొక్క సోదరుఁడు యుద్ధరంగమున మరణించుటచే స్మారక శిలను స్థాపించినట్లు చెప్పఁబడి యున్నది.[35]

---

33. No. 557 of 1929-30.
34. Ind. Ant. XII, Pp. 258.
35. Ep. Carn, III (I) Hs. 32.

క్రీ. శ. 12వ శతాబ్దమునకుఁ జెందిన మరియొక కన్నడ శాసనమున "కన్నడ-4,000 ముమ్మూరి దండపతిముఖుఁడైన శైవరదేవిసెట్టి" నామముఁబట్టి యీ 4,000 సంఖ్యాకులు వేరొక వలస యాత్రిలో కన్నడ దేశము నందలి చితల్‌దుర్గ్ జిల్లా ప్రాంతమునకు వచ్చి స్థిరపడినట్లు తెలియుచున్నది, [36] క్రీ. శ. 1144వ సంవత్సరమునకుఁ జెందిన మిరజ్ నగర కన్నడ శాసనమున నీ వైశ్యులు "అహిచ్ఛత్రి వినిర్గతు" లనియు, "అయ్యావళెపుర పరమేశ్వరు" లనియు, వలస వచ్చిన వారి సంఖ్య 70,000 అనియు చెప్పఁబడి యున్నది. అయ్యావళె (పర్తిస్తుతపు అయిహోల్) నగరము వైశ్యులచే స్థాపింపఁబడిన దని, యీ శాసనమునుబట్టి గ్రహింపఁ దగియున్నది. అయ్యావళె నగరమునుఁ బేర్కొనినను, గవరలు, మున్నగు వారలు అహిచ్ఛత్రము నుండి వలస వచ్చిన వారలని యీ శాసనమున స్పష్టముగఁ జెప్పఁబడి యున్నది, [37] క్రీ. శ 12వ శతాబ్దమునకుఁ జెందిన హలెబీడు కన్నడ శాసనమున "మణిగాఅ-బాల-వృద్ధ-నఖరులు", వీర-బళంచ-పర్తిసిద్ధ-సిద్ధ-సంవన్న లనియు, "అహిచ్ఛత్రిమునుండి వలస యాత్ర గావించి వచ్చిన పుణ్యమూర్తు" లనియు, చెప్పుకొనిరి. [38] ఇందు చెప్పఁబడిన మణిగాఅ వైశ్యులు (Jewellers & Precious-Stone Dealers) మిక్కిలి ధనాఢ్యులై యుండవలెను. క్రీ. శ. 1136వ సంవత్సరమునకుఁ జెందిన కొల్హాపూరు కన్నడ శిలా శాసనమున గవఅలు, మున్నగు సన్నివేశ జాతులవారు, తమ పర్శస్తిలో "అహిచ్ఛత్రమను పేరఁ బరగిన అయ్యావళె నగర పరమేశ్వరు"

---

36. Ibid, XI, Dg 3.
37. Ep. Ind. XIX, Pp. 35-41.
38. Ep. Carn, V (I), Bl. 117, & Ak 79.

లని వర్ణించుకొనిరి.[39] క్రీ. శ. 1250 వ సంవత్సరము నాటి మాందాపూరు శిలాశాసనమున "అహిచ్ఛత్రిపురీ లలనా లలాట లీలాకరు" లని చెప్పుకొనిరి.[40] అందుఁ బేర్కొనఁ బడిన కుఱుంబెట్ట ప్రిఖ్యాతిఁ గాంచిన వణిజనగరమై యుండినట్లు తెలియుచున్నది.[41] బెంగుళూరు జిల్లా, బెంగుళూరు తాలూకాలోని దొడ్డబల్లాపురపు కోటలో దొరకిన క్రీ. శ. 1267 వ సంవత్సరమునాటి కన్నడ శిలాశాసనమునందు వివిధగణములకుఁ జెందిన వైశ్యులు "అహిచ్ఛత్రి పురవరాధీశ్వరు" లని వర్ణించుకొనిరి.[42] మైసూరు రాజ్యము నందలి బేలూరు పట్టణమున దొరికిన క్రీ. శ. 1382 వ సంవత్సరమునాటి తామ్ర శాసనములలో నీ వైశ్యులు "అహిచ్ఛత్రి పురవరాధీశ్వరు" లని వ్రాయించుకొనిరి.[43] క్రీ. శ. 1286-1288 వ సంవత్సరములకుఁ జెందిన మల్లెయవహళ్ళి కన్నడ శాసనములలో గౌరీశ్వర దేవాలయ నిర్మాణమును, దైవ ప్రతిష్ఠానమును గూర్చియు, ఆ దేవాలయ వినియోగార్థము చేసిన దాన వివరములును, ఆ దానముల నమలుపఱచు సందర్భమున అయ్యావళికుఁ జెందిన 32,500 మంది జనులు కాపాడెదరని, చెప్పఁబడి యున్నది.[44] ఇందు చెప్పఁబడిన 32,500 జనసంఖ్యఁ గల వైశ్యులు వేరొక వలస యాత్రిలో వచ్చినట్లు తెలియుచున్నది.[45] ఇట్లు వారి శాసనములలో పదే పదే అహిచ్ఛత్రిమునుండి వలస వచ్చినట్లు

---

39. Ep. Ind. XIX, Pp. 34-5.
40. Ibid, Pp. 25.
41. Ibid.
42. Ep. Carn, IX, DB-31.
43. Ibid, V, (I), Bl 75.
44. Ibid, V, (I), Ak. 9-14.
45. Ibid, X (I), Kl 131.

చెప్పుటయే కాక, కర్ణాట దేశమున వారు స్థిరపడిన స్థలమునకుఁ గూడ "అహిచ్ఛత్ర" మను నామమునుఁ బెట్టినట్లు కొల్హాపూరు శాసనమువలన స్పష్టపడుచున్నది. ఈ వలస యాత్రికులు తమ పూర్వపు కాపుర స్థలముల పేర్లను వారు నూతనముగ స్థిరపడిన స్థలముల కుంచెడి యాచారమున కిది యొకటే దృష్టాంతముకాదు. ఉత్తరమునఁ గల మధురా నగరమునుండి వచ్చిన వారలు దక్షిణమునఁ గూడ నదే నామమున మదుర (Madura) ను స్థాపించిరి. భారతదేశమునసే కాక వైశ్యులు పరదేశములకు వస్తు సామగ్రినిఁ దీసికొని వెళ్ళి, అచ్చట వారి స్వదేశ నగర నామముల నాయా దేశములయందుఁ గల పట్టణముల కిచ్చుచుండిరి. జావాద్వీపమునకు "కళింగ" మను నామ ముండుటయే కాక, "కళింగ" నామమునఁ బరగిన రెండు పట్టణములు కూడ నచ్చట యుండెను. "బలి" "మదుర" యను నామములు కల ద్వీపములు హిందూ మహాసముద్రమున నేటికినిఁ గలవు. ఇండో-చైనా దేశమున చంపారాజ్యమును, అమరావతి, విజయ, కౌథర (కొత్తూరు), పాండురంగ యను నామములఁ బరగిన మండలములుండెను.[46] బర్మాదేశమునందలి రెండు భాగములకు కళింగ వుత్కళ నామము లుండెను.[46a] ఉదాహరణమున కివి చాలును.

క్రమేణ క్రీ. శ. 14వ శతాబ్దము నాటికిఁ గొందరు గవరలు ఆంధ్రదేశము (ప్రాచీన వేంగి దేశము) నకుఁ జేరుకొనిరి. కర్నూల్ జిల్లా, నందికొత్తూరు తాలూకా, శ్రీ శైలము మీద

---

46. K. R. Subramanian: Buddhist Remains in Andhra, Madras, 1932, Pp. 139.

46-a. Ibid, Pp. 136.

మల్లికార్జున దేవాలయ పరిసరములలో నొక శిలాశాసనము కలదు. ఇది క్రీ. శ. 14వ శతాబ్దమునకుఁ జెందినది. భాష-లిపి, తెనుగు. ఇందు రాజమహేంద్రి వరపు గవఱె ముద్దమ సెట్టి గంగ మల్లి సెట్టి శ్రీగిరి మీాదను భైరవ దేవర ప్రతిష్ఠను చేసినట్లు చెప్పఁబడి యున్నది. [47] గవరలను గూర్చి నఱె ను గు శాసనములలో నిదియే మొదటి శాసనముగఁ గానవచ్చు చున్నది. "గవర" శబ్దమింకను "గవఱె" యను కన్నడ రూపమునే చూపు చున్నది. మఱియు ముందుఁ బేర్కొ-నఁ బడిన నేలపల్లి శాసనము నందు "ముమ్మడి గవరె పల్లవాదిత్య నోళంబ సెట్టి" యను నామముండ, శ్రీశైల శాసనమున "గవఱె ముద్దమ సెట్టి గంగ మల్లి సెట్టి" నామము కనఁబడుచున్నది. ఈ సెట్ల నామములలోఁ జేర్చఁబడిన "నోళంబ" "గంగ" శబ్దములను బట్టి చూడ నేలపల్లి శ్రేష్ఠి నోళంబ వంశపు రాజుల యొక్కయు, రాజ మహేంద్రి పరపు శ్రేష్ఠి గంగ వంశపు రాజు యొక్కయు నాదరణమునుఁ బొందియుండినట్లు గ్రహింపనగును. శ్రీశైలమున భైరవ ప్రతిష్ఠ చేసిన శ్రేష్ఠి కుమారుఁడైన "గంగ మల్లి నెట్టి" శ్రీశైలమున ఈశ్వరునకును, భృంగినాథునికిని గల దేవాలయ వినియోగారము దానములు చేసినట్లు క్రీ. శ. 14వ శతాబ్దపు మఱియొక శిలా శాసనము తెలుపుచున్నది. [48] క్రీ. శ. 1432వ సంవత్సరము నాటి యింకొక తెనుగు శాసనమున, నీ "గవఱె ముద్దమ నెట్టి గంగి మల్లినెట్టి" విశాఖపట్టణం జిల్లా పంచదార్ల యొద్దనున్న ధర్మ లింగేశ్వర దేవాలయమునకుఁ జెందిన పాప వినాశన దేవునికి గుడి కట్టించి, అందు నైవేద్యాదులకు వలయు

---

47. No. 28 of 1915.
48. No. 29 of 1915.

దానముల చేసినట్లు చెప్పఁబడి యున్నది.[49] ఈ శాసనమున తెనుగు రూపమగు "గవర" యను "అ" కారాంత శబ్దము వాడఁబడి యున్నది. ఇట్లు క్రీ. శ. 15వ శతాబ్దము సరికి గవరలు విశాఖ మండలమునకుఁ జేరినట్లు స్పష్టపడుచున్నది. పూర్వోత్తర దిశను వలస యాత్రఁ గావించిన వారలే ప్రస్తుతపు అనకాపల్లి ప్రాంతవు గవరలు, కోమట్లు మున్నగు జాతీయుల పూర్వికులు.

గవరలలో మరియొక శాఖ వారలు దక్షిణమున కావేరి ప్రాంతము వఱకు పర్యాణము చేసిరి. క్రీ. శ. 2వ శతాబ్దమునకు బిమ్మట ప్రారంభమైన వలస యాత్రలలో వచ్చిన జన సమూహముల యొత్తిడి వలన మొదట కర్ణాట దేశమున స్థిరపడిన గవరలలో ననేకులు క్రొత్త నివాస స్థలముల కొరకు పెనఁగులాడ ప్రారంభించిరి.

కొందరు "అహిచ్ఛత్ర" నగర వాసులు వలస వచ్చి స్థిరపఢిన నూతన స్థలములకు "అహిచ్ఛత్ర" లేక "అహిక్షేత్ర" మను నామమిడిరి.[50] అట్టి "అహిచ్ఛత్ర" ప్రతి నామము కల

---

49. No. 215-A of 1899.

50. అహిచ్ఛత్రము నుండి యితర ప్రదేశములకు వలస పోయిన వారలు కూడ నిదే క్రమము ననుసరించినట్లు శాసన ప్రమాణము కలదు. ఉదాహరణమునకు — చహమాన వంశమునకు: జెందిన సోమేశ్వరుని కాలము నాటిదియు, విక్రమ శక 1226వ సంవత్సరమునకుఁ జెందినదియు, నైన బిర్ఘోలి శిలా శాసనమున అహిచ్ఛత్ర పుర నామము కాననగుచున్నది. ఈ శాసన సంపాదకులైన ఎ. కె. వ్యాసపండితుడీ యహిచ్ఛత్ర పురమును శాకంభరీ ప్రదేశమున నేదియో యొక స్థలముతోఁ బోల్పనగునని యభిప్రాయ మొసఁగి యుండిరి. రాయి బహదూరు ఒఝా గారు

స్థలములలో నుత్తర కన్నడ జిల్లా యందలి గోకర్ణ మొకటి, 50 a ఈ ప్రాంతమున స్థిరపడిన వారి సంతతి వారిటీవలి శతాబ్దములలో "అహిచ్ఛత్రము" మాట మరచి, గోకర్ణ వాస్తవ్యులనియే చెప్పుకొను చుండిరి. ఇదియే రాను రాను, వైశ్యపురాణ రచనా కాలము నాటికొక పౌరాణిక వింత యైనది. ఈ విషయమునే భాస్కరాచార్యుడు వైశ్యపురాణమున నిట్లు చెప్పి యున్నాడు:

"క॥ గోకర్ణ రంధ్ర పథమున గోకర్ణా భరణు నాజ్ఞ
గువలయము నకున్
గోకర్ణజు లటు గదలిరి గోకర్ణేశుండు
బ్రహ్మ గూర్మిం బలికెన్"

(వైశ్యపురాణము, అ. 3, ప. 20, పు. 25, చెన్నపురి, 1929.)

ఈ గోకర్ణ వాస్తవ్యులఁ గూర్చియే క్రీ. శ. 1198 వ సంవత్సరమునాటి యొక శాసనమున "కువళాలము" నందు అలగై పురాధీశ్వరుఁడును, తొండైవలనాడు ప్రభువును, త్రైలోక్య పట్టణ స్వామియు నైన "అయ్యఁ" అను నతని కుమారుడైన "ఆదివణికేశన్" అను నతడు ప్రజలకు స్థిరనివాసము లేర్పఱచి నట్లు తెలిసికొనియుంటిమి. [51] ముందుదహరించిన వైశ్య పురాణ పద్యమునందలి మొదటి చరణమునఁ బేర్కొనఁబడిన

దీనిని (ఆహిచ్ఛత్ర పురమును) జోద్పూరు సంస్థానము నందలి నాగపురముతో (ప్రస్తుతపు నాగౌర్) పట్టణముతో సరిపోల్చి యుండిరి. Vide Page 90 of Ep. Ind., XXVI (1941-42).

50-a. Ep. Carn, V, (I), Hs. 6.

51. Ep. Carn. X (I), No. 131, Pp. 48.

"కు వ ల య ము" ను, ఈ శాసనమునఁ బేర్కొనఁ బడిన "కువళాలము" ను, ఒకే స్థలమును సూచించునట్లు స్పష్టపడు చున్నది. ఇఁకొకటి: క్రీ. శ. 1135 వ సంవత్సరమునకుఁ జెందిన కొల్హాపూరు కన్నడ శిలాశాసనమున నీ జా తి వా ర లు "అహిచ్ఛత్రమను పేరఁ బరగిన అయ్యావళె నగర పరమేశ్వరు" లని వర్ణించుకొని యుండిరి.[52] ఇట్లు అయ్యావళె నగరమునకుఁ గూడ "అ హి చ్ఛ త్రి" మను ప్రతినామ ముండెనని స్పష్టమగుచున్నది.

ఇ ది వ ర లో నుదహరించిన పరశురాముని గాథలో పరశురాముఁడు, సహ్యాద్రి శిఖరమునుండి, తన పరశువును విసరినంతట సముద్రమునుండి వేరైన భూభాగముతో కేరళ, తుళు, హైగప్రదేశములు స్థాపింపఁ బడినట్లు తె లి సి కొ ని యుంటిమి. ఇది యొక పౌరాణిక, లేక, స్థానిక గాథవలెఁ గనఁబడుచున్నను, యిందెంతేని సత్యము కలదు; కావున నీ విషయము నింకను సవిస్తరముగఁ జర్చింతము.

క్రీ. శ. 2వ శతాబ్దమునకుఁ జెందిన వాడును, ఈజిప్టు దేశీయుఁడును, నైన, క్లాడిటోలమి యను గ్రీకు భూగోళ శాస్త్రజ్ఞుఁడు, తన భూగోళ శాస్త్రమున అహిచ్ఛత్రిమును, కొలది యుచ్చారణ భేదముతో, రెండు పర్యాయములు పేర్కొని యున్నాడు. మొదటిది: కావేరినదియొక్క యుత్పత్తి స్థానమైన పశ్చిమకనుమ (Western Ghauts) ల ప్రాంతము. ఈప్రాంతపు పర్వతమును టోలమి "అదీసథోక్" అను నామమునఁ దెలిపియున్నాడు. దీనిని విమర్శించిన "యూల్" దొరగారు

---

52. Ep. Ind, XIX, Pp. 30-5.

సహ్యాద్రి శ్రేణులలోఁ కావేరినది యుత్పన్నమగు స్థలమున, పశ్చిమ కనుమలలో "కోయింబతూర్ కనుమకు సమీపమున, వుత్తరమునఁ గల పర్వత భాగమునకు టోలమి "అదీసధ్రా" అను నామ మిడినట్లు తెలియఁదగినదని వ్రాసి యున్నారు.[53] వేరొకచోట "అదీసధ్రోయ్" ఆను పేరఁ బరగిన ప్రజలను బేర్కొనియుండెను.[54] పిరి నివాస పట్టణమును "అదీసధ్రి" యను నామమునఁ బేర్కొని యుండెను. వ్యాఖ్యాతలీ పట్టణమును సరిగ పోలిక పట్టఁజాలక పోయిరి. యూల్ దొరగారు "అదీసధ్ర" పట్టణము వింధ్య పర్వతములకు సమీపమున, లేక, నర్మదా నదీతీరమున, మాళవదేశమున నుండి యుండినట్లు వ్రాసియుండెను.[55] కాని యీ యూహ సరియైనది కాదని తోచుచున్నది. యూల్‌దొరగారు మొదట చెప్పినట్లు సహ్యాద్రికిఁ జెందిన కోయింబతూర్ కనుమకు సమీపమున, వుత్తరమునసే యీపట్టణ ముండెననుట సమంజసముగ నుండును. ఈ గ్రంథ వ్యాఖ్యాతయగు మజుందార్ పండితుఁడు "ఆదీసధ్ర" శబ్దము-అద్రి + సహ్యా=లేక సహ్యాద్రి యైనట్లు వ్రాసియుండెను.[56] కాని యీ సమాసపదమునఁ గల "స హ్యా", "అ ద్రి" అను పదములను టోలమి స్థాన వ్యత్యయ (Transposition) మేల చేయవలసి వచ్చెనో సరియైన సమాధాన మీయలేదు. టోలమి, పరదేశీయుడగుటచే నుచ్చారణ భేదమునఁ బదముల వర్ణములలోఁ గొలది మార్పు లుండిన నుండవచ్చును, కాని యిట్లు పదముల

---

53. S. N. Majumdar Sastri: Mc Crindle's Ancient India as described by Ptolemy, Calcutta, 1927, Pp. 79-80.
54. Ibid, Pp. 164-6.
55. Ibid, Pp. 161.
56. Ibid, Pp. 378-9.

స్థానవ్యత్యయము చేసినట్లు కానవచ్చుట లేదు. టో ల మి మరియొకచోట "అదిస్దర"యను పట్టణ నామమునుఁ బేర్కొని యుండెను. ఇది వుత్తర పాంచాలదేశ రాజధానియైన అహిచ్ఛత్ర నగరముతో సరిపోల్చఁ బడినది.[57] ఇది సరియైన యూహగఁ గానవచ్చుచున్నది. ప్రాచీన బ్రాహ్మీ శాసనములలో 'నొకటి యీ నగరమును "అ ధి చ్ఛ త్ర" మను రూపాంతరమునఁ బేర్కొనుచున్నది.[58]

టోలమి కావేరినది నామమును, కావేరిపట్టణ నామమును, వరుసగా "ఖబేరొ" (Khaberos), "ఖబేరి" (Khaberis) అను రూపాంతరములతోఁ బేర్కొని యుండెను.[59] ఈ సందర్భమున డాక్టరు మెక్రిండిల్ యిట్లు వ్యాఖ్యానము చేసి యుండెను:

"ఖబేరొ" యను నది కావేరియే. సంస్కృతమున కుంకుమ పువ్వును "కావేర" యందురు. హరి వంశమునందలి యొక గాథ ప్రకారము, తన తండ్రియొక్క శాపము వలన గంగానది తనయొక్క యర్ధభాగముతో, కావేరినది నామముగ మార్చఁబడెను. అందుచేతనే కావేరి "అర్ధగంగ" యను ప్రతి నామమునఁ బరగు చున్నది." "డాక్టరు బర్నెల్ గారు "ఖబేరి" ని "పుదుకావేరి" (నూతన కావేరి) నది ముఖద్వారమునఁగల ట్రాంక్విబార్ (తల్లంగంబాడి) కు కొద్దిగ నుత్తరమునన్న కావేరి పట్టం (కావేరి పట్టణము) తో పోలిక పట్టిరి,[60]

---

57. Ibid. Pp. 131, 133.
58. Ibid, Pp. 131-2, 369.
59. Ibid, Pp. 63.
60. Ibid, Pp 65.

ఇది యంతయుఁ జూడ నీ వలస యాత్రికులు తమ యాదిమ నివాస స్థానమైన "అహిచ్ఛత్ర", లేక, అధిచ్ఛత్ర మను నామమును సహ్యాద్రి శ్రేణుల దక్షిణ భాగమున కిడినట్లును, క్రీ. శ. 2వ శతాబ్దమున టోలమి కాలము నాటి కే యచ్చట స్థిరపడినట్లును, యీ విషయముల ననుసరించియే టోలమి సహ్యాద్రికి "అదీ సథ్రోస్" అను నామమును, ఆ ప్రాంతమున నివసించు ప్రజా సమూహములకు "అదీ సథ్రోయ్" అను పేరును పెట్టినట్లు స్పష్టమగుచున్నది. వీరి కప్పటికి పుణ్య క్షేత్రమైన గోకర్ణమునకుఁ గూడ అహిక్షేత్రమను ప్రతినామము నిచ్చినట్లు యిదివరలోఁ దెలిసికొని యుంటిమి; యిదియే టోలమిచే రెండవ సారి పేర్కొనఁ బడిన "అది సథ్ర" యను పట్టణము.

మరియు వైశ్య పురాణమున వైశ్యులు గోకర్ణము నుండి కువలయమునకుఁ బోయినట్లు చెప్పిన విషయమునుఁబట్టి చూడ నీ నూతన వలస యాత్ర సుమారు క్రీ. శ. 12వ శతాబ్దము నాటికి జరిగి యుండవలెనని తెలియుచున్నది; యిది కోలార్ తాలూకాలో దొరకిన ఆదివణి కేశుని శాసనమువల్ల బుజువు పడినట్లిదివరకే తెలిసికొని యుంటిమి. ఈ "కువలయము" ను చిత్తూరు, కాళహస్తి తాలూకాలలోని కానిప్పాకం, కాళహస్తి పట్టణములలో దొరకిన రెండు తమిళ శాసనములు స్వల్ప నామాంత భేదముతో "కువలాలపుర" మని పేర్కొనుచున్నవి. కానిప్పాకం శాసనము క్రీ. శ. 1180వ సంవత్సరము నాటిది. ఇందు శివ కులోత్తుంగ చోళదేవుని కాలపు గంగ వంశజుఁడైన "శూర నాయకన్" "లేక", "శీయ గంగ" అను నతడు

"కువలాలపురా ధీశ్వరుఁ" డని తెలుపుచున్నది.[61] కాళహస్తి శాసనమున ముందుదహరించిన కువలాలపురపు గంగవంశపు రాజైన శీయగంగుని కుమార్తెచేఁ జేయుఁబడిన దాననివరము లీయఁబడినవి.[62] కువలాలపురమే పర్శ్తుతపు కోలాము. ఉత్తర ఆర్కాటు జిల్లాలోని తిరువల్లం పట్టణమున దొరకిన శివ కులోత్తుంగ చోళుని కాలము నాటి మఱియొక తమిళ శాసనమున "అమరాభరణ శీయ గంగు"ని రాణియైన అరియపిళ్ళైయను నామె బిల్వనాథేశ్వర దేవుని వినియోగార్థము రెండు దీపములను దానము చేసినట్లు చెప్పఁబడి యున్నది.[63] గోకర్ణజులఁ గూర్చి చెప్పిన వైశ్య పురాణపద్యమున "గోకర్ణాభరణు" ని నామము పేరొక్కనఁ బడినది. ఇందలి "ఆభరణ" పదము వలెనే శీయ గంగుని నామమున కు ముందు "అమర + ఆభరణ = అమరాభరణ" యనునది బిరుదుగనో, గౌరవ వాచకముగనో, "ఆభరణ" పదమునుఁజేర్చి, వాడఁబడినది. ఇట్లు చూడ, వైశ్యులు గోకర్ణము నుండి "కువలయము" లేక, "కువలాలము", లేక, "కువలాలపురము", అనగా పర్శ్తుతపు కోలార్ పట్టణ పార్శ్వములకుఁ బోయినట్లు ఋజువగుచున్నది.

---

61. V. Rangacharya: Op, Cit. I, Ct 25, Pp. 476.
62. Ibid. Ct. 64, Pp. 480.
63. Ibid, NA. 343, Pp. 74.

ఆఱవ అధ్యాయము

గృహ నామోపాఖ్యానము

I

దాడి వారి వంశ చరిత్ర

అనకాపల్లి గవరలు ప్రస్తుత మొక జాతిగఁ బరిగణింపఁ బడుచున్నను, క్రీ. శ. సుమారు 15వ శతాబ్దిలో వీరలు ఆనకాపల్లి ప్రాంతములకు వలస యాత్ర గావించుటకుఁ బూర్వ మొక గణము, లేక, శ్రేణిగ నేర్పడి యుండినట్లు మొదటి యధ్యాయమునఁ దెలిసికొని యుంటిమి. ఇట్లు నిర్మాణమయిన శ్రేణిలో గవర శ్రేష్ఠులును, యుద్ధములలో నోటమి నఁది, రాజ్యములనుఁ గాని, రాచకీయ పదవులనుఁ గాని కోల్పోయిన క్షత్రియేతర చతుర్థాన్వయ రాచకులజులు, కాయస్థులు, మున్నగు (నేటి) సత్శూద్ర జాతులవారు కూడ చేరియుండిరి. అందు "దాడి" గృహనామాన్వయులు గౌడ-వంగ దేశములకుఁ జెందిన కాయస్థ కులజులనియు, నీ కాయస్థు లనేకులు క్రీ. శ. 10వ శతాబ్దము, లేక, అంతకు ముందొక శతాబ్దమునుండి, అప్పటికి వారి స్వదేశములలోనున్న రాచక పరిస్థితులలో, కళింగ-ఆంధ్ర దేశములకు క్రమేణ వలస వచ్చినట్లు తెలియుచున్నది. ఈ సందర్భమున, క్రీ. శ. సుమారు 8వ శతాబ్దము నాటి ప్రాదేశముల రాచకీయ పరిస్థితుల నించుక గమనింతము.

కనౌజ (ప్రాచీన పాంచాల) దేశపు రాజైన యశోవర్మ్మడు గౌడ-వంగ దేశములను సుమారు క్రీ. శ. 8వ శతాబ్ది పూర్వార్ధమున జయించి, గౌడ దేశపు రాజును జంపినట్లు

వాక్పతికృత "గౌడవహో" యను ప్రాకృత కావ్యమును బట్టి తెలియుచున్నది. [1] అచిర కాలములోనె కాశ్మీర దేశపు రాజైన లలితాదిత్యునిచే గౌడదేశము జయింపఁబడెను. లలితాదిత్యుని మరణానంతరము జయంతుఁడను గౌడ దేశపు రాజు స్వతంత్రమునుఁ బాటించుటయే కాక, లలితాదిత్యుని మనుమడైన జయాపీడునికి దన కుమార్తె యైన కల్యాణదేవి నిచ్చి నివాహము చేసెను. కాని యీ శాంతి చాల కాలము లేకుండెను. క్రీ. శ, 759వ సంవత్సరము నాటి జయదేవుని పశుపతి శాసనమున, భగదత్త వంశీయుఁడును, గౌడ-ఓడ్ర-కళింగ-కోసల దేశాధీశుఁడయిన శ్రీ హర్షదేవుని ప్రశంస కాన నగుటచే, గౌడదేశ మప్పటికి శ్రీహర్షుని వశమయ్యెనని స్పష్టమగుచున్నది [2] లామా తారా నాథుని వ్రాతలను బట్టి చూడ, ఓడివిష (ఓడ్ర)విషయము లేక దేశము)- వంగదేశములోను, మరియు నైదు ప్రాజ్మండలములలో, ప్రతి క్షత్రియుఁడు, ప్రతి బ్రాహ్మణుఁడు, ప్రతి వైశ్యుఁడు, తమ తమ పరిసరములలోని రాజ్యాంగమునకుఁ దామే రాజులమని చెప్పుకొనినట్లును, యీ ప్రదేశములలో వాస్తవమున రాజెవరును లేకుండినట్లును, తెలియుచున్నది. తఱుచుగ సంభవించిన దండయాత్రల ఫలితముగ గౌడ దేశము విశేషముగ నల్లకల్లోలములకు లోనై జీవనము దుర్భరమయ్యెను. తుదకీ పరిస్థితులను భరింపఁజాలని జనసామాన్యము పాలవంశ స్థాపకుఁడైన గోపాలుని రాజుగ నుండ నియమించిరి [3] ఈ కారణములచే గౌడ-వంగ-రాఢ-

---

1. R. C. Majumdar: The Early History of Bengal, London and Calcutta, 1925, Pp. 24.
2. Ibid, Pp. 26-7.
3. Ibid, Pp. 27.

కామరూప దేశములనుండి యనేకులు రక్షణార్థమై కళింగ-ఆంధ్ర దేశములకు వలస పోయిరి. ఆ కాలమున, సాధారణముగ కళింగమునకు గోదావరి నది సరిహద్దుగ నుండెను. ఈ వలస యాత్రలను సూచించు కొన్ని శాసన ప్రమాణముల నిటఁ దీసికొందము.

కళింగ దేశపు రాజైన దేవేంద్ర వర్మని పుత్రుడైన అనంతవర్మ మహారాజు గాంగేయ శకము 204వ (అనగా క్రీ. శ. సుమారు 702వ) సంవత్సరమున "కామరూప విషయము" నందలి "సృంగాటి కాగ్రహార" మను గ్రామమునుండి వచ్చిన పారాశర గోత్రీయుఁడును విష్ణు సోమాచార్య నామధేయుఁడును, నైన యొక బ్రాహ్మణుని కొక వివాహ సందర్భమున "కోష్టకవత్తన్ని" విషయము నందలి "తాలత్థేర" గ్రామమును దానము చేసినట్లు అనంత వర్మని ధర్మ లింగేశ్వర తామ్ర దాన శాసనమునఁ దెలుపఁబడి యున్నది.[4]

కళింగ దేశపు రాజయిన వజ్రికి ముని మనుమఁడగు మహారాజాధి రాజ రాజ పరమేశ్వర శ్రీ దేవేంద్ర వర్మ క్రీ. శ. 847వ సంవత్సరమున భరద్వాజ గోత్రీయులును, వంగ దేశీయులును, నైన ఆదిత్యభట్ట, యజుభట్ట, నెంది దేవరభట్ట, యను మువ్వురు బ్రాహ్మణులకు సూర్యగ్రహణ కాలమున కోలువర్తని విషయము నందలి కందలివాడ గ్రామమున కుప గ్రామమయిన "సివిడి" ని దానము చేసినట్లు దేవేంద్రవర్మని చీడివలస తామ్ర దాన శాసనము తెలుపుచున్నది.[5]

---

4. Journal of the Andhra Historical Research Society, Vol: II, Pp. 271-4.
5. Ibld, II, Pp. 148-152.

కళింగ దేశపు రాజయిన మూడవ వజ్రహస్తుఁడు క్రీ. శ. 1060వ సంవత్సరమున వరాహవర్తని విషయము నందలి "అరసవిల్లి" యను గ్రామము ననేక మంది కాయస్థకులజులయిన స్త్రీ-పురుషులకు దానము చేసినట్లు శివ వజ్రహస్తుని యరసవిల్లి తామ్ర దాన శాసనమునఁ జెప్పఁబడి యున్నది. [6]

క్రీ. శ. 1261వ సంవత్సరము నాటి కాకతీయ రుద్రమదేవి యొక్క మాల్కాపురం (గుంటూరు జిల్లా) శిలా శాసనమున నామె తండ్రి యయిన కాకతీయ గణపతి దేవుఁడు తన మత గురువైన విశ్వేశ్వర శివునికి మందడమను గ్రామమును, రుద్రమదేవి వెలంగపూడి యను గ్రామమును, దానము చేసినట్లు తెలుపఁబడినది. ఈ విశ్వేశ్వర శివుఁడు శాశ్వతమగు మఠమును; అందరికి నుపయోగించు నగ్రహారముతో గూడిన సత్రమును స్థాపించి, రెండు గ్రామములను గలిపి శ్రీ విశ్వేశ్వర గోలకి యను పేరు పెట్టెను. విశ్వేశ్వర శివుఁడు, గౌడ-రాఢ మండలములోని పూర్వ గ్రామ నివాసి యనియు, గణపతి దేవుని గురు పీఠము నలంకరింప నెందరు గౌడ

---

6. Ibid, XXI, Pp. 115-7.
The village of Arsavilli was considered a stronghold of the Khayastas and the women folk of this caste supplied brides to the Commanders of the royal forces. Kings of Kalinga also used to take brides from this caste. King Vajrahasta III has been credited to have a number of Queens and in this charter, one of his Queens is stated to have given some shares of the village to a few of the caste members. Perhaps this Queen of Vajrahasta had come from this caste of and hence such royal favors were also shown to a few more members who might be more closely related to her (Ib, Pp. 117).

దేశీయుల యభీష్టములో నెరవేర్పఁ బడినట్లును, గౌడ-దక్షిణరాఢ దేశమునందలి పూర్వ గ్రామ నివాసులును, శ్రీ వత్స గోత్రులను సామ వేద పారగులునగు బ్రాహ్మణుల కితఁడు 30 పుట్ల భూమి నిచ్చినట్లును, యీ శాసనము తెలుపుచున్నది. ఇతఁడు శైవ సిద్ధాంతములు పూర్తిగా దెలిసినవాడు. ఇట్లు స్థాపించిన శైవ మఠమునందలి కార్యక్రమము సరిగ నడిపించుటకు వలయు ననేక సౌకర్యములు, వుద్యోగస్తులు మున్నగువారి జీవనోపాధి కొర కితఁడు తగు రీతి నేర్పాట్లు చేయించెను. దీనినిఁ బట్టి, విశ్వేశ్వర శివుఁడు తన స్వదేశమగు గౌడ-రాఢ దేశము నుండి యనేకులనుఁ దన మఠమునఁ జేరుటకు రప్పించి నట్లు తెలియుచున్నది. [7]

మఱియు రాజేంద్ర చోళుని తిరుమలై శాసనము ప్రకారము, క్రీ. శ. 1012-24 సంవత్సరముల మధ్య కాలమున నితఁడు ఒడ్డ విషయము (ఒరిస్సా), దక్షిణ కోసలము, దండభుక్తి, దక్షిణ రాఢము, వంగదేశము, ఉత్తర రాఢమునను ప్రాగ్దేశములను జయించి, [8] చోళ దేశమునుఁ బవిత్రముఁ గావించుటకుఁ బరాజి రాజన్యులచే గంగానదీ జలమును మోయు నేర్పాటుచేసి చోళ దేశమునకుఁ దీసికొని వచ్చెను. ఇదే సందర్భమున రాజేంద్ర చోళుఁడు పరాజిత రాజ్యముల నుండి యనేక పురోహితులనుఁ దీసికొనివచ్చి దక్షిణాపథమున వారికి స్థిరనివాసముల నేర్పాటు చేసెను. [9]

---

7. Kakatiya Samchika, Rajahmundry, 1935, Pp. 79-80.
8. Ep. Ind, XXII, Pp. 153-4.
9. K. V. S. Iyer. Historical Sketches of Ancient Dekhan, Madras. 1917, Pp. 256-7.

ఇది యంతయుఁ జూడ, అనేక కాయస్థ కులజులు సుమారు క్రీ. శ. 8వ శతాబ్దినుండి కళింగ-ఆంధ్ర దేశములకు గౌడ-వంగ-కామరూప దేశముల నుండి యితర జాతుల వారితోఁ గూడి వలస వచ్చినట్లు స్పష్టమగుచున్నది.

ప్రాగ్మొగల యుగములలో "కాయస్థ" యను నొక ప్రత్యేక జాతి కాని గణము కాని లేకుండెను. సైనికోద్యోగము లకును, పౌర పరిపాలక కార్య నిర్వాహమునకును, క్షత్రియులే నియోగింపఁబడు చుండిరి. కాని మౌర్య సామ్రాజ్య స్థాపనానంతరము తఱచుగ జరుగుచుండెడి యుద్ధములలోఁ బాల్గొనుటకు ప్రత్యేక సైనికోద్యోగుల నియమింపవలసి యుండెను. అంతవఱకు సాధారణ పరిపాలక వర్గ నియుక్తులుగ నుండిన వారును, వారి వంశీయులును, పూర్వము నుండియు వంశపరంపరా గతమయిన సుంకాదాయ, గణన, లేఖనాది వృత్తులలో నిమగ్నులై, సైన్యములలోఁ జేరకుండిరి. ఇట్టివారిని స్వల్ప తృణీకార భావముతో "కాయస్థు" లన సాగిరి. (కాయ=శరీరమును, స్థ=నిలువబెట్టుకొనిన వాడని వ్యుత్పత్తి). రాజ్యములఁ గోల్పోయిన రాజులు, వారి వంశీయులు, కాయస్థ కులమునఁ జేరుచుండిరి; అందుచేతనే "అబూల్ ఫజల్" అను మహమ్మదీయ చరిత్రకారుడు గౌడ-వంగ దేశముల నేలిన సూర, పాల, సేన వంశపురాజులు కాయస్థులని వ్రాసి యుండెను. ఇప్పటికిని పాల సూర, సేన, మున్నగు రాచవంశ నామములు వంగదేశ కాయస్థులలో నింటిపేర్లుగ నున్నవి.[10]

10. N. K. Dutt: Origin and Growth of Caste in India, London / Calcutta, 1931, Pp. 284-5.
N. N. Vasu: Social History of Kamarupa, Calcutat, 1933, Vl: III. Ppo. 149.

V.R. NARLA MEMORIAL LIBRARY
D.P.R.I.
ACC. NO.

పర్యస్తుతము వంగదేశ కాయస్థులకు "పద్ధతి" యను పర్యాయనామము కల 99 యింటి పేర్లు కలవు. అందు "దాడి" యనునది యొకటి. - చూడుడు:

శ్లో. దాడీర్మణో భూతి శ్చైన చాకిశ్చ నందనస్తథా॥
శ్యాలాశ్చాధ్యశ్చ పూయు (ఈ) శ్చ తేజాకో నాదకస్తథా॥
ఏతేపద్ధ తాఖ్యాశ్చ సప్తాత్రయాః ప్రకీర్తితాః॥

(నాగేంద్రనాథ వసువుగారి "వంగేర్జాతీయ ఇతిహాస్", VI. దక్షిణ రాఢీయ కుల పంజిక, కాయస్థకాండ, పు. 28.)

దాడి, మణ, భూతి, చాకి, నందన, శ్యాల, ఆధ్య, పూయి (ఈ), తేజక, నాద, - యీ పదుగురును పద్ధతికారులు (=యింటి పేర్లకు జెందిన మూలపురుషులు) గ విశేష ప్రఖ్యాతి గాంచి యున్నారు.

ఈ "దాడి" శబ్దము, వీరి పూర్వులు వివిధ ప్రాంతములలో బర్యటనము కావించినపుడు, విశేషముగ నపభ్రంశము నంచినది. దాడి, దాడెయ, దాది, ధాతి, దాదియ, డాదెయ, దాత, ధాడి, ధాటి, దాతి, దాతియ, తాడి, తా (= ఠి =), పాడియ, మున్నగు రూపాంతరములు తఱచుగ శాసనాదులలో గానవచ్చు చున్నవి. సాధారణముగ కళింగ-ఆంధ్ర దేశములలో "దాడి" యను రూపమును, ఆంధ్ర-కర్ణాట సరిహద్దు ప్రాంతములలో "దాది", "దాడెయ", "దాదియ", "దాది", "పాడియ" రూపములును, కర్ణాట దేశమున "దాదియ", "దాది", దాడెయ" మున్నగు రూపాంతరములును, ద్రావిడ (=తమిళ) ప్రదేశములలో "తాది", లేక (= "తాఠి" =)యను

రూపములును ముఖ్యముగ గానగుచున్నవి. కొన్ని రూపాంతములలోని "ఎ" కార, "య" కారములు సంధిలో సిద్ధించిన "అయ్య" యను గౌరవ వాచక శబ్దముయొక్క హ్రస్వీకృత వైకృత రూపమనుట విదితము. ఈ పరిస్థితికి గల కారణములు - వివిధ దేశములలో జనసామాన్యమున గల యుచ్చారణ వైఖరిని బట్టియు, అస్పష్టములగు వ్రాత ప్రతుల నుండి "నఖలు" తీయునపుడును, ఒకే యక్షరము రెండు ధ్వనులను సూచించుట చేతను, లేఖక ప్రమాద దోషముల వలనను, శబ్ద-ధ్వని-అక్షర సామ్యముల బట్టియు, శబ్దము లిట్టి మార్పుల బొందుట సహజము. శబ్దార్థ నిష్పత్యాది కారణములం జేసి కొన్ని రూపాంతరములు సిద్ధించినవి.

ఇందు ముఖ్య మార్పులు: (i) "దాడి" శబ్దమునందలి "డి" కారము "ది" కార మగుట (ii) "దాడి" శబ్దమునందలి "దా" కారము "తా" కార మగుట (iii) "దాడి" శబ్దమునందలి "డి" కారము "ర్రి" కార మగుట. వీనికి శాసనములనుండి కొన్ని యుదాహరణముల దీసికొందము:

(i) 1. శ. 1003వ సంవత్సరమునాటి అనంతవర్మ చోడగంగుని కొర్నితామ్ర దాన శాసనమున, 5వ పంక్తిలో, "చూడామణి" యను శబ్దము "చూదామణి" యని వ్రాయబడి యున్నది. ఇది యక్షరసామ్యముచే గలిగిన పొరపాటు. [11]

2. క్రీ. శ. 627వ సంవత్సరము నాటి పూర్వ చాళుక్య శివ విష్ణువర్ధనుని ముషిణికుండ తామ్ర దాన శాసనమున "డ" కార, "ద" కారములకు భేదమేమియు జూపబడలేదు.

II. J. A. H. R. S., Vol. I, Pp. 41-4.

ఇందలి రెండవ రేకు మొదటివైపున, 6వ పంక్తిలో ''నతవడి'' (=నతవాడి) యను విషయ నామము చెక్కఁబడినది; మూడవరేకు, మొదటివైపున, 5వ పంక్తిలో" గ్రామ సిమాని విద్ది దిము" అని లిఖింపఁబడి యున్నది. "నతవడి" లోని ''డి'' యను నకారమునకును, ''సిమాని విద్ది దిము'' లోని "ద్ది", "ది" యను నకారములకును, భేద మాపంతయు లేదు. అట్లే, రెండవ రేకు, 2వ వైపున, మొదటిపంక్తిలో "బెజవడ" శబ్దము నందలి "డ" కారము నకును, అదేవైపున, 4వ పంక్తిలో నున్న "దత్తం" అను శబ్దమునందలి "ద" కారము నకును, భేద మేమియు లేదు. 12

ఇట్టి యుదాహరణము లనేకములు కలవు: కాని స్థలవిస్తర భీతిచే నింతటితో విరమించడమైనది. ఇంకను వలయునేని యీ దిగువఁ బేర్కొనఁబడిన శాసనములు చూడనగును:

(ఎ) రఘుదేవ గజపతి కాలము నాటి (శ. సం. 1378) రఘుదేవపురం తామ్ర దాన శాసనము. 13

(బి) శ. సం. 1432 నాటి ప్రతాపరుద్ర గజపతి యొక్క వెలిచెర్ల తామ్ర దాన శాశనము. 14

(సి) రాజమండ్రి ప్రాచీన వస్తు ప్రదర్శనాలయము నందలి ఏఱువ అన్న దేవుని శక 1336వ సంవత్సరమునాటి తామ్ర దాన శాసనము. 15

---

12. Ibid, XVI, Pp. 45, 48-9.
13. Ibid, XXIII, Pp. 163 ff.
14. Ibid, XI, Pp. 51 ff.
15. Ibid, I, Pp. 172 ff.

(డి) కళింగదేశపు రాజులయిన అనంతవర్మ్ముని (క్రీ శ. సుమారు 702వ సంవత్సరం) యొక్కయు, దేవేంద్రవర్మ్ముని (క్రీ. శ. సుమారు 682వ సంవత్సరం) యొక్కయు ధర్మ్మలింగేశ్వర తామ్ర దాన శాసనములు. 16

(ఇ) కళింగదేశపు రాజయిన దేవేంద్రవర్మ్ముని (క్రీ. శ. 9వ శతాబ్దమునాటి) చీడివలస తామ్ర దాన శాసనము. 17

(ఎఫ్) కుమారగిరిరెడ్డి రాజు (శా. శ. 1312) కాలమునాటి ఆనపర్తి తామ్ర దాన శాసనము. 18

కీ. శే. కొమర్త్రాజు వెంకట లక్ష్మణరావుగారు క్రీ. శ. 9వ శతాబ్దమునాటి చాళుక్య రాజయిన గుణగ విజయాదిత్యుని సాతలూరు తామ్ర శాసనమున "ద" కార "ఢ" కారములకు భేదము స్పష్టముగఁ జూపియుండుట కనిపెట్టిరి. 19 కాని పూర్వోదాహృత శాసనములఁ బట్టి, లేఖకులు తరువాతి శతాబ్దములలోఁ గూడ నీ యక్షరముల భేద రూపములఁ జూపకుండినట్లు స్పష్టమగుచున్నది. మరియు, ప్రాచీనుల మాట యటుండ శాసనములఁ జదువుటలోఁ నవీనులుకూడ నీసందర్భమున నొకే శాసనమున "దాడి" శబ్దముయొక్క రెండు పాఠాంతరములఁ జూపియుండిరి. ఉదాహరణమునకు, ప్రభుత్వమువారి శాసన పరిశోధక శాఖవారి 1923-24వ సంవత్సరపు వార్షిక నివేదికలోని "సి" యనుబంధమున, శక 1190వ సంవత్సరము నాటి

---

16 Ibid, II, Lines 6/5-6, Pp. 273/275 respectively.
17. Ibid, II, Pp. 147 ff.
18. Ibid, XI, Pp. 192 ff.
19. Ibid, V., Pp. 103. & Bharati. I, Pp 90 ff.

గుడిమెట్ట కోట శిథిలములలో దొరకిన 314 సంఖ్యాతమయిన శిలాస్తంభశాసన సంగ్రహ మీయఁబడినది; యిందు కాకతీయ రుద్రిమదేవి యొక్క పట్టసాహిణి "దాది గన్నమ నాయకు" నిఁ నామము పేర్కొనఁ బడినది. కీ. శే. జయంతి రామయ్య పంతులుగారి సంపాదకీయమునఁ బ్రకటింపఁ బడిన దక్షిణ భారత శాసనముల పదియవ సంపుటమున (పు. 225), 421 (సాధారణ) సంఖ్యాతమయిన నీ శాసనము యొక్క సంపూర్ణ ప్రతిలేఖన మాంధ్రలిపిలోఁ బ్రకటింపఁ బడినది. దీనిలోఁ బూర్వోక్త పట్టసాహిణియొక్క నామము "దాడి గంన్న (మ) నాయంకులు" అని చూపఁ బడినది.

"దా డి" - "దా ది" యిత్యాది రూపాంతరములలోని "డ" కార-"ద" కారములు పరస్పరముగ బరివర్తనము నందుటకు శాసనోదాహరణములే కా క, కర్ణాట కాంధ్ర దేశములలో బ్రచారమున నున్న కొన్ని పదముల నిట తారతమ్య పరిశీలనార్థము తీసికొందము:

కన్నడము	తెనుగు
గిడుగ	గ్రిద్ద, లేక గద్ద
పేడి	పేద
అవుడల	ఆముదము
అదలిసు	అడలించు, అదలించు
పిడిసు	పిదుకు, పిడుచు
ఉదుమ్బర, ఉడుమ్బరికె	ఉదుంబరము, ఉడుంబరము
డాబు, దాబు	డాబు

కన్నడము	తెనుగు
పిణ్డివాల, భిణ్డివాల, భిన్దివాల	భిండివాలము, భిందివాలము
దిగు, దిగిసు	డిగ్గి, డిగు, దిగు,

ఈ పట్టికలోని కొన్ని పదముల కర్థ భేదము లేకుండ నొక్కొక్క పదమునకు "డ" కార, "ద" కారములతో గూడిన రెండేసి రూపాంతరములు కలవు. మఱియు, కొందఱు ద్రావిడ భాషా శాస్త్రజ్ఞు లనేక కన్నడాంధ్ర పదములలో నుండు "డ" కార మాదిమ ద్రావిడ ధాతు రూపములలోని పూర్వోక్త ("ష్", "ఢ్", "ళ్", "ఱ్" యను నక్షరముల) సంయుక్త ధ్వని గల ద్రావిడాక్షరము నుండియె నిష్పన్నమైన ట్లభిప్రాయ పడుచున్నారు. 19 A

(ii) "త" కార, "ద" కారములకుఁ గల భేదము తెలుగున ఆర్షరూపములలో దఱుచుగ గమనింప కుండిరి; ద్రావిడ (=తమిళ) భాషలో నేటివఱకు గమనింపఁబడుచున్నారు.

1. క్రీ. శ. 7వ శతాబ్దినాటి "చోళ మహారాజు" కాలమునకుఁ జెందిన ఉరుటూరు శిలా శాసనమున నొక బ్రాహ్మణునికి భూదానము చేసిన "(ఎరిగల్) దుగరాజు" యొక్క నామము "తుగరాజు" అని లిఖింపఁ బడినది. 20

19-ఎ: ఈ సందర్భమున వలయుచో కిట్టెల్ దొరగారి కన్నడాంగ్ల నిఘంటువు, బ్రౌన్ దొరగారి ఆంధ్రాంగ్ల నిఘంటువు, పండిత కె. రామకృష్ణయ్యగారి ద్రావిడ భాషా స్వరశాస్త్రము, పు. 10, 15. (Vide Annals of Or. Res., Madras University, Vol. V); మున్నగు గ్రంథముల జూడదగును.

20. Ep. Ind , XXVII, Pp. 226-9.

2. క్రీ. శ. 8వ శతాబ్ది ప్రారంభమునాటి రెండవ విక్రమాదిత్య చోళ మహారాజు కాలపు చిలమకురు శాసనమున "దేని", "దీని", యను సర్వ నామములకు బదులుగ "తేని", "తీని" యని లిఖింపఁబడి యున్నది. 21

3. క్రీ. శ. 1012-1014వ సంవత్సరముల మధ్య భాగమున మొదటి రాజేంద్రచోళుని తిరుమలై శాసనమున, యితని ప్రాగ్దేశ దండయాత్రలో గెలిచిన దేశముల నామములలో, "దక్షిణరాఢ" కు బదులుగ "తక్కణలాడం" అనియు, "దండ్డభుక్తి" కి బదులుగ "తండ్డభుత్తి" యనియు జెప్పఁబడి యున్నది. 22

4 క్రీ. శ. 12వ శతాబ్దమునకుఁ జెందిన బాణ వంశపు రాజైన 2వ విక్రమాదిత్యుని "ఉదయేందిరము" శాసనమున 42వ పంక్తిలో "దల" శబ్దమునకు బదులుగ "తళం" అని లిఖింపఁబడియున్నది. 23

5. తంజావూరు జిల్లా, పాపనాశం తాలూకాలోని "ఆడ్డాన్ కోయిల్" కుఁ జెందిన శివగంగ ప్రముఖుఁడైన "ముత్తు విజయ రఘునాథ పెరియ ఉడైయర్ దేవర్" నామాంతమునఁ గల "దేవర్" అను పదమునకు బదులుగా "తేవర్" అని వ్రాయఁబడి యున్నది. 24

6. శక 1447వ సంవత్సరమునాటి కృష్ణదేవరాయల కమలాపుర శాసనమున "తనూద్భవ" అని లిఖించుటకు బదులుగ "తనూత్భవ" అను పదము చూపఁబడినది. 25

---

21. Ibid, Pp. 236-8.
22. Ibid. XXII, Pp. 154.
23. Ibid, III, Pp. 77.
24. E. R. (C. P.) No. 10 of 1942-3 dated S' 1711.
25. Ep. Ind. XXXI, Pp. 139.

కొలదిగ కన్నడ భాషలోఁ గూడ నీ "త" కారము వాడుక చేయఁబడుచున్నది. ఉదాహరణమునకుఁ గొన్ని (ప్రస్తుతము) ప్రచారమున నున్న తమిళ, తెనుగు, కన్నడ పద రూపములు దిగువ పట్టికలోఁ జూపఁబడినవి: [26]

తమిళము	తెనుగు	కన్నడము
తటి	దడి	దడి=కర్ర, దడ్డి=తెర
తప్పనం (=పెద్దసూది)	దబ్బనము	దబ్బల
తప్పరై (=అబద్ధము)	దబ్బర	—
తప్పె (=చీల్చిన వెదురు)	దబ్బ బద్ద	దబ్బె
తవడై (=బుగ్గ)	దవడ	తవడె
తాంకు (ఆశ్రయమిచ్చు)	దాగు	తంగు=దాచు, ఆశ్రయమిచ్చు
తాండు (=గెంతు దాటు)	దాటు	తాంటు
తారి (=దారి)	దారి	—
తిట్టి (=కిటికి)	దిడ్డి	దిడ్డి
తిరుత్తు (=సరిచేయు)	దిద్దు	తిద్దు
తురవు (గోడలేని బావి)	దొరవు	—
తొంకక (=దొంగ)	దొంగ	—
తొట్టి=కంచె	దొడ్డి	దొడ్డి

(III) "శ్రీ" యను నకురముతోఁ గూడిన నీ గృహనామ మొక్క శాసనమున మాత్రము కానవచ్చినది. దీని నిఁ గూర్చి వేరొకచోట చర్చింతము.

---

26. Annals of Oriental Research, (University of Madras) Vol. V, Part 2. Pp 10.

"పాడియ" యను రూపాంతరమునఁ గల శాసనములు మిక్కిలి యరుదుగ నున్నవి. ఇదలి "పా" కారము లేఖక ప్రమాద దోష జనితమని తెలియుచున్నది, కీ. శే. కొమర్రాజు వెంకట లక్ష్మణరావుగారి "ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము", మొదటి సంపుటమునఁ జేర్పఁబడిన ఆంధ్రాక్షర వికాస పట్టికలోని, క్రీ. శ. 945, (పూర్వ చాళుక్య), క్రీ. శ. 11వ శతాబ్ది (పూర్వ చాళుక్య-మార్పు కాలము), క్రీ. శ. 12వ శతాబ్ది (పూర్వ చాళుక్య), క్రీ. శ. 1356 (పురాతన) లిపులఁ దిలకించిన, "ప", "ద", యను నక్షరములకు భేదము విశేషముగఁ గన్పట్టదు. "ప" కుఁ గల కుడివైపు కొమ్ము మీదికి పొడిగించఁబడి యున్నది; యీ యక్షరమునఁ జెక్కటలో నీ కుడి కొమ్ము తగ్గించిన, నది "ద" గఁ జదువఁ దగియుండెడిది. అట్లే, క్రీ. శ. 1428 వ సంవత్సరపు హళ-కన్నడ లిపిలోని "ద" కారము ప్రస్తుత కాలపు తెనుగు "ద" కారము వలె నున్నది; కాని "ప" కారమునకు రెండు కొమ్ములునుఁ దలకట్టు నంటకుండఁగ నించు మించుగఁ దలకట్టువఱకు పొడిగించఁ బడియున్నవి.[27] ఇట్టి పరిస్థితులలో లేఖకుఁడు చెక్కటలోఁ గాని, పాఠకుఁడు చదువుటలోఁ గాని యేమరి యుండిన "దాడియ" యను పదము "పాడియ" యగుట యొక యాశ్చర్యము లోనిది గాదు. మఱియు

---

27. ఈ సందర్భమున బర్నెలుదొర గారిచే నీయఁబడిన ప్రాచీన లిపుల పట్టికలఁ గూడ చూడ నగును; ప్లేట్లు I, II, XI, ముఖ్యముగ క్రీ. శ. 467వ సంవత్సరము నాటి మెర్కారశాసన లిపి చూడదగినవి.

(Vide Burnell's Elements of South Indian Palaeography, London, 1878).

లేఖకులు సాధారణముగ వ్యాకరణ శాస్త్రవేత్తలు కామించేసియు, నా కాలమున వివిధ దేశములలో జన సామాన్యము యొక్క యుచ్చారణ వైఖరి కూడ నీ మార్పునకుఁ గారణ మగుచుండెను.

దాడి వంశీయులు హొయసల, కాకతీయ రాజ్య కాలము నుండియు నధిక సంఖ్యాకులుగ శాసనములలోఁ గానవచ్చుచున్నారు. వీరు దక్షిణమునకు వచ్చి స్థిరపడిన కాలమునుండి దమ కులవృత్తి ననుసరించుచు, చోళ, చాళుక్య రాజుల సైన్యములలోఁ జేరుచుండిరి; కాని యప్పటి వీరి శాసనములు మిక్కిలి యరుదుగ దొరకినవి. సుమారు 12వ శతాబ్దాంతమున చోళ, చాళుక్య రాజ్యములు పతనమగుటతో, దక్షిణమున పాండ్య, హొయసల వంశ రాజులును, వుత్తరమున యాదవ, కాకతీయ వంశ రాజులును విజృంభింప మొదలిడిరి. దాడివారు ముఖ్యముగ హొయసల, కాకతీయ వంశజుల రాజ్యాంగ - సైనికాంగములలో నున్నతోద్యోగములఁ చేయుచుండిరి.

దాడి వంశీయులు క్రీ. శ. 11వ శతాబ్దికడియు దక్షిణ భారత రాజ్యాంగ విధానమున బాల్గొనుచుండినను, వీరి చరిత్ర శకలితమై యున్నది. ప్రాచీన కట్టడములు యుద్ధములలో నాశన మగుట చేతను, అందలి శాసనయుక్తమయిన రాళ్లు మున్నగునవి యిటీవలి కట్టడములకై వినియోగింపఁ బడుటచేతను, వీరికి సంబంధించు శాసనములు ప్రతి శతాబ్ది క్రమమున వలయునన్ని కానరాలేదు. అయిన నింతవఱకు లభించిన శాసనాదుల యాధారమున వీరి చరిత్రనుఁ దెలిసికొందము.

క్రీ. శ. 1005వ సంవత్సరము నాటి మొదటి రాజ రాజ చోళుని లీడెన్ బృహచ్ఛాసనమునుఁ బట్టి రాజ రాజు (I) దక్షిణ

భారత దేశము నంతయు జయించి, సింహళ ద్వీపమునుఁ గూడ వశపఱచుకొనెను. ఈ శాసనము ప్రకారము, కడార(=శ్రీవిజయ, Malay Peninsula) రాజన్యుడయిన చూళామణివర్మ "క్షత్రియ శిఖామణి వలనాడు" మండలమునకుఁ జెందిన "పటణకుఱం" అను విభాగమునందలి నాగపట్టణమున "చూళామణివర్మ విహార" మను బౌద్ధ చైత్యాలయము నిర్మించు చున్నందున, ఆ సంస్థకుఁ దన యాదరణమునుఁ జూపు నుద్దేశముతో బౌద్ధ, జైన దేవాలయములకుఁ గొన్ని నిశ్చిత ఖాబతుల రాజస్వమును రాజ రాజ చోళుఁడు (I) దానము చేసినట్లు తన ఉద్యోగస్తులకుఁ దెలియపఱచెను. ఈ రాజాజ్ఞ నమలుపఱచిన ఉద్యోగస్తులలో "వరియిలుదు తాడి వీర శోళన్" అను నతఁడొకఁడు. "వరియిలుదు" అను ద్రావిడ (=తమిళ) పదమునకు రాజస్వ గ్రంథములలో పద్దులు వ్రాయు వాడని యర్థము. [28] "తాడి వీరశోళన్" అను నతని నామము తెనుగున "దాడి వీరచోళుఁడు" అని పలుకనగును. "చోళ" శబ్దము రాజ రాజు యొక్క వంశ నామము; ఆ కాలమున రాజకీయోద్యోగులు తమ రాజుల పేర్లనుఁ దమ పేర్ల తుదనుఁ జేర్చుచుండిరి. ఇట్లు "తాడి లేక దాడి వీరుఁడు" అనునది యుద్యోగియొక్క నిజమయిన పేరు. ఇతఁడు కాయస్థుఁడగుటచేఁ దన కులవృత్తి యయిన సుంకాదాయ, గణన, లేఖనాది క్రియలఁ జరిగించు నుద్యోగము చేయుచుండెను. "దాడి" శబ్దము తమిళమున నెట్లు "తాడి" యగునో పూర్వోక్త చర్చనుఁ బట్టి తెలియగలదు ఈ శాసనోక్త "తాడి" శబ్దము నందలి "డి" కి బదులుగ "ర్డి" అను ప్రాచీన ద్రావిడ లిపికిఁ జెందిన యక్షరమున్నది. ఈ ద్రావిడాక్షరమునకు

---

28. Ep. Ind. XXII, Pp. 254.

"ష్", "డ్", "ళ్", "ర్" అను నక్షరముల సంయుక్త ధ్వని కలదు. తమిళ, మళయాళ భాషలలో నిది యిప్పటికిని వాడుకలో నున్నది, కాని యాంధ్ర-కర్ణాట భాషలలో నిది ప్రస్తుతము లేకపోయినను, ప్రాచీన కాలమున దీనికి "ఱ" యను నక్షర సంజ్ఞ కలిగి యుండినట్లు ప్రాచీన శాసనములనుఁ బట్టి తెలియు చున్నది. కాలక్రమమున నీయక్షరమునకుఁ దెనుగున "డ" కారోచ్చారణమును, కన్నడమున "ళ" కారోచ్చారణమునుఁ గలిగినవి.

క్రిమేణ దాడి వంశీయుల ప్రాబల్యము ప్రస్తుతపు కృష్ణ మండలమునఁ జూపట్టినట్లు పూర్వ చాళుక్య రాజైన రాజరాజ నరేంద్రు (క్రీ. శ. 1019–1061) ని కలిదిండి శాసనమునుఁ బట్టి తెలుయుచున్నది. ఈ శాసనమున "దాడి నాంటి సీమ" దానమీాయఁబడిన గ్రామమున కొక యెల్లగ నుండినట్లు 105-వ పంక్తిలో జెప్పఁబడినది. అదే శాసనమున 109వ పంక్తిలో "తాడినాంటిసీమ" పేర్కొనఁ బడినది.[29] "దా డి", "తా డి", యను పదములలోని "ద" కార, "త" కారములఁ బట్టి, యీ వర్ణము లింకనుఁ బరస్పర తారతమ్యములు గమనింపక, వాడఁబడుచుండెడి వని స్పష్టమగు చున్నది. పూర్వ చాళుక్యులు ద్రావిడులయిన చోళరాజులతో మిక్కిలి సన్నిహిత సంబంధ బాంధవ్యముల నెఱపుచుండుటచే "దకార-తకార" భేదమునుఁ బాటించక పోవుట సహజము,

"దాడి నాడు" అనునది ప్రస్తుతము కృష్ణ జిల్లాలోని కైకలూరు తాలూకాకుఁ జెందిన "తాడివాడ" తో సరిపోల్పఁ

29. Ib, XXIX, Pp 64, 70.

దగినదని యీ శాసన సంపాదకు లయిన డాక్టరు యన్ వెంకటరమణయ్యగారు వ్రాసి యుండిరి.[30] కాని శాసనమున "దాడి (తాడి) నాంటి సీమ" యని లిఖింపఁబడీ యుండుటచేత శాసన లేఖన కాలమునాటికి "దాడినాడు" అను నదొక మండల విశేషముగఁ గానవచ్చు చున్నది. వెలనాడు, కమ్మనాడు, మున్నగు నాడులవలె నిదియు నొక నాడు, లేక, మండలమయి యుండెనని స్పష్ట మగుచున్నది. ఈ నాడుల కుండిన ముఖ్య పట్టణముల నామములు నాడులకఁ గూడ నుండినట్లు శాసనోదాహరణములు కలవు; వేంగినాడు - వేంగిపట్టణము; దంతపురనాడు - దంతపురము; గుద్రిహారవిషయ (=నాడు) - గుద్రిహార=గుద్రివార=గుడివాడ; కక్కలూర్ నాడు, కక్కలూర్; పేరూర్ నాడు - పేరూరు; మున్నగునవి. కాని "దాడినాడు" విశేషముగ ప్రఖ్యాతి వహించినట్లు కానరాలేదు. ఎట్లయిన, నిది యొకప్పుడు "దాడి" వంశీయుల యధికారమున నుండి యుండినట్లు స్పష్టమగుచున్నది.

ఇందులకుఁ దార్కాణముగ నిప్పటి కృష్ణజిల్లా, తణుకు తాలూకాలోని, నత్తల రామేశ్వరమునకు సమీపమున నుండిన "ప్రభుబల్లి" దాన శాసనమునందుఁ బేర్కొనఁ బడిన "దాడిభీము" డను నతనిఁ గూర్చి కొన్ని విషయములఁ దెలిసికొందము. పూర్వ చాళుక్య అమ్మరాజు కాలము నాటికి సింహాసనాధిపత్య సందర్భమున జ్ఞాతులలోఁ బరస్పర కలహములు హెచ్చి క్రమేణ దేశ మిరువది యేడు సంవత్సరముల వఱ కరాజక మాయెను. అనంతరము దానార్ణవుని పుత్రుడయిన శక్తివర్మ శత్రుల నిర్జించి

---

30. Ib, Pp. 64.

వేంగిదేశము నంతయుఁ దన స్వాధీనము చేసికొనెను. శక్తివర్మ క్రీ. శ. 1063వ సంవత్సరమున రాజ్యమునుఁ బొందువఱకు ననేక కష్టములకు లోనైనవాఁడీ దాడి భీముఁడు. "దాది" శబ్దమునందలి "ది" కారా దేశమునుఁ గూర్చి యిదివరలోఁ జర్చించి యుంటిమి; కనుక "దాడి" యను సరియయిన పదము నిఁకమీఁదట వాడుక చేయుదము. 30-A

అత్తిలినాడు దేశమున సలికేశ్వరాలయ మను శివాలయ మొకటి యుండెను. దేవుని యర్చనాదులకు రెండవ అమ్మరాజు పభుబట్టు అను గ్రామమును దేవదాయముగా నొసగెను. ఆ దేవస్థానమునకు శిష్యానుక్రమముగా బాలసోమ పఁడితుఁడను నతఁడు స్థానాధిపతి (ధర్మకర్త) యయ్యెను. స్థానాధిపతి వలన

30-A : పభుబట్టు దాన శాసనము యొక్క "4-అ" సంఖ్యాత మైన శాసన ప్రతిబింబ భాగమున 8వ పంక్తిలో గల "దక్షిణతః" అను పదము నందలి "ద" కారమునకును అదే పంక్తిలోగల "ఉల్లికొడమట్టు" అను శబ్దము నందలి "డ" కారమునకును భేద మావంతయును లేదు. అట్లే "4-ఇ" సంఖ్యాతమయిన శాసన ప్రతిబింబ భాగము నందలి రెండవ పంక్తిలో నున్న "దత్తమితి" అను శబ్దమున గల "ద" కారమునకును, అదే శాసన భాగము యొక్క యేడవ పంక్తిలో నున్న "చొడకిలో" అను పదము నందలి "డ" కారమునకును భేద మేమియు గానరాదు. ఇట్లు "ద" కార "డ" కారముల కొకే యక్షర సంజ్ఞ యుండుటచేత నీ శాసన సంపాదకులు కారణాంతరములచే "దాడి" యను శబ్దమునకు బదులుగ "దాది" యను రూపమును దమ ప్రతి లేఖనమున జూపి యుండిరి.

(Vide J T. A II, No. 4, Pp. 410 ff.)

నా గ్రామాధిపత్యము వడసిన యతఁడు రాజద్రోహి యగుటచే నతనిఁ దొలగించి యా స్థా న మం దు పాంగునామునకునుఁ దారకాంబకునుఁ బుత్రుఁడును, స్వామిభక్తుఁడును, రాజు నిమిత్తమై యుద్ధమునందు శ్రమపడిన వాడు నగు దాడి భీముని నియమించి దేవాలయమునకు మఱికొంత భూమిని కూడ నిచ్చెను. మరియు, శక్తివర్మ 1000వ సంవత్సరమున రాజ్యము పొందెననియు, నీ శాసనము 1000-1011 ఈ మధ్యకాలమునఁ బుట్టియుండెనని శాసన సంపాదకులయిన క్రీ. శే. జయంతి రామయ్యపంతులుగారు వ్రాసి యుండిరి.

ఇట్టి యల్ప ప్రాపణ దశనుండి క్రీ. శ. 13వ శతాబ్దము వఱకు నీ దాడి వంశీయులు విశేషమయిన ప్రాధాన్యమును వహించినట్లు కానరాలేదు. కాని వీరలు మొదటి నుండియు స్వామిభక్త పరాయణు లగుటంజేసి క్రీ. శ. సుమారు 12వ శతాబ్దినుండి క్రీ. శ. 13వ శతాబ్దమున కాకతీయ రుద్రమదేవి కాలము వఱకు వేంగి దేశమునను, తరువాతి వెలనాడునను, జరుగుచుండిన, రాచకీయ విప్లవములలో నెక్లెట్లో కాలము గడపి, కాకతీయ రుద్రమదేవి రాజ్యకాలము నాటికి మహోన్నత దశకు వచ్చిరి. ఈ లోపల దేశ పరిస్థితి యెట్లుండెనో యిచ్చటి తెలిసికొనఁ దగియున్నది.

శక్తివర్మ (I) అన పత్యుండగుటచేత నతని సోదరుడైన విమలాదిత్యుఁడు క్రీ. శ. 1011-1018వ సంవత్సరము వఱకు రాజద్రోహులఁ దిరుగుఁ బాట్ల నణచి యేడు సంవత్సరములు రాజ్యము చేసెను. ఈతని యనంతరము రాజ రాజ నరేంద్రుఁడు సింహాసన మెక్కి క్రీ. శ. 1019 నుండి

క్రీ. శ. 1061వ సంవత్సరము వరకు పాలించెను. ఇతని కుమారుఁడే కులోత్తుంగ చోడుఁడను ప్రతి నామము కలిగిన రాజేంద్ర చోడుఁడు. క్రీ. శ. 1061-62వ సంవత్సర ప్రాంతమున వేంగి రాజ్యమున కుత్తర దిశను సరిహద్దు రాష్ట్రమయిన చక్రకూట (= త్రికళింగ) మండల రాజన్యుని తిరుగుఁబాటు నణచుటకై రాజ రాజును, అతని కుమారుడును చక్రకూటమునకు వెడలిరి. రాజ రాజు యుద్ధభూమి యందు మరణించెను. రాజేంద్ర చోడుఁడు యుద్ధమునుఁ జాలింపక, చక్రకూట మండలమును స్వాధీన పఱచుకొని, రాజ మహేంద్ర వరమునకుఁ దిరిగి వచ్చుసరికి, తన దాయాదియు, నేడవ విజయాదిత్యుని కుమారుఁడును, నైన శివ శక్తివర్మ రాజ్యము చేయుచుండుటఁ గాంచి, శక్తివర్మతో యుద్ధముచేసి, యతనిని చంపెను. తన కుమారుని మరణవార్త విని, విజయాదిత్యుఁడు (VII) దుఃఖితుఁడై చోడరాజ్యమునుండి యుద్ధమునకు వచ్చి నంతట కులోత్తుంగుఁడు తన పినతండ్రితో యుద్ధమును మాని, యతనిని వేంగిదేశ పరిపాలకునిగ నుండ సమ్మతించెను. పిమ్మట రాజేంద్ర చోడుఁడు (II) దక్షిణమున దన మేనమామల విశాల చోడ సామ్రాజ్యమును వశము చేసికొను తలంపుతో నచ్చటికిఁ బోయెను. విజయాదిత్యుఁడు (VII) క్రీ. శ. 1076వ సంవత్సరము వఱకు వేంగిదేశమును పరిపాలించి వార్ధక్యదశలో మరణించి నంతట వేంగిదేశము రాజేంద్రచోడ-కులోత్తుంగుని స్వాధినమాయెను.[31]

చోడదేశ రాజైన ప్రథమ రాజేంద్రునికి రాజాధిరాజు, (2వ) రాజేంద్ర దేవుఁడు, వీర రాజేంద్రుఁడు, అను మువ్వురు

---

31. రాజరాజ నరేంద్ర పట్టాభిషేక సంచిక, పు 16:
J. A. H. R. S., V, Pp. 213.

పుత్రులును, అమ్మంగదేవి యను కుమార్తెయు నుండిరి. అమ్మంగదేవిని పూర్వ చాళుక్య రాజ రాజ నరేంద్రుడు వివాహమాడెను. రాజాధిరాజు, (2వ) రాజేంద్రదేవుడు, వీరరాజేంద్రుడు, యీ మువ్వురును, ఒకని తరువాత నొకడు రాజ్యము చేసిరి. కడపటివాడైన వీరరాజేంద్రుడు పశ్చిమ చాళుక్య సోమేశ్వరునితో యుద్ధము చేయుచు క్రీ. శ. 1070వ సంవత్సరమున మరణించెను. పశ్చిమ చాళుక్యులలో మొదటి సోమేశ్వరునికిని బ్రిత్యర్థిగ నుండిన ఆహవ విక్రమాదిత్యుని కింతకు ముందే వీరరాజేంద్రుని కుమార్తె నొకతె నిచ్చి వివాహము చేసిరి. ఈ సంబంధమునుబురస్కరించుకొని యాహవ విక్రమాదిత్యుడు వీరరాజేంద్రుని పుత్రిడును, దన బావమరదియు నైన "అధి రాజేంద్రు" ని చోడరాజ్య పట్టాభిషిక్తుం జేసి, వేరు కార్యముల నిర్వహించుటకుఁ దుంగభద్రి వైపునకుఁ బోయెను. ఇంతలో సమయమునకై వేచియున్న పూర్వ చాళుక్య రాజేంద్రచోడ-కులోత్తుంగుడు తన వైపున నున్న బంధువర్గ సహాయమున నొక తిరుగుబాటుఁ గావించి, యుద్ధమున నధిరాజేంద్రునిఁ జంపి, క్రీ. శ. 1070వ సంవత్సరమునఁ జోడరాజ్య పట్టాభిషిక్తుడయ్యెను. ఇతఁడిట్లు పితృ-పితామహ గతమయిన కళింగ-వేంగి-చోడ సామ్రాజ్యమునుఁ క్రీ. శ. 1118వ సంవత్సరము వఱకు బరిపాలించుచు, తన రాజధానిని కాంచీపురమునుండి గంగయికొండ చోళపురమునకు మార్చి, వేంగిదేశమునఁ దన కుమారుల రాజ ప్రతినిధులుగ నియమించెను.[32] వారి వెనుక నాంధ్రిదేశమున వెలనాటి

---

32. K. A. Nilakanta Sastri, A History of South India. Madras, 1958, Pp. 171 ff.

చోడులు మహామండలేశ్వరులయి, తుదకు రాజప్రతినిధులుగ నుండి, క్రమేణ స్వతంత్రులవలె పాలించిరి. కులోత్తుంగునితో చాళుక్యవంశము నిర్మూలమై చోడవంశమయినను, ఆంధ్రదేశమున పూర్వ చాళుక్యులలోఁ జిన్న వంశములవారు చాళుక్య పదమును వాడుచు సామంతులుగ 15వ శతాబ్దము వఱకు పాలించి యుండిరి. చాళుక్యుల తరువాత నాంధ్రదేశమును దెలుగుచోడు లాక్రమించి చిన్న చిన్న రాజ్యములనిర్మించి యొక శతాబ్దకాలము పాలించిరి. ఇంతలోఁ గాకతీయాంధ్ర సామ్రాజ్యము విజృంభించి, ఆంధ్రదేశమునఁ దన పతాకము క్రిందకుఁ దెచ్చియుండెను.[33]

ఈ సంకుల పరిస్థితులలో దాడి భీముఁడును, నతని వంశీయులును, దక్షిణమున దాడి వీరచోఁడుని వంశీయులును, నేమయినదియుఁ దెలియరాకున్నది. బలవంతు లెవరికిఁ జిక్కిన దేశభాగములను వారు రాజ్యము చేయుచు రాగా, దేశమునఁ గేంద్రప్రభుత్వము లేమింజేసి, శాంతి లేకుండెను. తుదకు కాకతీయ గణపతి దేవుఁడు సింహాసనమెక్కిన తోడనే మండలేశ్వరులనేకులచేఁ బరిపాలింపఁబడుచున్న యాంధ్రదేశము నంతయు నేకచ్ఛత్రాధిపత్యము క్రిందికి దీసికొని రావలయునని నిశ్చయించి తదనుగుణముగా సమర్థులయిన మంత్రులను, సేనాపతులనుఁ గూర్చుకొని వారల సాహాయ్యముచే దండయాత్రలు ప్రారంభించి యొక్కొక్క మండలేశ్వరుని జయించి వశపర్చుకొని సామంతునిగఁ జేసికొనుచుండెను.[34]

---

33. J. A. H. R, S., V, Pp. 211-4, రాజ రాజ సంచిక, పు. 15-7.

34 కాకతీయ సంచిక, రాజమహేంద్రవరము, 1935, పు. 192.

గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా, బాపట్ల భావనారాయణస్వామి దేవాలయ శాసనములలో శక 1078వ (=క్రీ. శ. సుమారు 1156వ) సంవత్సరమునాటి యొక తెనుగు శాసనమున ఉత్తమ చోడ వలనాంటికిఁ జెందిన కమ్మనాడులోని పేఁపల్లి భావనారాయణ దేవరకు సూర్యగ్రహణ నిమిత్తమున ధర్మార్థముగ దాడి [35] కామరాజు కొమారుడు మాదిరాజు,

---

35. No. 221 of 1897. మూలమున "దడి"యను రూపాంతరము కానవచ్చుచున్నది; యిది కేవలము లేఖకుఁడు శాసనమునఁ జెక్కుటలో నజాగ్రతగ నుండుటచేత సిద్ధించినది, ఇదే కుటుంబమునకుఁ జెందిన రెండవ బాపట్ల శాసనమున "దాడి" యను రూపాంతరము కానవచ్చుచున్నది; యిఁకట "దా" కారమునకు బదులుగ "ధా" కారము వాడుక చేయఁబడినది. ఇది యుచ్చారణ వైపరీత్యముగ నెంచనగును. ఈ "ధాడి" యను రూపము ద్రాక్షారామ భీమేశ్వరాలయమునందలి క్రీ. శ. 1136వ సంవత్సరపు తెలుగు శాసనమునఁ గననగుచున్నది. (No. 265 D of 1893). ఈ శాసనదాత నామము శిథిలపఱుపఁబడి యున్నది. "ధాడి సమర్థ అశ్వవెట్టి డ్డరికులవంశవాత——" మున్నగు శాసనదాతయొక్క బిరుదములలో ధాడి సమర్థుని నామ మొకటిగఁ జేర్పఁబడియున్నది. ధాడి సమర్థుని పేర నామకరణము చేయఁబడిన నితని మనుమఁడో, మునిమనుమఁడో యైన "ధాటి సమర్థరాయ" డను నతఁడు కళింగదేశ మాండలికుఁడు (Governor) గ నుండినట్లు కాకతీయ గణపతి-రుద్రదేవుల పట్టపాహిణియైన పడికము బొప్పదేవుని క్రీ. శ. 1261వ సంవత్సరము నాటి త్రిపురాంతకము శాసనమునఁ బట్టి తెలియుచున్నది. (No 194 of 1905). దీనిలోఁగూడ "ధాటి" యను వేఱొక రూపాంతరము చూపఁబడినది; కాని ద్రాక్షారామ శాసన ప్రమాణమునుఁ బట్టి

యితని కుమారుడు "ఇసనపెగ్గడ" అల్లఁడు జక్కనయు నొక దానము చేసినట్లు చెప్పఁబడి యున్నది. 2వ రాజ రాజ చోళుని కాలమునాటి మఱి యొక తెనుగు శాసనమున నీ దేవుని వినియోగార్థము "శ్రీ మన్మహా మండలేశ్వర కులోత్తుంగ రాజేంద్ర చోడ రాజుల ధాడి మాధయండు ఉత్తరాయన సంక్రాంతి నిమిత్తమున తమ తల్లి దండ్రులకు ధర్మార్థముంగా" నొక మామిడి తోటను దానము చేసినట్లు చెప్పఁబడి యున్నది.[36] గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా, చేబ్రోలు నాగేశ్వర దేవాలయమునఁ గల క్రీ. శ. సుమారు 1153వ (శక 1075వ) సంవత్సరపు తెలుగు శాసన మొకటి "శ్రీ మన్మహామండలేశ్వర కులోత్తుంగ చోడ గోంక్క రాజుల పెగ్గడ (ఈసన) అల్లుండు జక్కనరాజు" కుమారస్వామి దేవర కొక దానము చేసినట్లు తెలుపుచున్నది.[37]

మొదటి బాపట్ల శాసనమున రాజ శబ్దాభిధేయులయిన మూడు తరముల దాడి వంశీయుల నామములు కాననగుచున్నవి. ఈసనపెగ్గడ యల్లుడయిన జక్కనరాజు తన చేబ్రోలు దాన

యిదియు "ధాడి" లేక, "దాడి" శబ్దముల స్థానిక రూపాంతర మని స్పష్టమగుచున్నది, మఱియు త్రిపురాంతక శాసనముకూడ ధాటి సమర్థరాయని నామమును బొప్పదేవుని బిరుదావళిలో నిట్లు చేర్చియున్నది. "గోదావరీతీర సమరగాండీవి, గొంటూరి నాగదేవని తలగొండుగండ, కాకతీయ గణపతి దేవమహారాజ దివ్య శ్రీ పాదపద్మారాధక, కళింగమండలిక ధాటి సమర్థరాయ కువరు, తొండిపొడిరాయికువరు, పడిఘానమల్ల" మున్నగునవి

36. No. 28 of 1897.

37. No 144 of 1897.

శాసనమును క్రీ. శ. 1153వ సంవత్సరమున లిఖింపఁజేయుటచేత నితని మామ, ఈసనపెగ్గడ అప్పటికి నుమారు 45 యేండ్లప్రాయపు వాడయి యుండును. ఈసన తండ్రియైన మాదిరాజు యొక్క శాసనములకాని, మఱి యే విశేషాంశములుకాని కానరాలేదు; రెండవ బాపట్ల శాసనమున నితఁడు "శ్రీమన్మహామండలేశ్వర కులోత్తుంగ రాజేంద్ర చోడరాజుల ధాడి మాధయుండు" అని పేర్కొనఁబడి యున్నాడు. మొదటి శాసనమునందలి "మాదిరాజు" ను, రెండవ శాసనమునఁ బేర్కొనఁబడిన "మాధయుండు" ను నొకే వ్యక్తిగ గ్రహింపనగును. ఈతని కుమారుడీసన (పెగ్గడ) క్రీ. శ. 1102వ సంవత్సరమున జన్మించి యుండిన, నితడించుమించుగ క్రీ. శ. 1077వ సంవత్సరమునను, దాడి కామరాజు సుమారు క్రీ. శ. 1047వ సంవత్సర ప్రాంతమునను జన్మించి యుందురు.

ఈ కుటుంబికులు, వేంగీరాజ్యమున చోడరాజ ప్రతినిధుల యొద్ద దాడినాడున మాఁడలికులుగను, మంత్రులుగను, నుండి, వేంగీరాజ్య మిటీవలి కాలమున వెలనాటిలో విలీనమగుటతో, వెలనాటి చోడులకింద నామాత్య పదవుల నెఱపుచుండిరి.

కడపటి పరిచ్ఛేదమునఁ బేర్కొనఁబడిన దాడి ప్రముఖులలో "కామగాజు" మంత్రిగ నుండెను, గుంటూరుజిల్లా, సత్తెనపల్లి తాలూకా అమరావతి, అమరేశ్వర దేవాలయ శాసన మొకటి క్రీ. శ. 1129వ సంవత్సరపు సంక్రాంతినాడు (తనచే నిర్మింపఁబడిన ఇష్టకామీశ్వర దేవాలయ వినియోగార్థము) కమ్మనాటి రాయూరు వాస్తవ్యుడయిన కామనపెగ్గడ గొట్టెలను దానము

చేసినట్లు తెలుపుచున్నది.[38] ఇతని కుమారుడు, మాదిరాజు గూర్చి యితరాంశము లేవియు లేవు.

మాదిరాజు కుమారుడైన "ఈసనపెర్గ్గడ" వెలనాటి రాజైన కులోత్తుంగచోడ 2వ గొంకరాజు రాజ్యకాలమున క్రీ. శ. 1147వ సంవత్సరమున పల్నాడు తాలూకాలోని పెద్దకొడమగుండ్ల గ్రామమునందలి యుత్తరేశ్వర దేవాలయము నకు జెందిన గొడమ గూడగ్రిహారమువలన (నీసనపెర్గ్గడకు) చెల్లవలసిన రాజస్వమును అగ్రహార-దేవాలయముల యొక్కయు సన్యాసులు-విద్యార్థుల యొక్కయు వినియోగార్థము దానము చేసినట్లొక తెలుగు శాసనము తెలుపుచున్నది.[39] పల్నాడు తాలూకా, కారెంపూడి గ్రామమునందలి యంకాలమ్మ దేవాలయ శాసనములలో నొకటి పూర్వోక్త గొంకరాజుయొక్క ప్రధానియైన "ఈశనపెగ్గడ" కారెంపూండిలో భూరేశ్వర దేవాలయమును క్రీ శ. 1154వ సంవత్సరమున నిర్మించి, యందు దీపారాధనకయి 50 మేకలను దానముచేసినట్లు తెలుపుచున్నది. ఈశానశక్తియు, గల్యాణశక్తియు నీ దేవాలయ స్థానపతులుగ నియమింపబడినట్లు కూడ దెలుపుచున్నది.[40] బాపట్ల భావనారాయణ దేవాలయ శాసనములలో క్రీ. శ. 1155వ సంవత్సరమునాటి మఱియొక తెలుగు శాసనమున 2వ గొంకరాజు యొక్క మంత్రి "ఈశానపెగ్గడ భార్యయైన కామసాని" దీపారాధనకై యొక బంగారు "బిరుదుమాడ"ను దానము చేసినట్లు చెప్పబడి యున్నది.[41] ఇతని యల్లుడు, జక్కనరాజుయొక్క చేబ్రోలు

---

38 No. 252 of 1897.
39. No. 144 of 1913.
40 No 552 of 1909.
41. No 190 of 1897.

దానశాసనము నిదివఱకు వెలుఁగులోకి వచ్చినది. క్రీ శ. 1156వ నాటి యింకొక తెలుఁగు శాసనమున నీశానపెగ్గడ యల్లుఁడైన జక్కణ బాపట్ల భావనారాయణ దేవాలయమున దీపారాధనకై యొక బంగారు "బిరుదుమాడ"ను దానము చేసినట్లు చెప్పఁబడియున్నది.[42]

మైసూరు రాష్ట్రమునందలి షిమోగజిల్లా, షికార్పూర్ తాలూకాలో దొరకిన క్రీ శ. 1183వ సంవత్సరమునాటి యొక కన్నడ శాసనమున మురారిసోముని కుమారుఁడైన దాడెయ కటిగనాగయను నతఁడు యుద్ధము చేయుచు మరణించెనని చెప్పఁబడియున్నది.[43] వీరినిఁ గూర్చియు, పూర్వోక్త దాడి కామరాజు పరిభృతులఁ గూర్చియు వేఱొకచోట ముచ్చటింతము.

అమరావతి మల్లేశ్వర దేవాలయమున శక 1132వ సంవత్సరమునాటి యొక తెలుగు శిలాస్తంభ శాసనమున "విషుము సకర్తినండు దాడి కొమ్మిరడి తమ తండ్రి నారపరడికి తమ తల్లి నూంకసానికి...." అని మాతృకము చెప్పఁబడియున్నది.[44] సంక్రాంతినాటి దాన విశేషమునుఁ దెలుపుసట్టి యీ శాసనోక్త "దాడి కొమ్మిరడి" యను పదములలో "దాడి" యనున దింటి పేరనియు, "కొమ్మి" శాసనదాత పేరనియు విదితమగుచున్నది. "రడి" శబ్దము సంస్కృత "రాష్ట్రికూట" శబ్దభవము. "రాష్ట్రికూట" శబ్దము కొన్ని శతాబ్దములలో "రట్టగుట్టు", "రట్టగుడి", "రట్టోడ" "రట్టడ", రట్టడి", "రడ్డి", "రడి", "రెడి", "రెడ్డి", మున్నగు

---

42. No. 221 of 1897.
43. Ep. Carn., VII; SK. 245.
44. No. 314 of 1892.

రూపాంతరముల నందినది. ప్రస్తుతము "రెడ్డి" శబ్ద మొక జాతి పరముగ వాడుక చేయఁబడుచున్నను, పూర్వ ము, అనగా క్రీ శ. సుమారు 13వ శతాబ్దివఱకు నీ పదము పాలెగాడు, భూస్వామి, మొఖాసాదారు, మున్నగు నర్థములు కలిగి, తరువాత గ్రామాధికారులకును, శుల్కమును వసూలుచేయు నుద్యోగులకును నుద్యోగపరముగఁ బ్రయోగింపఁబడు చుండెడిది. చాలకాలము "రెడ్డి", "నాయక", "నాయుండు", "నేండు", "నేని" మున్నగు పదములు సమానార్థకములుగను, ఒకదానికొకటి ప్రతినామములు గను వాడుక చేయఁబడు చుండెడివి. [45]

కృష్ణాజిల్లా, నందిగామ తాలూకాలోని గుడిమెట్ట యను గ్రామమున నొక శిథిలమైన మసీదువద్ద నున్న ప్రాచీన కోట శిథిలములలోఁ గల యొక నాగ శిలాస్తంభ శాసనమున శక 1190వ సంవత్సర శివరాత్రినాడు కాకతీయ రుద్రమదేవి యొక్క పట్ట సాహిణి దాడి గన్నమ నాయకుఁడు గుడిమెట్ట విశ్వనాథ మహా దేవునికి హవిర్బలి-యర్చనాదులకయి, బేతవోలు కొందర, వనపురములలోఁ గొంత భూమిని దానము చేసినట్లు చెప్పఁబడి యున్నది. [46] గన్నమ నాయకుని శాసనములు గుడిమెట్టలో గన్పడు చుండుటచే నీతఁడు వెలనాటిపై యధికారిగ నుండెనని తెలియుచున్నది. [46-a] వెలనాడు ప్రస్తుత పు చందవోలు రాజధానిగ బూర్వోత్తరమున మహేంద్రగిరి వఱకును, దక్షిణమున కాళహస్తి వఱకును విస్తరించి యుండెను. [47]

---

45 Reddi Samchika, Rajahmundry, 1947, Pp. 7-9 and 97ff.

46. No. 314 of 1924.

46A. Kakatiya Samchika, Pp. 61.

47. J. A, H. R. S., XVIII, Pp 34.

ఱంతటి చేశ భాగమునకుఁ బరిపాలకునిగ నుండ నియమించుట కితఁడు రుద్రమదేవికెంత విశ్వాసపాత్రుఁడయి యుండినదియుఁ దెలియగలదు. ఈ గన్నమ నాయకుఁడు మారన కవి కృత మార్కండేయ పురాణమునకుఁ గృతిపతి యయిన నాగయ గన్న మంత్రి కంటె విలక్షణుఁడయిన వాఁడు.

నాయకశబ్ద – వాచ్యుఁడగుటచేత, గన్నమ వెలనాటిపై సామంత రాచపదవినిఁ బొందినట్లు తెలియుచున్నది. గుడిమెట్ట చాగి వంశపు రాజుల రాజధానిగ నుండెను. పూర్వోక్త గుడిమెట్ట శాసనము క్రీ. శ. 1268వ సంవత్సరము నాటి దగుట చేత నప్పటికి రుద్రమదేవి రాజ్య కాలమై యుండెను. కాకతీయుల వశము కాక పూర్వము గుడిమెట్ట సీమ చాగి మన్మరాజు యేలుబడిలోఁ నుండెను. క్రీ. శ. 1292వ సంవత్సరము నాటి యొక గుడిమెట్ట శాసనమున "చాగి రుద్రియ" నామము కాననగుచున్నది. పెద్ద అంబటి పూడిలో దొరకిన మఱి యొక శాసనమున నొక చాగి రాజు క్రీ. శ. 1305వ సంవత్సరమున గానసగుచున్నాడు; ఇతఁడు రుద్రియ త్యాగియే యయిన, గుడిమెట్ట చాగి వంశీయులు క్రీ. శ. 1305వ సంవత్సరము వఱకు రాజ్యము చేసినట్లు విదితమగును, [48]

కాని యీ ప్రాంతమున కాకతీయ సేనా నాయకుల శాసనములు క్రీ. శ. 1291వ సంవత్సరము వఱకు కాననగుటచే చాగి వంశీయులు కాకతీయులకు సామంతులై రుద్రాంబ కాలము వఱకు "దాడి" ప్రముఖులకు వశవర్తులయి యుండినట్లు

---

48. Ib, XIX, Pp. 44.

శాసనములు తెలుపుచున్నవి. గన్నమ నాయకుని వంశావళినిఁ దెలుపు శాసనములు కానరాలేదు, కాని డాక్టరు మారేమండ రామారావుగారు గన్నమ నాయకుని కుమారుడయిన సోమయ సాహిణి రుద్రిమదేవి రాజ్యాంత్య భాగమున బ్రిసిద్ధి కెక్కిన వాడని వ్రాసియున్నారు.[49] ఎట్లయిన, సోమయ సాహిణిఁ గూర్చియుఁ ద్వరలోనే చర్చించగలము.

గుంటూరుజిల్లా, పల్నాడు తాలూకా, పులిపాడు గ్రామము నందలి వేణుగోపాలస్వామి దేవాలయమునఁ గల శక 1209వ సంవత్సరము నాటి యొక శిలాస్తంభ శాసనమున కాకతీయ రుద్రదేవ మహారాజు యొక్క పుణ్యమునకై నల్లగోపాల దాసను నతఁడు గోపినాథ దేవాలయము నందు ప్రాకార, మండప, గోపుర, కోట, గరుడ గంభములను నిర్మించెననియు, నదే సందర్భమున, రాజపుత్రుఁడైన దాడి రుద్రదేవుఁడు కొంత భూమిని, సుంకములను, గానుగను దానము చేసిన ట్లును చెప్పఁబడియున్నది.[50] మహా మండలేశ్వరుఁడని వర్ణింపఁబడి యుండుటచేత నీ రుద్రదేవమహారాజు కాకతీయ ప్రతాపరుద్రుఁడే యనియు, దన మాతామహియు, మహారాజ్ఞియు నైన రుద్రమదేవికి రాజ్యాంగమున సహాయము చేయుచుండెననియు విదితమగుచున్నది. శాసనోక్త "దాడి రుద్రదేవుఁడు" రాజపుత్రుఁడని వర్ణింపబడియున్నాడు.

వాజ్మయ - శాసనాదులఁ బట్టి ప్రతాపరుద్రునికి రుద్ర దేవుఁడను కుమారుఁ డుండినట్లు మఱియే యితరాధారమును లభించలేదు. స్థానిక చరిత్రలఁ బ్రకారము ప్రతాపరుద్రునికి

---

49. Kakatiya Samchika, Pp. 61.
50. No. 26 of 1929-30.

జుట్టయ లంక గొంకారెడ్డి, వీరభద్రుడు నను పుత్రులుండినట్లు తెలియుచున్నది; ప్రతాప చరిత్రమున వీరభద్ర, విరూపాక్షులను నిరువురు పుత్రులుండిరని చెప్పబడియున్నది. మహమ్మదీయ చరిత్రకారులు నాగదేవుడను ప్రతినామముగల వినాయకదేవుడు కన్హా-లేక-కృష్ణనాయకులను పుత్రులుండినట్లు వ్రాసియుండిరి.[51] సరియైన వంశావళి లేకపోవుట శోచనీయము.

పూర్వకాలము రాజుల సామంతులు, మంత్రులు, మున్నగు వారలలో దాము రాజుల పుత్రులమని చెప్పుకొనెడి యాచార ముండెడిది. అట్టివారిలో దాడి రుద్రదేవుడొకడని యనుకొంద మనుటకు "రుద్ర" నామాన్వయుడగు నీతడు కాకతీయులకు సమీప బంధువై యుండెనేమి యను సందియ మొడము చున్నది. కాకతీయ వంశమున మువ్వురు రుద్రనామాన్వయు లుండిరి; మొదటి రుద్రదేవుడు (క్రీ. శ. 1158-1195), రుద్రాంబ (క్రీ. శ. 1258-1296), ప్రతాప రుద్రదేవుడు (క్రీ. శ. 1290-1326, సంయుక్త పరిపాలన కాలముతో సహా). "రుద్ర" యను నామకరణము నెవరికైనను జేయుగలిగి యుండినను, సన్నిహిత వంశములవారు తమ పూర్వుల బేర్లను దమ సంతతివారలకు నామకరణము చేయుట యాచారమై యుండుటచే, దాడి రుద్రదేవుడు ప్రతాపరుద్రుని బంధువర్గమునకు జెందిన వాడై యుండును, దాడివారలు కాకతీయుల రాజ్యకాలమున మహోన్నత దశకు వచ్చుటచేత నేదో యొక కులీనుడు, లేక, మాండలికుడు, లేక, సామంత రాచవంశీయునికి, జన్మించిన యిరువురు కన్యకలలో నొక యాపెను, బ్రతాపరుద్రుడును,

---

51. J. A. H. R. S., VII, Pp. 55.

కొండవకస్యకను దాడి రుద్రిదేవునిఁ దండ్రియునుఁ బరిణయమాడి యుండవలెను. అట్టి మాతృక సంబంధమయిన వావికృమమునసరించి దాడి రుద్రిదేవుఁడు రాజయొక్క కుమారుఁడని వర్ణింపఁబడి యుండవలయును.

ప్రియుఁడు, దాడి రుద్రిదేవుని, ప్రతాపరుద్రుడు తన సేనానాయకులలో ముఖ్యునిగ నియోగించినట్లు తోచుచున్నది. కర్నూలు జిల్లా, మార్కాపూర్ తాలూకాలోని త్రిపురాంతకము నందలి త్రిపురాంబాలయమున కాకతీయ ప్రతాపరుద్రుని రాజ్య కాలమునకుఁ జెందిన శక 1218వ సంవత్సరమునాటి యొక శిలాశాసనము కలదు; ఇందుఁ గొందఱు వర్తకులు ప్రతాప రుద్రునియొక్కయు, సకల సేనాధిపతియైన రుద్రదేవునియొక్కయు, ప్రధానమంత్రియైన పోచిరాజు పిట్టిరాజు యొక్కయు, పుణ్యమునకై సుంకములను దానము చేసినట్లు చెప్పఁబడి యున్నది.[52] గుంటూరు జిల్లా, పల్నాడు తాలూకా, "దుర్గి" గ్రామ వంకేశ్వరస్వామి దేవాలయ శిలాస్తంభమున నొక తెలుఁగు శాసనమున 2వ ప్రతాపరుద్రుని సేనానియైన రుద్రదేవుని రాజ్యకాలమున శక 1219వ సంవత్సరమున వంకేశ్వర దేవాలయ వినియోగమునకయి గొంగూల పోచినాయుండు భూదానము చేసినట్లు చెప్పఁబడియున్నది.[53] అదే సంవత్సరమున ప్రతాప రుద్రుని మంత్రియైన రుద్రదేవుని రాజ్యకాలమున దుగ్గ్యగ్రామ గోపినాథస్వామి దేవాలయ వినియోగమునకై గొంగూల పోచినాయుండు మఱియొక భూదానము చేసినట్లు వేరొక శాసనము

---

52. No. 45 of 1909.
53. No. 570 of 1909.

తెలుపుచున్నది.[54] రుద్రదేవుఁడు మొదట సకలసేనాధిపతిగనుఁ, దనువాత కర్రిముముగా సేనానిగను, మంత్రిగను స్థానవ్యత్యయమును బొందుట ప్రతాపరుద్రుని రాజ్యాంగసూత్రములననుసరించియుండెను. 'ఇతరస్థలములందలి ప్రతినిధుల నొక చోటినుండి మఱియొకచోటికి తఱచుగ మార్చుచు, దానును స్వయముగ వారి ప్రవర్తనలను చారుల ముఖమున గన్గొనుచు నీత డనేకవిధముల నౌచ్యోగిక సామర్థ్యము నభివృద్ధిపరచుచుండెను', [55] అందుచేత రుద్రదేవుఁడు తన పదవులలో మార్పులఁ బొందుచుండెను.

గుంటూరు జిల్లా, పల్నాడు తాలూకా, గమలపాడు గ్రామమునందలి శిథిలమయిన 'శాంభు' దేవాలయమునందొక నందిస్తంభమునఁ గల శక 1213వ సంవత్సరమునాటి యొక తెలుఁగు శాసనమున మల్లికార్జున నాయకుని పుణ్యమునకై "దాడిపోచ" యను నతఁడు భూమిని దానము చేసినట్లు తెలుపఁబడియున్నది, [56] ఈ శాసనమునందలి వ్యక్తి లెవరయియుండినదియుఁ దెలియరాకున్నది.

హొయసల కాకతీయ రాజుల కాలపు శాసనములలోఁ దఱచుగ దాడిసోమ నామాభిదులగు దండనాయకులు, లేక సాహిణులయొక్క సాహసౌదార్య సుగుణములు వర్ణింపఁబడినవి. అట్టి వారికి మూలపురుషుఁడయిన సోమాఖ్యుఁడొకఁ డుండియుండినట్లు గ్రహింపఁ దగియున్నది; ఇతఁడు మిగుల జనప్రియుఁడును,

---

54. No. 572 of 1909.
55. Kakatiya Samchika, Pp. 87-8.
56. No. 39a (App. B) of 1929-30.

దన కుటుంబమునఁ బ్రేమాస్పదుఁడును, నయియుండుటచేత నితని నామమునఁనే యితని వంశీయు లనేఁకులు నామకరణము చేయఁబడుచుండిరి. ఈ మూలపురుషుడే "మురారిసోము" డని యింతవరకు లభించిన శాసనములఁ బట్టి తెలియుచున్నది. ఇతని కుమారుఁడు, "దాడియ కాటిగనాగ", తన పుత్త్రునికిఁ దన తండ్రి పేరిట నామకరణము చేసియుండెను. కాటిగనాగుఁడు సాధారణ సైనికోద్యోగుడుగ నుండినట్లిదివరలో తెలిసికొంటిమి.

సుమారు క్రీ. శ. 1200 సంవత్సరమునాటి కన్నడ శాసన మొకటి బెంగుళూరు జిల్లా, ఆనెకల్ తాలూకాలో లభించినది. ఇందుఁ గొందఱు వర్తకులు "వీరకొడియార్" అను వీరధ్వజలాంఛితులనియు, వీరు "18 దేశము" నకుఁ జెందిన వారనియు, వీరు "పారంగలని" యను స్థలమున నొక భవనమునుఁ గట్టి, దానిని "సోమెయమంతిరి" కిచ్చినట్లును, తాము దేశముకొఱకును, తమ 500 (స్వాముల) కొఱకును, (పాటుపడెదమని) పరిమాణము చేసినట్లు చెప్పఁబడియున్నది. 57

ఈ శాసన సంపాదకులయిన లూయిరైస్ బొరగారీ శాసనము సుమారు క్రీ. శ. 1200 సంవత్సరమునకుఁ జెంది యుండినట్లు అంచనాగఁ గొలనిర్ణయము చేయుచు, దానికొక ప్రశ్నవాచక చిహ్నము నుంచిరి. శాసనదాతలఁ బరిమాణ షరతులనుఁ బట్టి చూడ, దేశ మప్పటి కేదోయొక యుపద్రవము నకు లోనై యుండినట్లును, మంత్రిగ నియోగింపఁబడిన సోమయ అట్టి పరిస్థితి నెదుర్కొనజాలిన వాడగుటంజేసి, వారి కృతజ్ఞతకు

---

57. Ep. Carn., IX, An. 67.

సూచనగ భవనమును నిర్మించి యిచ్చినట్లునుఁ, దెలియుచున్నది. క్రీ. శ. 1190వ సంవత్సరమున పశ్చిమచాళుక్య నాల్గవ సోమేశ్వరుని రాజ్యకాలమున జరిగిన (తిరుగుబాట్లు) యుద్ధములలో సోమేశ్వరుఁ డోడిపోవుటతో నతని సామంతులలో నొకడయిన రెండవ హొయసల బల్లాళుఁడు స్వతంత్రించి తన సామ్రాజ్యపు ఉత్తర సరిహద్దు మలప్రభ, కృష్ణానదులవరకు విస్తరింపఁ జేసెను.[58] శాసనోక్త సోమయ మంత్రి యీ మార్పు కాలమునకుఁ జెందియుండెనని స్పష్టమగుచున్నది.

సోమయ మంత్రినిఁగూర్చి యితరాధారములతోఁ గొంత సమన్వయము చేయవలసియున్నది. పల్నాటి యుద్ధము (క్రీ. శ. 1176-1182వ సం॥మధ్య కాలము) నకుఁ బిమ్మట నేర్పడిన 77 గురు పద్మనాయకుల సాంఘిక సంస్థకు సరియయిన రాజాదరణము లేకపోయెను. బ్రహ్మనాయని జాతీయోద్యమము (National Movement) బ్రాహ్మణ, క్షత్రియ, రెడ్డి, వెలమ, కాయస్థాది వివిధజాతుల వీరపురుషుల సమ్మిశ్రిమ మగుటచే నా కాలపు మహాసంఘముతో నీ నూతన సంస్థ సమాహితమగుట, కాకతీయ గణపతిదేవుని కాలమువఱకు, దుస్తరమాయెను. ఈలోఁగా పద్మనాయకులలోఁ గొందఱు పరిస్థితులఁబట్టి యెవరికిఁ తోచిన దారిని వారు తొక్కిరి.[59] అట్టివారిలో "దాది నాగదేవుని సమాదేవుఁ" డొకడు.

దాది నాగదేవుని సమాదేవుని నామము శ్రీయుత వడ్డాది అప్పారావుగారి యొద్దనున్న వెలుగోటివారి వంశావళి

---

58. K. A. N. Sastri; Op. Cit., Pp. 191.
59. కాకతీయ సం., పు, 31.2.

వ్రాతప్రతిలో 15 సంఖ్యతమయిన పద్మనాయకునిగఁ గాన
నగునట్లు రెడ్డిసూచిక-సంపాదకీయ వ్యాసమున (పు. 6) శ్రీయుత
అప్పారావు పంతులుగారు వ్రాసియున్నారు. దాడి నాగదేవుని
సమాదేవుండు [59a] అనగా నాగదేవుని కుమారుడయిన
సమాదేవుఁడు. ఈనామము పల్నాటి యుద్ధానంతరము తయారయిన
పద్మనాయకుల పట్టికలోఁ జేర్పఁబడి యుండుటచే నాగదేవుఁడు
పల్నాటియుద్ధమున మరణించినట్లు స్పష్టమగుచున్నది. లేకున్న
నాగదేవుని నామము ప్రత్యేకముగ వ్రాయఁబడి యుండును.
ఈ నాగదేవునిఁ బూర్వోక్త "కాటిగనాగ" నిగ సమన్వయింప
నగును; యిందలి సమాదేవుని "దాడియ కాటిగనాగ" ని
పుత్రుడయిన "సోమయమంత్రి" తో సమన్వయింప నగునని
తెలిసికొనగలము. "సమా", "సోమయ", నామములలో
"సోమ" శబ్దము గ్రామ్యమున జనసామాన్యముయొక్క
యుచ్చారణ వైఖరినిఁబట్టి క్రమముగ "సొమా", "సమా"
యను రూపాంతరముల నందినది. కాని సోమదేవుఁడనునది
సరియయిన నామమని గ్రహింపఁ దగియున్నది.

తండ్రి పల్నాటి యుద్ధమున మరణించుటతో, నాయుధోప
జీవియగు సోమయ, లేక సోమదేవునికి సంఘముయొక్క కాని,
సమకాలీన రాజులయొక్క కాని యాదరణము లేమింజేసి,
యితఁడు చేరువనే విజృంభించుచున్న హొయసల రాజ్యమునఁ
దన యదృష్టము నభివృద్ధిచేసికొనఁ గర్ణాటదేశమునకుఁ బోయెను.
"దాడియ కటిగనాగు" ని చరమశాసనమును లిఖింపఁజేసిన వాని

---

59 a. మూలమున "దాది" యను రూపము కలదు. దీనినిగూర్చి
యిదివఱకె చర్చించి యుంటిమి.

పేరు లభింపలేదు; కాని సందర్భములఁబట్టి చూడ సోమదేవుఁడు, లేక, యిటీవలి కాలపు, "సోమయమంత్రి" యే యీ చరను శాసనమునుఁ దన తండ్రి యుద్ధముచేయుచు మరణించినట్లు, లిఖింపఁ జేసెననుట విదితము. పల్నాటియుద్ధము క్రీ. శ. 1176-82 సంవత్సరముల మధ్యను జరిగియుండుటచేతను, యీ యుద్ధమయిన తరువాత సుమారు రెండు సంవత్సరములవఱకు, అనగా కాకతీయ గణపతిదేవుని మధ్య రాజ్యకాలమువఱకు, పద్మనాయకులకు సరియైన ప్రాపు లేకపోవుటయు, దాడియ కటిగనాగునిఁ గూర్చిన చరమ శాసనము క్రీ. శ. 1183వ సంవత్సరమునాటి దగుటచేతను, బూర్వోక్త సమన్వయము సరియైనదని గ్రహింప నగుచున్నది.

సోమయ హొయసల రాజ్యమునకు వచ్చు సరికి (అనగా క్రీ. శ. 1183వ సంవత్సరమునాడు) రెండవ హొయసల బల్లాళుఁడు తన యేలికయయిన పశ్చిమ చాళుక్య నాగ్గవ సోమేశ్వరుని బారినుండి తప్పించుకొని స్వతంత్ర రాజ్యమును స్థాపించుటకుఁ దీవ్ర ప్రియత్నములు చేయుచుండెను; అనేక యుద్ధములలోఁ దన ప్రత్యర్థుల నోడించి సుమారు క్రీ. శ. 1190వ సంవత్సరమునాటికి స్వతంత్రుఁడై తన రాజ్యము నుత్తరమున మలప్రభ, కృష్ణా నదులవఱకు విస్తరింపఁ జేసెను. తరుణ వీరుడయిన దాడి సోమదేవుఁడు, లేక, సోమెయ, యీ సమయోచితావకాశములఁ బురస్కరించుకొని 2వ బల్లాళ నాశ్రయమున యుద్ధములలోఁ బాల్గొని, దన యేలిక మెప్పును వడసి యచిరకాలములోనె మంత్రిపదవి నందెను. పరిశీలనా సౌకర్యార్థ మితనిని రెండవ సోమయ యనియు, మురారి

సోముని మొదటి సోమయ (సోమయ I) యనియు, యిట్లే యితర సోమనామాఖ్యలఁ గూడ కృమముగ సాంకేతికములఁ బ్రికారము పేర్కొందము.

సోమయ మంత్రి పిన్న నాటనే తండ్రినిఁ గోల్పోయి, జీవితయాత్రఁ గడపుటలో ననేక కడగండ్లకు లోనయి, హొయసలుల నాశ్రయించి, కాలోచిత సందర్భములలోఁ దన బుద్ధి, బల, పరాక్రమముల వినియోగపఱచి, యనేక సమరవిజయ ప్రశస్తి సహితుఁడై, మువ్వురు పుత్రులను, నిరువురు కుమార్తెలఁ గలిగి, "కుమారగండరకోవ" యను బిరుదమునుఁబొంది, క్రీ. శ. 1265వ సంవత్సరమునకుఁ బూర్వమే మహాప్రధాని యైనట్లు శాసనములఁ బట్టి సమన్వయింప వలనుపడుచున్నది.

కృష్ణాజిల్లా, నందిగామ తాలూకాలో గుడిమెట్టకోట శిథిలములలో దొరకిన యొక శిలాస్తంభమునఁగల శక 1213 (=క్రీ. శ. 1291) వ సంవత్సరమునాటి తెలుఁగు శాసనమున గాకతీయ ప్రతాపరుద్రుని "సకల సేనాధిపతి మహాసాహిణి దాది సోమయ సాహిణి, (తన) తండ్రి పెద్దయ సాహిణిం గారున్న" విశ్వనాథ మహాదేవుని వినియోగార్థము కొన్ని భూముల దానము చేసినట్లు చెప్పఁబడియున్నది.[60] ఇందలి సోమయసాహిణిని మూడవ సోమయ (సోమయ III) యని యందము. ఇతఁడు "సకల సేనాధిపతి మహాసాహిణి" యగుసరికి 35 యేండ్లు వయస్సుఁ గలవాఁడయిన నను యుండవలెను, అనగా 1291-35=1256వ సంవత్సరమున జన్మించి యుండవలెను. అట్లైన నితని తండ్రి పెద్దయ కనీసము 30 యేండ్ల ప్రాయము

60. No 318 of 1924.

కలవాడైనపుడు 3వ సోమయ జన్మించి యుండవలెను. అందుచే పెద్దయ సుమారు క్రీ. శ. 1226వ సంవత్సరమున జన్మించినట్లు గ్రహింపనగును. 2వ సోమయకు "పెద్దయ" జ్యేష్ఠకుమారుడై యుండవలెను, అందువలన నితనిని "పెద్దయ" యను మాఱు పేరు (Nick-name) నఁ బిలుచుచు రాగ నదియే జన్మనామముగ నిలిచిపోయినట్లు తెలియుచున్నది. వాడుకప్రకారము పెద్దయ తన కుమారునికి, దన తండ్రిపేరను, సోమయ యని నామకరణము చేసెను.

సోమయ (II) తన రెండవ కుమారునికి "గన్నమ" యని నామకరణము చేసెనని గ్రహింపనగును. ఈ "గన్నమ" యే పూర్వోక్త గుడిమెట్ట శాసనమునఁ బేర్కొనఁబడిన కాకతీయ రుద్రమదేవియొక్క పట్టసాహిణి దాడి గన్నమ నాయకుఁడు. గన్నమనాయకుఁడు కూడ తన కుమారునికిఁ దన తండ్రిపేరను సోమయ యని పేరు పెట్టెను. ఇతనిని "సోమయ (IV)" అని యందము. 4వ సోమయ కాకతీయ రుద్రమదేవి రాజ్యాంత భాగమునఁ బ్రసిద్ధికెక్కినవాడు. ఇతడు 2వ ప్రతాపరుద్రుని రాజ్యకాలమున కాయస్థ సామంతులగు త్రిపురాంతకాంబ దేవాదుల విద్రోహమును నణంచి, చక్రవర్తి యాజ్ఞానుసారము క్రీ. శ. 1304–1313 సంవత్సరముల నడుమ గండికోట సీమకుఁ బట్టసాహిణిగ నుండి గండికోట దుర్గమును స్వాధీనపఱచుకొని, యా దుర్గమునుఁ బరిపాలించుచుండెను. క్రీ. శ. 1313–14వ సంవత్సరమున జరిగినఁ దిరుగుబాటులో బట్టసాహిణి, సోమయ, మరణించుటతో నతనికిఁ బిమ్మట ప్రతాపరుద్రుని కుమారుడైన

జుట్టయ లంక గొంకారెడ్డి గండికోట దుర్గాధిపత్యమును వహించెను.[61]

2వ సోమయకు "సింగయ" యను కనిష్ఠపుత్రుడొక డుండెను.[62] ఇతనిని సోమయ తనవద్దనె యుంచి యుద్ధ నైపుణ్యమున శిక్షగఅపుచుండెను. వీరిరువురు హొయసలులవద్ద నున్నతోద్యోగములఁ జేయుచుండ, పెద్దయయ్య, గన్నమయ్య, వారి సంతతివారును హొయసలులకుఁ గూర్చు మిత్రులయిన కాకతీయులయొద్ద సైనికోద్యోగములఁ జేయుచుండినట్లు ముందు తెలిసికొని యుంటిమి. యుద్ధ నైపుణ్యమున బ్రఖ్యాతిఁగాంచిన నీ కుటుంబమున నందఱును సైనికోద్యోగులుగ నియోగింప బడుచుండిరి. నేలంజిల్లా, ధర్మపురి తాలూకా, అధమకోట గ్రామమునందలి పరమేశ్వర ముడైయర్ దేవాలయ ప్రాకారము నందలి హొయసల వీరసోమేశ్వరుని కాలమునాటి యొక తమిళ శాసనమున వీరసోమేశ్వరుని యొక్కయు, సోమయ దండనాయకుని యొక్కయు, పుణ్యమునకుగాను, పూర్వోక్త దేవాలయ వినియోగార్థము కొంత భూమి దానము చేయఁబడినట్లు చెప్పఁబడి యున్నది.[63] ఈ శాసనమున సింగయ దండ నాయకుని నామము కాననగుచున్నది. ఈ శాసనము సుమారు క్రీ. శ. 1250వ సంవత్సర ప్రాంతపుదని తెలియుచున్నది. సింగయ దండనాయకుడు 2వ సోమయ పుత్రుఁడని నిర్ణయింప నగును; యితఁడు క్రీ. శ. 1250వ సంవత్సరమునాటికి దండనాయకుఁడయి యుండుటచే, క్రీ. శ. సుమారు 1230వ

---

61. కాకతీయ సం,, పు. 61, 105.
62. Ep. Carn. V (i), Ak. 149.
63. No. 203 of 1910.

సంవత్సరమున జన్మించి యుండవచ్చును. అప్పటికే 2వ సోమయ చాల వృద్ధుడగుటచే సింగయకు జిన్ననాటనుండి దండనాయక పదవిలో శిక్షణ మొసగ నారంభించెను. సోమ నామధేయుడగు కుమారుడొకడు సింగయకుగూడ నుండెను; యితనిని 1వ సోమయ యని బేర్కొందము.

2వ సోమయ కుమార్తెలలో నొక యాపెను "కుమార దొర భక్కరె దణ్ణాయకు" ని కిచ్చి వివాహము చేసినట్లు, బెంగుళూరు జిల్లా, కాకాహల్లి తాలూకాలో హొయసల (3వ) వీర నరసింహదేవుని రాజ్యకాలపు, క్రీ. శ. 1277వ సంవత్సరమునాటి యొక శాసనము తెలుపుచున్నది.[64] "దొరభక్కరె" మహాప్రధానిగనుగూడ వర్ణింపబడి యున్నాడు. కుమార్తె పేరు లభింపలేదు.

సోమయ మరియొక కుమార్తెను "పెగ్గడెనాయకు" నికి "రక్కమ్మదేవి" యందు జన్మించిన సోమదండాధిపుడు, లేక, సోమదణ్ణాయకుని కిచ్చి వివాహము చేసినట్లు క్రీ. శ. 1267వ, క్రీ. శ. 1276వ సంవత్సరముల నాటి శాసనములను బట్టి తెలియుచున్నది.[65] తిరుచినాపల్లి జిల్లా, కులిత్తలై తాలూకాకు జెందిన శివాయగామ శివపురీశ్వర దేవాలయ తమిళ శాసనము లలో, క్రీ. శ. 1250వ సంవత్సరమునాటి కివ రాజేంద్ర చోళదేవుని కాలపు శాసన మొకటి రాజగంభీర వలనాడులోని యుపమండలమైన కురుకైకానాటి "తిరుమాణిక్కమలై ఉడయ నాయనార్" దేవాలయ పరిస్థితుల బరిశీలించుట కొక విచారణ

---

64. Ep. Carn, IX, Kn. 72.
65. Ib, IV, Kn. 12; Ib, III (I) Tn. 97,

సంఘము నేర్పాటు చేసినట్లు తెలుపుచున్నది. [66] ఈ విచారణ సంఘమున హొయసల వీరసోమేశ్వరుని మహాప్రధానియైన "మండలీక మురారి అళియ సోమయ దండనాయకుఁ" డధ్యక్షత వహించినట్లు తెలియుచున్నది; ఈ నామమునందలి "అళియ" (=అల్లుఁడు) శబ్దమునుఁబట్టి యితఁడు దాడి (2వ) సోమయ యొక్క- మఱియొక కుమార్తెనుఁ బెండ్లాడినట్లును, పెద్దడె నాయకుని పుత్రిడయిన సోమ దండాధిపుఁ డితడేయనియును సమన్వయింప నగును.

2వ సోమయ కుమారులయిన పెద్దయ్య, గన్నమల యొక్కయు, 3వ సోమయ యొక్కయు చరమావస్థ లెట్లుండెనో తెలిసికొనుటకు వలయు నాధారములేమియు లభింపఁ లేదు, కాని వీరలు సామంతుల తిరుగుబాట్లలోను, మహమ్మదీయుల దండ యాత్రలలోను గతించియుందురు. కూటస్థ (2-వ) సోమయ హొయసల 3వ నరసింహుని రాజ్య కాలము వఱకు మహాప్రధానిగ నుండి యుండినట్లు క్రీ. శ. 1265, 1272, సంవత్సరములకుఁ జెందిన శాసనములఁ బట్టి తెలియుచున్నది. [67] సేలం జిల్లా, ధర్మపురి తాలూకాలోని అధమకొట్టై గ్రామ సోమేశ్వర దేవాలయము నందలి యొక తమిళ శాసనమున 79 మండలముల వాస్తవ్యులును, తగడై నాడు, పురమలై నాడులలోని దేవాలయ సుంకములను హొయసల సోమేశ్వరుని యొక్కయు, సోమయ దండనాయకుని యొక్కయు శరీరారోగ్యాభివృద్ధికొఱకు దానము చేసినట్లు చెప్పఁబడియున్నది. [68] ఈ శాసనము క్రీ. శ. 1248వ సం.

66. No 49 of 1913.
67. Ep Carn, VI, Cm 89, III (I), Tn 22.
68. No. 205 of 1910.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.N.M. LIBRARY
Acc.

సంవత్సరమునాటి దగుటచే నప్పటికే వృద్ధులయిన రాజు యొక్కయు, సోమయ దండనాయకుని యొక్కయు నారోగ్యాభి వృద్ధినిఁ బ్రిజలు కోరుట సహజము. సోమయ క్రీ. శ. 1272వ సంవత్సరమునకుఁ బూర్వమె శతాయువై, యిదే సంవత్సరమున దివంగతు డయియుండును.

2వ సోమయకు దాయాదులయిన మజీయొక దాడి కుటుంబమునుఁ గూర్చి కొంత తెలిసికొనిన పిమ్మట కర్ణాట దేశమున దాడి వారి వృత్తమునుఁ గూర్చి చర్చింతము.

గుంటూరు జిల్లా, సత్తెనపల్లి తాలూకా, గుడిపూడిగ్రామ శిథిల భీమలింగస్వామి దేవాలయ శిలాస్తంభ శాసనమున క్రీ. శ. 1312వ సంవత్సరమున మహామండలేశ్వర కాకతీయ ప్రతాపరుద్రదేవ మహారాజులవారి యభివృద్ధినిఁ గోరుచు "రాయపట్టసాహిణి దాడి వీరయ నాయంకులు" బ్రాహ్మణులకుఁ గొన్ని భూములను దానము చేసినట్లు చెప్పఁబడియున్నది. [69]

ఈ వీరయ నాయకుఁడు, నెల్లూరు జిల్లా, పొదిలి తాలూకా, పొదిలిగ్రామ నిర్మలేశ్వర దేవాలయ స్తంభశాసనమున గాననగుచున్నాడు. ఈ శాసనమున "దాడి పోతయ సాహిణిం గారికిని, లక్కమాంబకును, సుపుత్రుడయిన వీరయసాహిణిం గారి కుమారుడు పోతయసాహిణి" యని చెప్పఁబడియున్నది. [70] ఈ పోతయ (II) "శ్రీమతు విరయదేవ చక్రవర్తులకు సామంతుడై"

---

69. No 398 of 1926.

70. Butterworth & Venugopal Chetti ; Nellore Inscriptions, III, Podili, No. 37, Pp. 1200-01.

యుండినట్లు తెలియుచున్నది. పోతయసాహిణి యానతినిఁ గొన్ని భూముల "పొదియల స్థలము"న దానము చేయబడినట్లో శాసనము తెలుపుచున్నది.

నెల్లూరు జిల్లా, దర్సి తాలూకా, దర్సి గ్రామమునఁ గల ఆంజనేయ విగ్రహ శిలాశాసనమున, శక 1235 (= క్రీ. శ. 1313) వ సంవత్సర కార్తికపౌర్ణమినాడు, "శ్రీమా మండలేశ్వర కాకతీయ ప్రతాపరుద్రదేవ మహారాజ మల్లినందేవనంగారి" సామంతుఁడుగ నుండిన "పోతయసాహిణింగారి" యానతిని త్రిపురాంతక గ్రామమునందలి త్రిపురాంతక మహాదేవుని నినియోగార్థమై తన యేలికయొక్క ఆయురారోగ్యైశ్వర్యాభి వృద్ధికిగాను, తోటవేయుటకు దర్సి, పొదకమూరు గ్రామములలో భూములను దానముచేసినట్లు చెప్పఁబడియున్నది.[71]

ఈకడపటి శాసనమున ప్రతాపరుద్రుఁడు మండలేశ్వరుఁడుగ వర్ణింపఁబడి యున్నాడు. క్రీ. శ. 1310-11వ సంవత్సరములలో దేవగిరి యాదవ రాజ్యమును, హొయసల బల్లాళుని రాజ్యమును, కాకతీయ ప్రతాపరుద్రుని రాజ్యమును మహమ్మదీయుల దండయాత్రలకు లోనయ్యెను. ఈ యుద్ధములలో నలాఉద్దీన్ సేనాని యయిన మలిక్‌కాఫుర్ కొల్లగొనిన 12,000 గుఱ్ఱములును, 96,000 మణుగుల బంగారము, అనేక పెట్టెలలో బదిలపఱుపఁబడిన ముత్యములు, వజ్ర, వైడూర్యాది రత్నములు, నాణెములు మున్నగునవి, 312 ఏనుగులపైని, 1000 లొట్టియలపైని వేసుకొని క్రీ. శ. 1311వ సంవత్సరమున డిల్లీకిఁ దిసికొని

---

71. Ib., I, Darsi No. 19, Pp. 296-7.

పోయెను.[72] దేశమున నెల్లరును దుఃఖసముద్రమున మునిగి యుండిరి. రాజదోహ లిదియె యదనని తమ నాయంకరములలో స్వతంత్రమునఁ బ్రకటించిరి. అరాచకము ప్రబలియుండినను, ప్రతాపరుద్రుఁ డప్పటికిఁ దన వశమున నుండిన కడప, కర్నూల్, నెల్లూరు, గుంటూరు మండల ప్రదేశమునఁ బ్రజల కష్టముల నారయుచు, భండారము మహమ్మదీయుల దోఁపిడి వలన విశేషముగ సన్నగిలి యుండుటచే, నొకవంక రాజద్రోహుల విప్లవముల నణచుచు, నర్థికస్థితి నభివృద్ధి చేయుటకు కడప, కర్నూలు మండలములందలి యడవుల నిర్మూలించి, భూమి కృషియోగ్యమగునట్లు చేయించి, వివిధ ప్రాంతములనుండి వలస వచ్చిన ప్రజలకు వృత్తులఁ బ్రసాదించి యనేక గ్రామములను నిర్మాణము చేయించెను.[73] ఇట్టి వెన్నియో సంస్కరణములను ప్రతాపరుద్ర డమలుపఱచెను.

దాడి పోతయసాహిణి యీ యకాల ప్రళయావస్థయందు దన యేలికయైన ప్రతాపరుద్రుని కాయురారోగ్యైశ్వర్యాభివృద్ధి కలుగుటకు గాను పరమేశ్వరునిఁ బ్రార్థించుచు, బూర్వోక్త దానములఁ జేసెను. మహాశూరుడును, రాజభక్తిపరాయణుడు నగు పట్టసాహిణి దాడి 4వ సోమయ నాయకుఁడు కూడ నిదే (క్రీ. శ. 1313-14) సంవత్సరమున గండికోటసీమ విప్లవమునఁ బరమపదించెను. ఈ మహావీరుల వృత్తములఁ దెలుపు శాసనములు పోతయకుఁ బిమ్మట కానరామించేసి, క్రీ. శ. 1323వ సంవత్సరమున నేకశిలానగర సామ్రాజ్య మస్తమించుటతో

---

72. Sewell & Aiyangar: Historical Inscriptions of Southern India, Madras, 1932, Pp. 175 ff.
73. కాకతీయ సంచిక, పు. 73.

దాడి వీరుల ప్రతిభ ఆంధ్రదేశమున నంతరించిపోయినది. కాని కర్ణాటదేశమున వీరి ప్రతాపము విజయనగర సామ్రాజ్య ప్రారంభ కాలమువఱకు కాననగుచున్నది.

దాడి పోతయసాహిణియొక్క శాసనములు నెల్లూరు మండలమునఁ గానవచ్చుటచేత నితఁడు తూర్పు పాకనాడునకు రాజప్రతినిధిగ నియోగింపఁబడినట్లు తెలియుచున్నది.[74] నెల్లూరి ప్రాంత దేశము తూర్పు పాకనాడని పేర్కొనుచుండిరి. ఈ దేశమునకుఁ గొన్ని శాసనములలో "పూ(ం)గీ విషయ" మను సంస్కృత నామము కలదు. పూగీ యనఁగా, పోక (చెక్క). దీని నఱవములో "పాక్కై" యందురు. నెల్లూరు వఱకును బూర్వ మఱవభాష వ్యాపించి యుండుటచే నెల్లూరిలో నున్న పూర్వ శాసనము లించుమించుగా నన్నియు నఱవభాషలో నున్నవి. వానిలో నీదేశము "పాక్కై" నాడని వర్ణింపఁబడెను. దానికిఁ దెనుఁగు రూపాంతరము "పాఁకనాడు".[75]

పూర్వోదాహృత పొదిలి శాసనమున దాడి పోతయసాహిణి వీరయసాహిణింగారి కుమారుఁడనియు, దాడి పోతయసాహిణిం గారి మనుమఁడనియు, జెప్పఁబడి యున్నది. గుడిపూడి శాసనమునఁ బేర్కొనఁబడిన "రాయపట్టసాహిణి దాడి వీరయ నాయంకులు" ను, పొదిలి శాసనోక్త వీరయసాహిణియు నొకే వ్యక్తిగఁ సమన్వయించుటలో బ్రమాద మేమియు లేదని మా యభిప్రాయము. గుడిపూడి, పొదిలి, దర్శి శాసనములనుఁ బట్టి వీరయనాయకుడును, పోతయసాహిణియు సమకాలిక

---

74. Ib., Pp. 86.
75. ఆం. సా. ప. ప,, సం, VIII, పు. 364–5.

లగుటచేతను, పోతయ తండ్రియైన వీరయసాహిణి "ఆఱువేల నాడు" నకుఁ బ్రతినిధిగ నియోగింపఁ బడునట్లును, సమీపస్థ పూర్వ పాకనాటికిఁ దన కుమారుఁడు, పోతయనుఁ బ్రతినిధిగ నియోగింపఁ బ్రతాపరుద్రునితో నేర్పాటు చేయించినట్లును, గ్రహింపనగును. ఈ నాడుల పరిమితి, సరిహద్దులు, తఱచుగ మార్పుల నందుచుండెను. ఎట్లయిన గుడిపూడి, గుంటూరు మండలమున సత్తెనపల్లి తాలూకాలోని దగుటచేత నిది యార్వేలనాడు (= సంస్కృత - షట్సహస్ర విషయము) గ సమన్వయింపనగును. సత్తెనపల్లితాలూకా, గుంటూరుతాలూకాలోఁ గొంత భాగమును గలసిన దేశమునకుఁ బూర్వ మాఱువేల దేశమని పేరుండెడిది. ఈ దేశమును బట్టియే యాఱువేలవారను సంజ్ఞ యాఱువేల నియోగులకుఁ గలిగినది.[76] మొదటి పోతయసాహిణి, వీరయసాహిణి, 2వ పోతయసాహిణి యీ మువ్వురి కాలనిర్ణయము చేయుదము.

2వ పోతయ సాహిణి పదవి నందు నాటికి, 35 యేండ్ల ప్రాయపు వాడయినచో, అతని తండ్రియైన వీరయసాహిణి (2వ పోతయ జన్మకాలమునాటికి) 25 సంవత్సరముల ప్రాయము కలవాడై యుండవలయును. ఇట్లు చూచిన వీరయ క్రీ. శ. 1253వ సంవత్సరమున జన్మించి యుండవలెను. ఇట్లే సరాసరిని మొదటి పోతయసాహిణి జన్మకాలము క్రీ. శ. 1193వ సంవత్సరమయి యుండవలయును. అట్లయిన సైనిక పదవి నందు సరికి కాకతీయ గణపతిదేవుని రాజ్యకాలమై యుండును. కాకతీయ రుద్రమదేవి రాజ్యకాలమున నొక పోతినాయకుఁ డామెకు సామంతుఁడుగ

---

76. Ib , Pp. 365.

నుండినట్లు తెలియుచున్నది. పొదిలి శాసనమున బేర్కొనబడిన మొదటి పోతయసాహిణిని సామంత పోతినాయకునితో సమన్వయింపనగును. ఈసీనాని క్రీ. శ. 1277వ సంవత్సరములో రాచూరులో నొక యాలయమును నిర్మించి యనుమకొండనాడులో నొక గ్రామమును దానము చేసెను.[77] వీరయసాహిణీయు, 2వ పోతయసాహిణియు క్రీ. శ. 1323వ సంవత్సరమున జరిగిన మహమ్మదీయ దండయాత్రలో సమసియుందురు. గుడిపూడి, పొదిలి శాసనములలో బేర్కొనబడిన వీరయసాహిణికిని, క్రీ. శ. 1005వ సంవత్సరమునాటి రాజరాజచోళుని లీడెక్ శాసనమున బేర్కొనబడిన దాడి వీరచోళునికిని వంశపరంపరా గతమయిన సంబంధ మేదైన యుండెనను విషయ మింకను మృగ్యము. కూటస్థుల యొక్కయు పూర్వుల యొక్కయు నామములఁ దమ సంతతివారలకు నామకరణము చేయు నాచార మనాదిసిద్ధముగ నున్నందున దాడి వీరయసాహిణి దాడీ వీరచోళుని వంశీయుఁడగుట యొక వింతకాదు. కాని వీరిరువురకును మధ్య సుమారు రెండు శతాబ్దముల యంతరముండుటచేత నీ సందర్భమునఁ గడసారి మాట చెప్పుట సుసాధ్యముకాదు. ఇఁక 2వ సోమయ కుమారుడైన సింగయ దండనాయకుని వృత్తమునుఁ దెలిసికొందము.

2వ సోమయ కుమారుడైన సింగయ దండనాయకుడు మొట్ట మొదట క్రీ. శ. 1278 లోఁ గాననగుచున్నాడు.[78] బెంగుళూరు జిల్లా, ఆనెకల్ తాలూకాలో దొరకిన క్రీ. శ. 1297వ సంవత్సరము నాటి యొక శాసనమున దాడియ సోమైయ

---

77. కాకతీయ సం., పు, 60-1.

78. Ep. Carn., V (1), Ak. 149.

దండనాయకుని కుమారుడు సింగ దండనాయకుఁడును, పెరియనాడు వాస్తవ్యులును, సింగయ దండనాయకుని ద్వారపాలకోద్యోగులును, కొన్ని గ్రామములనుండి వసూలు కావలసిన సిస్తులనుఁ ద్యజించినట్లు చెప్పఁబడియున్నది.[79] దీనికి గారణ మేమయి యుండునో తెలియకున్నది. ప్రాయశః యీ ప్రాంతమున నేదియో దుర్భిక్షము కలిగి యుండవలయును.

బెంగుళూరు జిల్లా, ఆనెకల్ తాలూకాలోని మటియొక శాసనమున క్రీ. శ. 1302వ సంవత్సరమున వైచ్చయనాయకుఁడును శింగయ నాయకుఁడును, (శివ బల్లాళదేవుని రాజ్యకాలమున) "శూగుణి" నేలుచుండినట్లు చెప్పఁబడియున్నది.[80]

బెంగుళూరు జిలా, హోసకోట తాలూకాలో దొరకిన క్రీ. శ. 1314వ సంవత్సరమునాటి యొక శాసనమున మహాప్రధాని (తమ్మ?) సింగయ దండనాయకుఁడును, పులియూర్ నాడు వాస్తవ్యులును భూములను దానము చేసినట్లు చెప్పఁబడి యున్నది. సింగయ నామమున కుపసర్గగనున్న "తమ్మ" (= తమ్ముఁడు) శబ్దము జనప్రీతిని వెల్లడించుటకు వాడుక చేయఁబడినట్లు గ్రహింపనగును.[81]

ఈ సింగయ దండనాయకుని జీవితకాలమునను అలాద్దీన్ సేనానియైన మలిక్ కాఫుర్ హొయసల రాజ్యముమీద దండెత్తి వచ్చి, హొయసల రాజధానియైన ద్వార సముద్రనగరమునుఁ

---

79. Ib., IX, An 84.
80. Ib., An 80.
81 Ib., Ht. 139.

జేరినంతలో, 3వ బల్లాళుఁడు మహమ్మదీయులతోఁ బోరుట యనుచితమని యెంచి కాఫుర్‌తో సంధి చేసికొన నిశ్చయించెను. సంధి నమలుపరచుటలో బల్లాళుఁడు తన యావదాస్తులను మహమ్మదీయుల వశము చేసెను. ఇంతియఁ గాక, సంధి షరతులను నెఱవేర్చువఱకు కుదువగ బల్లాళుని కుమారుఁడైన బల్లాళునిఁ గూడ, కాఫుర్ దిల్లీకి క్రీ. శ. 1311 లో ఖైదీగఁ దీసికొని పోయెను. [82]

సింగయనుఁ, బేరొక్కను శాసనములు క్రీ. శ. 1314వ సంవత్సరమునకుఁ బిమ్మట కూడ కానవచ్చుచున్నవి. కాని యివి, 5వ సోమయ కుమారుఁడును, మొదటి సింగయ మనుమఁడును నైన 2వ సింగయ దండనాయకునికిఁ జెందినవి. మొదటి సింగయ క్రీ. శ. 1311వ సంవత్సరపు మహమ్మదీయుల విప్లవముతో విశేషముగఁ వ్యాకులుడయ, వృద్ధుఁడగుటంజేసి, సైనిక - రాచకీయ రంగములనుండి నిష్క్రమించి యుండవలయును.

సింగయ కుమారుఁడైన 5వ సోమయ దాది వంశీయులందఱికంటె నెక్కుడు పేరు ప్రఖ్యాతులఁ బొందినవాడు. ఇతఁడు క్రీ. శ. 1260వ సంవత్సరాంతమున జన్మించియుండును. హొయసల 3వ బల్లాళదేవునికి సమకాలికుఁడును, బల్లాళునికంటె ప్రాయశః పెద్దయు నయి యుండవలయును. సోమయ దండనాయకుని నామము మైసూరు జిల్లా, తిరుమకూడ్లు-నర్సీపూర్ తాలూకాలో దొరకిన క్రీ. శ. 1281వ సంవత్సరపు శాసనమున

---

82. Sewell & Aiyangar: Op. Cit., Pp. 175-6.

మొట్ట మొదట కాననగు చున్నది.[83] క్రీ. శ. 1295వ సంవత్సరమునాటి యొక శాసనమున "దాడెయ సోమెయ దండనాయకుని యంగరక్షకుఁ" డయిన నరసింగయ దండనాయకుఁడు హొయసల వీర బల్లాళ దేవుని రాజ్యకాలమున నొక దానము చేసినట్లు చెప్పఁబడియున్నది.[84] క్రీ. శ. 1314వ సంవత్సరమునాటి మఱియొక శాసనమున నితఁడు మహాప్రధానిగ వర్ణింపఁబడి యుండెను.[85] క్రీ. శ. 1319వ సంవత్సరమున సోమెయ దండనాయకుఁడు (మహాప్రధాని), మారదేవి దేవునితోసహా, "జోగాఇ అక్క-లాడుపట్టణస్వామి పరెవశెట్టి" కొక దానము చేసినట్లు, బెంగుళూరు జిల్లా, కాకాహల్లి తాలూకా శాసన మొకటి తెలుపుచున్నది.[86] మహాప్రధాని సోమయ దండనాయకుఁడు హొయసల 3వ బల్లాళునితోను, ప్రథమ (హంపి) విజయనగర సామ్రాజ్య రాచవంశీయులలో హరిహరునితోను, సంబంధముల నెఱపియుండెను.

---

83. Ep. Carn., III, In. 100.

84. Ib., IX, Kn. 47.

85. Ib , Kn. 37 }
86. Ib , Kn. 69 } కాని యీ శాసన సంపాదకులయిన లూయిస్ రైస్ దొరగారు శాసన సంవత్సరములు సందేహాస్పదముగ నుండుటను బ్రశ్న వాచక సాంకేతికముచే సూచించి యుండిరి. సోమయ దండనాయకుడు పూర్వ మొకప్పుడు చేసిన యీ దానశాసనము లే కారణముననో భ్రమగుటంజేసి, వీని ని క్రీ. శ. 1314-వ, 1319-వ సంవత్సరములలో పునరుల్లేఖనము చేసియుండినట్లు గ్రహింపనగును.

హీరాస్ పండితుఁడు దాది (5వ) సోమయ దండనాయకు నిట్లు పరిశంసించి యుండెను: "దాది సోమయ దణ్ణాయక", "దాది సోమెయ దణ్ణాయక", "పాడియ దణ్ణాయక", "సోమరస" "దాతియ సోమైయ్య దణ్ణాయక్కర్", మున్నగు నామాంతరములు కలిగినట్టియు, మహామండలేశ్వరుఁడు, మహాప్రధాని, రాజ్యాంతఃపురామాత్యుఁడు, ముఖ్యమంత్రి, రాజు, మున్నగు పదవులు బిరుదముల నందిన వాఁడును, దన బావయు, నైన దాడియ సోమయ్యను శివ బల్లాళుఁడు బెమ్మతూర (=చితల్ద్రుగ్) దుర్గాధిపత్యమునకు నియోగించె ననియు, దాడియ సోమయ యాదవ వంశమునకుఁ జెందిన క్షత్రియుఁ డనియు, సంగమ వంశజుఁడైన మొదటి హరిహరుఁడును, హొయసల శివ బల్లాళదేవుఁడును, దాడియ సోమయయు, బరస్పర బంధుత్వము కలవారగుటచేత నీమూడు కుటుంబముల వారును ఆదిమ హొయసల వంశమునకు సన్నిహితులయి, యాదవ (చంద్ర) వంశమునకుఁ జెందినవారగుటయు, మున్నగు నంశము లనవద్య మైనవిగ గ్రహింపనయినది. [87]

మహాప్రధాని (5వ) సోమయ దండనాయకునిఁ గూర్చి క్రీ. శ. 1333వ సంవత్సరమునకుఁ బిమ్మట లిఖింపఁబడిన శాసనములు పరిశంసించి యుండినట్లు కానరాలేదు. ఇతఁడు బెమ్మతూర దుర్గాధిపత్యమును వహించి యుండినపుడు దేవగిరి యాదవ రామచంద్రుని సేనానియైన కంపిలదేవునితో

87. Rev: H. Heras: Beginnings of Vijayanagara History, Bombay, 1929, Pp. 90 ff.

క్రీ. శ. 1303వ యేట హొళల్‌కెరెవద్ద జరిగిన యుద్ధమున జంపఁబడెను.[87 a]

ఇతని కుమారుల విషయము చర్చించుటకుఁ బూర్వము రెండు సందిగ్ధ శాసనములను గుఱించి చర్చింతము. మైసూరు జిల్లా, మలవల్లి తాలూకా (బన్నహల్లి)లో దొరకిన క్రీ. శ. 1313వ సంవత్సరమునాటి యొక విభజన శాసనము మల్లప్ప నాగ పండితునికి లిఖించి యివ్వబడినట్లు చెప్పఁబడియున్నది. ఈ శాసనము, తలైక్కాడు, రాజరాజపురం వాస్తవ్యులయిన, 5 మఠములకుఁ జెందిన, సప్తపుర స్థానాధిపతులచే, మహాప్రధాని దాడియ సోమయ దండనాయకుని కుమారుడయిన కాళాఁజి గుమ్మణ యను నతని యెదుట, లిఖింపఁబడి, యివ్వఁబడినట్లు చెప్పఁబడినది.[88] ఈ శాసనోక్త సాక్షియైన "కాళాంజి గుమ్మణ" దాడియ సోమయకు కుమారు డెట్లయినదియుఁ దెలియకున్నది. "కాళాంజి" శబ్ద మింటిపేరయినచో గుమ్మణ దాడి సోమయ కుమారు డగుట యసంభవము. శాసన లిఖితకాలము నాటికిది యింకను గృహనామముగఁ బరిణమింపలేదని స్పష్టపడుచున్నది. "కాళాంజి" శబ్ద మొక వృత్తి నిర్దేశ్యపదముగ నుండుట సంభావ్య మని దక్షిణ అర్కాటు జిల్లా, చిదంబరం తాలూకాలోని అరంటంగి గ్రామమునందలి "ఆదివరాహపెరుమాళ్" దేవాలయ వినియోగార్థము, మారప్పనాయకుని కుమారుఁడైన "కాళంజి మల్లప్పనాయకు" డిచ్చిన దానశాసనమునుఁ బట్టి గ్రహింప

---

87 a. William Coelho: The Hoysala Vamsa, Bombay, 1950, Pp. 226.

88. Myscre Archaelogical Report for 1920, Para 77, Pp. 34.

నగుచున్నది.[89] జె. బూకర్ దొరగారి కన్నడాంగ్ల నిఘంటువున "కాళంజి" శబ్దమునకు (1) ఉమ్మివేయుట కుపయోగించెడి పాత్ర, (2) పన్నీరు మున్నగు సుగంధ ద్రావకముంచుట కుపయోగించెడి పాత్ర, యను నర్థము లీయఁబడినవి.[90] కిట్టెల్ దొరగారి కన్నడాంగ్ల బృహన్నిఘంటువు (పు. 383) న "కలంజి" శబ్దము నకు "ధాన్యాదులఁ బదిలపరచుటకు వినియోగించెడి పెద్దగంప" యను నర్థ మీయఁబడినది. శంకరనారాయణగారి ఆంధ్రాంగ్ల నిఘంటువున (పు. 297), ఉమ్మివేసెడి పాత్ర యను నర్థ మీయఁబడినది. "కాళాంజి" శబ్దమునకు నెమలీ వెంట్రికల కుంచెయనియు (Ib., P. 297) నర్థము కలదు. ఇందేయర్థమునుఁ దీసికొనినను గుమ్మణ "కళాంజి"ని దాడి సోమయ దండనాయకుని యొద్ద వాడుకచేయుటకు నియోగింపఁబడిన యొక యల్పోద్యోగి యయి యుండెనని స్పష్టమగుచున్నది. మహాప్రధాని సోమయ దండనాయకుని కుమారులు దండనాయకులుగను. మహాప్రధానులుగను నియోగింపఁబడిరని త్వరలోనె తెలిసికొనెదము. గుమ్మణ, సోమయ కుమారుడే యైనచో, యిట్టి యల్పవృత్తి సవలంబించి యుండడు. పితృతుల్య భక్తి ప్రేమాదుల పెల్లడించుటకు గుమ్మణ మహాప్రధాని సోమయ దండనాయకుని పుత్రుఁడని ప్రకటించుకొని యుండెనని విదితమగుచున్నది.

మైసూరు రాష్ట్రమునందలి షిమోగ జిల్లా, నాగర్ తాలూకాలో దొరకిన క్రీ. శ. 1300వ సంవత్సరమునాటి యొక శాసనము వడ్రంగియైన "బమ్మోజియ"కు దన వేతనార్థమై

---

89. No. 262 of 1916.

90. J. Bucher: Kannada English School Dictionary; Pp. 109.

పట్టాభిషిక్త రాజయిన "పాడియ దేవరాయ" లు కొంత సొమ్మును చెల్లించినట్లు తెలుపుచున్నది.[90a] ఈ శాసనోక్త పాడియ దేవరాయ లెవరో తెలిసికొనుట కి త ర శాసనాధారములు కానరాకున్నవి. "పాడియ" యనునది "దాడియ" శబ్దము యొక్క రూపాంతరములలో నొ క టి య ని యిదివఱకే తెలిసికొంటిమి.

ఈ దాడియ దేవరాయలు దాడి ప్రథమ సింగయ దండనాయకుని పుత్రులలో నొకడయి యుండును. శివ బల్లాళుని ప్రతిపక్షీయు దాయాదియు నైన విశ్వనాథుని రాజ్యమునఁ జేరుటచేత నితఁడు (దాడియ దేవరాయలు) చా రి త్రి క శాసనాదులలో నజ్ఞాతుడయినట్లు విదితమగుచున్నది దీనికిఁ గల కారణముల నారయుదము.

హొయసల సోమేశ్వరునికి (1234–54) నరసింహు (III) డను జ్యేష్ఠపుత్రుఁడును, రామనాథుఁడను కనిష్ఠ పుత్రుఁడు నుండిరి. సోమేశ్వరుని మరణానంతరము శివ నరసింహుఁడు పట్టాభిషిక్తుఁ డయ్యెను క్రీ. శ. 1255వ సంవత్సరమున నరసింహుడు హొయసల రాజ్యమును రెండు భాగములుగ విభజింప నుత్తరభాగమునుఁ దానును, దక్షిణభాగమును దన తమ్ముఁడయిన రామనాథుఁడును స్వతంత్రముగఁ బరిపాలింప నారంభించిరి. నరసింహునికి శివ బల్లాళుఁడును, రామనాథునికి విశ్వనాథుడును జనించిరి. బల్లాళ, విశ్వనాథు లొకరితో నొకరు నిరంతరము పోరుచుండిరి. తుదకు విశ్వనాథుఁడు, బల్లాళునంతటి

---

90 a. Ep. Carn, VIII; NR. 14.

రాచకీయతంత్రజ్ఞుఁడును, పరాక్రమవంతుఁడును, కాకపోవుటచే నచిరకాలములోనె తన రాజ్యమును గోల్పోయి, యజ్ఞాతుఁడయ్యెను. 3వ హొయసల బల్లాళుఁ డుత్తర దక్షిణ హొయసల రాజ్యములను క్రీ. శ. 1300 సంవత్సరమునకు ముందే సంయుక్త రాజ్యముగఁ జేసి, దాని కంతకునుఁ దానె రాజయ్యెను. 91

పాడియు, లేక, దాడియ దేవరాయలు విశ్వనాథుని రాజ్యమున నొక యున్నతోద్యోగిగ నుండి విశ్వనాథునికిఁ బిమ్మట నామమాత్రావశిష్టముగ నేదోయొక ప్రాంతమున స్వతంత్రముగ రాజ్యము చేయుచుండినపుడు పూర్వోక్త వేతన చెల్లుబడి శాసనమును లిఖింపఁజేసి యుండును. త్వరలోనె 3వ బల్లాళుని రాజ్య విస్తరణోపాయముల నమలుపఁబూనుటలో దాడి దేవరాయలును, నతఁడొక్కమించిన రాజ్యభాగమును హొయసల సామ్రాజ్యమున విలీనమగుట విదితమగుచున్నది.

మహాప్రధాని (5వ) దాడి సోమయ దండనాయకునికి సింగయ నామధేయులగు నిరువురు పుత్రులుండిరి. ఇందు మొదటివాఁడు (అనగా 2వ సింగయ) క్రీ. శ. 1316, 1318వ సంవత్సరములకుఁ జెందిన రెండు దానశాసనముల లో దండనాయకుఁడుగఁ గాననగుచున్నాడు. 92 క్రీ. శ. 1320వ సంవత్సరపు శాసన మొకటి యితనిని మహాప్రధానిగ వర్ణించుచున్నది. 93 హసఁ జిల్లా, హసఁ తాలూకాలో దొరకిన వేఱొక (క్రీ. శ, 1322వ సంవత్సరపు) శాసనమున (3వ) బల్లాళుని

---

91. K. A. Nilakanta Sastri: Op Cit, Pp 209, 216.
92. Ep. Carn, IX, Kn 6, Cp 10.
93. Ib, Cp 31.

బావయైన (దాడి) సోమయ దండనాయకుని పుత్రుడయిన సింగయ దండనాయకుఁడు అంకెయ దండనాయకుని యల్లుడనియు, నితఁడు వీరపాండ్యునికిఁద నుద్యోగము చేయుచుండ, కణ్ణనూరువద్ద వీరపాండ్యునికిని-అతని కుమారులు, సుందరపాండ్య, పరకపాండ్య లకును జరిగిన యుద్ధమున మరణించినట్లు చెప్పఁబడినది. [94]

సోమయ దండనాయకుని పుత్రుఁడయిన మఱియొక సింగయ (3వ సింగయ) దండనాయకుని క్రీ. శ. 1323, 1330వ సంవత్సరములకుఁ జెందిన కొన్ని శాసనములు పేర్కొనుచున్నవి. [95] క్రీ. శ. 1330వ సంవత్సరపు శాసన మొకటి 3వ బల్లాళుని ప్రధానులలో నొకడయిన సింగయ దండనాయకుని పుత్రుఁడగు "మహాపసాయిత్త పెమ్మిసెట్టి" ఇరుగీశ్వర ఉడయర్ దేవుని వినియోగార్థము భూదానము చేసినట్లు తెలుపుచున్నది. [96] ఈ పెమ్మిసెట్టి సింగయ పుత్రుడని చెప్పుకొనుటలో నితఁడు సింగయ యెడల కల భక్తి, గౌరవాతిశయముల వెల్లడించుటకే యని గ్రహింపఁబడును. క్రీ. శ. 1331వ సంవత్సరపు వేఱొక దానశాసనమున మహాప్రధాని సింగ దండనాయకుని యధికారమున "వైచ్చగవుండ నాగదేవర్" అను మంత్రి లుండినట్లు చెప్పఁబడినది. [97] క్రీ. శ. 1337వ సంవత్సరమున నొక శాసనము "దాతసింగెయ దెణ్ణాయకు" నిఁ బేర్కొనుచున్నది. [98] క్రీ. శ. 1339వ సంవత్సరము నాటి యొక దానశాసనమున

---

94. Ib, XV, Hn 82.
95. Ib. IX, Ht 140-b, Ht 56, Ht 81.
96. Ib, X, Kl 70.
97. Ib., IX, Ht. 140 a.
98. Ib , X, Bp. 63.

"కోనైయ పిమ్మెనాయకర్" అను నతఁడు "మహాపర్గిధాని ధాతిసింగె దణ్ణాయకర్" వద్ద నొక యున్నతోద్యోగిగ నుండినట్లు చెప్పఁబడియున్నది.[99]

(ఏవ) దాడియ సోమయకు వల్లప్ప, లేక, బల్లప్ప, యను మఱియొక కుమారు డుండెను. ?వ బల్లాళునికిఁ గూడ బల్లప్పయను నొక పుత్రు డుండెను; కాని యితఁడు పెరియ (=పెద్ద) బల్లప్పయని పిలువఁబడుచుండెను. మైసూరు జిల్లా, మలవల్లి తాలూకాలోని క్రీ శ. 1334వ సంవత్సరమునాటి యొక శాసనమున "దాడియ సోమెయ దణ్ణాయకు"ని కుమారుడు, బల్లప్ప దండనాయకుఁడును, తలకాడు, రాజరాజపురముల పంచమతముల యొక్కయు, సప్తపురముల యొక్కయు స్థానపతి యయిన సోమన్న ఒడయున్నయు, సరగూర్ సెట్టి గవుడ కుమారుఁడయిన మాదిగవ్వడయు, హొహానవాడిలో నొక భూదానమునుఁ జేసినట్లు చెప్పఁబడియున్నది.[100] క్రీ. శ. 1328వ సంవత్సరమున మహాపర్గిధాని బల్లప్ప దండనాయకుఁడును, మహాపర్గిధాని సింగెయ దండనాయకుఁడును, అనగా యిద్దరు సోదరులును, బల్లాళుని రాజ్యకాలమున నొక దానము చేసినట్లొక శాసనము తెలుపుచున్నది.[101] క్రీ. శ. 1333వ సంవత్సరమునాటి యొక శాసనమున దాడి సోమె దండనాయకుని కుమారుఁడయిన వల్లప్ప దండనాయకుఁ డొక దానము చేసినట్లు చెప్పఁబడియున్నది.[102] క్రీ. శ 1336వ, 1338వ సంవత్సరము

---

99. Ib , X, Mr. 8.
100. Ib., III, Ml. 104.
101. Ib , XI, Cd. 4.
102. Ib , X, Mr. 28.

లకుఁ జెందిన మూఁడు దానశాసనములలో "మహాపసాయిత్త"యు, మహాపర్భిధానియు, నైన దాడి సింగెదండనాయకుని తమ్ముఁడయిన వల్లప్ప దండనాయకుఁడు శాసనదాతగఁ బేర్కొనఁబడి యున్నాడు.[103] క్రీ. శ. 1337, 1339వ సంవత్సరముల రెండు శాసనములలో దాడి సింగెయ దండనాయకుని తమ్ముఁడయిన వల్లప్ప దండనాయకుని కరవాలములకు జయమునఁ గోరుచు, దాన మీయఁబడినది.[104] క్రీ. శ. 1338వ సంవత్సరపునాటి శాసనమున బల్లాళ నామాత్యుఁడును, "—శాహిణియార్" నామధేయుఁడును నైన యొకఁడు మహాపర్భిధాని దాడి వల్లప్ప దండనాయకుని కుమారుఁడని వర్ణించుకొని యున్నాడు.[105] ఇది యు గౌరవార్థమయి లిఖింపఁబడియుండుట విదితము. క్రీ. శ. 1341వ సంవత్సరపునాటి యొక శాసనమున మహాపర్భిధాని, దాడి సింగయ దణ్ణాయకుని తమ్ముఁడయిన వల్లప్ప దణ్ణాయకుని భవన ద్వారపాలక మంత్రివర్గములో నొకఁడయిన తలువచ్చిత్త విట్టప్పనవర్ అను నత డొక దానము చేసినట్లు తెలుపుచున్నది.[106]

క్రీ. శ. 1328వ సంవత్సరపునాటి రెండు శాసనములలో వల్లప్ప దండనాయకుఁడు పెక్కల్ పట్టణమున "వరదర్" దేవుని వినియోగార్థము దానము లిచ్చినట్లు చెప్పఁబడినది. ఇదొక దానిలో (Mr. 10) వల్లప్ప దండనాయకుఁడు "ప్రతాప చక్రవర్తి పోశళ వీర బల్లాళదేవర్" కుమారుఁడని చెప్పఁబడినది.[107]

---

103. Ib., IX, Ht 134, 137, X, Bp 10.
104. Ib., X. Ct. 53, Bp. 28.
105. Ib., X, Mb. 160.
106. Ib., X, Mr. 82.
107 Ib., X, Mr. 10, 12.

మఱియొక శాసనము (Mr 12) వల్లప్పకు జ్యేష్ఠ సోదరుఁడును, (పూర్వోక్తప్రకారము) బల్లాళుని కుమారుఁడు నైన దాడి సింగె దణ్ణాయకుని నామమునుఁ బేరొ్కనుచున్నది. క్రీ. శ. 1330వ సంవత్సరము నాటి వేరొక శాసనమున బల్లాళుని కుమారుఁడును, దాడి సింగయ దండనాయకునికిఁ దమ్ముఁడునైన వల్లప్ప దండనాయకుని కుమారుఁడగు, "తన" అను నతఁడు భూములను దానము చేసినట్లు చెప్పఁబడియున్నది.[108] ఈ శాసనములలో సింగయ-వల్లప దండనాయకులు బల్లాళుని పుత్రులమని చెప్పుకొనుటలోఁ దమకు మేనమామ యయిన బల్లాళదేవునియెడలఁగల పితృతుల్య భక్తి, ప్రేమ, గౌరవాదులను వెల్లడించుటకే యని స్పష్టపడు చున్నది. బల్లాళుఁడు కూడ నీ మేనల్లుండ్రయెడ నదే విధముగఁ బుత్రతుల్య వాత్సల్యమునుఁ జూపుచుండి యుండును.

మహాప్రధాని దాడి సింగయ దండనాయకునికంటె నతని తమ్ముఁడు మహాప్రధాని బల్లప్ప దండనాయకుఁడు 3, లేక, 4 సంవత్సరములు చిన్నయై యుండును. అయినను క్రీ. శ. 1337, 1339వ సంవత్సరముల శాసనములలో బల్లప్ప దండనాయకుని కరవాలములకు జయము చేకూరుటకు దానము లొసగఁబడినట్లు లిఖింపఁబడిన శాసనముల నిదివఱకే చూచియుంటిమి. వీనినిఁబట్టి బల్లప్పయే యెక్కువ పరాక్రమవంతుడని తెలియుచున్నది. క్రీ. శ. 1343వ సంవత్సరమునఁ గూడ మహాప్రధాని దాడి సింగయ దండనాయకుని తమ్ముఁడయిన వల్లప్ప దండనాయకుని కర, వాలములకు జయము చేకూరుటకు "కొక్కపెరుమాళ్

---

108. Ib., X, Mr. 18.

దాసర్" అను నతడొక దానము చేసియుండెను.[109]

ఇట్లు బల్లప్పకు జయమునఁ గోరుటలో నొక విశేషముకలదు. క్రీ. శ. 1342వ సంవత్సరమున మదుర సుల్తానయిన ఘియాసుద్దీన్ ధమఘునునితో యుద్ధము చేయఁబోయిన శివ హొ య స బల్లాళునితోఁ బాటు దాడి బల్లప్ప దండనాయకుఁడు కూడ యుద్ధమునకుఁ బోయి యుండెను.[110] ఆ సందర్భమున "పొయసల శ్రీ వీర బల్లాళదేవని యంతఃపురమున మహాప్రధానియు, దాడి సోమెయ దండనాయకుని ప్రఖ్యాత పుత్రిడయిన సింగయ దండనాయకుని తమ్ముఁడు నయిన బల్లప్ప దండనాయకు"ని భవనమున మహోపసాయిత్తయగు పళడువ శిక్కవిట్టప్ప అన్నయైన దేవప్పర్ అను నతడును, తుఅవర్ నాయక, తంబిరవిసెట్టియార్, మున్నగు పుల్లియూర్ నాడు వాస్తవ్యు లొక దానము చేసినట్లొక శాసనము తెలుపుచున్నది.[111] ఈ మనస్తాపమునకుఁ గారణములఁ దెలిసికొందము.

మహాప్రధాని, దాడి (రేవ) సోమయ దండనాయకుఁడును, మహాప్రధాని సింగయ దండనాయకుఁడునుఁ బూర్వోక్త శాసన కాలము నాటికి స్వర్గీయులయిరి. ప్రథమ విజయనగర సామ్రాజ్య (రాజవంశమగు) సంగమ వంశ స్థాపకులయిన ప్రథమ హరిహరాదులు హొయసలులకుఁ బ్రత్యర్థులని ప్రకటింపక పోయినను, కారాగృహ విముక్తులై డిల్లీనుండి తిరిగి వచ్చిన తరువాత వీరి కృత్యములు కొంతవఱకు హొయసలులకుఁ

---

109. Ib., X; Mr 16.

110. Fev. H. Heras: Op. Cit; Pp. 92.

111. Ib. IX, Ht 90.

బ్రతికూలములుగ నుండినట్లు కానవచ్చినవి. కాని మహర్షి విద్యారణ్యస్వాముల వారిచే హైందవ మతదీక్ష నందిననాటనుండి హరిహరాదులు హైందవ సామ్రాజ్య పునరుద్ధరణకై తీవ్ర ప్రయత్నములఁ జేయసాగిరి. హొయసల బల్లాళుఁడు కూడ మహమ్మదీయ విజృంభణము నరికట్టుటకు హరిహర బుక్క-నాదుల సహకారమునుఁ గోరుచు, వారల నున్నత పదవులలోనుంచి, వివిధ దుర్గముల రక్షణకై తన బంధువులను, హరిహర సోదరులను నియోగించెను. మఱియు నొక రాచకీయపుఁ బెత్తుగ హరిహరుని కుమార్తెను దాడి సోమయ దండనాయకుని కుమారుడైన మహాప్రధాని బల్లప్ప దండనాయకునికిచ్చి వివాహము చేయించెను. ఇందున బల్లాళుని రాజనీతి, సమర్థత, వెల్లడియగుచున్నవి.

ఇది యంతయు నిట్లుండ, మదురలో (అనగా నిప్పటి కణ్ణనూర్ వద్ద) బల్లాళుఁడు మహమ్మదీయులతోఁ బోరాడ, హిందువులకు విజయము కరతలామలకముగనుండు తఱి, మహమ్మదీయులొక కపటోపాయమును యోచించి, తాము సంధిచేయ నిశ్చయించితిమనియు, సంధి షరతుల నిర్ణయించుటకు మదురలోనున్న సుల్తానును సందర్శింప ననుజ్ఞ నిమ్మనియు, బల్లాళునిఁ గోరనత్ డందుల కియ్యకొనెను. సంధి నెపమునఁ గాలయాపన మగుటతో హొయసల శిబిరమున జాలవఱకు సైనికులు ప్రమత్తులై యుండిరి. అట ఘియాసుద్దీనప్పటికి తనయొద్ద హాజరుగనున్న 4000 సైన్యమునుఁ గూర్చుకొని హుటాహుటిని, యుద్ధరంగమునుఁ జేరి, యేమఱుపాటుననున్న హిందువులపై హఠాత్తుగఁ బడి, వారల నోడించి, బల్లాళుని బందీగఁ గొని, తన రత్న, ధన, కనక, గజ, ఘోటకాదుల నెల్ల లాగుకొని, యతనిని జంపించి, యతని చర్మ మొలిపించి, యందు గడ్డినిఁ

జొప్పించి, దానిని మదుర కోట గోడకు వ్రేలాడఁ గట్టించెను. [112] పూర్వోక్త దానము లిట్టి దుర్గతి నరికట్టనిచ్చిరి.

క్రీ. శ. 1339వ సంవత్సరమునాటి యొక శాసనమున్న విజయ విరూపాక్షపుర (=హోసపేట, హోసపట్టణము, హోసదుర్గము, హోసవీడు, హంపి విజయనగరము మున్నగు నామాంతరములఁ గలిగిన రాచ నగర) మున శివ బల్లాళుఁడు రాజ్యము చేయుచుండ నతనితోఁబాటు దాడిసు సోమయ రాజవంశీయుఁ (తస్యరాజాన్వయ) డయిన మంత్రియు, రాయణ బాణ జల్లప్ప దండనాయకుఁడు, నుండినట్లు చెప్పఁబడియున్నది. [113] ఇందుఁ బేర్కొనఁ బడిన దాడి సోమయ కుమారుని పేరు చెప్పఁబడక పోవుటచే, నిది సింగయనో, వల్లప్పనో నిర్దేశించి యుండును. ఎట్లయిన, దాడి సింగ దండనాయకునిచే నీయఁబడిన దానములు క్రీ. శ. 1337వ సంవత్సరము తరువాత కానరాకున్నవి. [114] క్రీ. శ. 1343వ సంవత్సరమునాటి యొక శాసనమున హొయసల శివ బల్లాళుని కుమారుఁడయిన వీర విరూపాక్ష బల్లాళదేవుని యొక్కయు, పాడియ (=దాడియ) సోమెయ దణ్ణాయకుని కుమారుఁడైన బల్లప్ప దణ్ణాయకునియు, నామములు మాత్రము కాననగుచున్నవి. [115] దాడి సింగయను బేర్కొను శాసనములు క్రీ శ. 1337 తరువాత కూడ నున్నవి. కాని యవి సింగయయొక్క దానాదికృత్యముల వర్ణింపలేదు; మఱియు నందీతని నామమును సందర్భవశమున నితరులు

---

112. K. A. Nilakantha Sastri: Op. Cit; Pp. 230-1.
113. Ep. Carn, IX, Ht 43.
114. Cf Ib. X, Bp. 63.
115. Ib. VI, Cm 105.

[redacted]ధాని, సోమయ దండనాయకునికి మఱియొక
తెలియుచున్నది. చిత్తూరు జిల్లా, పుత్తూర్
తివాడ గ్రామ పరిధాన వీధిలోనున్న యొక
సనమున మహాపరిధాని సోమయ దణ్ణాయకుని
కుమారుఁడయిన గణ్డరగుళి మారాయ నాయక్కర్ అనునతఁడు
"అడగియ తిరుచ్చిఱ్ఱంబలముడైయ నాయనార్" దేవాలయ
నినియోగార్థ మొక భూధానమును చేసినట్లును, "వసవనప్పనేరి"
యను తటాకమునుండి నీరు తీసికొనుటకు హక్కునిచ్చినట్లును,
జెప్పఁబడియున్నది. [119] దురదృష్ట వశమున నీ శాసన
సంతత్సరము లిఖింపఁబడలేదు. కాని (విజయనగర) రాజైన
వీరబుక్కన ఉడయర్ కుమారుడయిన కంపన ఒడయరు కాలము
నాటి యొక తమిళ శాసనము "అళియా అరణ శిత్త గణ్డరగూళి
మారయ నాయకర్" అను నతనినిఁ బేర్కొనుచున్నది. ఇతడు
మహాపరిధాని, సోమయ దణ్ణాయకుని కుమారుఁడని కూడఁ
దెలుపుచున్నది. [120] క్రీ. శ. 1359-1373 సంవత్సరముల
మధ్యకాలమున బుక్కన కుమారుఁడైన "కుమార కంపణ" ను
బేర్కొను శాసనములు దక్షిణ ఆర్కాటు, ఉత్తర ఆర్కాటు,
చెంగల్పట్, చిత్తూరు, తిరుచినాపల్లి, జిల్లాలలో గొన్ని
భాగములలోఁ గాననగు చున్నవి. "కుమార కంపణ" యే
ప్రాయశః క్రీ. శ. 1364వ సంవత్సరమున మదుర సుల్తాను
నోడించి యా ప్రాంతమున దురుషక్ పరిపాలన
మంత మొందించెను. [121] మహాపరిధాని సోమయ
దండనాయకుని కుమారుఁడయిన "గండరగూళి మారయ

---

119. No. 391 of 1911.
120. No 255 of 1934-5.
121. Heras: Op. Cit, Pp 107-8, 116.

నాయకుఁడు" ప్రథమ బుక్కణ ఒడయరు
ద్వితీయ కంపణు నాధిపత్యమున నేదియో
ద్యోగమునుఁ జేయుచుండినట్లును, దాడి శివ
బాల్యమునసే మరణించినట్లును గ్రహింపనగును.
నితఁడుకూడ నేదియో యొక యున్నతపదవి నందియుఁడును.
మఱియు నితని నామమున కుపసర్గగ "ఱియ" శబ్దము కలదు;
ఇతఁ డెవరి యల్లుడైనదియుఁ దెలియకున్నది. హరిహర
సోదరులలో నాల్గవ వాఁడు మారప్ప. సోమయ పుత్రుడైన
మారయను హరిహర సోదరుఁడైన మారప్పనుఁ బ్రత్యేకించుట
"ఱియ" శబ్దము మారయ నాయకుని నామమున కుపసర్గగ
నుంచుచుండినటుల గ్రహింపనగుచున్నది. ఆతనినిఁ గూర్చి మఱి
యే యితరాంశములును లభింపలేదు. ఇంతటినుండి దాడి సోమ
యాదుల వంశ క్రమము విచ్ఛిన్నమయినది. కాని వీరల యౌదార్య,
వీరకృత్యములు చాలకాలము స్మరణీయములయి యుండెను.

మైసూరు రాష్ట్రము, కోలారు జిల్లా, మలూరు తాలూకాలో
దొరకిన క్రీ. శ. 1434వ సంవత్సరమునాటి యొక శాసనమున
శాశవ గోపరాజును, నతని మంత్రియైన సింగరాజున, బేకల్
శిథిల దుర్గమునుఁ బునర్నిర్మాణముఁ చేయు సందర్భమున నీ దుర్గము
పూర్వము బల్లాళరాయని మంత్రులయిన బల్లప్ప దణ్ణాయక,
సింగి దణ్ణాయకులచే నిర్మింపఁబడినట్లు తెలుపఁబడియున్నది.[122]
ఈ బల్లప్ప, సింగి దణ్ణాయకులు మహాప్రధాని, దాడి సోమయ
దణ్ణాయకుని పుత్రులనుటలో సంధియు మేమియు లేదు.

---

122. Ep. Carn, X, Mr. 1,

తిరుపతి దేవస్థానం శాసనములలో నలువురు దాడి నాయకులు కొనగుచున్నారు. ఇంతవఱకు లభించిన వీరి వంశావళి ప్రకారము, యీ కుటుంబ మూలపురుషుని నామము "దాడినాయకుఁడు, లేక, ఘట్టికై దళవాయి దాడి నాయక్కర్" అని తెలియుచున్నది. ఇతని కుమారుని పేరు భసవ నాయక్కర్; యీ భసవ నాయకుఁడు కడపజిల్లా, పొద్దుట్టూర్ తాలూకాలోని జిల్లేళ్ల గ్రామ నివాసి యగుటచే గాబోలితనిని "జిల్లేళ్ల భసవ నాయక్కర్" అనిపేర్కొనుచుండిరి. ఇతనికి "తమ్మినాయక్కర్", "తిరువెంకటయ్యన్" అనునిరువురు పుత్రులుండిరి. తమ్మినాయకుఁడును, తిరువెంకటయ్యయు, విజయనగర సామ్రాజ్య చక్రవర్తి యైన కృష్ణదేవరాయల యొద్ద సేనానాయకులుగనుండిరి; వీర లనుసంధానం రామానుజ జీయర్ యొక్క-శిష్యులని తెలియుచున్నది.

తిరుమల దేవాలయ ద్వితీయ ప్రాకార కుడ్యమునఁ గల క్రీ. శ. 1513వ సంవత్సరమునాటి యొక శాసనమున ఘట్టికై దళవాయి దాడిదాయకుని కుమారుఁడైన జిల్లేళ్ల బసవ నాయకుని కుమారుడు, తమ్మినాయకుఁడు 1200 నాఱ్పణములను దేవాలయ కైంకర్యాదుల కొఱకు దానముచేసినట్లు చెప్పఁబడియున్నది.[123] అదే స్థలమునఁ గల యొక తెలుఁగు శాసనమున తిమ్మరసయ్యం గారి పుణ్యముకొఱకును అనుసంధానం రామానుజయ్యం గారి శిష్యుడును, జిల్లేళ్ల బసవ నాయకుని కుమారుడును నైన తిరు వెంగలయ్యంగారు శ్రీ తిరు వెంగళనాథుని కైంకర్యాదులకై

---

123. Tirumalai-Tirupati Devasthanam Epigraphical Series, Vol, III, Inscriptions of Krishnaraya's Time, Madras, 1935, No. 87.

యొక దానము చేసినట్లు చెప్పఁబడియున్నది.[121] ఈ దేవస్థానమునకుఁ జెందిన మఱిరెండు తమిళ శాసనములలో శ్రీ వెంకటేశ్వరదేవుని వినియోగార్థము, రామానుజ జీయరు శిష్యుఁడును, "శిల్లేళ్ల భసవ నాయకు"ని కుమారుఁడును నైన తిరువెంకటయ్య 1500 నాఁ్పణములు దానము చేసినట్లు చెప్పఁబడియున్నది.[125]

ఈ కుటుంబమునకు "ఘుట్టికై దళవాయి దాడినాయకుఁడు" మూలపురుషుఁడని మొదటి శాసనమునుఁబట్టి తెలియుచున్నది. ఇతని నామమునందలి "ఘుట్టికై" యనునది (కన్నడ) కట్టిగె, (తెలుగు) కట్టిక, (తమిళ) కట్టికై, శబ్దములయొక్క తమిళ రూపాంతరము. ఈశబ్దములకు గదను మోయువాఁడని యర్థము.[126] దాడి నాయకుఁడు విజయనగర రాజులయొద్ద గదను మోయు నుద్యోగి యయి, తరువాత దళవాయి (=సేనానాయకుఁడు) గ నున్నతోద్యోగము నందియుండవలయును. అట్లే యితని సంతతి వారలు కూడ వంశపరంపరానుగతముగ నీ యుద్యోగములనుఁ బడయఁగలిగిరి. దాడినాయకుని యొక్కయు, బసవనాయకుని యొక్కయు శాసనములు కానరాలేదు, కనుక వారి సమకాలీన రాచకీయ పరిస్థితులఁ దెలిసికొనుటకు వీలు కాకున్నది. పల్నాటి యుద్ధమున మరణించినట్టియు, క్రీ. శ. 1183వ సంవత్సరమునాటి షికార్పూరు తాలూకా కన్నడ శాసనమునఁ బేర్కొనఁబడి

---

124. Ib., No. 174.

125. Ib,, Nos. 125 & 126.

126. Kittel's Kannada - English Dictionary, Pp. 337 and P. Sankaranarayana's Telugu - English Dictionary, Pp. 250.

నట్టియు, దాడియ కటిగనాగుని నామమున కుపసర్గగ వాడుక చేయఁబడిన "కటిగ" శబ్ద మీ యుద్యోగమునె సూచించు చున్న ది.

కర్నూల్ జిల్లా, కర్నూల్ తాలూకాలోని చెరువు-బెలగల్లు గ్రామ వీరభద్ర దేవాలయము నందలి క్రీ. శ. 1527 వ సంవత్సరమునాటి యొక శిలాస్తంభ కన్నడ శాసనమున దాడి నాయకుని పుత్రి డ యి న సుంకన నాయకుఁడు తన 'యమర మూగాని' లోని "ఆదవానిదుర్గ" ప్రదేశము నందలి కెరెబెలుగల్లు గ్రామములోని యొక భూమిని బెలగల్లు వీరభద్ర దే వా ల య వినియోగమునకయి, శ్రీకృష్ణదేవమహారాయల యొక్కయు, దన తండ్రి యొక్కయుఁ బుణ్యాభివృద్ధికిగాను దానము చేసినట్లు చెప్పఁబడియున్నది. [127]

ఈ దాడి నాయకుని పూర్వుల చరిత్ర తెలిసికొనుటకు వలయు నాధారములు కానరాకున్నవి. ఈ శాసన కాలమునాటికి శాసనదాతయొక్క కుటుంబికులు భూస్వాములుగ నుండిరి. తురుష్కాగమన కాలమునుండి నై ని కో న్న త పదవులు పూర్వమువలె వంశానుగతముగ వీరికి లభింపక పోవుటచే నమర పద్ధతిని దాడి వంశీయులు వెలనాడు, పాఁకనాడు, కమ్మనాడు మున్నగు మండలములలో భూస్వాములగుచుండినట్లీ శాసనములనుఁ బట్టి తెలియుచున్నది.

దక్షిణ కన్నడ జిల్లా, కుందపూర్ తాలూకాలోని బ్రహ్మూర్ గ్రామ సాంతరాయస్వామి గుడిలోని క్రీ. శ. 1534వ సంవత్సరపు

---

127. No. 559 of 1915.

(విజయనగర) అచ్యుతరాయల శాసన మొకటి సుంకన (శంకణ్ణ) నాయకునిచే "తిరుమలదేవేశ్వరుని వినియోగార్థమై" కూడెర గ్రామమును దానమిచ్చినట్లు తెలుపుచున్నది.[128] దక్షిణ కన్నడ జిల్లా, ఉడిపి తాలూకాలోని బార్కూరుపట్టణమున మణిగరకేరి వద్ద నున్న సోమనాథేశ్వర దేవాలయమునందలి క్రీ. శ. 1580వ సంవత్సరపు కన్నడ శాసన మొకటి విజయనగర రాజైన రెండవ వీరప్రతాప శ్రీరంగరాయల రాజ్యకాలమున బార్కూర రాజ్య మండలేశ్వరుడైన అచ్చప్ప-ఒడెయ సత్రాలయము కొఱకొక భూదానమును చేసినట్లు తెలుపుచున్నది. ఇందు సంకణ నాయకుడు కూడ బేరొక్కనబడి యున్నాడు. ఈ సంకణుడు క్రీ. శ. 1585 నుండి 1596వ సంవత్సరము వఱకు రాజ్యము చేసి నిష్క్రమించిన "ఇక్కేరి" రాచప్రముఖుడయి యుండునని పండిత వి. రంగాచార్యగారి యభిప్రాయము.[129]

స్థానిక చరిత్రలలోని చిప్పగిరి కైఫీయతులో నుదహరింపఁబడిన క్రీ. శ. 1552వ సంవత్సరమునాటి యొక కన్నడ శాసనమున "శ్రీ మన్మహామండలేశ్వర రామరాజ కొండదేవ మహా అరస" యొక్క కార్యకర్త (Private Secretary) యైన ఆదవాని శీమ సుంక తిమ్మరస దేవశెట్టి, దాడి నాగప్ప గార్లు కొండరాజయ్య యొక్క పుణ్యమునకు గాను "చిప్పగిరి సుంకరకఱెలి నాయక దేవుని" నైవేద్యముకొఱ కొక దానము చేసినట్లు చెప్పఁబడి యున్నది.[130]

---

128. V. Rangacharya: Inscriptions of the Madras Presidency, Madras, 1919, Sk. 28.
129. No. 170 of 1901.
130. L. R. 40, Pp. 384.

చిప్పగిరి శాసన దాతలలో దాడి నాగప్పకును, బెలగల్లి శాసనమునందలి దాడి నాయక - సుంకన నాయకులకును గల సంబంధ మెట్టిదో తెలియకున్నది. ఈ రెండు కుటుంబముల వారును సమకాలికు లగుటచేతను, వీరందఱు, నాదవాని దుర్గసీమ వాస్తవ్యులగుటచేతను, జ్ఞాతులయి యుండవలయును. చిప్పగిరి శాసనోక్త రామరాజ కొండరాజు విజయనగర రాజైన సదాశివరాయల కాలమునాటివాఁడు. (తిరుచినాపల్లి తాలూకా) శ్రీరంగం శాసనములలో నొకటి సదాశివరాయల రాజ్యకాలమున క్రీ. శ. 1551వ సంవత్సరమున "నాగప్పరాజు" ఒక గ్రామము నందలి మూడుపాళ్లు రంగనాథదేవుని వినియోగార్థమును, ఒక పాలు శ్రీవైష్ణవులకును దానము చేసినట్లు తెలుపుచున్నది.[131] సమకాలీన పరిస్థితులనుఁబట్టి దాడి నాగప్పను శ్రీరంగం శాసనోక్త నాగప్పరాజుతో సమన్వయింపనగును.

నెల్లూరు జిల్లా, కందుకూరు తాలూకాలోని "చుండి" (పట్టణ) మొఖాసాదారులు దాడి వంశీయులని తెలియుచున్నది. క్రీ. శ. 1613వ సంవత్సరమునాటి యొక తెలుగు శాసన మీ వంశీయుల ధార్మిక కృత్యములను వర్ణించుచున్నది. ఇందుఁ గొన్ని పేళ్లు చెఱగుటయు, గొన్ని యపభ్రంశింపఁబడుటయు సంభవించినది. ఈ శాసనము కామినేని దాడినాయనింగారిని, అతని కుమారుఁడయిన వీరరాఘవ నాయనింగారిని, అతని పుత్రులయిన "అయ్యర్‌పియందు బలినెందు విరప్పంగారి రపమాధరుండు — నాయనింగారి" నిఁ బేర్కొనుచున్నది.[132]

---

131. V. Rangacharya: Op. Cit, Tp. 492– I.

132. Ibid, Nl. 285.

వీరరాఘవనాయనింగారి భార్య కొండమాంబ యని చెప్పఁబడినది. వీరరాఘవుని పుత్రిల పేళ్లు సరిగ దెలియకున్నవి. చుండి పట్టణమును "బలినెందు" గా రేలుచున్నప్పుడు "మహామందు ఖులికుడు పుల్లంగారి" చే (చుండి) "అమరము" గ నీయఁబడినట్లు తెలుపుచున్నది. అతఁడు ("బలినెందు") తన యేలుబడిలోని గ్రామములలో "మేర" లను, "మాన్యము" లను, "ఆరుమూరు బ్రహ్మరేశ్వరు" ని నిత్యారాధన, ధూప, దీప, నైవేద్యాదుల కొఱకు దానములు చేసినట్లు తెలుపఁబడినది. మఱియు నతఁడు తన తండ్రి వీరాలయుని పేర నొక గ్రామమును, దటాకమును నిర్మించెననియు, దన తల్లి పేర నొక చెఱువునుఁ ద్రవ్వించె ననియు, దన సహోదరు డయ్యనపేర నొక బావిని, ఒక చెఱువును ద్రవ్వించెననియు, నా గ్రామమున దేవతలకు, బ్రాహ్మణులకు మాన్యముల దానము చేసెననియు, నితర ధర్మముల జేసియుండె ననియుఁ జెప్పఁబడినది. వెల్లడి రాజ్యకాలమునుండి చుండి జనార్థనస్వామి దేవాలయము శిథిలమై యున్నందున, దానిని బాగుచేయించి, అందు దేవునిఁ బ్రతిష్ఠచేయించి, ఆదేవాలయమున నర్చనాదులకై మాన్యము నొసంగెను.[133]

క్రీ. శ. 1641వ సంవత్సరమునాటి మఱియొక తెలుగు శాసనము పోలినేనింగారి కుమారుఁడును, వీరరాఘవనాయనింగారి పౌత్రుఁడును, అమ్మసాని గోత్రీయుఁడును, నైన కామినేని ముత్తరాజు "కండుకూరుసీమ" లోని చుండి గ్రామమున నొకానొక వీరభట్టునకుఁ గొన్ని భూములను దానము చేసినట్లు తెలుపుచున్నది. ఈ సీమలోని దేవాలయములను మంచి స్థితిలో

---

133. Ibid.

నుంచుటకు "రాజా శ్రీ సుల్తా అబ్దుల్ పాదుషా" యీ దేశ భాగము నమరముగ నిచ్చినట్లు కూడఁ నీ శాసనము తెలుపుచున్నది. [134]

ఈ రెండు శాసనములలో గమనీయార్షములయిన కొన్ని విశేషాంశములు కలవు. శాసనములు మహమ్మదీయుల కాలము నాటి వగుటచే గొంతవఱ కపభ్రంశమునకు గుఱియైనవి. శాసనోక్త "మేర", "అమర", "మాన్య" శబ్దముల కర్థములఁ దెలిసికొందము. "మేర" యన దేవాలయ, నివేశనాది నిర్మాణమునకు వలయు చిన్న భూభాగము (=Plot). "అమర" యను పద్ధతిని, పూర్వము మాట చెల్లుబడికల ప్రముఖులకు రాజులు కాని, నవాబులు కాని, కొంత రాజ్యభాగము నిచ్చి నందులకుఁ బ్రత్యుపకారముగ నాయా ప్రముఖులు యుద్ధకాలమున నిర్ణీతసైనికులను సరఫరా చేయుచుండిరి. "మాన్యము" నకు పూర్తిగ పన్ను వినాయించుట కాని, లేక, నామకార్థము కొద్దిగ సిస్తు విధించి కాని, యుద్ధ కాలమున సహాయము చేయు నేర్పాటుండెను; యిటీవలి కాలమున నీ మాన్యదారులను "పాలెగాండ్లు" ని కూడఁ బేర్కొను చుండిరి. ఈ పాలెగార్లు రాష్ట్రపు సరిహద్దులందు కోటలు కట్టుకొని సైన్యయుక్తులై శత్రువులు లోపలికి రాకుండునట్లు సామ్రాజ్యమును గాపాడెడివారు. [135]

చుండి శాసనములలోఁ బేర్కొనఁబడిన మహమ్మదీయు లెవరో తెలిసికొందము. మొదటి శాసనమునందలి "మహిమందు ఖులిఖుడుపుల్లం" గారు గోల్కొండ కుతుబ్‌షాహి వంశమువకుఁ

---

134. Ibid, Nl. 291.
135. కాకతీయ సం., పు. 235.

జెందిన రెండవ "మహమ్మదు ఖులికుతుబ్ షా" (క్రీ. శ. 1581-1612)గ నెంచనగును. "రాజా శ్రీ సుల్తా అబ్దుల్ పాదుషా"ను అదే వంశమునఁ గడపటి వాడయిన "అబ్దుల్లా" (క్రీ. శ. 1635-1672) తో సరిపోల్చనగును. [136]

మొదటి శాసనమున శాసనదాతల పేళ్లు సరిగ బోధపడలేదు. "అయ్యర్ పియందు బలినెందు విరప్పంగారి రపమాధరుండు——నాయనింగారు" అను భాగము మూవురు వ్యక్తుల నామముల సూచించుచున్నటుల తెలియుచున్నది.

1) అయ్యర్ పియందు బలినెందు-ఇందు "అయ్యర్ పియండు" అనునది మహమ్మదీయులచే నొసగఁబడిన నపభ్రంశ బిరుదు పదమై యుండును. "బలినెందు" అనునది "పోలినేని" యను నామము యొక్క యపభ్రంశముగఁ గాననగుచున్నది. మొదటి శాసనమున "బలినెందు" వీరరాఘవనాయనింగారి పుత్రులలో నొకడని చెప్పఁబడియున్నది. రెండవ శాసనమున కామినేని ముత్తరాజు "పోలినేనిం" గారి పుత్రుఁడనియు, వీరరాఘవనాయనింగారి పౌత్రుఁడనియుఁ జెప్పుకొనియున్నాడు. అందుచే "బలినెందు" అను పదము "పోలినేని" యను నామము యొక్క యపభ్రంశమని స్పష్టమగుచున్నది. "పోలినేని" యనునది "ప్రోలినేని", "ప్రోలినేండు", "ప్రోలినాయక", మున్నగు పదముల వైకృతరూపముగ గ్రహింపనగును. "నేని", "నేండు", మున్నగు పదములు "నాయుడు", లేక "నాయకుడు" అను పదములనుండి నిష్పన్నమయినవి.

---

136. Sewell & Aiyangar: Op. Cit., Pp. 349.

2) "విరప్పంగారి రపమాధరుండు" ఆనగా "వీరరాఘవ నాయనింగారి పుత్రుడయిన రపమాధరుండు" అని సమన్వయింపనైయున్నది,

3) ".....నాయనింగారు": యిచ్చట బిందువుల స్థానమున వీరరాఘవ నాయనింగారి మూడవ పుత్రిని నామము శిలాశాసనమునఁ జెక్కఁబడియుండును. కాని యిది యెట్లో శిథిలమయినది ఇతని పేరు "అయ్యన" యై యుండును.

ఈ కుటుంబమునొక్క మూలపురుషుఁడు "కామినేని" యని "కామినేని దాడి నాయనిం" గారి నామమునుఁ బట్టి తెలియుచున్నది. "దాడి నాయనిం" గారి జన్మ నామము తెలియ కున్నది. "కామినేని" (లేక, కామినాయకుఁడు) దాడి నాయనిం గారి తండ్రి యగుట విదితము. ప్రథమమున గృహ నామముగ నుండిన "దాడి" శబ్దమునకు బదులుగ "కామినేని" యనునది సుమారు రెండు శతాబ్దములలో, అనగా, ముత్తరాజు కాలము నాటికి, గృహ నామముగఁ బరిణమించినట్లు ముత్తరాజు శాసనమునుఁ బట్టి విదితమగుచున్నది. వివిధ యుగములలో గృహ నామములలో బరిణామ మెట్లు కలిగినదియు నీ శాసనములఁ బట్టి కొంతవఱకు స్పష్టము కాగలదు. "దాడినాయని" నామమునఁ గల "దాడి" శబ్దము లేకపోయిన నీ కుటుంబము దాడి వంశమునకుఁ జెందినదని గుర్తింపఁ జాలకపోయి యుందుము. ఇఁక నీ కుటుంబికుల కాలనిర్ణయమునకుఁ గడఁగుదము.

ఈ శాసనములనుఁ బట్టి అయిదు తరముల దాడి పృముఖుల నామములఁ గాలానుసరణిగ నిట్లు వంశావళిలోఁ జూపవచ్చును :

(1) కామినేని (15వ శతాబ్ది ప్రారంభకాలము)

|

(2) దాడి నాయనింగారు (సుమారు 1460)

|

(3) వీరరాఘవ నాయనింగారు, లేక, వీరాలయ, లేక, వీరప్ప (భార్య కొండమాంబ)
(16వ శతాబ్ది ప్రారంభకాలము)

(4) బలినెందు (పోలినేని) (1538–1618)

(5) రపమాధరుండు (16వ శతాబ్ది మధ్యకాలము)

(6) అయ్యన (16వ శతాబ్ది మధ్యకాలము)

|

(7) కామినేని ముత్తరాజు (1616?—1641...)

ఈ వంశావళి పట్టికలో నాలవ సంఖ్యాతుఁడైన "బలినెందు" లేక, పోలినేని, మహమ్మదు ఖులికుతుబ్ షాహా II యను గోలొ్కండ నవాబునకు సమకాలికుఁడగుటచేతను, దన దాన శాసనము క్రీ. శ. 1613వ సంవత్సరమునాటి దగుటచేతను, రెండవ మహమ్మదు ఖులి క్రీ. శ. 1581–1612 సంవత్సరముల మధ్యకాలమున నవాబుగ నుండుటచేతను, బలినెందు, లేక, పోలినేండు, లేక, పోలినేని, క్రీ. శ. 1612వ సంవత్సరమునకుఁ బూర్వమె చుండి పట్టణసీమ నమరముగ నందియుండును. పోలినేని తన జీవితకాలమున గావించిన గ్రామ, తటాకాది నిర్మాణము, దేవాలయ పునర్నిర్మాణము, మున్నగు ధార్మిక కృత్యముల నెఱవేర్చుటకుఁ గనీసము పదియేండ్ల కాలము పట్టియుండును. అటు పిమ్మటనె శాసనమును లిఖింపఁజేసెను సైన్యమునకో, లేక, రాజ్యాంగమునకో, సుమారిరువది, లేక, పదునైదు సంవత్సరముల వఱకైనఁ బాటుపడి, నవాబుయొక్క మెప్పును బడసినఁగాని పోలినేని యమరమునుఁ బొందకపోయి యుండును. పోలినేని ముప్పదేండ్ల ప్రాయము కలవాఁడైనపు డిట్టి జీవితయాత్ర ప్రారంభించియుండిన, శాసన కాలమునాటికిఁ దాను డెబ్బది, లేక, డెబ్బదియైదేండ్ల ప్రాయపువాఁడై యుండును. ఇతఁడంచనాగ క్రీ. శ. 1538వ సంవత్సరమున జన్మించి యుండునని యెన్నవచ్చును. ఇతని కుమారుఁడు, మొత్తరాజు యొక్క శాసనమున నితని ప్రశంస యేమియు లేకపోవుటచే రెండవ శాసనకాలము నాటికి మరణించియుండును. ఈ సందర్భములలో నితఁడు క్రీ. శ. 1538-1618 సంవత్సరముల మధ్య కాలపువాడయి యుండును.

పోలినేని శాసనకాలము (క్రీ. శ. 1613) నాటికి కామినేని ముత్త రాజు జన్మించి యుండడు, లేక, బాలుఁడయిన నై యుండ వలయును. దాననె మొదటి శాసనమున నితని ప్రశంస కాన రాలేదు. అందుచే ముత్త రాజు తన శాసన కాలము (క్రీ. శ. 1641) నాటికి సుమా రిరువదియైదేండ్ల పా్రయపువాడై యుండును. ఇతని జీవిత కాలపరిమితిని నిర్ణయించుటకు వలయు నితరాధారము లేవియుఁ గానరాకున్నవి.

వీరరాఘవ నాయనింగారిని "వీరాలయ" యను నొక నామాంతరమునను, "వీరప్పంగా" రను మఱియొక నామాంత రమునను బేరొ్కను చుండినట్లు మొదటి శాసనమునుఁ బట్టి తెలియుచున్నది. "వీరప్ప" యనునది సుబోధకమె. కాని, "వీరాలయ" యనునదట్లు కాదు; "వీరరాఘవ నాయనిం" గారిని "వీరరాఘవులయ్య" (=—+అయ్య) యను నామమునఁ గూడ పిలుచుచుండినట్లు తెలియుచున్నది. ఈ రూపాంతరము జనసామాన్యమునఁ ద్వరితోచ్చారణమున "వీరాఘ్రిఘవులయ్య", "వీర్రావులయ్య" (ఘకార లోపమున సిద్ధించినది), "వీర్రావలయ్య" "వీరా(అ)లయ్య", "వీరాలయ", అని కొన్ని యక్షరముల లోపముచేఁ దుదకు "వీరాలయ" యను నామ మేర్పడినది. పోలినేని శాసనమున నితని పేరను నితని భార్య కొండమాంబ పేరను, గ్రామ తటాకాదులు స్మారక చిహ్నములుగ నిర్మింపఁ బడెనని చెప్పఁబడుటచే, శాసన కాలమునాటికి వీరరాఘవ నాయకుఁడు, నతని భార్య, కొండమాంబయు, మరణించి యుండుట విదితము. శాసన కాలమునాటి కీ దంపతుల నామములు విస్మృతమై లగుటచేతను, వీరికి ముగ్గురు పుత్రి

లుండుట చేతను, వీరరాఘవుని జన్మకాలమునుండి శాసనకాలము వఅకు సుమారొక శతాబ్దపు టంతర ముండి యుండవలయును. వీరరాఘవుఁ డుజ్జాయింపుగ క్రీ. శ. 16వ శతాబ్ది ప్రారంభ కాలమున జన్మించి యుండును.

"దాడి నాయనింగారికి వీరరాఘవుఁడు జ్యేష్ఠ పుత్రుఁడో, లేక, ద్వితీయ పుత్రుఁడో, లేక, తృతీయ పుత్రుఁడో, యను విషయమునుఁ గనుగొనుటకు వలయు నాధారములు లేవు. కాని దాడి నాయకుఁడు మిక్కిలీ ప్రాబల్యము కలవాడగుటంజేసి, యతనిని గౌరవవాచక శబ్దమైన "నాయనిం" గారనియే సంబోధించుచుండిరి. అంతటి ప్రాముఖ్యత వహించుటకు వీరరాఘవుని జన్మకాలమునకును, "దాడి నాయనింగారి" జన్మకాలమునకును మధ్య సుమారు నలుబదేండ్లు యంతరమైన నుండియుండవలయును. సగటున నీ నలుబదేండ్లు యంతరమును "దాడి నాయనింగారి" యొక్కయు, కామినేని యొక్కయు జన్మకాలముల మధ్యఁ బరిగణించిన, "దాడి నాయనింగారు" క్రీ. శ. 1460వ సంవత్సరమునను, కామినేని క్రీ. శ 1400వ సంవత్సరమునను జన్మించి యుందురని యంచనాగఁ జెప్పవచ్చును.

ఈ యధ్యాయమునఁ బేర్కొనఁ బడిన దాడి ప్రముఖుల పరస్పర సంబంధములఁ జర్చించుటకుఁ బూర్వము మఱియొక దాడి ప్రముఖునిఁ గూడఁ బేర్కొందము. స్థానిక చరిత్రలలో "పంచపాళ్ళా తాలూకా, గుండాల గ్రామము కైఫీయతు" లో నొకానొక "యద్దుల[137] దాడి వెంకటదాసల నాయుడు

137. "యద్దుల" యను నీ పదము మహమ్మదీయ నవాబుల పేరుగఁ దోచుచున్నది. ఇది "ఆదిల్ (షా)" అను నామము యొక్క

అనేవాడు యీ రాజ్యానకు కావలిగాడుగా వ్రుండి" నట్లు చెప్పఁ బడియున్నది.[138] ఇందలి "కావలిగాడు" అనగా పూర్వోదాహృత "పాళెగారు" / "పాలెగారు" అని యర్థము. "గుండాల గ్రామ" మొకటి పల్నాటి తాలూకాలోను,[138a]

స్వల్ప యపభ్రంశ రూపము. స్థానిక చరిత్రల నుండియు నా కాలపు వాఙ్మయము నుండియు గొన్ని యుదాహరణములు నిదిగువ నుదహరించడ మయినది:

"యెదులశాహు....." (రాయవాచకము, పు, 69-74)
"యెదులుశాహు....." (Ib. Pp. 46-51).

సీ:- చెనసి యేదులశాను, సేనల గొట్టవె
వెనుక ముందయి గముల్, విచ్చిపాఅ—

(Velugotivari Vamsavali: Prasasti of Gani Timma Nayadu, V. 3).

Quoted from "Further Sources of Vijayanagara History" by Prof. K. A. Nilakanta Sastri and Dr. N. Venkataramanayya, Madras. 1960, Pp 149, 161 207

ఈ "యద్దుల" దాడి వెంకటదాసల నాయుడు మహమ్మదీయు లాక్రమించిన దేశభాగమున నొకచోట "పాళెగార్" గ నియోగింపఁబడెను. అందుచేత నా నవాబు పేరును తన నామమునకు ముందున నుంచి యుండినట్లు విదితమగుచున్నది.

138. L. R, 40, Pp. 359.
138a. No. 569 of 1909.

మటియొకటి కర్నూల్ జిల్లా, ధోనె తాలూకాలో [139] నుండి యుండినట్లు శాసనములనుఁ బట్టి తెలియుచున్నది. కాని ధోనె తాలూకాలో, నవగా, గుత్తి రాజ్యములోని దోణాచల, జొన్నగిరి మండలములలోని "గుండాల గ్రామము"న దుర్గముండి నట్లొక శాసనము తెలుపుచున్నది. [140] దాడి వెంకటదాసల నాయుడు పాశెగారుగ నుండుటచేత నితఁడు (గుత్తి రాజ్యములోని) "గుండాల దుర్గా" ధిపత్యమును వహించి యుండినట్లును, క్రీ. శ. సుమారు 16వ శతాబ్దికిఁ జెందినవాడనియు గ్రహింపనగును.

ఉపసంహారము

పూర్వోక్త శాసనాదుల ప్రమాణమునుఁ బట్టి ప్రాగ్దేశముల నుండి వలస వచ్చిన దాడి ప్రముఖులు ముఖ్యముగ పశ్చిమ కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కడప, కర్నూలు, బళ్ళారి మండలములలో స్థిరపడి, కొంతకాలమునకుఁ బిమ్మట కర్ణాట దేశమునకుఁ గూడ వ్యాపించిరి.

వీరి సంచలన మార్గమున మొదట కళింగదేశ ముండెను. అచ్చట దాడి సమర్థుని కుటుంబ మొక్కటియె మాండలిక వర్గమునఁ జేరినట్లు తెలియుచున్నది. కాని యీ మాండలికులు కూడ విశేషమయిన ప్రఖ్యాతినిఁ గాంచలేదు. శాసనములు లిఖింపఁబడక పోవుటచేతనో, లేక, లిఖింపఁబడిన శాసనములు శిథిలపఱపఁబడుట చేతనో, యీ కుటుంబపు కూటస్థుడు, లేక, మూలపురుషుని చరిత్ర తెలియకున్నది. అట్లే దాడి పోచ, దాడి రుద్రిదేవుల పూర్వ లెవరయినదియుఁ దెలియకున్నది. క్రమేణ

---

139. No. 137-8 of 1913.
140. No. 137 of 1913.

కళింగమును దాటి వేంగి రాట్యమునఁ గొందఱు స్థిరపడిరి. క్రీ. శ. 11వ శతాబ్దమునకుఁ బూర్వము నుండియు వేంగిరాజ్యము చోళులకు సామంత రాజ్యమై యుండుటయే కాక, చోళ-చాళుక్య రాచ కుటుంబములకు సంబంధ బాంధవ్యములు కూడ జరుగు చుండెడివి. తఱచుగ దాయాదుల పోరాటములకు గుటియైన వేంగిరాజ్యము కంటె చోళరాజ్యమున కీ కారణములచే నెక్కుడు ప్రాధాన్యము చేకూరినది. దాడి వీరచోళుఁడు క్రీ. శ. 11వ శతాబ్ది ప్రారంభ కాలమునాటికి చోళరాజ్యమున విశేష ప్రాబల్యము కల పరిధానోద్యోగులలో నొకఁడుగ గాననగుచున్నాడు. అట్లే వేంగి రాజ్యమున బహుశః యితని జ్ఞాతియు, సమకాలికుఁడు నగు దాడి భీముఁడు రాచకీయ రంగమున విశేషముగఁ బాటుపడి యుండెను. ఈ యిరువురి వంశక్రమమునుఁ గూర్చి యిచ్చట చర్చింతము.

వీరచోడుని వంశీయు లెవరయినదియు దెలియకున్నది. కాని సందర్భానుసారముగ నితఁడు చోడ రాజధానిలో నుండుట చేత నచ్చటి రాజుల పరిపునఁ బడయుట సులభసాధ్యమయి యుండెను. ఇతఁడు రాజవ్వపు టధికారి (Revenue Officer) యగుటచే రాచ సభలో మిగుల ప్రాబల్యము కలవాడయి యుండవలెను. కనుక మొదటి బాపట్ల శాసనమునఁ బేర్కొనఁ బడిన దాడి కామరాజు ప్రభృతులను మంత్రివర్గమున నియోగింపఁ జేసి, వేంగిరాజ్యమున చోళ రాజ ప్రతినిధులకిందనీ యుద్యోగముల నెఱపుటకుఁ బంప నేర్పాట్లు చేసియుండును. అనాది సిద్ధమైన యాచారము ననుసరించి, వీరచోడుని పేర నిద్దఱు దాడి పరిముఖులు నామకరణము చేయఁబడిరనియు, కామరాజు

పేరను "కామినేని" నామకరణము చేయఁబడెననియు, దుదకు ముత్తరాజు కాలమునాటికి కామినేని నామము గృహనామముగఁ బరిణమించినదనియు, నిర్ణయింపనగుట విదితమగును. మఱియు నీసనపెద్దిగడ - నారపలకును, కొమ్మిరడి - (ప్రథమ) పోతయ సాహిణులకును, (2వ) పోతయ సాహిణి-(దళవాయి) దాడి నాయకాదులకునుఁ గల పరస్పరావ్యవధానమును సూచించు శాసనాదులు కానరాలేదు. కాని యింతవఱకు లభ్యము లయిన శాసనములనుఁ బట్టియు, కాలనిర్ణయానుసారముగను, వీరలు వీరచోడుని సన్నిహిత వంశపరంపరలోని వారని యెంచుటలో నంతగా ప్రమాద మేదియు లేదు.

దాడి భీముఁడు ప్రథమ శక్తివర్మ సింహాసనమునకు వచ్చిన పిమ్మట కొంత ప్రాముఖ్యతను వహించినను, క్రీ. శ. 1011వ సంవత్సరమున శక్తివర్మ మరణించుటతో, నితఁడు తన పూర్వపు పరిస్థితికి తిరిగి వచ్చినట్లు గ్రహింపనగును. అప్పటి నుండి యితఁడు కాని, యితని వంశీయులు కాని యెన్నదగిన యభివృద్ధినిఁ గాంచి యుండలేదు. సుమారొక శతాబ్దకాలము, అనగా క్రీ. శ. 12వ శతాబ్ది పూర్వార్థము వఱకు, వీరి ప్రశంస శాసనములలోఁ గానరాలేదు. చోడ రాజప్రతినిధుల యశస్సిద్ధ, బలహీనత వలన నీ దేశభాగము వెలనాటి చోడుల యేలుబడిలోనికి పోయినది. అందుచే దాడి ప్రముఖులు కూడ తమ ప్రాముఖ్యత నీశతాబ్ది కాలమునఁ గోల్పోయి, తుదకీ వంశమునకుఁ జెందిన మురారిసోముఁడను నతఁడు పల్నాటి సీమ నేలుచుండిన హైహయులకింద నే ది యో యొక సైనికోద్యోగమునుఁ బట్టు గ్రహింపనగును. ఇతని కుమారుడయిన దాడి

వాగదేవుఁడు పల్నాటి యుద్ధమున మరణించినట్లును, మురారి సోముని కాలమునుండి వీరి వంశక్రమము నిదివఱకె తెలిసికొని యుంటిమి.

మరియు కృష్ణామండల ప్రాంతమున సుమారు వేయి సంవత్సరముల క్రిందట "దాడినాడు" అను నొక మండల ముండుటయెకాక, ప్రస్తుతపు నెల్లూరు, కోలారు, మదుర, అనంతపూరు జిల్లాలలో దాడిరెడ్డిపల్లె, దాడినాయకనపాల్య, దాడికొఱంబు, దాడితోట, అను స్థలములు క్రమముగ నుండుటను బట్టి యీ ప్రాంతములలో నీ వంశీయు లెంత ప్రబలులయి యుండినదియుఁ దెలియుగలదు. వీరినిఁ గూర్చియున్న కొలది శాసనములలో నయినను వీరి వంశావళి వివరము లీయకపోవుట శోచనీయమె, కాని, యాకాలపు జాతి పరివర్తనమున నేటివలె కుల కట్టుబాట్లు తీవ్రత లేకపోవుట యొక కారణముగఁ నెంచనగు చున్నది; శాసనములు రాళ్ల మీదను, రాగిరేకుల మీదనుఁ జెక్కుట కష్టముగ నుండుటచేత నివి మిక్కిలి క్లుప్తముగఁ లిఖింపవలసి యుండుట చెండవ కారణముగ నెంచనగును. ఎట్లయిన నీ వంశీయులు యుద్ధ నైపుణ్యమున వంశానుగతముగ నారితీఱిన మహావీరులని పూర్వోక్త వృత్తములఁ బట్టి స్పష్టమగుచున్నది.

వివిధ ప్రాంతములకుఁ జెదరిపోయిన దాడివీరుల వృత్తము కారణాంతరములచే నేటి చరిత్రకారుల దృష్టి నంతగ నాకర్షింపఁ జాలక పోయినది. దాడి భీమ, వీరచోడ, కామ, మాద, ఈసన, నాగ, గన్నమ, సోమయ, వీరయ, పోతయాదులు చోడ-చాళుక్య

రాజ్యములలోను; దాడి (2వ) సోమయ, దేవరాయ, (ప్రథమ) సింగయాదులు హొయసల (కర్ణాట) దేశమునను; (హంపి) విజయనగర సామ్రాజ్య నిర్మాతలలో నొకడయిన మహాప్రధాని దాడి బల్లప్ప దండనాయకుడును; దాడినాయక, నాగప సుంకణాదులు విజయనగర సామ్రాజ్యమునను; మహాప్రధానులు గను, మహా సేనానాయకులుగను నున్నతోద్యోగముల నెఱపి, దేశ స్వాతంత్ర్యమునకై పాటుబడి యనేక ఘోర యుద్ధములలో, దమ ధైర్య - సాహసాదులను వెల్లడిపఱచి, వీరస్వర్గమును జూఱగొనిరి. అట్టి మహావీరులు దక్షిణ భారత విద్వల్లోకమున కితర వీరవర్గముతో పాటు చిర స్మరణీయులయ్యెదరు గాక!

ప్రథమ సంపుటము

సమాప్తము.

తప్పొప్పుల సవరణ పట్టిక

పుట సంఖ్య	పంక్తి సంఖ్య	తప్పు	ఒప్పు
2	24	Kreeber	Kroeber
3	5	పండించుచుండిరి	పండించుచుండ్రి.
3	8	పదార్ధ	పదార్థ
3	15	ప్రథాన	ప్రధాన
7	16	స్థిరవతు	స్థిరపడు
7	19	స్థిరవడినది.	స్థిరపడినది.
9	21	Madras	Waltair
10	19	పదచుకొని	పఱచుకొని
14	21	Valley	Valley,
25	9	బుద్ధుడు	బుద్ధుడు
25	17	బౌద్ద	బౌద్ధ
26	10	కున్ఫీలు	కున్ఫీబలు
31	25	కృతులతో	కృతులలో
33	19	స్థిరపడిరి	స్థిరపడిరి.
59	19	గర్భిణి	గర్భిణి.
48	24	దృతరాష్ట్ర	ధృతరాష్ట్ర
54	3	పర్యాపము	పర్యంతము
57	2	గుండెల్	గుండెల్
57	13	ప్పున	గుప్పున
60	23	Genealogeis	Genealogies
63	1	సంతవారలుతి	సంతతివారలు
70	19	క్రీ.	క్రీ.శ.
72	4	వు స్తక	పు స్తక
85	25	J.A.H.R.S.H.	J.A.H.R.S.
86	24		
87	10	పడుచున్నారు,	పడుచున్నారు.
87	17	యుందురు,	యుందురు.
96	16	బడినది,	బడినది. ”

పుట సంఖ్య	పంక్తిసంఖ్య	తప్పు	ఒప్పు
96	19	రుదాహృతాః.	రుదాహృతాః"
96	23	"తొమ్మిది (=9) గ	"తొమ్మిది =9" గ
97	10	ఆఱు"	"ఆఱు"
100	5	శతాబ్ధము	శతాబ్దము
104	11	కాలమున	కాలమున
105	8	యిదియే	ఇదియే
106	1	ప్రధమ	ప్రథమ
106	2	గాధలు	గాథలు
107	25	Voi	Vol:
110	23	సిద్ధ	సిద్ద
110	24	నుగ్రతత్ర."	నుగ్రతన్"
111	6	నిందిని	నిందించి
111	9	యర్ధము	యర్థము
111	9	కొటీశ్వరులు	కోటీశ్వరులు
111	11	డగిన	దగిన
112	17	ధూ ర్తశిరోమణి	ధూ ర్తశిరోమణి,
115	13	కో.	శ్లో.
117	21	గాణ	గణ
118	1	వీఠలు	వీరలు
118	3	మిత్ర	మిత్ర
118	4	మిత్ర	మిత్ర
121	16	విద్యాభ్యాసము	విద్యాభ్యాసము
122	4	కర్మవరమున	కర్మవశమున
123	1	"దివ్యావదానమను"	"దివ్యావదాన" మను
124	19	క్రియాను షానము	క్రియానుష్ఠానము
127	15	వలస	వలసి
134	2	యుండినటు	యుండినట్లు
134	12	8,000	8,000.
145	19	ముఖి	ముఖ
146	23	"లేక"	లేక
147	6	కులోత్తుంగ	కులోత్తుంగ
150	12	కోష్ఠృకవ త్తన్ని	కోష్ఠృకవ త్తని

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No.

పుట సంఖ్య	పంక్తి సంఖ్య	తప్పు	ఒప్పు
151	26	caste of and	caste and
152	17	బరాజి	బరాజిత
153	25	Calcutat	Calcutta
153	26	Ppo.	Pp.
154	5	పూయు	పూయి
155	2	రూపాంతముల	రూపాంతరముల
160	13	"తళం"	"తళం"
162	2	ఇదలి	ఇందలి
166	8	నాడులకఁ	నాడులకుఁ
167	26	J T. A.	J. T. A.
172	9	సిద్ధించినది,	సిద్ధించినది.
173	23	తొండిపాడిరాయ	తొండిపొడిరాయ
175	20	దీపారాధదకై	దీపారాధనకై
198	11	జిలా	జిల్లా
198	18	అలాద్రీ	అలాఉద్రీ
200	13	వశీయులలో	వంశీయులలో
209	12	వాత్సల్యాముసు	వాత్సల్యాముసు
218	1	యున్నది,	యున్నది.
220	13	పండిత వి,	పండిత వి.
229	137	సంఖ్యాతముయిన అధో జ్ఞాపిక మీద నొకయడ్డు గీతసు	గీయవలెసు

శ్రీ రంగా ప్రింటింగు వర్క్సు, విశాఖపట్నం.

ВСІ

AOUA1011311G

ఈ గ్రంథము 1957వ సంవత్సరపు కాపీరైటు చట్టనిబంధనల ప్రకారము రిజిష్టరు కొబడినది. మొదటి కూర్పు – 1961.

వెల 3=00

పోస్టేజి వగయిరా ఖర్చులు అదనము.

ప్రతులు వలయువారు దిగువ విలాసమునకు వ్రాయవలెను

శ్రీ పెదకం సెట్టి సీతారామయ్య

గోలీలపాలెం, వాల్తేరు ఆర్. ఎస్., పోష్టు,

విశాఖపట్టణము–4.

BC

ముసము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA101B116
పుస్తకం పేరు	ప్రాచీనభారతవర్ష మహార్ణవచరిత్రలు03
తారీఖు	31 December 2025
ముందు అట్ట	YES
వెనుక అట్ట	YES
మొత్తం పేజీలు	243
ఎర్ర సైజు పేజీలు	NIL
ఖాళీ పేజీలు	C.L.B.C
లేని పేజీలు	No
తయారు చేసినది	P. Jayalakshmi
పేజీలు విడదీసినది	P. Jayalakshmi
స్కాన్ చేసినది	Nandhini
పరీక్ష చేసినది	MADHU MATHI
పేజీలు వరుసపెట్టినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పంపినది	Good